



KANCHARLA

మనసులో
# మాట
సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 208: శుక్రవారం 27 మార్చి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు32:- వెలరూ/ 9-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


# 13మంది సజీవ దహనం



## మార్కాపురం వద్ద ఘోర ప్రమాదం

- టిప్పర్‌ను ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు..
- క్షణాల్లో వ్యాపించిన మంటలు
- జగిత్యాల నుంచి కనిగిరి వెళ్తుండగా తెల్లవారుజామున విషాదం
- 28 మందికి తీవ్ర గాయాలు.. ముగ్గురి పరిస్థితి విషమం
- ప్రధాని మోదీ, సీఎంలు, మంత్రుల తీవ్ర దిగ్భ్రాంతి



"మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలోని పలకల క్వారీల వద్ద గురువారం తెల్లవారుజామున గుండెలు పిండేసే విషాదం చోటుచేసుకుంది. హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సు ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను బలంగా ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ భీకర ప్రమాదంలో బస్సులోని 13 మంది ప్రయాణికులు బయటకు రాలేక లోపలే సజీవ దహనమయ్యారు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 41 మంది ప్రయాణికులు ఉన్నారు."

**మార్కాపురం, మార్చి 26(మనసులో మాట):** మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 13 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. గురువారం తెల్లవారు జామున ఆరుగంటల సమయంలో ఈ ఘోరం జరిగింది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

మిగతా 2 లో



# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు

- రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ తీర్మానం
- 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటు
- వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజులు
- ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ

రాజధాని అమరావతి అంశంపై ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ, దానికి పూర్తిస్థాయిలో చట్టబద్ధత కల్పించేలా మంత్రి వర్గం కీలక తీర్మానం చేసింది. గత కొంతకాలంగా సాగుతున్న న్యాయ, పరిపాలన పరమైన చిక్కులను తొలగించి, అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

2



# అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత

ప్రత్యేక సమావేశం ఏర్పాటుపై స్పీకర్ వెల్లడి

# అమరావతి తీర్మానం ఓ డ్రామా

- ప్రజలను మభ్య పెట్టే ఎత్తుగడగా విమర్శలు
- అవినీతి నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నం
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల

3

# నేడు సీఎంలతో ప్రధాని 'వార్' మీటింగ్!



- ఇరాన్ యుద్ధం, చమురు సంక్షోభంపై అత్యవసర సమీక్ష
- సాయంత్రం 6:30 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భేటీ
- చమురు భద్రత, విదేశీ భారతీయుల రక్షణపై కీలక చర్చ
- ఎన్నికల రాష్ట్రాలకు మినహాయింపు.. అధికారులతో కేంద్రం సమన్వయం

4



3

# బాలకృష్ణకు అరుదైన గౌరవం

జీవిత సాఫల్య పురస్కారం అందచేత

**న్యూఢిల్లీ, మార్చి 26:** నందమూరి బాలకృష్ణ కెరీర్లో ఆయనకు మరో అరుదైన గౌరవం వచ్చి చేరింది. న్యూఢిల్లీలోని భరత్ మండపంలో అట్టహాసంగా జరిగిన అంతర్జాతీయ ఢిల్లీ చలనచిత్రోత్సవం 2026 వేడుకల్లో బాలకృష్ణను 'భైరవ-రుద్ర' జీవిత సాఫల్య పురస్కారం'తో ఘనంగా సత్కరించారు. సినిమా రంగంలో యాభై ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న బాలకృష్ణ పౌరాణిక పాత్రల్లో తండ్రికి

మిగతా 2 లో

# ప్రపంచ దేశాలకు ఊరట

- తెరుచుకున్న 'హార్మూజ్' జలసంధి!
- రంగంలోకి దిగిన ఐక్యరాజ్యసమితి..





# నిలకడగా సోనియా ఆరోగ్యం

సోనియా ఆరోగ్యానికి సంబంధించి గంగారాం ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ విజయ్ స్వరూప్ గురువారం హెల్త్ బులిటిన్ విడుదల చేశారు. సోనియా ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని తెలిపారు.

4




# బాధ్యుతలపై చర్యలు తప్పవన్న మంత్రి మండిపల్లి

**మార్కాపురం, మార్చి 26:** ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన బస్సు ప్రమాద ఘటన బాధాకరమని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం బస్సు ప్రమాద ఘటనా స్థలాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రమాదానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రమాదంలో 13 మంది మరణించారని... మృతుల కుటుంబాలను ఆదుకుంటామని అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని మంత్రి వెల్లడించారు. కర్నూలు ఘటన జరిగిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని.. ట్రావెల్స్ బస్సుల తనిఖీలు నిర్వహిస్తున్నామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ ప్రమాదంలో పలువురు సజీవదహనం కావడం చాలా బాధాకరమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మృతుల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల నిండు ప్రాణాలు కోల్పోవడం చాలా విషాదకరమన్నారు. గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించాలని అధికారులకు ఆదేశించారు. ప్రమాదంపై పూర్తి వివరాలు సేకరించాలని వారికి సూచించారు. మృతుల సంఖ్య పెరగ వచ్చంటూ వస్తున్న వార్తలు తనను కలచివేస్తున్నాయని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మార్కాపురంలో జరిగిన బస్సు ప్రమాదంపై మంత్రి వాసంశెట్టి సుభాష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఘటనాస్థలిలో బాధితులకు అన్ని రకాల సహాయ చర్యలు అందించాలన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనలు చేశారు.

# ఏపీ కేబినేట్ కీలక నిర్ణయాలు

## రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ తీర్మానం



**అమరావతి, మార్చి 26:** రాజధాని అమరావతి అంశంపై ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ, దానికి పూర్తిస్థాయిలో చట్టబద్ధత కల్పించేలా మంత్రివర్గం కీలక తీర్మానం చేసింది. గత కొంతకాలంగా సాగుతున్న న్యాయ, పరిపాలన పరమైన చిక్కులను తొలగించి, అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, పాలనపరమైన అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్-5ను సవరించాల్సిందిగా మంత్రివర్గం తీర్మానం చేసింది. కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా నీరుకొండలో ఎస్ఆర్ఎం వర్సిటీ, 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. అలాగే రాష్ట్రంలో 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజుల కేటాయింపులపై చర్చించారు. ఖనిజ లీజుల కేటాయింపులో ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50శాతం రాయితీ ఇవ్వనున్నారు. కుప్పం బాలికల పాఠశాలలో పీఈటీ, నర్సు, రికార్డు అసిస్టెంట్ పోస్టుల మంజూరుకు ఆమోదం ఇచ్చింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ చేసింది. జలవనరుల శాఖలో వివిధ ప్రాజెక్టుల ఆధునికీకరణ, మరమ్మతులకు పరిపాలన అనుమతులు ఇచ్చారు. వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నది. ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది. కొత్త రాజధానిగా సీఆర్డీఏ చట్టం పరిధిలోని అమరావతి పేరు చేర్చాలని క్యాబినెట్ తీర్మానించింది. 28న అసెంబ్లీలో 4 గంటలపాటు చర్చించి తీర్మానించాలని నిర్ణయించింది. రాజధాని చరిత్రను ప్రజలకు తెలియ జేయాలని సీఎం చంద్రబాబు క్యాబినెట్‌కు సూచించారు. క్యాబినెట్ సమావేశంలో భాగంగా విద్యుత్ వ్యవస్థపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏప్రిల్ 5 నుంచి 14 లోపు ప్రతి నియోజకవర్గంలో 2 వేల చొప్పున సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించారు. పీఎం కుసుమ్ ద్వారా పవర్ లాస్‌లు తగ్గించేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థల్ని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ల వద్ద ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాంకేతికత అందిపుచ్చుకుంటూ సంస్కరణలు తీసుకొస్తూ విద్యుత్‌శాఖ ముందుకెళ్లాలని సూచించారు. ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోంది. కేంద్ర సాయం అప్పులు, వడ్డీలు కట్టేందుకే సరిపోతోంది. క్లిష్టపరిస్థితు ల్లోనూ సంక్షేమం అందిస్తూ అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం. కేంద్ర పథకాలను ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నాం. ఈ పార్లమెంట్ భేటీలోనే రాజధానిగా అమరావతి చట్టబద్ధత సవరణ బిల్లు పెడతారు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# అమరావతి అగ్నిప్రమాదాలపై సిట్

**అమరావతి, మార్చి 26 :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఇటీవల వరుస అగ్నిప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి.. అమరావతి ప్రాంతంలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదాలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ నెల 11వ తేదీన ఎల్ అండ్ టీ సంస్థ వద్ద, అలాగే 23వ తేదీన మేఘా ఇంజినీరింగ్ సంస్థ పరిధిలో జరిగిన అగ్నిప్రమాదాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ ఘటనలపై నిజానిజాలు వెలికితీయడానికి ప్రభుత్వం వెంటనే స్పందించి సిట్‌ను నియమించింది. ఈ దర్యాప్తు బృందానికి గుంటూరు అడిషనల్ ఎస్పీ రవికుమార్ నేతృత్వం వహించనున్నారు. బృందంలో నలుగురు సీఐలు, నలుగురు ఎస్సైలు ఉండగా, తుళ్లూరు సీఐ, డీఎస్పీ కూడా సభ్యులుగా ఉన్నారు. అదనంగా సాంకేతిక నిపుణుల సహకారంతో విచారణను మరింత లోతుగా కొనసాగించనున్నారు. అగ్నిప్రమాదాల వెనుక ఉన్న కారణాలు, ఏవైనా నిర్లక్ష్యాలు లేదా ఇతర అంశాలపై సమగ్రంగా పరిశీలించి నివేదిక సమర్పించాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఘటనలపై సిట్ విచారణ ద్వారా పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

# 13మంది సజీవ దహనం

మొదటి పేజీ తరువాయి

వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. బస్సు తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కనిగిరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతిచెందినట్లు తెలుస్తోంది. ముందు భాగంలో ఉన్నవారు ప్రాణాలతో బయటపడ్డారు. మృతుల్లో కనిగిరి, వింజమూరు, ఉదయగిరి ప్రాంతాలకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలాన్ని మార్కాపురం జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. మృతుల వివరాలు.. సీహెచ్ మనోజ్‌కుమార్ (18), వింజమూరు, సీహెచ్ సుజాత (45), వింజమూరు, సీహెచ్ మేఘన (19), వింజమూరు, టి. నరేంద్ర (25), నల్లగొండ్ల, టి. చందన (21), నల్లగొండ్ల, టి. చందు (6), నల్లగొండ్ల , కె. ప్రకాశ్ (17), అయ్యవారిపల్లె, కె.అయ్యన్న (18), (ఎర్రబొట్లపల్లె) వి. గురవయ్య (60), చింతగుంట్ల, కె.అబ్రహం (42), చోడవరం, పి.మహేంద్రరెడ్డి (17), చోడవరం రామచంద్ర ప్రవీణ్ (21), చోడవరం, ఎ.సౌజన్య (22), పెదారికట్ల ఉన్నారు. ఈ ప్రమాదంపై సీఎం చంద్రబాబు,ప్రధాని మోడీ, మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తెలంగాణలోనినిర్మల్ నుంచి నెల్లూరుకు ఈ బస్సు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. బస్సు ప్రమాదంపై మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్ధన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు.





# బస్సు కండిషన్‌పై ముందే హెచ్చరించిన ప్రయాణికులు

**మార్కాపురం, మార్చి 26:** మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర ప్రమాదం బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఇప్పటి వరకు 13 మంది మృతదేహాలను వెలికితీశారు. ప్రమాదం నేపథ్యంలో కీలక విషయం వెల్లడైంది. బస్సు కండీషన్‌పై అందులోని ప్రయాణికులు ముందుగానే ఆందోళన వ్యక్తం చేశారు. కండీషన్ సరిగా లేదని డ్రైవర్‌తో చెప్పారు. దీంతో బస్సు సిబ్బంది యర్రగొండపాలెం వద్ద గంటసేపు నిలిపి మరమ్మతులు చేశారు. అనంతరం బయల్దేరిన కొంత సమయం తర్వాత మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద ఈ ఘోరం జరిగిపోయింది. బస్సు డ్రైవర్‌ను అధికారులు విచారిస్తే స్టీరింగ్ స్ట్రక్ అయిందని చెప్పినట్లు తెలిసింది.

# ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి

## మృతుల కుటుంబాలకు 2లక్షలు, క్షతగాత్రులకు 5వేల పరిహారం

**న్యూఢిల్లీ, మార్చి 26:** ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం సమీపంలో జరిగిన ప్రమాదం అత్యంత విషాదకరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని, ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్‌గ్రేషియా పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి అందిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఈ మేరకు పీఎంఓ కార్యాలయం ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ ప్రమాదంపై స్పందిస్తూ, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించింది. జిల్లా కలెక్టర్, ఎస్పీ స్వయంగా పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం: చింతా డిమాండ్

రాష్ట్రంలో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరగడం బాధాకరమని, మృతుల కుటుంబాలకు రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని కేంద్రమాజీ మంత్రి చింతామోహన్ ప్రభుత్వాన్ని కోరారు. మార్కాపురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బస్సులోని 13 మంది ప్రయాణికులు సజీవదహనమైన విషయం తెలిసిందే. కర్నూలు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గల్ఫ్ యుద్ధం జరిగినప్పుడు అప్పటి ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అక్కడికి వెళ్లి యుద్ధాన్ని ఆపివేశారని, ఆ ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందిందన్నారు. ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్రమోదీ యుద్ధం అపే ప్రయత్నం ఎందుకు చేయడం లేదన్నారు. అమరావతిలో రూ.వేల కోట్లు ఖర్చు చేయడం సరికాదన్నారు.



# చంద్రబాబు దిగ్భ్రాంతి

## ప్రమాదంపై అధికారులతో ఆరా

**అమరావతి, మార్చి 26:** ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై మంత్రులు అనిత, జనార్ధన్ రెడ్డితో పాటు పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా ఎస్పీ, కలెక్టర్‌తో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రమాదం జరిగిన తీరుపై ప్రాథమిక సమాచారాన్ని ముఖ్యమంత్రికి జిల్లా ఎస్పీ, కలెక్టర్ వివరించారు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 35 మంది ప్రయాణికులు ఉన్నారని సీఎంకు తెలిపారు. ఈ దుర్ఘటనలో 13 మంది చనిపోయారని, 22 మంది గాయపడి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికారులు చెప్పారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని ముఖ్యమంత్రికి వివరించారు. హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన ఈ బస్సు జగిత్యాల నుంచి వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదంపై డ్రైవర్‌ను విచారించగా.. తన వాహనం స్టీరింగ్ స్టక్ అయ్యిందని చెప్పాడని.. దీనిపై నిజానిజాలను అధికారులు పరిశీలిస్తున్నారని సీఎంకు తెలియజేశారు. బస్సు పూర్తిగా ఆపోజిట్ రూట్‌లో వెళ్లడం వల్లనే ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నామని అధికారులు వెల్లడించారు. గాయపడిన వారిలో పరిస్థితి విషమంగా ఉన్నవారిని గుంటూరు ఆసుపత్రికి తరలించే ఆలోచనలో ఉన్నామని సీఎంకు జిల్లా కలెక్టర్ తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, బాధిత కుటుంబాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

# బాధితులకు ప్రభుత్వం అండ

## 13 మంది సజీవ దహనం కావడంపై డిప్యూటీ సీఎం ఆవేదన

అమరావతి, మార్చి 26: మార్కాపురం సమీపంలో రాయవరం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 13 మంది ప్రయాణికులు సజీవ దహనమైన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 13 మంది సజీవ దహనం అయ్యారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానని ఏపీ



డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ ప్రమాదానికి గల కారణాలను జిల్లా అధికార యంత్రాంగం నుంచి వివరాలు తీసుకున్నానని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా పవన్ కల్యాణ్ తెలిపారు. టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడం అత్యంత విషాదకరమని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ప్రమాద ఘటనపై సమాచారం అందగానే.. హుటాహుటిన విజయవాడ నుంచి రాయవరానికి హోం మంత్రి అనిత బయలుదేరారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని బాధిత కుటుంబాలకు మంత్రి అనిత భరోసా ఇచ్చారు. ఈ ప్రమాద ఘటన కారణంగా చేపట్టిన సహాయక చర్యలను మంత్రి అనిత ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. సజీవ దహనం ఘటన తీవ్ర ఆవేదనకు గురి చేసిందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హామీ ఇచ్చారు. టిప్పర్‌ను ఢీకొట్టడంతో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడం అత్యంత విషాదకరమని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంపై మంత్రి సత్య కుమార్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో పలువురు మృతి చెందడం ఎంతో బాధ కలిగించిందని టీజీ భరత్ ఆవేదన వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రయాణికులు సజీవ దహనం కావడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. మరికొద్దిసేపటికి స్వస్థలాలకు చేరుకోవాల్సిన ప్రయాణీకులు సజీవ దహనం కావడం మాటలకు అందని విషాదమని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ తెలిపారు. క్షతగాత్రులకు సహకారం అందించాలని ప్రకాశం జిల్లా బీజేపీ నేతలను ఆదేశించామన్నారు.



# బాలకృష్ణకు అరుదైన గౌరవం

మొదటి పేజీ తరువాయి

తగ్గ తనయుడిగా మెప్పించడమే కాకుండా, మాస్ ఎంటర్‌టైనర్లతో బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించడం ఆయనకే చెల్లింది. మార్చి 25న జరిగిన ఈ వేడుకలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా చేతుల మీదుగా బాలయ్య ఈ అవార్డును అందుకున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'భగవంత్ కేసరి' 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాలలో 'ఉత్తమ తెలుగు చిత్రం'గా నిలిచి సంచలనం సృష్టించింది. కళారంగానికి బాలకృష్ణ చేసిన విశేష కృషిని గుర్తిస్తూ 2025లో భారత ప్రభుత్వం దేశ మూడవ అత్యున్నత పౌర పురస్కారం 'పద్మభూషణ్'తో గౌరవించింది. నటుడిగానే కాకుండా సేవా కార్యక్రమాలతో (బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి), రాజకీయ నాయకుడిగా కూడా బాలకృష్ణ తనదైన ముద్ర వేశారు.

# అమరావతి తీర్మానం ఓ డ్రామా

**ప్రజలను మభ్య పెట్టే ఎత్తుగడగా విమర్శలు**

**అవినీతి నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నమని ఆరోపణలు**

**వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి**



**అమరావతి, మార్చి 26(మనసులో మాట):** అమరావతి రాజధాని అంశంపై అసెంబ్లీలో తీసుకువచ్చిన తీర్మానం ఒక డ్రామా మాత్రమేనని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రంగా విమర్శించారు. ప్రజలను మభ్యపెట్టేందుకు ఇది ప్రభుత్వ ఎత్తుగడ అని ఆరోపించారు. వీడియో సమావేశంలో మాట్లాడిన ఆయన, అమరావతి పేరుతో అవినీతి ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం జరుగుతోందన్నారు. అసెంబ్లీలో తీర్మానం చేయాల్సిన అవసరం ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీతో పాటు మండలిని కూడా సమావేశపరచాల్సి ఉండగా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మండలిలో ప్రశ్నలు ఎదుర్కోవాల్సి వస్తుందనే భయంతోనే దానిని పిలవడం లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారని సజ్జల విమర్శించారు. రాజధాని నిర్మాణంపై ఆచరణాత్మక దృష్టికోణం లేకుండా ప్రజల్లో భ్రమలు సృష్టిస్తున్నారని అన్నారు. అమరావతి అభివృద్ధి పేరుతో భారీగా ఖర్చులు చూపిస్తున్నప్పటికీ, ప్రాక్టికల్‌గా పనులు ముందుకు సాగడం లేదని తెలిపారు. రైతుల సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని, వారికి కనీస మౌలిక సదుపాయాలు అందించలేదని విమర్శించారు. రాజధాని నిర్మాణం కోసం భారీ అప్పులు తీసుకుంటూ, పారదర్శకత లేకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అమరావతి పనుల్లో వివరాలు వెల్లడించకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని సజ్జల పేర్కొన్నారు. అమరావతి పేరుతో రైతులను మోసం చేస్తున్నారని, ప్రజల భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# ఎర్రచందనం అక్రమ రవాణా కేసు

**వైసీపీ నేతకు జైలు శిక్ష విధించిన కోర్టు**

**చిత్తూరు, మార్చి 26:** శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వైసీపీ నాయకుడికి తిరుపతి ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఎర్రావారిపాలెం మండలం యనమలవారిపల్లెకు చెందిన ఉటుకూరి చెంగల్‌రెడ్డి, తిమ్మసముద్రానికి చెందిన వెంకట్‌రెడ్డి 2015వ సంవత్సరంలో శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డారు. వీరిపై భాకరాపేట స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. చెంగల్‌రెడ్డిపై నేరం రుజువు కావడంతో తిరుపతి ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి రెండేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఇ-బిస2.తూణజరిమానా చెల్లించకపోతే మరో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించాల్సివుంటుందన్నారు. ఈ కీలకమైన కేసు విచారణ, పర్యవేక్షణ, కోర్టు లైజనింగ్‌లో కృషి చేసిన డీఎస్పీ ప్రసాద్, స్పెషల్ ప్రాసిక్యూటర్ అమరనారాయణ, అప్పటి ఎస్ఐ నెట్టి కంఠయ్య, ప్రస్తుత సీఐ సత్యనారాయణ, ఎస్ఐ కృష్ణయ్య, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ హరినాథ్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ నరసింహులును ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు. శిక్ష పడిన చెంగల్‌రెడ్డి భార్య రెడ్డెమ్మ ప్రస్తుతం ఎర్రావారిపాలెం ఇన్‌చార్జ్ ఎంపీపీగా వుండగా చెంగల్‌రెడ్డి గతంలో మండల వైసీపీ అధ్యక్షుడిగా పనిచేశారు. ఈయనపై పలు ఎర్రచందనం అక్రమ కేసులు నమోదయ్యాయి.

# పంటపొలాల్లోనే ఏనుగుల తిష్ట

**చిత్తూరు, మార్చి 26:** చంద్రగిరి మండలం, ఎగువ కూచివారిపల్లె పంట పొలాల్లో పగలు కూడా ఏనుగులు తిష్ట వేస్తున్నాయి. దీంతో రైతులు విలవిలలాడిపోతున్నారు. కొన్ని రోజులుగా ఏనుగుల మంద గ్రామంలోని పంట పొలాలపై పడి బీభత్సం సృష్టిస్తోంది. సాధారణంగా రాత్రి వేళల్లో వచ్చే ఏనుగులు, ఇప్పుడు ఏకంగా పట్టపగలే పొలాల్లో తిష్టవేస్తుండటంతో రైతులు ప్రాణభయంతో వణికిపోతున్నారు. బుధవారం ఎగువ కూచువారి పల్లె రైతుల పొలాల్లో ఏనుగులు మామిడి తోటలు, ఇతర పంటలను తొక్కి వేయడమే కాకుండా, చెట్ల కొమ్మలను విరిచివేసి భారీ నష్టాన్ని కలిగించాయి. సాగునీటి పైపులను, మోటార్లను సైతం ధ్వంసం చేస్తున్నాయి. అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఏనుగులను అడవిలోకి మళ్లించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ-స్తులు డిమాండ్ చేస్తున్నారు. పంట నష్టపోయిన తమకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

# గ్యాస్, పెట్రోలు, డీజిల్ కొరత లేదు

- నెల రోజుల్లో లక్ష పీఎన్జీ కనెక్షన్లు లక్ష్యం
- 24 గంటల్లో పీఎన్జీ కనెక్షన్ లకు అనుమతులు ఇస్తాం.
- సోషల్ మీడియాలో మాత్రమే గ్యాస్, పెట్రోల్ కొరత అంటూ అబద్ధాలు ప్రచారం
- పౌరసరఫరాల శాఖా మంత్రినాదెండ్ల మనోహర్




**అమరావతి, మార్చి 26:** రాష్ట్రవ్యాప్తంగా నెల రోజుల్లో లక్షకు పైగా పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్లు అందించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నామని రాష్ట్ర పౌర సరఫరాలు,ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ తెలిపారు.రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించిన ముఖ్య నిర్ణయమైన పీఎన్జీ కనెక్షన్ల పెంపుపై ఏపీ సచివాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని విజయవాడ,గుంటూరు, నెల్లూరు,కాకినాడ,విశాఖపట్నం, తిరుపతి తదితర నగర ప్రాంతాల్లోని ఎల్పీజీ సిలిండర్లు వినియోగిస్తున్న వినియోగ దారులను ఆయా నగరాల్లో పైప్డ్ నేచురల్ గ్యాస్ (పిఎన్‌జీ) వైపు మళ్లించే చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పిఎన్‌జీ ద్వారా గ్యాస్ నిరంతర సరఫరా అందుబాటులో ఉండడంతో పాటు అపార్ట్‌మెంట్లు, పారిశ్రామిక యూనిట్లు ఈ సదుపాయాన్ని వినియోగిస్తే కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు లభిస్తాయని వివరించారు. అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుపతి,విజయవాడ కనకదుర్గ దేవస్థానం,శ్రీ కాళహస్తి, అన్నవరం,సింహాచలం దేవాలయాల్లో కూడా పీఎన్జీ కనెక్షన్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంతేకాకుండా అన్న క్యాంటిన్లకు కూడా పీఎన్జీ కనెక్షన్లు అందించాలన్న నిర్ణయం తీసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పీఎన్జీ కనెక్షన్లు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు.అందులో భాగంగానే పీఎన్జీ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకున్న అపార్ట్ మెంట్లు,హోటళ్లు తదితర కమర్షియల్ యూనిట్లు, పారిశ్రామిక యూనిట్లకు 24 గంటల్లో కనెక్షన్లు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.అవసరమైతే ఆటోమేటిక్ అనుమతి వ్యవస్థను అమలు చేస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం జీఎస్టీ 5 శాతం నుండి 25 శాతంకు పెంచడం వల్లే పీఎన్జీ వినియోగంపై వినియోగదారులు ఆసక్తి చూపలేదని మంత్రి నాదెండ్ల మనోహర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.దీపం సబ్సిడీ పథకాన్ని పీఎన్జీ వినియోగదారులకు కూడా వర్తింపజేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దీపం పథకం కింద నాలుగు నెలలకు ఒకసారి ఉచిత సిలిండర్ అందిస్తుండగా, పిఎన్‌జీ వినియోగదారులకు నిబంధనల మేరకు రెండు నెలలకు ఒకసారి సబ్సిడీ ప్రయోజనం అందే విధంగా మార్పులు చేయనున్నట్లు వెల్లడించారు. మూడు సిలిండర్లకు సంబంధించిన రూ.2400 డిబిటి మొత్తాన్ని పీఎన్జీ వినియోగదారులకు బదిలీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 94 లక్షల దీపం పథకం లబ్ధిదారులు ఉన్నారన్నారు. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న వదంతులను ఖండిస్తూ,రాష్ట్రంలో ఎక్కడా గ్యాస్ కొరత లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.ప్రస్తుతం ప్రతి రోజూ సుమారు 2 లక్షల 70 వేల గ్యాస్ సిలిండర్లు సరఫరా జరుగుతున్నాయని చెప్పారు. అయితే గ్యాస్ కొరత అంటూ సోషల్ మీడియాలో వదంతులు ప్రచారం కావడంతో వినియోగదారులు అవసరం లేకపోయినా గ్యాస్ సిలిండర్ లు బుక్ చేయడంతో కొంత ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయన్నారు.కాని నేడు పరిస్థితి అదుపులోకి వచ్చిందన్నారు.సాధారణంగా రోజుకు 2.70 లక్షల నుండి 2.80 లక్షల సిలిండర్లు డెలివరీ అవుతున్నాయని, ఒక్కో రోజు 3.30లక్షల సిలిండర్లు కూడా డెలివరీ చేశామని వివరించారు. గ్యాస్,ఆయిల్ బ్లాక్ మార్కెట్ కు పాల్పడినా,ధరలు పెంచి అమ్మకాలు చేసినా కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్ గౌర్ పాల్గొన్నారు.

# సదరం' సర్టిఫికేట్ల కోసం దరఖాస్తుల వెల్లువ

- నూతన సాఫ్ట్వేర్ వినియోగంతో సమస్యలకు చెక్
- 57,452 మంది దరఖాస్తు
- కొనసాగుతున్న స్లాట్ బుకింగ్
- 30వ తేదీ నుంచి 110 అనుపత్రుల్లో వైద్య శిబిరాలు
- డిజిటల్ విధానంలో ధ్రువపత్రాల జారీ
- 'డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు వెల్లడి




**అమరావతి, మార్చి 26:** వైకల్య నిర్ధారణ పరీక్షల కోసం 57,452 మంది 'సదరం సర్టిపికేట్ల కోసం దరఖాస్తు చేశారు. మొత్తం 110 ఆసుపత్రుల్లో మార్చి 30 నుంచి మే నెలాఖరు వరకు 80,653 మందికి పరీక్షలు చేసేందుకు స్లాట్ బుకింగ్ కోసం బుధవారం నుంచి అవకాశమివ్వగా గురువారం సాయంత్రం వరకు 57,452 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 41వేల మంది తొలిసారిగా దరఖాస్తు చేసిన వారు ఉన్నారని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు వెల్లడించారు. మిగిలిన వారు గతంలో వైకల్య నిర్ధారణ పరీక్షలకు హాజరై ఫలితాలపై అప్పీలు చేసుకున్నారని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 30 నుంచి మే నెలాఖరు వరకు నిర్దేశించిన తేదీల్లో వైద్య పరీక్షలను రాష్ట్రంలో ఎంపిక చేసిన 110 అసుపత్రుల్లో పరీక్షలు జరుపుతామని తెలిపారు. వైద్యుల అందుబాటు, ఇతర కారణాల దృష్ట్యా ప్రతి సోమవారం లేదా మంగళవారం మాత్రమే అసుపత్రుల్లో పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. అప్పీళ్ళ చేసుకునే విధానంలో ఈ సారి కొత్త విధానాన్ని అధికారులు అమలుచేస్తున్నారు. అప్పీళ్లు చేసుకునే వారు ఆన్లైన్లో తొలుత పొందిన పూర్వ ఐడిని ఆసుపత్రులకు వెళ్లి తొలగింపచేసుకుని, ఆన్లైన్లో మళ్ళీ దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. దీనివల తొలిసారిగా దరఖాస్తు చేసుకునే వారికి 'స్లాట్' బుకింగ్ లో ప్రాధాన్యం పెరిగింది ఇంతకుముందు అప్పీల్ చేసుకునే వారికి అంతకుముందు జనరేటు అయిన ఐడీవల్ల స్లాట్ బుకింగ్లో ప్రాధాన్యం పొందుతూ వచ్చారు. సదరం సర్టిఫికెట్ల జారీ కోసం కొత్తగా రూపొందించిన సాఫ్ట్వేర్ వల్ల అప్లికేషన్ ప్రాసెసింగ్లో వేగం పెరిగింది. చివరిగా 2025 డిసెంబరు 31వ తేదీ వరకు మాత్రమే 'స్లాటు' విడుదల చేశారు తరువాత మళ్లీ స్లాటు బుకింగ్ కు ఇ ప్పుడే ప్రభుత్వం అవకాశాన్ని కల్పించింది. మరోవైపు దివ్యాంగుల సంక్షేమం కోసం సదరం సర్టిఫికేట్ల జారీ ప్రక్రియలో కూటమి ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెచ్చింది. 21 రకాల వైకల్య ధ్రువీకరణ పత్రాలను ఇవ్వనున్నారు. ఇందులో కొత్తగా కలిపిన 5 రోగాలు (అమ్ల దాడి బాధితులు, స్పీచ్ అండ్ లాంగ్వేజ్ డిసేయిలిటీ, స్పెసిఫిక్ లెర్నింగ్ డిసేబిలిటీ, ఆటిజం, స్పెక్ట్రమ్ మల్టీపుల్ డిసేబిలిటీస్) ఉన్నాయి మిగిలిన వాటితోపాటు హీమోఫీలియా, తలసేమియా వంటి వ్యాధులకు కూడా ద్వారానే సర్టిఫికెట్లు జారీచేయనున్నారు. నడవడంలో సమస్య, కాళ్లు లేదా చేతులు సరిగ్గా లేకపోవడం, (లోకోమోటార్-ఓహెచ్) కేటగిరిలో అత్యధికంగా 31వేలు, వినికిడి లోపం కేటగిరిలో 8వేలు, కళీటి చూపు సమస్యతో వచ్చిన దరఖాస్తులు 6వేల వరకు ఉన్నాయి. తరువాత మందబుద్ధి, మానసిక వ్యాధుల కేటగిరిలో దరఖాస్తులు ఎక్కువగా వచ్చాయి. అత్యధిక దరఖాస్తు కడప జిల్లాలో 3,240 గుంటూరు-3,034 పల్నాడు జిల్లాలో 2,860, చిత్తూరు జిల్లాలో 2733, తిరుపతి జిల్లాలో 2730 చొప్పున దరఖాస్తులు వచ్చాయి తక్కువగా పోలవరం జిల్లాలో 251 మన్యం-522, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 812, మార్కాపురం జిల్లాలో 870, బాపట్ల జిల్లాలో 900 చొప్పున దరఖాస్తులు ఇప్పటివరకు వచ్చాయి

# రైతన్నల సంక్షేమమే లక్ష్యం..

- మరింత అంకితభావంతో పనిచేస్తా
- మంత్రి అచ్చెన్నాయుడు
- సచివాలయంలో సీఎం చంద్రబాబు , మంత్రి లోకేష్ సమక్షంలో మంత్రి అచ్చెన్న పుట్టినరోజు వేడుకలు



**అమరావతి, మార్చి 26:** వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పుట్టినరోజు సందర్భంగా అమరావతిలోని సచివాలయంలో సీఎం ఛాంబర్‌లో మంత్రుల సమక్షంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా కేక్ కట్ చేయించి మంత్రి అచ్చెన్నాయుడికి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే యువనేత, మంత్రి నారా లోకేష్ సమక్షంలో క్యాబినెట్ మంత్రులంతా కలిసి కేక్ కట్ చేసి మంత్రి అచ్చెన్నాయుడికి తినిపిస్తూ ఆత్మీయ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అచ్చెన్నాయుడు చేసిన కృషిని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. సుదీర్ఘకాలంగా ఎమ్మెల్యేగా ప్రజల అభ్యున్నతికై నిత్యం ఆలోచిస్తూ, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఆయా శాఖల అభివృద్ధికి పాటుపడి రాష్ట్ర పురోగతికి బాటలు వేసిన నాయకుడిగా ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, రాష్ట్ర క్యాబినెట్ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సమక్షంలో తన జన్మదిన వేడుకలు జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి తనపై ప్రత్యేక వాత్సల్యంతో స్వయంగా కేక్ కట్ చేయించి ఆశీర్వదించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన యువనేత నారా లోకేష్, మంత్రివర్గ సహచరులు, ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి ఆత్మీయత, ఆశీస్సులు తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తున్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, రైతన్నల సంక్షేమం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



సంపాదకీయం

# ట్రంప్ మూర్ఖానికి ప్రపంచదేశాలు మూల్యం!

అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఈ సంవత్సరపు అతిపెద్ద విలన్లుగా ప్రపంచంలో అవతరించారు. తమ యుద్ధ దాహానికి ప్రపంచాన్ని బలి తీసుకున్నారు. ఆయుధ సంపత్తి ఉందికదా అని ఇరాన్‌పై విచ్చలవిగిగా జరిపిన బాంబు దాడిలో ఇప్పటికే ఇరాన్ బాగా దెబ్బతింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ దేశాలు కూడా దెబ్బిన్నాయి. ఈ క్రమంలో ఏం సాధించారో ట్రంప్ ప్రపంచానికి చెప్పాలి. గతంలో ఇరాక్‌లో ఇలాంటి దడి చేసి సద్దాం హెస్సేన్‌ను ఉరేశారు. ఇక్కడ ఖమేనీని చంపేశారు. వీరి యుద్ధాలు ప్రపంచానికి సంకటంగా మారాయి. ట్రంప్ తీరుతో ప్రపంచం కొరివితో తలగోక్కున్నట్లుగా తయారయ్యింది. ఇరాన్‌ను లొంగదీసుకుంటానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. క్రమంగా వెనక్కి జారుకున్నారు. చర్చలు జరుగుతు న్నాయని, ఐదు రోజులపాటు యుద్ధానికి విరామం ఇస్తున్నామని ప్రకటించారు. అయితే, ఇరాన్ మాత్రం.. యుద్ధం మొదలైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ.. తమకూ అమెరికాకు మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని, తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. మీరు దాడులు మొదలు పెట్టి మీరే షరతులు పెడతారా అని నిలదీసింది. మేమూ షరతలు పెడతామని చెప్పింది. మొత్తమ్మీద, ట్రంప్ మాటలకు విశ్వసనీయత లేద ని, రోజుకో మాట మాట్లాడటమే ఆయన తీరని మరోసారి రుజువైంది. ఏదేమైనా.. ట్రంప్ వెనక్కి తగ్గటం మాత్రం కాదనలేని వాస్తవం. ట్రంప్ తీరుపై స్వదేశంలోనూ తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇజ్రాయిల్ కోల్పోయిందేమీ లేదు క ఆనీ, అమెరికా భారీగా నష్టాన్ని మూటగట్టుకుంది. ఓ రకంగా చెప్పాలంటే యుద్ధంలో ఇరాన్ గెలిచిందనే చెప్పాలి. ఇరాన్ మీద కయ్యానికి కాలు దువ్వినప్పుడు అమెరికా-ఇజ్రాయెల్ లకు ఓ స్పష్టమైన లక్ష్యం లేదు. ఖమేనీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని పడగొడతామని ఒకసారి, ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయకుండా చూడటం అని మరోసారి, ఇరాన్ నుంచి అమెరికాకు ముప్పు పొంచి ఉందని, ఆ దేశాన్ని లొంగదీసుకుంటామని ఇంకోసారి.. ఇలా పూటకో మాట చెప్పారు ట్రంప్. మరోవైపు, తమ మీద రుద్దిన ఈ యుద్ధాన్ని ఎదుర్కొని తమ దేశ సమగ్రతను కాపాడుకునే ఏకైక, స్పష్టమైన లక్ష్యంతో ఇరాన్ యుద్ధంలోకి దిగింది. అంతులేని యుద్ధాలకు ముగింపు పలుకుతానని, అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అమెరికాకు ఏ విధంగానూ అవసరం లేని యుద్ధం చేస్తున్నారన్న భావన అమెరికన్లలో వ్యాపించింది. తాము కట్టిన పన్నుల్ని నెతన్యాహూ కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, అమెరికాలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత పెరిగాయి. స్థిరచిత్తం లేని ట్రంప్ మాటలతో, చేతలతో అమెరికా అధ్యక్ష పదవి ఓ జోకులాగా తయారైంది. స్వయంగా ట్రంప్ మద్దతుదారులు కూడా ఈ యుద్ధాన్ని సమర్థించటం లేదు. సర్వేల్లో ట్రంప్ ప్రజాదరణ రోజురోజుకీ దిగజారుతోంది. మరోవైపు, ఈ ఏడాది చివర్లో అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్నాయి. అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం సానుకూలంగా లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, తాజాగా వెనక్కి తగ్గారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనెజువెలాలో అధ్యక్షుడు మదురో అధికారిక నివాసంపై దాడి చేసి రాత్రికి రాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకొచ్చిన ట్రంప్.. ఇరాన్ మీద కూడా అదే ఎ÷-లాన్ అమలు చేయాలని భావించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో సైనిక, పౌర ఉన్నతాధికారులతో సమావేశమైన తరుణంలో వారి మీద అమెరికా, ఇజ్రాయెల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి. వారిని హత్య చేసి యుద్ధం ప్రారంభించాయి. ఖమేనీ హత్య తర్వాత.. అప్పటి వరకూ ఉన్న అంతర్గత విభేదాలు, ప్రభుత్వం మీద ఉన్న అసమ్మతిని కూడా పక్కనపెట్టి.. దేశ పరిరక్షణకు యావత్ ఇరాన్ ఒక్కటైంది. ఆ దేశంలోని ప్రతీ పట్టణంలో.. ఓవైపు క్షిపణులు, బాంబులు పడుతున్నా కూడా బెదరకుండా.. రోడ్ల మీదికి పెద్ద సంఖ్యలో వచ్చి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలు జరిపారు. ఇప్పటికీ ఇవి కొనసాగుతున్నాయి. ఇరాన్ బలాబలాలేమిటి అన్నది సమగ్రంగా సమీక్షించకుండానే ట్రంప్ ఈ యుద్ధంలోకి దిగారు. అమెరికా సైన్యాధికారులతో సంప్రదించలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నేతృత్వంలోని శక్తిమంతమైన యూదు లాబీ మాటలువిని ట్రంప్ యుద్ధం నిర్ణయం తీసుకున్నారని స్వయంగా అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్ జో కెంట్ వెల్లడించి నిరసనగా పదవికి రాజీనామా చేశారు. గల్ఫ్ మొత్తానికి యుద్ధాన్ని విస్తరిస్తుందని ట్రంప్, నెతన్యాహు ఊహించి ఉండరు. ఇక హొర్ముజ్ జలసంధిని అడ్డుకోవటం ద్వారా ఇరాన్ తన వద్ద ఉన్న బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించింది. దీంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచం మీద పడింది. దీనికి ట్రంప్ దూకుడే కారణం. ప్రపంచం యావత్తూ గ్యాస్, ఇంధనాల కొరతతో అల్లుడుతోంది. ఆయా దేవాల ఆర్థిక స్థితి దారుణంగా పడిపోయింది. ఇప్పట్లో ఈ నష్టాల నుంచి కోలుకోవడం ఎవరికైనా కష్టమే.



డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# ప్రపంచ దేశాలకు భారీ ఊరట

- తెరుచుకున్న 'హర్మూజ్' జలసంధి!
- భారత్ సహా మిత్ర దేశాల సరుకు రవాణాకు ఇరాన్ గ్రీన్ సిగ్నల్
- రంగంలోకి దిగిన ఐక్యరాజ్యసమితి..
- చమురు, గ్యాస్ రవాణా కష్టాలకు చెక్
- ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ అధికారిక ప్రకటన



**టెహ్రాన్/ముంబై, మార్చి 26 (మనసులో మాట):** మధ్యప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన 'హర్మూజ్' జలసంధిని తిరిగి తెరుస్తున్నట్లు ఇరాన్ సంచలన ప్రకటన చేసింది. భారత్‌తో పాటు చైనా, రష్యా, ఇరాక్, పాకిస్తాన్ వంటి మిత్ర దేశాలకు చెందిన సరుకు రవాణా నౌకల రాకపోకలకు తక్షణమే అనుమతి ఇస్తున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి వెల్లడించారు. ఈ మేరకు ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ గురువారం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. హర్మూజ్ జలసంధిని మూసివేయడం వల్ల ప్రపంచవ్యాప్తంగా చమురు, గ్యాస్ రవాణా స్తంభించిపోయి సామాన్య ప్రజలు తీవ్ర అభద్రతా భావానికి గురవుతున్నారని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధ వాతావరణాన్ని తగ్గించి, జలసంధిని తెరవాలని ఆయన చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఇరాన్, ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మధ్యప్రాచ్యంలో యుద్ధాన్ని తక్షణమే ముగించాలని అమెరికా, ఇజ్రాయెల్‌లను కూడా గుటెర్రెస్ ఈ సందర్భంగా కోరారు. "సంఘర్షణ పరిణామాలను తగ్గించడానికి పోరాటాన్ని ముగించడమే సరైన నిర్ణయం" అని ఆయన పేర్కొన్నారు.

### భారత ఆర్థిక వ్యవస్థకు మేలు

ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే చమురులో సుమారు 20 శాతం ఈ మార్గం గుండానే వెళ్తుంది. జలసంధి పునరుద్ధరణతో అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంధన ధరలు స్థిరపడే అవకాశం ఉంది. ముఖ్యంగా భారత్‌కు చమురు దిగుమతులు సులభతరం కావడంతో పాటు ఎగుమతి రంగంపై ఉన్న ఒత్తిడి కూడా తగ్గనుంది. ఈ నిర్ణయం పట్ల అంతర్జాతీయ వాణిజ్య వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# అమెరికాను ఎదుర్కొనేలా ఇరాన్ ఎత్తులు

- ఖర్గ్ ఐలాండ్‌లో భారీగా మందుపాతరలు

**టెహ్రాన్, మార్చి 26:** ఇరాన్‌కు అత్యంత కీలకమైన ఖర్గ్ ఐలాండ్‌ను స్వాధీనం చేసుకునే ఉద్దేశంతో పర్షియన్ గల్ఫ్‌లో అమెరికా తన బలగాలను మోహరిస్తోందని వార్తలు వస్తున్న ఈనేపథ్యంలో ఖర్గ్‌ను రక్షించుకునేందుకు ఇరాన్ సిద్ధమైంది. ఇందుకోసం అమెరికా దళాలను అక్కడ అడుగుపెట్టనీయకుండా ఇరాన్ భారీగా మందు-పాతరలు అమర్చినట్లు సమాచారం. వాటితో విధ్వంసకర ఉచ్చులు పన్నుతోందని తెలుస్తోంది. అంతేకాకుండా అక్కడికి భారీగా బలగాలను కూడా తరలిస్తున్నట్లు అంతర్జాతీయ వార్తా కథనం వెల్లడించింది. హర్మూజ్ జలసంధిని తెరిపించేలా ఒత్తిడి తెచ్చేందుకు ఖర్గ్‌ను ఓ సాధనంగా వాడాలని ట్రంప్ యంత్రాంగం యోచిస్తోంది. పశ్చిమాసియా ప్రాంతంలోని ఓ దేశం సహకారంతో ద్వీపాలను ఆక్రమించు కోవాలని మా శత్రువులు సన్నాహాలు చేస్తున్నారన్న నిఘా సమాచారం ఉంది. శత్రువుల



కదలికలను మేం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. శత్రువు ఒక్క అడుగు ముందుకువేసినా.. పశ్చిమాసియాలోని ఆ దేశంలోని కీలక మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఎడతెగని దాడులు చేస్తాం అని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఎంబీ ఘలిబాఫ్ ఇప్పటికే హెచ్చరికలు చేశారు. అమెరికా సైనికులు, కమాండర్ల ఆచూకీ చెప్పండంటూ పశ్చిమాసియా దేశాలకు ఇరాన్ (ఎసజీని) విజ్ఞప్తి చేసింది. అమెరికా స్థావరాలపై తాము దాడులు చేస్తుండటంతో అక్కడున్న యూఎస్ సైనికులు ఇతర ప్రాంతాల్లో ఆశ్రయం పొందుతున్నారని ఇరాన్ వెల్లడించింది. పశ్చిమాసియా దేశాల ప్రజలు వారి ఆచూకీని వెల్లడించాలని కోరుతున్నాం. అలాగే మీ భద్రత కోసం వారిని బహిష్కరించండని అడిగింది. తమ దాడుల్లో దెబ్బతిన్న అమెరికా స్థావరాలు నిర్జన ప్రాంతాలుగా మారాయని పేర్కొంది. 13 సైనిక స్థావరాలు దెబ్బతిన్నాయని వెల్లడించింది. భూతల దాడుల వార్తల నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్ సైన్యాన్ని ఇరాన్ హెచ్చరించింది. నెతన్యాహు, ట్రంప్ చేస్తోన్న మోసానికి మీ పిల్లలను బలిచేయకండంటూ హెచ్చరించింది.


# నిలకడగా సోనియా ఆరోగ్యం

### హెల్త్ బులిటిన్ విడుదల



**న్యూఢిల్లీ, మార్చి 26:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. మార్చి 24వ తేదీ రాత్రి 10.22 గంటల ప్రాంతంలో జ్వరం కారణంగా ఆమె న్యూఢిల్లీలోని సర్ గంగారాం ఆస్పత్రిలో చేరారు. ప్రత్యేక వైద్యుల బృందం పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలోనే సోనియా ఆరోగ్యానికి సంబంధించి గంగారాం ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ విజయ్ స్వరూప్ గురువారం హెల్త్ బులిటిన్ విడుదల చేశారు. సోనియా ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని తెలిపారు. చికిత్సకు సోనియా ఆరోగ్యం సహకరిస్తోందని వెల్లడించారు. ఆమెకు సీనియర్ డాక్టర్ల బృందం చికిత్స అందిస్తోందని, ఇంకా పర్యవేక్షణ అవసరం ఉందని తెలిపారు. కాగా, డాక్టర్లు సిస్టమేటిక్ ఇన్‌ఫెక్షన్‌ను నయం చేయడానికి సోనియాకు యాంటీ బయాటిక్స్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మరికొన్ని రోజులు ఆమెను ఆస్పత్రిలోనే ఉంచి చికిత్స అందించే అవకాశం ఉంది.

# రష్యా నుంచి ఇరాన్‌కు డ్రోన్లు



**ఢిల్లీ, మార్చి 26(మనసులో మాట):** అమెరికా-ఇజ్రాయెల్‌తో యుద్ధం చేస్తోన్న ఇరాన్‌కు రష్యా నుంచి సహాయం అందుతున్నట్లు తెలుస్తోంది. ఆ దేశానికి పుతిన్ ప్రభుత్వం దశలవారీగా డ్రోన్లను డెలివరీ చేస్తోందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ నెలాఖరుకు ఆ రవాణా పూర్తికానుందని వెల్లడించాయి. డ్రోన్లతో పాటు ఆహారం, ఔషధాలను కూడా పంపిస్తోందని రాసుకొచ్చాయి. 'ఇరాన్ అభివృద్ధి చేసిన డ్రోన్లను రష్యా తయారుచేస్తోంది. వాటిని ఉక్రెయిన్ యుద్ధంలో ఉపయోగిస్తోంది. ఇరాన్ సైనిక సామర్థ్యాలను బలోపేతం చేసే ఉద్దేశంతో ఈ షిప్‌మెంట్లు చేస్తోంది' అని పశ్చిమదేశాల నిఘా సమాచారాన్ని ఉటంకించాయి. అమెరికా యుద్ధవిమానాలు, యుద్ధనౌకలు, సైనిక స్థావరాల గురించి ఇరాన్ కు రష్యా 'రియల్ టైమ్ ఇంటెలిజెన్స్' సహకారం అందిస్తోందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఆ సమాచారాన్ని ఇరాన్‌కు రష్యా చేరవేస్తోందని వాటి సారాంశం. ఇక తాజా కథనాలపై రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ప్రతినిధి స్పందించారు. 'ప్రస్తుతం చాలా నకిలీ వార్తలు ప్రచారంలో ఉన్నాయి. ఇక్కడ ఒకటి మాత్రం వాస్తవం. ఇరాన్ నాయకత్వంతో మా సంప్రదింపులు కొనసాగిస్తున్నాం' అని స్పష్టం చేశారు.

### ఇరాన్‌లోని రష్యా ఉద్యోగులు వెనక్కి..

ఇరాన్‌లోని బుషెహర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్ నుంచి తన ఉద్యోగులను రష్యా వెనక్కి రప్పించింది. మంగళవారం ఈ ప్లాంట్‌పై క్షిపణి పడిన నేపథ్యంలో 163 మంది సిబ్బందిని అక్కడినుంచి తరలించింది. ఈ ప్లాంట్‌ను నిర్మించింది రష్యానే. మిగతా యూనిట్ల నిర్మాణం కోసం అక్కడ కొందరు సిబ్బంది పనిచేస్తున్నారు. అయితే యుద్ధం ప్రారంభమైన దగ్గరినుంచి అక్కడ కార్యకలాపాలను నిలిపివేసింది.

# నేడు సీఎంలతో ప్రధాని 'వార్' మీటింగ్!

- ఇరాన్ యుద్ధం, చమురు సంక్షోభంపై అత్యవసర సమీక్ష
- సాయంత్రం 6:30 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భేటీ
- చమురు భద్రత, విదేశీ భారతీయుల రక్షణపై కీలక చర్చ
- ఎన్నికల రాష్ట్రాల సీఎంలకు మినహాయింపు.. అధికారులతో కేంద్రం సమన్వయం

**న్యూఢిల్లీ, మార్చి 26 :** పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు, ఇరాన్ సంక్షోభం నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ రంగంలోకి దిగారు. యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అస్థిరత భారత్‌పై చూపుతున్న ప్రభావాన్ని అంచనా వేసేందుకు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో శుక్రవారం ఆయన అత్యవసర సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం 6:30 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ భేటీ జరగనుంది. దేశవ్యాప్తంగా చమురు సరఫరా, నిత్యావసరాల ధరల స్థిరీకరణ మరియు విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల రక్షణే ప్రధాన అజెండాగా ఈ సమావేశం సాగనుంది. యుద్ధం వల్ల చమురు కొరత ఏర్పడకుండా తగిన ప్రణాళికలు రూపొందించడం, సరఫరా మార్గాలను సురక్షితంగా ఉంచడం వంటి అంశాలపై ప్రధాని రాష్ట్రాలకు దిశానిర్దేశం చేయనున్నారు. అంతర్జాతీయ పరిణామాలు ఎలా ఉన్నా, స్థానికంగా ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవాలని, కేంద్ర-రాష్ట్రాలు 'టీమ్ ఇండియా'గా ఐక్యంగా ఉండి ఏలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని మోదీ పిలుపునివ్వనున్నారు. ప్రధానంగా చమురు భద్రత (ాఅశ్రీ ావఎబతీఈఎ) విషయంలో రాష్ట్రాలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై చర్చించనున్నారు.

### ఎన్నికల రాష్ట్రాలకు ప్రత్యేక వెసులుబాటు..

ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సమావేశానికి దూరంగా ఉండే అవకాశం ఉంది. అయితే, పాలనాపరమైన ఇబ్బందులు కలగకుండా ఆ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో కేంద్ర క్యాబినెట్ సెక్రటేరియట్ విడిగా సమావేశం కానుంది. కేంద్రం తీసుకోబోయే కీలక నిర్ణయాలను, కార్యాచరణను అధికారులకు వివరించనున్నారు. ముఖ్యమంత్రులతో భేటీ అనంతరం, దేశంలో నెలకొన్న



తాజా పరిస్థితులపై ప్రధాని మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. యుద్ధం వల్ల తలెత్తే ఆర్థిక భారానికి సంబంధించి ధరల స్థిరీకరణ నిధి వినియోగంపై కూడా ఈ సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక






# అధ్యక్షా...

# నా నియోజకవర్గంలో..



- పునర్విభజనతో పెరుగుతోన్న ఆశావహులు
- యువనేతల మదిలో మోగుతోన్న గంట
- రంగంలోకి ద్వితీయశ్రేణి నాయకగణం
- అందరి చూపు మహిళా రిజర్వేషన్ బిల్లుపైనే
- మహిళల ఓట్లు అధికంగా ఉన్న సెగ్మెంట్లతోనే తంటా
- మహిళాకోటాతో బడానేతల్లో సీట్లు తారుమారు
- పునర్విభజనతో ప్రజలపై పెను భారం

**అమరావతి, పొలిటికల్ బ్యూరో, (మనసులోమాట)**

అధ్యక్షా..నా నియోజకవర్గంలో...అంటూ పిలవాలని తహతహలాడే నేతలకు కేంద్రం బొనంజా లాంటి వార్త అందించడంతో గత రెండు రోజులుగా యువనేతలు ఆనంద పరవశులవుతున్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలు 50 శాతం పెరగనున్నట్లు కేంద్రం సూత్రప్రాయంగా వెల్లడించింది.దీంతో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 175 అసెంబ్లీ నియోకవర్గాలు 263, పార్లమెంట్ నియోజకవర్గాలు 25 నుంచి 38 పెరగనున్నాయి.అదే విధంగా మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా పెట్టనున్నట్లు కేంద్రం ప్రకటించింది. దీంతో దేశ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.మహిళాబిల్లు పాసయితే 33 శాతం చట్ట సభలలో మహిళలకు సీట్లు రానున్నాయి.ఫలితంగా మహిళలకు చట్ట సభలలో ప్రాధాన్యత లభిస్తుంది.2029 నుంచి పునర్విభన అమలులోకి రానుందని భావిస్తున్న నేపథ్యంలో రాష్ట్రం వ్యాప్తంగా రాజకీయ వేడి మెదలైంది. ఇప్పటికే వైసిపి అధినేత జగన్ పునర్విభన అంశాన్ని స్వాగతిస్తూ కేంద్రం శుభవార్త తెచ్చిందని నేతలకు తెలియజేయడం ద్వితీయ శ్రేణి నేతలకు అవకాశంగా జగన్ చెప్పటంతో ఆపార్టీ నేతల్లో ఆశలు చిగురించాయి. అదే విధంగా కూట మి పార్టీలలో సైతం ఆనందం కనిపిస్తోంది. ముఖ్యంగా టిడిపిలో ఆశావహులు అధికంగా ఉండే చాన్సు ఉంది. జనసేన ఇప్పటికే కొంత మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇదిలా ఉండగా, పునర్విభజన కారణంగా ఏ పార్టీకీ మేలు చేకూరుందా అన్న చర్చ ఇప్పటికే మొదలైంది. సెపాజిస్టులు ఎవరికి అనుకూలంగా మారుతుందో లెక్కలు వేసుకుంటున్నారు.263 సీట్లు అంటే అషామాషి కాదన్న భావన ఉన్నప్పటికీ ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రతిపక్షం కూడా బలంగానే ఉంటుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. జిల్లాకు మూడు నుంచి నాలుగు పెరిగే అవకాశం పునర్విభజన ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న అనేక మంది ఆశావహులకు కేంద్రం చెప్పిన తీపి కబురుతో రణరంగంకు సిద్ధమవుతున్నారు. ఒక్కొక్క జిల్లాకు ఓటర్లను బట్టి మూడు సీట్లు పెరిగే అవకాశం ఉంది. ఉదాహరణకు పల్నాడు జిల్లాను (నర్సరావుపేట పార్లమెంట్ సెగ్మెంట్) పరిగణలోకి తీసుకుంటే ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 2011 జనాభాను పరిగణలోకి తీసుకుంటే మొత్తం ఏడు నియోజకవర్గాలు కలిపితే సుమారు 20.41 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. నియోజక వర్గఆలను పరిశీలిస్తే ఈ జిల్లాలో గురజాల, మాచర్ల ,వినుకొండ నియోజకవర్గాలలో అధిక ఓటర్లు ఉన్నారు. గురజాల(2.74 లక్ష లు), మాచర్ల(2.62 లక్షలు), వినుకొండ(2.64లక్షలు), సత్తెనపల్లి(2.42లక్షలు) పెదకూరపాడు(2.32 లక్షలు), చిలకలూరిపేట(2.32 లక్షలు),నర్సరావుపేట (2.26 లక్షలు) ఈ నియోజకవర్గాలను పరిగణలోకి తీసుకుంటే ఇక్కడ నాలుగు పెరిగే అవకాశం ఉంది. అయితే ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే ఇదిఇలావుండగా, పెరుగుతోన్న నియోజకవర్గాలలో పోటీ చేయాలనుకునే వారు అనేకమంది ఉన్నారు. అర్థ,అంగబలాన్ని పరిగణలోకి తీసుకొని అభ్యర్ధులను ఎంపిక చేసే పార్టీలు కుల సమీకరణాన్ని కూడా తీసుకుంటాయనటంలో ఏ మాత్రం సందేహం లేదు. ఇప్పటికే ప్రధాన పార్టీలకు చెందిన ద్వితీయశ్రేణి నేతలు పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

**అందరి చూపు మహిళా బిల్లుపైనే:**

మహిళా రిజర్వేషన్ బిల్లు పాసయితే మహిళలకు 33 శాతం ప్రకారం సీట్లు ఇవ్వవలసి ఉంది. జనాభా ప్రాతిపదికన తీసుకుంటే పల్నాడు జిల్లాలో గురజాల, మాచర్ల, వినుకొండ నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిలో ఒక ఎస్టీకి రిజర్వు అయ్యేటట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా మాచర్ల నియోజకవర్గం ఎస్టీకీ అందునా మహిళకు కేటయించే అవకాశం ఉందని భావిస్తున్నారు. కాగా, మహిళా బిల్లు కారణంగా రాష్ట్రంలో నేతల తలరాతలు మారే అవకాశాలు ఎక్కుఉవగా ఉన్నాయి. మేము తోపులం అన్న నేతలు కూడా నియోజకవర్గాలను మార్చుకునే

**అవకాశాలు లేకపోలేదు.**

**పునర్విభనతో ఏటా ప్రజలపై సుమారు రూ.8640 కోట్లు భారం:**

పునర్విభనతో సీట్లు పురుగుతున్నాయని సంతోషంతో గంతులు వేస్తుండగా ప్రజల పై పెనుభారం పడనుంది. ఏటా సుమారు రూ.8644 కోట్ల భారం పడే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. ఎంపికి అన్నీ అలవెన్సులతో కలిపి వేతనం సుమారు రూ.నెకు 4 లక్షలుగా పరిగణలోకి తీసుకుంటే, ఎమ్మెల్యేకు అన్నీ కలిపి రూ.3లక్షలుగా తీసుకుంటే పెరిగిన 270 ఎంపిసీట్లు,2042 ఎమ్మెల్యేల సీట్ల తీసుకుంటే ఏడాదికి మొత్తం సుమారు రూ.8640 కోట్లు వస్తుంది. ఇదంతా ప్రజల నుంచి వివిధ రూపాలలో తీసుకునేవే.

# పారిశ్రామికవేత్తలుగా వడ్డెర్లు

- ▶▶ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ▶▶ వడ్డెర సామాజిక వర్గీయులకు ఆర్థిక, సామాజిక భరోసే మా లక్ష్యం
- ▶▶ వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజుల్లో 15 శాతం కేటాయింపులు
- ▶▶ సీనరేజీలో 50 శాతం మినహాయింపు బిల్లుకు కేబినెట్ లో ఆమోదం
- ▶▶ ఈ బిల్లుతో వడ్డెర్లకు ఆర్థిక మేలు అంటూ మంత్రి సవిత హర్షం
- ▶▶ సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కు, మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు



**అమరావతి,మార్చి 26,( మనసులో మాట):** వడ్డెర్లను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, వారిని ఆర్థికంగా మేలు చేయడమే సీఎం చంద్రబాబు సంకల్పమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. దీనిలో భాగంగానే వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయింపుల్లో 15 శాతం మేర రిజర్వేషన్లు కల్పిస్తున్నామన్నారు. సీనరేజీలో 50 శాతం మినహాయింపు ఇవ్వడానికి కూడా కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో గురువారం జరిగిన కేబినెట్ భేటీలో మంత్రిమండలి బిల్లు కూడా ఆమోదించిందని తెలిపారు. ఎన్నికల ముందు యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీని నెరవేర్చడంపై హర్షం వ్యక్తంచేశారు. మాటల నిలబెట్టుకున్నందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ముందు మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర నిర్వహించారని, ఆ సమయంలో వడ్డెర సామాజిక వర్గీయులు ఆయన్ని కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారన్నారు. రాళ్లు కొట్టడం, మట్టి పనులు చేసుకోవడం తమ జీవనోపాధిని, ప్రభుత్వ ఆధీనంలోని కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కల్పిస్తే తాము గౌరవప్రదంగా జీవనం సాగిస్తామని మంత్రి లోకేశ్ కు అప్పట్లో వినతిపత్రం అందజేశారు. వడ్డెర సామాజిక వర్గీయులు వినతికి సానుకూలంగా స్పందించిన లోకేశ్, తాము అధికారంలోకి రాగానే తప్పకుండా న్యాయం చేస్తామని అప్పట్లో భరోసా ఇచ్చారని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో భేటీ అయిన మంత్రిమండలి సమావేశంలో మైనింగ్ లీజుల్లో వడ్డెర సొసైటీలకు 15 శాతం మేర రిజర్వేషన్లు కేటాయిస్తూ మంత్రిమండలి ఆమోదం తెలిపడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. సీనరేజీలో కూడా 50 శాతం ఫీజు మినహాయించాలని ఆ బిల్లులో ఉందన్నారు. ఎన్నికల హామీని నెరవేర్చినందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. మైనింగ్ లీజుల్లో కేటాయింపులు, సినరేజీ మినహాయింపులపై కూటమి ప్రభుత్వం త్వరలోనే జీవో జారీచేయనుందని వెల్లడించారు. త్వరలో ప్రారంభం కాబోయే ఆదరణ 3.0 పథకంలో వడ్డెర్లకు ప్రాధాన్యమివ్వనున్నామన్నారు. మైనింగ్ లో వినియోగించేలా వడ్డెర్లకు ఆధునిక మిషన్లు అందజేయాలని నిర్ణయించామన్నారు. వెనుకబడిన వడ్డెర్లను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. అందుకనుగుణంగా మైనింగ్ లీజుల కేటాయింపుల్లో వడ్డెర సొసైటీలకు ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

**- ఎస్పీ బి.కృష్ణారావు**

**పల్నాడు, మార్చి 26, (మనసులో మాట):** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ ఎస్పీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. లోక కల్యాణం కోసం అవతరించిన శ్రీరామచంద్రుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శ్రీరామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో, అత్యంత క్రమశిక్షణతో మరియు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. శ్రీ రామనవమి పండుగను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని ప్రధాన రామాలయాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శోభ యాత్ర, కల్యాణ వేడుకలు జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పండుగను మత సామరస్యంతో, సోదరభావంతో జరుపుకుని జిల్లా ప్రశాంతతకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ధర్మ స్థాపన కోసం రాముడు చూపిన మార్గం అందరికీ ఆదర్శప్రాయమని, శ్రీ రామనవమి పండుగ అందరి జీవితాల్లో సుఖశాంతులను నింపాలని ఎస్పీ ఆకాంక్షించారు.

## గిరిజన బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

**- బి.శ్రీను నాయక్**



**పల్నాడు,మార్చి 26 (మనసులో మాట):** గిరిజన బాలికపై అత్యాచారానికి పాల్పడిన సివిల్ ఇంజనీర్ గా పనిచేస్తున్న వెంకట రమణ పై కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ అన్నారు. చిలకలూరిపేట సిపిఐ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ శ్రీకాకుళం శృంగారపు కోటలోని ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న మొదటి సంవత్సరం బాలికను చదువు చెప్పుతానని తల్లిదండ్రులకు నమ్మబలికి బాలికపై విశాఖలో వెంకటరమణ అత్యాచారం చేశారని, ఈ విషయం సామాన్య ప్రజలను సైతం కంటతడి పెట్టిస్తుందన్నారు. గిరిజన సమాఖ్య నుంచి తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పోలీసులు వెంకటరమణకు ఉరి శిక్ష పడేవిధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సమాఖ్య పట్టణ కన్వీనర్ బి.రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

## ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధతలో ప్రభుత్వ తొలి అడుగు

**రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ కేంద్రం జారీ చేసే గెజిట్ నోటిఫికేషన్ కోసం ఉత్సుకతతో ఎదురు చూస్తున్నాం : ప్రత్తాపాటి**



**పల్నాడు, మార్చి 26, (మనసులో మాట):** గత పాలకుల విధ్వంసంతో ప్రాభవాన్ని కోల్పోయిన ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు.. రాష్ట్ర శాశ్వత రాజధానిగా మార్చే క్రతువులో ప్రభుత్వం నేడు తొలి అడుగు వేయడం ప్రజలకు గర్వకారణం. ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ తీర్మానాన్ని రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడం శుభపరిణామం. కూటమి ప్రభుత్వ ప్రజా భీష్టానికి అనుగుణంగా తీసుకున్న నిర్ణయంపై యావత్ తెలుగుజాతి హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తోంది. అమరావతి చట్టబద్ధతపై కేంద్ర ప్రభుత్వం కూడా శీఘ్రంగా స్పందించి తన బాధ్యతను సకాలంలో పూర్తిచేయాలని, 5 కోట్ల ప్రజల ఆకాంక్షలను, ఆశలను సాకారం చేయాలని వారి తరుపున విజ్ఞప్తి చేస్తున్నాం. రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసే రోజు కోసం ఎంతో ఉత్సుకతగా ఎదురు చూస్తున్నాం. అని మాజీమంత్రి ప్రత్తిపాటి గురువారం ప్రకటనలో తెలిపారు.

# జీజీహెచ్ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

- ఆసుపత్రి ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టాలి
- విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్
- హెచ్‌డీఎస్ సమావేశంలో కలెక్టర్, ప్రజాప్రతినిధుల సమీక్ష



గుంటూరు, మార్చి 26: గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్) సర్వతోముఖ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో కలిసి జీజీహెచ్ అభివృద్ధి సొసైటీ (హెచ్‌డీఎస్) సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆసుపత్రిలోని మౌలిక సదుపాయాలు, సిబ్బంది కొరత, అభివృద్ధి పనులపై మంత్రి క్షుణ్ణంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 13 ఆచార్యులు, 22 సహ ఆచార్యులు, 34 సహాయ ఆచార్యుల పోస్టులతో పాటు 217 స్టాఫ్ నర్స్, 230 నాలుగవ తరగతి పోస్టుల భర్తీకి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, రోగులకు మందుల కొరత లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులను బయటకు సిఫారసు చేయవద్దని హెచ్చరించారు. తులసి రామచంద్ర ప్రభు అందించిన వాహనానికి వెంటనే డ్రైవర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఆసుపత్రిలో సుమారు రూ. 29 కోట్లకు పైగా వ్యయంతో వివిధ బ్లాకుల ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి. రమణ వివరించారు. తులసి రామచంద్ర ప్రభు బ్లాక్ (రూ. 10 కోట్లు), నాట్ కో బ్లాక్ (రూ. 9 కోట్లు), పొదిలి ప్రసాద్ ఎక్స్టెన్షన్ బ్లాక్ (రూ. 10 కోట్లు), ఎల్లాప్రగడ సుబ్బారావు బ్లాక్ (రూ. 30 లక్షలు) పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మార్చురీలో త్వరలోనే 12 మృతదేహాలను భద్రపరిచే ఫ్రీజర్ అందుబాటులోకి రానుందని చెప్పారు. జీజీహెచ్‌లోని ఎస్‌బీఐ శాఖను గల్లా జయదేవ్ బ్లాక్‌కు మార్చాలంటే ఏటా రూ. 5 కోట్ల సీఎస్ఆర్ నిధులు, నెలకు రూ. లక్ష అద్దె చెల్లించేలా ఒప్పందం చేసుకోవాలని కమిటీ నిర్ణయించింది.

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఆసుపత్రి ఆదాయ వ్యయాలు, సీఎస్ఆర్ నిధుల వివరాలను నివేదిక రూపంలో అందించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ రోగులకు ప్రాథమిక పరీక్షలు ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి కె. విజయ లక్ష్మి, డీసీహెచ్ఎస్ బి.వి. రంగారావు, నాట్ కో ఇన్ ఛార్జ్ అశోక్, హెచ్‌డీఎస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని చిన్నారి కీర్తనకు ప్రాణ బిక్ష పెట్టండి

- వినుకొండ మండలం పెద్ద కంచర్ల యం పి పి పాఠశాల లో 4వ తరగతి చదువుతున్న కీర్తన
- లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయకపోతే కీర్తన బ్రతకదని డాక్టర్స్ వెల్లడి



**పల్నాడు, మార్చి 26, (మనసులో మాట):** ఈ చిట్టీ తల్లికి కష్టం వచ్చింది ప్రభుత్వ పెద్దలు దాతలు సహాయ సహకారాలు అందిస్తే కానీ ఆ చిన్నారికి వచ్చిన కష్టం తీరదు. అల్లారు ముద్దుగా ఆడుతూ పాడుతూ చదువుకునే పసి వయస్సులో పాపం ఆ చిన్నారి దవాఖానా లకు తిరుగుతుంది. కామెర్లే కదాని వినుకొండ వైద్యాశాలకు వెళ్తే పెద్ద డాక్టర్ లకు చూపించమనివినుకొండ స్థానిక వైద్యులు తెలుపడంతో రెక్కా డితే కానీ డొక్కాడని ఆ పసి బిడ్డ తల్లితండ్రులకు గుండెల్లో పిడుగు పడినంత పనైంది. వివరాలు పరిశీలిస్తే పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం పమిడిపాడు గ్రామానికి చెందిన పల్లపాటి వీరయ్య మరియకుమారి దంపతులు కూలి పనులు చేసుకుని పిల్లలను పోషిస్తూ ప్రభుత్వ పాఠశాల లో చదివిస్తున్నారు వీరికి ముగ్గురు పిల్లలు ఇద్దరు ఆడపిల్లలు ఒక మగ పిల్లవాడు కీర్తన (9) నాల్గవ తరగతి, జోష్ణ (8) 3వ తరగతి, లక్కీ (6) ఒకటవ తరగతి వీరయ్య మరియకుమారి దంపతులు వినుకొండ మండలం పెద్ద కంచర్ల గ్రామంలో నివసిస్తు వీరి పిల్లలను అదే గ్రామంలో పెద్ద కంచర్ల యం పి పి స్కూల్ ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారు. మూడు నెలల క్రితం వీరి పెద్ద పాప కీర్తన అనారోగ్య సమస్య తో స్కూల్ కు వెళ్లలేని పరిస్థితి ఎదురైంది తల్లిదండ్రులు వినుకొండ లోని ఓ వైద్య శాలలో వైద్యం చేపించారు వైద్యులు మెరుగైన వైద్యం కోసం పల్నాడు జిల్లా కేంద్రం లోని వైద్య శాలకు తీసుకువెళ్లి వైద్యం చేపించు కోవాలని చూచించడంతో నర్సరావుపేట లైఫ్ లైన్ హాస్పిటల్ లో పాపను చేర్పించారు అక్కడి వైద్యులు కూడ మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకువెళ్లాలని చూచించడంతో కీర్తనను గ్లోబల్ హాస్పిటల్ హైదరాబాద్ లో చేర్పించారు. వైద్యులు పాప లివర్ పాడయింది సర్జరీ చేసి ట్రాన్స్ ప్లాంట్ చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ లివర్ లో కొంత భాగం కూతురు కీర్తన కు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు కానీ ఆపరేషన్ కు 19 లక్షల 50వేలు అవుతుందని డాక్టర్ లు తెలియజేయడం తో ఎటు పాలుపోని పరిస్థితుల్లో తల్లి దండ్రులు కన్నీరు పెడుతున్నారు. కీర్తన తల్లి మరియకుమారి మాట్లాడుతూ తన కూతురు కీర్తనకు ప్రాణ బిక్ష పెట్టాలని వేడుకుంటున్నారు. తాము కూలి పనులు చేసుకుని బ్రతికే వారమని పిల్లలను పోషించు కోవడమే కష్టం గా ఉంటుందని పేద స్థితిలో ఉన్న తమకు పెద్ద కష్టం వచ్చిందని కీర్తన వైద్యం కోసం ఇప్పటికే మూడు లక్ష లు అప్పు చేసి ఖర్చు చేశామని తెలిపారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఉప ముఖ్య మంత్రి పవణ్ కళ్యాణ్ వినుకొండ ఎమ్మెల్యే జీ వీ ఆంజనేయులు స్పందించి తమ బిడ్డ కు ప్రాణ బిక్ష పెట్టాలని కీర్తన తల్లి మరియకుమారి కోరుతున్నారు. దాతలు సహాయం కూడ అవసరం అవుతుందని తమకు సహాయం చేయాలని తమ ఫోన్ పే వివరాలు తెలిపారు పల్ల పాటి వీరయ్య 8309816077 పల్ల పాటి మరియకుమారి 9542160961 నెంబర్లకు సహాయం పంపి తమ కుటుంబానికి పెద్ద కూతురు కీర్తనకు ప్రాణ బిక్ష పెట్టాలని వీరయ్య మరియకుమారి దంపతులు కోరుతున్నారు.



# 16 ఏళ్ల తర్వాత జనగణన రెండు దశల్లో సర్వే

- 33 కీలక అంశాలపై సమాచార సేకరణ
- జిల్లా యంత్రాంగం సిద్ధం కావాలి -జాయింట్ కలెక్టర్ సంజన సింహ

**పల్నాడు, మార్చి 26,( మనసులో మాట):** 16 ఏళ్ల విరామం తర్వాత నిర్వహించబడనున్న 16వ జనాభా గణన 2027 ప్రక్రియను పకడ్బందీగా ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధం కావాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజన సింహ అధికారులను ఆదేశించారు. 2011చివరి జనాభా గణన జరిగింది, 2021లో జరగాల్సిన జనాభా గణన కోవిడ్ కారణంగా వాయిదా పడింది. ప్రస్తుతం ఈ భారీ ప్రక్రియను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం రెండు దశల్లో జనగణన నిర్వహణకు సంసిద్ధత చేస్తోందన్నారు.

**జనగణన దశలు..**

భారత ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ఈ భారీ ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించనున్నారు. మొదటి దశ హౌస్ లిస్టింగ్ మరియు హౌసింగ్ సెన్సస్ అంచనా ప్రకారం 2026 ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు జరగనుంది. రెండవ దశ పాపులేషన్ ఎన్యూమరేషన్ 2027 ఫిబ్రవరిలో నిర్వహించనుంది. దీనికి మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా నిర్ణయించారు. అయితే మంచు ప్రాంతాలైన లడాఖ్, జమ్మూ-కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్లో రిఫరెన్స్ తేదీ అక్టోబర్ 1, 2026గా ఉంటుందని తెలుస్తుంది.

**శిక్షణా కార్యక్రమం పరిశీలన**

జనగణన ప్రక్రియలో భాగంగా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన రెండవ దశ ఫీల్డ్ ట్రైనర్ల శిక్షణా కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ సంజన సింహ గురువారం సందర్శించి శిక్షణ తీరును సమీక్షించారు. మార్చి 26 నుంచి 28 వరకు మూడు రోజుల పాటు జరుగుతున్న ఈ శిక్షణలో జనగణన డేటా సేకరణపై అధికారులు పూర్తి అవగాహన పెంచుకోవాలని ఆమె సూచించారు. ఈ జనగణనలో కేవలం జనాభాను మాత్రమే కాకుండా గృహ నిర్మాణం, తాగునీరు, మరుగుదొడ్డి, విద్యుత్, ఇంటర్నెట్ సహా 33 కీలక అంశాలపై సమగ్ర సమాచారాన్ని సేకరించాల్సి ఉంటుంది. ఇందులో గృహాల నిర్మాణ సామగ్రి ,ఫ్లోర్, వాల్, రూఫ్, ఆస్తి యాజమాన్యం, తాగునీటి మూలం, లైటింగ్, శౌచాలయాలు, వంట వసతులు, ఇంటర్నెట్, మొబైల్/కంప్యూటర్ వంటి వసతులు, ప్రధాన ఆహార ధాన్యం వంటివి ఉన్నాయి. సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచడం ప్రతి అధికారి యొక్క చట్టపరమైన బాధ్యతగా ఉంది. 2011 తర్వాత 16 ఏళ్ల తర్వాత జరుగుతున్న ఈ జనాభా గణన దేశంలోని ప్రతి గృహానికి ప్రతి వ్యక్తికి సంబంధించిన ఖచ్చితమైన డేటాను అందించి, ప్రభుత్వం రూపొందించే అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలు రోడ్లు, ఆసుపత్రులు, పాఠశాలలు, తాగునీరు రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈసారి డిజిటల్ మోడ్ లో ఎక్కువగా నిర్వహించనున్నారన్నారు.

## కళ్యాణోత్సవానికి తరలి వచ్చి స్వామివారి ఆశీస్సులు అందుకోవాలని

**వాడపల్లి వెంకన్న కళ్యాణోత్సవాలకు, కొత్తపేట మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారానికి ఇంచార్జి మంత్రి అచ్చెన్నాయుడిని ఆహ్వానించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**



**అమరావతి,మార్చి 26,( మనసులో మాట):** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలకు తరలిరావాలని కోరుతూ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక,మత్స్య శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆహ్వానించారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలుసుకుని స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక, ప్రసాదం అందజేశారు. అలాగే ఈనెల 31వ తేదీన జరగనున్న కొత్తపేట మార్కెట్ కమిటీ స్వీకార కార్యక్రమానికి సైతం తరలిరావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. వాడపల్లి వెంకన్న కళ్యాణోత్సవాలు ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5 గంటలకు ధ్వజారోహణంతో కళ్యాణోత్సవాలు మొదలవుతాయని, ఏప్రిల్ 3వ తేదీ వరకూ ఏడు రోజుల పాటు కళ్యాణోత్సవాలు జరగనున్నాయని ఎమ్మెల్యే బండారు మంత్రి అచ్చెన్నాయుడికి వివరించారు. కళ్యాణోత్సవానికి తరలి వచ్చి స్వామివారి ఆశీస్సులు అందుకోవాలని కోరారు.

# వైభవంగా మంత్రి అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు

**భారీగా తరలివచ్చిన అభిమానులు..విజయవాడ క్యాంప్ కార్యాలయంలో పండుగ వాతావరణం**




**శ్రీకాకుళం,మార్చి 26 (మనసులో మాట) :** రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరగగా, వివిధ వర్గాల ప్రజలు భారీగా హాజరై తమ అభిమానాన్ని చాటుకున్నారు. రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ప్రభుత్వ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మంత్రికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యాలయ ప్రాంగణం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించేలా అలంకరించబడింది. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు సన్నిహితులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 50 కేజీల భారీ కేక్‌ను ఆయన చేతుల మీదుగా కట్ చేయించి, ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు హర్షధ్వానాలతో తమ ప్రేమాభిమానాలను వ్యక్తపరిచారు. ఈ వేడుకలు మంత్రి ప్రజాదరణను, నాయకత్వంపై ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబించాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజాసేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు.





## అనకాపల్లి నూకాంబిక అమ్మవారి కి

# అష్టమ తిథి పూజా కార్యక్రమం

**- అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, లారస్ ఎండి ప్రతిమ ప్రత్యేక పూజలు**

**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 26 (మనసులో మాట) :** ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో గురువారం అష్టమ తిధి సందర్భంగా పంచామృతాభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, లారెస్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రతిమ అమ్మవారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. అంతకుముందు పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాలతో వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణ చే అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, లారస్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రతిమ లకు అమ్మవారి చిత్ర పటాలను అందజేసి ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను, కార్య నిర్వాహణాధికారి వై శ్రీధర్ , ఎఇ, ఇతర అధికారులు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



### అంబరాన్ని అంటిన నూకాంబిక అమ్మవారి మహోత్సవాలు

అనకాపల్లి ఎన్టీఆర్ గ్రౌండ్ లో నూకాంబిక అమ్మవారి మహోత్సవాలు పురస్కరించుకొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కడురమ్యంగా జరుగుతున్నాయి. పదవ రోజు గురువారం నిర్వహించిన ప్రదర్శన లు విశేషం గా అకట్టుకున్నాయి. స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఇంచార్జి భీమరశెట్టి రాంకీ పర్యవేక్షణలో సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా శ్రీ బాలగణపతి కోలాటం నిర్వహకులు గొర్లి రాధిక చే కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే హైదరాబాద్ రాధిక ఆర్ట్స్ అండ్ అకాడమీ పేర్ని సందీప్ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు మంత్రముగ్ధులను చేశాయి. ముందుగా సీనియర్ జర్నలిస్ట్ లు పి. సీతారాం, అజయ్, సంఘ ప్రతినిధులు బోండా లక్ష్మీనారాయణ, పవన్ ,బైరాగి నాయుడు ,అగ్గల లక్ష్మి ,వరలక్ష్మి , మహేష్ , కే. రాజేంద్ర , మళ్ల జగ్గాప్పారావు తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం కళాకారులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పీలా నాగ శీను, ఈవో శ్రీధర్, ధర్మకర్తల మండలి సభ్యులు, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ లు తిమ్మాపాత్రుని చక్రవర్తి, సకాల గోవింద్, జనసేన నాయకులు గండేపల్లి మురళి, రాష్ట్ర గవరకార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అమరావతి రాజధానిగా చట్టబద్ధత కోసమే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం , మార్చి 26 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక అడుగు పడింది. ఈ నెల 28వ తేదీన (శనివారం) ఉదయం 11 గంటలకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. అమరావతిని రాజధానిగా గుర్తించాలనే అంశంపై ఇప్పటివరకు చట్టపరమైన స్పష్టత లేదని, ఈ లోటును భర్తీ చేసేందుకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. విజయవాడ-అమరావతి ప్రాంతమే రాష్ట్ర రాజధానిగా ఉండాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, వెంటనే కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నట్లు స్పీకర్ వివరించారు.

కేంద్ర ప్రభుత్వం కూడా అమరావతిని రాజధానిగా ఆమోదించిందని, అయితే పార్లమెంటులో బిల్లు పాస్ కావాల్సి ఉందని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఈ నెల 4వ తేదీ వరకు పార్లమెంటు సమావేశాలు ఉన్నందున, రాష్ట్ర అసెంబ్లీ చేసే తీర్మానాన్ని వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టం చేయించేలా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ చట్టం పూర్తయితే రాజధాని విషయంలో కొందరు చేస్తున్న విమర్శలకు శాశ్వతంగా తెరపడుతుందని స్పీకర్ స్పష్టం చేశారు. గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఉత్తర్వుల మేరకు వెలగపూడిలోని అసెంబ్లీ హాల్‌లో ఈ ఆరో సెషన్ జరగనుంది.

# పేదల ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలి : కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి , మార్చి 26 (మనసులో మాట) :** ప్రజల ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ క్రిష్ణన్ కోరారు. గురువారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (బ్యాంకర్ల సమావేశం) జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ముందుగా గత సమావేశంలో జరిగిన అంశాలను, వాటి ఫలితాలను ఎల్డిఎమ్ సత్యనారాయణ అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల ఆర్థిక అభ్యున్నతికి కోసం చేస్తున్న పథకాలకు అనుగుణంగా ఔత్సాహికులకు రుణ సదుపాయం కల్పించాలని అన్నారు. విద్యా రుణాలు, ఎంఎస్ఎం ఈ లకు, పి ఎం సూర్య ఘర్ పథకాలకు , వ్యవసాయ రుణాలు, ఇన్వెస్ట్మెంట్ క్రెడిట్ కింద విరివిగా రుణాలు అందించాలని బ్యాంకర్లకు సూచించారు. రుణాలు అందించడంలో అన్ని బ్యాంకులు లక్ష్యాలు సాధించాలన్నారు. సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా పేద ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేయాలని అన్నారు. అధికారులు, ఎస్ హెచ్ జి మహిళలు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి రుణాల మంజూరులో సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్య రుణాల పట్ల విద్యార్థులలో అవగాహన కలిగించి ప్రోత్సహించాలన్నారు. పి ఎం సూర్య ఘర్ రుణాలను పెంచాలని, తద్వారా సోలార్ విద్యుత్ వినియోగం పట్ల ప్రజలలో అవగాహన కలిగించాలన్నారు. వ్యవసాయ రుణాల మంజూరు మరియు రెన్యువల్ సమయాలలో రీ సర్వే వలన ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలన్నారు. జిల్లాలో నాబార్డ్ (NABARD) యొక్క పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ (ప్లూప్రా) వార్షిక ప్రణాళిక పుస్తకాన్ని(2026-27) ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శచీదేవి, పలు బ్యాంకుల మేనేజర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వాట్సాప్ కాల్‌లో అరెస్ట్ (డిజిటల్ అరెస్ట్) అంటే వెంటనే అప్రమత్తం అవ్వండి

**- ఓ.టి.పి., వ్యక్తిగత సమాచారం, పాస్వర్డులను ఇతరులతో పంచుకోవద్దన్న జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్**




**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 26 :** సైబరు మోసాలు, వాట్సాప్ కాల్‌లో అరెస్ట్ చేయడం (డిజిటల్ అరెస్ట్) వంటి మోసాల పట్ల అవగాహన లోపం కారణంగా ఇటీవలి కాలంలో ప్రజలు మోసాలకు గురవుతున్నారని, ఇటువంటి సైబరు మోసగాళ్ళు, వారు చెప్పే మాయమాటలు పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ గురువారం పిలుపునిచ్చారు. ఇటీవలి కాలంలో వాట్సాప్ కాల్‌లో అరెస్ట్ చేయడం (డిజిటల్ అరెస్ట్) పేరుతో సైబరు మోసాలు పెరుగుతున్నాయన్నారు. కొంతమంది సైబరు మోసగాళ్లు తాము పోలీసు అధికారులు, సిబిఐ, ఈడి వంటి సంస్థల అధికారులు అని చెప్పుకొని వీడియో కాల్స్, ఫోన్ కాల్స్ ద్వారా ప్రజలను భయపెట్టి డబ్బులు దోచుకుంటున్నారని అన్నారు. ఈ విధంగా సైబరు మోసగాళ్లు ప్రజలను ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, రిటైర్డ్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని మీ ఆధార్, బ్యాంక్ ఖాతాలు లేదా మొబైల్ నంబర్ క్రైమ్‌లో ఉపయోగించబడిందని, మీ పిల్లల పై డ్రగ్స్ కేసు నమోదయ్యిందని చెబుతూ, "మీరు అరెస్ట్‌లో ఉన్నారు" అని నమ్మిస్తారని, తద్వారా, మీపై కేసు నమోదు చేయకుండా ఉండటానికి డబ్బులు పంపాలని ఒత్తిడి చేస్తారని జిల్లా ఎస్పీ తెలిపారు. వాస్తవానికి వాట్సాప్ కాల్‌లో అరెస్ట్ చేయడం (డిజిటల్ అరెస్ట్) అనే విధానం భారతదేశంలో లేదని, పోలీస్ లేదా ఇతర దర్యాప్తు సంస్థలు వీడియో కాల్ ద్వారా ఎవరినీ అరెస్ట్ చేయవని, ఇది పూర్తిగా సైబరు మోసగాళ్ల పని అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇటువంటి నేరగాళ్ళు చెప్పే మాయమాటలు నమ్మవద్దని, ఎవరైనా ఈ తరహాలో ఫోనులు చేస్తే సమాచారాన్ని డయల్ 100/112 లేదా 1930కు అందించాలని ప్రజలకు జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. అదే విధంగా సైబరు నేరాలకు పాల్పడే మోసగాళ్ళు ప్రజల వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగు వివరాలు, ఓ.టి.పి.లు, సివివి, పాస్వర్డులు లాంటి అంశాలను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున, వాటిని ఎట్టి పరిస్తితు ల్లోని ఇతరులతో పంచుకోవద్దని, గోప్యత పాటించా లన్నారు. ఈ మధ్యకాలంలో ట్రాఫిక్ చలానాల పేరుతో, గ్యాస్ బుకింగ్ పెరుతో లింకులు మరియు ఎపికే ఫైల్స్ పంపి ప్రజలనుండి సైబర్ నేరగాళ్ళు దోచుకుంటున్నారన్నారు. ప్రజల ఆసక్తిని గమనించి, సైబరు నేరగాళ్ళు వారి మొబైలు ఫోన్లకు కొన్ని లింకులు, ఎపికే ఫైల్స్, క్యూఆర్ కోడ్స్, సందేశాలను, ఈ-మెయిల్ పంపి,వారి బ్యాంకు ఖాతాల్లోని సొమ్మును కాజేస్తున్నారన్నారు. అదే విధంగా ఆన్-లైన్ లోన్ యాపుల వైపు వెళ్ళవద్దని ప్రజలను కోరారు. ఈ దాడులను నియంత్రించేం దుకు ప్రజ లు సైబరు మోసాలు పట్ల అవగాహన పెంచుకో వాలని, అనుమానస్పద లింకులు, ఎపికే ఫైల్స్ పై క్లిక్ చేయకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు.

# ఈవీఎం గోడౌన్ వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**- వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలిసి ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్**

**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 26 (మనసులో మాట) :** ఈవీఎం గోడౌన్ వద్ద సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ సిబ్బందిని ఆదేశించారు. జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద ఉన్న ఈవీఎం గోడౌన్ ను తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీల్లను పరిశీలించారు. తాళాలు తీయించి గోడౌన్ లోపల భాగంలో కూడా పర్యటించారు. అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. తనిఖీ క్రమంలో లాగ్ బుక్ లో సంతకం చేశారు. భద్రతా ప్రమాణాలు, లాగ్ బుక్ నిర్వహణ ఇతర అంశాలపై నేతలతో మాట్లాడారు. భద్రపరిచిన ఈవీఎంల స్థితిగతులను జాయింట్ కలెక్టర్ కు ఎన్నికల విభాగం అధికారులు వివరించారు.




### వివిధ రాజకీయ పార్టీల నేతలతో జిల్లా రెవెన్యూ అధికారి సమీక్ష

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాలను అనుసరించి నిర్వహించే సమావేశాలలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్ఓ చాంబరు లో ఎన్నికల జాబితా నవీకరణ ప్రక్రియ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణరావు మాట్లాడుతూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలన్నీ ప్రతి పోలింగు బూత్ నకు బూత్ లెవల్ ఏజెంటును నియమించి, ఏజెంటు వివరాలను అందించాలని కోరారు. ఓటర్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు విషయంలో బూత్ లెవల్ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేని శుద్ధమైన ఓటర్లజాబితా తయారీలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆర్డీవో ఆయేషా, కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్, టిడిపి నుండి బి శ్రీనివాసరావు, బిజెపి నుండి వి రమేష్, ఐఎన్‌సి నుండి మీసాల సుబ్బన్న, ఏ ఏ పి నుండి కే హరినాథ్ బాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్థానిక రెవెన్యూ, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ప్రజలకు స్వర్ణయుగం ఆరంభం : ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



**శృంగవరపుకోట , మార్చి 26 (మనసులో మాట) :** శృంగవరపుకోట నియోజకవర్గం లక్కవరపుకోట క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ మరియు నిప్పాన్ స్టీల్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న భారీ సమీకృత ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపన జరగడం ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఒక కొత్త యుగానికి నాంది అని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి గారు పేర్కొ న్నారు. దేశ ఉక్కు తయారీ సామర్థ్యాన్ని బలోపేతం చేసే ఈ ప్రపంచస్థాయి ప్రాజెక్టుకు కేంద్రమంత్రి కుమార స్వామి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు మంత్రి నారా లోకేష్ గారు శంకుస్థాపన చేయడం రాష్ట్రానికే గర్వకారణమని ఆమె కొనియాడారు. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్టులలో ఒకటైన ఈ పరిశ్రమను సుమారు రూ. 1,35,964 కోట్లకు పైగా భారీ పెట్టుబడితో నిర్మిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా లక్షకు పైగా ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయని, ఇది స్థానిక యువతకు ఉపాధి కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. కేవలం ఒక ఉక్కు కర్మాగారంగానే కాకుండా, స్కిల్ డెవలప్మెంట్ మరియు టెక్నికల్ ట్రైనింగ్ ద్వారా యువతకు దీర్ఘకాలిక భవిష్యత్తును ఈ ప్రాజెక్ట్ అందిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి, జాబ్స్ ఫస్ట్ విజన్ వల్లే ఈ మెగా ప్రాజెక్ట్ సాధ్యమైందని లలిత కుమారి ప్రశంసించారు. కేవలం ఒక జూమ్ కాల్ మీటింగ్‌తో ఇంతటి భారీ పెట్టుబడిని ఉత్తరాంధ్రకు తీసుకురావడం ఆయన పారిశ్రామిక దార్శనికతకు నిదర్శనమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్', పారదర్శక విధానాలు మరియు వేగవంతమైన అనుమతులు అంతర్జాతీయ కంపెనీలకు ఆంధ్రప్రదేశ్ పట్ల నమ్మకాన్ని కలిగించాయని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ రెండు దశల్లో పూర్తి కానుందని,5,465 ఎకరాల్లో నిర్మించే ఈ పరిశ్రమ ద్వారా ఉత్పత్తి సామర్థ్యం ఏడాదికి 10.5 మిలియన్ టన్నులకు చేరుకుంటుం దని ఆమె వివరించారు. 2030 నాటికి ప్లాంట్ అందుబాటులోకి రావడమే కాకుండా, రూ. 11,192 కోట్లతో నిర్మించనున్న ప్రత్యేక పోర్టు మరియు నాలుగు వరుసల రహదారి అనుసం ధానంతో ఉత్తరాంధ్ర ఇండస్ట్రియల్ హబ్‌గా మారు తుందని ఆమె పేర్కొన్నారుఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, కొత్తవలసనూవీజ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, స్టేట్ సెక్రటరీ రాయవరపు చంద్ర శేఖర్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## విద్యార్థుల రక్తాన్ని జలగల్లా పీడిస్తున్న కాకినాడ ఆదిత్య విద్యాసంస్థలు

**- క్యాంపస్ డ్రైవ్ ఆశ చూపించి పేద విద్యార్థుల పొట్ట కొడుతున్న వైనం**
**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.నాగభూషణం**



**విజయనగరం టౌన్ , మార్చి 26 (మనసులో మాట) :** పేద విద్యార్థుల కు ఉన్నత విద్య అందిస్తా మని ఉద్యోగం పక్కా అని ఆశ చూపించి విద్యార్థుల నుంచి వేలాది రూపాయలు లూటీ చేస్తున్న కాకినాడ ఆదిత్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. నాగ భూషణం ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్య అభ్యసించి ఉద్యోగం పొందాలని డిగ్రీ జాయిన్ అయ్యే విద్యార్థుల ను లక్ష్యంగా చేసుకుని విద్యార్థుల దగ్గరి నుంచి ప్రభుత్వ యూనివర్సిటీ నిర్ణయించిన ఫీజు కన్నా రెట్టింపు ఫీజు వసూలు చేస్తూ విద్యార్థులను నిలువెల్లా ఆదిత్య విద్యాసంస్థలు దోచుకుంటుందని ఆరోపిం చారు. ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో యూనివర్సిటీ నిర్ణయించిన అండర్ గ్రాడ్యుయేట్ ఫీజు 8000 నుంచి 14,500 వరకు ఉండగా ఆదిత్య విద్యాసంస్థలు మొదటి సంవత్సరం 41,000, రెండవ సంవత్సరం 42,000 మూడవ సంవత్సరం 42,000 వసూలు చేయడమే కాకుండా కాండేషన్ పేరుతో 75% హాజరు ఉంటే 500 రూపాయలు 65% హాజరు ఉంటే వెయ్యి రూపాయలు వసూలు చేస్తూ లక్షలాది రూపాయలు విద్యార్థుల దగ్గర్నుంచి కొల్లగొడుతున్నా రని మండిపడ్డారు . అలాగే ల్యాబ్ ఫీజు, రికార్డు ఫీజు, బస్సు ఆలస్యమై లేటుగా వస్తే బయట ఉంచి మరీ ఫైన్ వసూలు చేయడం వాస్తవంగా యూనివర్సిటీ కి కాండేషన్ కట్టాలంటే చలానా తీసి కట్టాలి కాకినాడ ఆదిత్య విద్యాసంస్థలు ఎటువంటి చలానా బిల్లు ఇవ్వకుండా వసూలు చేస్తున్నారని. క్యాంపస్ డ్రైవ్ పేరుతో ప్రచార ఆర్భాటాలతో విద్యార్థులను మభ్యపెడుతూ కొంతమందికే తక్కువ ప్యాకేజీ తో ఉద్యోగాలు అందించి డిగ్రీ పూర్తయ్యాక విద్యార్థులు ఎక్కడ ఉద్యోగం పొందాలో తెలియక సతమతమవుతున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ చదువుకునేందుకు నిర్ణయించిన గరిష్ట ఫీజు 18000 వేలు అయితే కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల యాజమాన్యం 40000 పైగా వసూలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం ఉన్నత విద్యాశాఖ అధికారులు దీనిపైన స్పందించకపోవడం విద్యార్థులు నిలువెల్లా మోసం చేయడమే అని అన్నారు అన్నారు. తక్షణమే కాకినాడ ఆదిత్య విద్యాసంస్థలపైన సమగ్ర దర్యాప్తు నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఐక్యం చేసి ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధం అవుతామని దీనికి ఆదిత్య విద్యాసంస్థలు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు.

## నేడు రాష్ట్ర వ్యాప్తంగా బార్ కౌన్సిల్ ఎన్నికలు

**-ప్రశాంతంగా అనకాపల్లి న్యాయవాదుల సంఘం ఎన్నికలు**
**- అధ్యక్ష కార్యదర్శులుగా వెంకటరావు, కె శివాచారి**



**అనకాపల్లి రూరల్ , మార్చి 26 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా కోర్టుల సముదాయం లో బార్ కౌన్సిల్ ఎన్నికలు గురువారం రసవత్తరంగా ముగిశాయి. అనకాపల్లిలో ప్రసిద్దిగాంచిన అనకాపల్లి న్యాయవాదుల సంఘం (అడ్వకేట్స్ బార్ అసోసియేషన్)కు ఎన్నికలు రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు వెలువడిన నోటిఫికేషన్ ప్రకారం జరిగాయి. ఈనెల 27 శుక్రవారం జరగాల్సి ఉండగా దేశ పండుగ శ్రీరామనవమి శుభ సందర్భం పురస్కరించుకొని ఒకరోజు ముందుగా జరిగాయి. నోటిఫికేషన్ ప్రకారం ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ, లైబ్రరీ సెక్రటరీ, స్పోర్ట్స్ సెక్రటరీ, ట్రెజరర్, లేడీ రిప్రజెంటేటివ్, సీనియర్ ఎక్జిక్యుటివ్, జూనియర్ ఎక్జిక్యుటివ్ (మేల్) మహిళ జూనియర్ ఎక్జిక్యుటివ్ మెంబర్లకు పదవుల భార్తీకు నోటిఫికేషన్ ఇచ్చారు. రాష్ట్ర బార్ అసోసియేషన్ నిబంధనలు మేరకు కార్యదర్శిగా జిల్లాలో పేరుందన కే శివాచారి, వైస్ ప్రెసిడెంట్ గా ఎన్.దివాకర్, స్పోర్ట్స్ సెక్రటరీ గాకే.యుగందర్, కోశాధికారిగాఎస్.నీలవేణి, సీనియర్ ఎక్జిక్యుటివ్ గా పి.హర శ్రీనివాసరావు, మహిళ జూనియర్ ఎక్జిక్యుటివ్ లు గా బి. హిమబిందు, వై కుమారి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, మిగిలిన పదవులకు తీవ్రమైన పోటీ ఏర్పడినది, ప్రెసిడెంట్ పదవికోసం వడ్డాది వెంకటరావు, శేఖరమంత్రి సాయి లక్ష్మణ్, దొమ్మేసి అప్పారావుల మధ్య తీవ్రమైన పోటీ ఏర్పడడంతో అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. జాయింట్ సెక్రటరీ పదవి కోసం పి.జే.వి.తులసిరావు, కే.సందీప్ లు పోటీలో నిలిచారు, లైబ్రరీ సెక్రటరీ పదవికోసం ఎం.జగపతి, పి.ఆది మోహన్ బాబులు పోటీ పడ్డారు, అలాగే మహిళ ప్రతినిధి పదవికి సీనియర్ న్యాయవాది కే.కుసుమ, పి.భవానిలు పోటీ పడగా, జూనియర్ ఎక్జిక్యుటివ్ (పురుషుల) పదవులుకు డి. మల్లేశ్వరరావు, డి.వి.వి. రామప్రసాద్, ఒమ్మి వెంకట గంగాధర రావులు పోటీపడ్డారు. ఈ రసవత్తరమైన పోటీలో 219మంది తమ ఓట్ హక్కును బ్యాలెట్ పద్దతిలో వినియోగించుకున్నారు. ఎన్నికలో ప్రెసిడెంట్ గా వి. వెంకటరావు, జాయింట్ సెక్రటరీ పి. ఆది మోహన్ లైబ్రరీ సెక్రటరీగా, మహిళ రిప్రజెంటేటివ్ గా కే. కుసుమ, జూనియర్ ఎక్జిక్యుటివ్ (పురుషుల) పదవులకై డి.మల్లేశ్వరరావు, ఒమ్మి వెంకట గంగాధర్, ఎన్నిక అయ్యారు. సంవత్సర కాలానికి జరిగిన ఈ ఎన్నికల్లో ఉత్సాహంగా, ఉత్కంఠ భరితంగా, ప్రశాంతంగా ముగియడంతో సీనియర్లు ఊపిరి పీల్చుకున్నారు. ఎన్నికల అధికారిగా ప్రస్తుత ప్రెసిడెంట్ పి.హరశ్రీనివసరావు విధులు నిర్వహించగా వారికి సహాయకులుగా, సుంకర శ్రీనివాసరావు, బందం వెంకట రమణ, అప్పల్ల కామేశ్వరరావు పనిచేసారు, కాగా ఎన్నిక కాబడ్డ నూతన కమిటీకి పలు సవాళ్లు స్వాగతం పలుకుతున్నాయి. ముఖ్యంగా కోర్టు బిల్డింగ్ గత పదేళ్లుగా అద్దె భవనంలో అరకొర సదుపాయాలతో నిర్వహిస్తుండగా, న్యాయవాదుల సంక్షేమం తదితర అనేక సమస్యలు వెంటాడుతున్నాయి. ఈ సవాళ్ళను నూతన కమిటీ ఏవిధంగా పరిష్కరిస్తుందో వేచి చూడాల్సిందే, ఎన్నిక కాబడ్డ నూతన కమిటీకి సీనియర్ న్యాయవాదులు ఎస్.డి. జగన్నాథ రాజు, భవాని ప్రసాద్, కొణతాల వెంకటేశ్వరరావు నాయుడు, వి.వి.జోగయ్య, కే.పి.వి.రమణయ్య, రాపేటి బాలగంగాధర్ తిలక్, బి.యస్.వి.రాజగోపాల్, వి. రాజశేఖర్, బుద్ధ త్రినాథ్ తదితరులు అభినందనలు తెలియజేసి, సత్కరించారు.

## గిరిజన సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం : రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి




**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 26 :** గిరిజనుల నుండి సేకరించిన ప్రతి సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన ప్రతి గిరిజనుడికి న్యాయం జరిగేలా కమిషన్ కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, వారి హక్కుల పరిరక్షణకు తమ కమిషన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం జరగకుండా చూస్తామని పునరుద్ఘాటిం చారు. జిల్లా పర్యటనలో భాగంగా గురు వారం ఐటీడీఏ గిరిమిత్ర హాలులో గిరిజన సంఘాల ప్రతి నిధులు, ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా పర్యటనలో భాగంగా గిరిజన ప్రాంతాల నుండి ప్రధానంగా తాగునీరు, రోడ్ల సౌకర్యం వంటి మౌలిక వసతులపై అనేక ఫిర్యాదులు అందినట్లు చైర్మన్ తెలిపారు .గిరిజనులకు సంబంధిం చిన భూ వివాదాలు, భూ హక్కుల అంశంపై పలువురు వినతులు సమర్పించారని, వీటిని క్షుణ్ణంగా పరిశీలించి భూ సమస్యలపై ప్రత్యే క దృష్టి సారిస్తామని అన్నారు. జీవో నెం. 3 పై పబ్లిక్ సంఘాల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకున్నామని, అలాగే సీఆర్టీ లుగా గిరిజనుల నియమించే అంశంపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చా రు. అంతకుముందు ఐటీడీఏ కార్యాల యానికి విచ్చేసిన చైర్మన్‌కు జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఐటీడీఏ ఇన్-ఛార్జ్ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పుష్ప గుచ్ఛం అందించి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న 'ఆదివాసీ తల్లి' విగ్రహానికి చైర్మన్ పూలమాల వేసి ఘనంగా వందనాలర్పించారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు గొర్లె సునీత మాట్లాడుతూ గత మూడు రోజులుగా వివిధ గ్రామాలను సందర్శించి, ఐటిడిఏలో సమీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లాలు విడిపోవడం వల్ల గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా సూచనలు చేస్తున్నామని చెప్పారు. గిరిజనులు తమ సమస్యలను అధికారులతో నేరుగా చర్చించి, పరిష్కార మార్గాలను సూచిస్తే అవి మరింత ఆమోదయోగ్యంగా ఉంటాయని సూచించారు. సమస్యల పరిష్కారానికి అధికారులతో గొడవ పడటం సరైన పద్ధతి కాదని, రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా, శాంతియుత మార్గంలో మరియు పేపర్ వర్క్ ద్వారా పరిష్కరించుకోవాలని పిలుపు నిచ్చారు. ఎస్టీ కమిషన్ ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని మరియు గిరిజనులకు తోడునీడగా ఉంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కద్రక మల్లేశ్వరరావు మాట్లా డుతూ ?గిరిజన ప్రాంతాల్లోని ప్రజల కష్టాలను గుర్తించి, వాటి పరిష్కారానికి కమిషన్ తరపున చొరవ చూపుతామని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనులు పడుతున్న ఇబ్బందులు, భూ సమస్యలు, అక్రమ కేసులు వంటి ఉదంతాలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. కమిషన్ చైర్మన్ నేతృత్వంలో ఈ సమస్యలన్నింటినీ కూలంకషంగా చర్చించి, బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు గాదె శ్రీనివాసులు నాయుడు, కౌన్సిల్ మెంబర్ కృష్ణబాబు, మాజీ శాసనసభ్యులు జయరాజ్, ఐటీడిఏ ఏపీఓ పి.మురళీధర్, డీడీ ఎ.విజయశాంతి, జిల్లా అధికార యంత్రాంగం, ఐటిడిఏ అధికారులు, వివిధ గిరిజన సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంత ఏజెన్సీని ముస్తాబు గా తయారు చేయ్యాలి

**- ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్**



**జియ్యమ్మవలన , మార్చి 26 (మనసులో మాట) :** పార్వతీపురం మన్యం జిల్లాలో జిల్లా కలెక్టర్ గారు తీసుకున్న ముస్తాబు కార్యక్రమం తో పాటు ఏజెన్సీ ప్రాంత సమస్యలు పరిష్కారం చేసి గిరిజన ప్రాంతాన్ని ముస్తాబు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు గుమ్మలక్ష్మీపురంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మండంగి రమణగారు విలేకరులతో మాట్లాడారు ఈ సందర్భంగా రమణగారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో జిల్లా కలెక్టర్ గారు టూరిజం పేరుతో, వాటర్ ఫాల్స్ వద్ద, అలాగే పంచాయతీల్లో ముస్తాబు కార్యక్రమాలు చేసి రోడ్లు కు ఇరువైపులా అందంగా మొక్కలు నాటడం చాలా మంచి పరిణామం అని గ్రామాల ముస్తాబుని ఆదివాసీ గిరిజన సంఘం స్వాగతిస్తుందని అన్నారు అదే సందర్భంలో గిరిజన ప్రాంతం పూర్తిగా ముస్తాబు కావాలంటే గిరిజన సమస్యలు పరిష్కారం కావాలని ఈరోజు గిరిజన ప్రాంతంలో గత 35 ఏళ్ల క్రితం నిర్మించిన చెక్ డ్యాం లు అన్నీ పాడైపోయి గిరిజనులు ఆకులు, కర్రలు , కంపలు రాళ్లు వేసి పొలాలకు నీరుమళ్లించుకుంటున్నారని చెక్ డాములు పాడైపోవడం వల్ల కొన్ని వందల ఎకరాలకి సాగునీరు అందడం లేదని చెక్ డాములు బాగు చేసి చెక్ డాములు ముస్తాబు చేసి గిరిజనలు భూములు కు సాగునీరు అందించాలని కోరారు. అలాగే అనేక గ్రామాల్లో డోలిమోతలు ఇంకా ఉన్నాయని రోడ్లు పూర్తిస్థాయిలో వేయడం లేదని ఆ గ్రామాలకు రోడ్లు వేసి గ్రామాలను ముస్తాబు చేయాలని వీటితోపాటు ఈరోజు ప్రధానమైన గిరిజనుల పంట జీడి పూర్తిగా పాడైపోయిందని కనీస మద్దతు ధర లేదని ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించకపోవడంతో మధ్య దళారీలు ప్రతి సంవత్సరం ఇష్టానుసారం వాళ్ళ నచ్చిన ధరలకు కొని కోట్ల రూపాయలు గిరిజనుల నుంచి దోపిడీ చేస్తున్నారని అన్నారు .జీడీకి కేజీకి ?200 ధర ఇప్పించి గిరిజనులని ఆదుకోవాలని డిమాండ్ చేశారు అలాగే గిరిజన ప్రాంతంలో ఇప్పటికే ఫారెస్ట్ అధికారులు గిరిజనులు కు ఇబ్బందులకు గురి చేస్తున్నారని పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనుల దగ్గరకు వెళ్లి మీరు వ్యవసాయం చేయొద్దని హుకుం జారీ చేస్తున్నారని కట్టెలు తెచ్చుకున్న వాళ్ళ మీద అనాదికారకంగా ఫైన్లు వేస్తున్నారని, కొండచీపుర్లు అమ్ముకున్న గిరిజనుల వద్ద వేల రూపాయలు వసూలు చేస్తున్నారని, గిరిజన ప్రాంత రోడ్లు అడ్డుకుంటున్నారని కాబట్టి గిరిజన ప్రాంతంలో ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలు అరికట్టి ఈ సమస్యలన్నీ పరిష్కారం చేయాలని అప్పుడే గిరిజన ప్రాంతం ముస్తాబుగా ఉంటుందని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కూరంగి సీతారాం జిల్లా కమిటీ సభ్యులు బిడ్డక ప్రకాష్ పాల్గొన్నారు

## మాతా శిశు ఆరోగ్య సేవలు బలోపేతానికి మరింత చేయూత

**- గర్భిణీలకు, నవజాత శిశువులకు అత్యవసర ప్రాణ రక్షణలో కీలక పాత్ర పోషించాలి : కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి పిలుపు**



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 26 :** జిల్లాలోని గిరిజన మరియు గ్రామీణ ప్రాంతాల్లో మాతా శిశు ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద మాతా శిశు మరణాల నివారణ కోసం అందించిన వైద్య పరికరా లను, సేవలను సద్వినియోగం చేసుకు నేలా అవగాహన కల్పించాలని అన్నారు. గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించడానికి హిందుస్థాన్ షిప్‌యార్డ్ అందించిన సహకారం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కొనియాడారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయ ప్రాంగణంలో హిందుస్థాన్ షిప్‌యార్డ్ స్పాన్సర్ చేసిన ఆధునిక వైద్య పరికరాల ను కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 15 రేడియంట్ వార్మర్లు, 15 హైడ్రాలిక్ లేబర్ రూమ్ టేబుల్స్ (బెడ్స్‌తో సహా) జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అందజేయాలని డి.ఎం.హెచ్.ఓను ఆదేశించారు. ఆధునిక సాంకేతికతతో కూడిన ఈ పరికరాలు ప్రసవ సమయంలో గర్భిణీలకు మరియు నవజాత శిశువులకు అత్యవసర ప్రాణ రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పి.హెచ్.సి సిబ్బందికి ఈ కొత్త పరికరాల వినియోగంపై పూర్తి అవగాహన కల్పించి, గిరిజన ప్రజలకు వీటి సేవలు సద్వినియోగం అయ్యేలా చూడాలని సూచించారు. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న హిందుస్థాన్ షిప్‌యార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ డి.శ్రీనివాసరావు, సెక్రటరీ ఐ.బేగ్, డిజిఎం వి.ప్రశాంత్ లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, వైద్యాధికారుల బృందం డా. కె.విజయపార్వతి, డా. వై.విజయమోహన్, డా. టి.జగన్ మోహనరావు, డా. ఎం.వినోద్ కుమార్, సూర్యకౌశిక్, ఎన్జీఓ జిల్లా ప్రెసిడెంట్ జీ.వి.ఆర్.కె.కిషోర్, కార్యాలయ సూపరింటెండెంట్ కామేశ్వరరావు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు చల్లని తాగునీటి సదుపాయం

**- వెలగా వెంకటకృష్ణారావు సేవా కార్యక్రమం**



**నాతవరం , మార్చి 26 (మనసులో మాట) :** నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా వెంకటకృష్ణారావు మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుతూ నాతవరం పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయాలకు రూ.25 వేల విలువైన ప్యూరిఫై కూలింగ్ వాటర్ యంత్రాలను అందజేశారు. ఈ యంత్రాలను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు శుద్ధమైన, చల్లని తాగునీరు అందించేందుకు ఇటువంటి యంత్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టడం సమాజానికి మేలు చేస్తుందని పేర్కొన్నారు. జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర మాట్లాడుతూ వెలగా వెంకటకృష్ణారావు ఇటువంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, నాతవరం మండలం టీడీపీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

**ఈవీఎం భద్రతా గిడ్డంగి తనిఖీలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు**




**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 26 :** ఈవీఎం భద్రతా గిడ్డంగి వద్ద ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ఈవీఎం మరియు వీవీప్యాట్ భద్రతా గిడ్డంగిని జిల్లా కలెక్టర్ గురువారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీలో చేశారు. గిడ్డంగి భద్రత మరియు నిర్వహణను పరిశీలించిన ఆయన ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా ఈ తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన సిసి టీవీ నిఘా, పోలీసు భద్రతను సమీక్షించిన ఆయన భద్రతా రిజిస్టర్లను తనిఖీ చేసి, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈవీఎంల నిల్వ సామర్థ్యం, గాలి వెలుతురు సరిగ్గా ఉండేలా చూడటం మరియు తేమ చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గిడ్డంగిలోని అగ్నిమాపక పరికరాల పనితీరు బాగుండాలని అన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం గోడౌన్ సీల్స్ సక్రమంగా ఉన్నాయని ధృవీకరిం చుకున్నారు. అనంతరం స్టాక్ రిజిస్టర్‌లోని వివరాలను ఈవీఎంలు, కంట్రోల్ యూనిట్లు మరియు వీవీప్యాట్ల సంఖ్యతో సరిపోల్చి చూశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవిన్యూ, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కందులగాధి గ్రామస్తుల దాహార్తి తీరింది

**- రూ. 32 లక్షలతో మంచినీటి పథకం పూర్తి..పంచాయతీ నిధులతో అదనపు ఊతం**
**- ప్రారంభించిన సర్పంచ్ దురియా పుష్పలత**



**చింతపల్లి , మార్చి 26 (మనసులో మాట) :** మండలంలోని చింతపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో గల కందులగాధి గ్రామస్తుల ఏళ్లనాటి మంచినీటి కష్టాలకు తెరపడింది. గత ప్రభుత్వ హయాంలో జల జీవన్ మిషన్ (జెజెఎం) కింద మంజూరైన నిధులకు తోడు, పంచాయతీ నిధులను వెచ్చించి పూర్తి చేసిన మంచినీటి పథకాన్ని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత బుధవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామంలోని నాలుగు వీధుల ప్రజల అవసరాల కోసం గత వైసీపీ ప్రభుత్వంలో జల జీవన్ మిషన్ ద్వారా రూ. 22 లక్షలు మంజూర య్యాయి. ఈ నిధులతో 20 వేల లీటర్లు, 10 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన రెండు ట్యాంకులు, రెండు పంప్‌సెట్లు, ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే, మంజూరైన నిధులు పనుల పూర్తికి సరిపోకపోవడంతో గ్రామస్తుల ఇబ్బందులను గమనించిన సర్పంచ్ పుష్పలత, పంచాయతీ సాధారణ నిధుల నుండి అదనంగా మరో రూ. 10 లక్షలను కేటాయించారు. వెరసి రూ. 32 లక్షలతో పనులు పూర్తి చేయించి నేడు కుళాయిల ద్వారా నీటి సరఫరాను ప్రారంభించారు. దశాబ్దాలుగా తాగునీటి కోసం పడుతున్న అవస్థలను గుర్తించి, నిధుల కొరత ఉన్నప్పటికీ ప్రత్యేక చొరవతో పథకాన్ని పూర్తి చేసిన సర్పంచ్ పుష్పలతకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామానికి మంచినీటి భాగ్యం కల్పించిన సర్పంచ్ సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా నాయకులు పాల్గొన్నారు. వైసీపీ వార్డు మెంబర్ చిట్టిబాబు, సీనియర్ నాయకులు సాగిన గంగన్న పడాల్, వైకాపా రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి భూసరి కృష్ణ, మాజీ మండల అధ్యక్షులు మోరి రవి, యువజన విభాగం అధ్యక్షులు పరమేష్, కూటమి నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెదరెడ్ల బేతాళుడు, అరకు పార్లమెంటరీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, గ్రామ కమిటీ అధ్యక్షులు రీమల ఆనంద్, జనసేన నాయకులు కిముడు ఏఎంసి డైరెక్టర్ కృష్ణమూర్తి, రుత్తల సతీష్, కోరాబు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ పనితీరు పుస్తకం..ఎమ్మెల్సీల చేతుల మీదుగా ఆవిష్కరణ



**విజయనగరం టౌన్ , మార్చి 26 (మనసులో మాట) :** జనవిజ్ఞాన వేదిక వ్యవ స్థాపక అధ్యక్షుడు డాక్టర్ వెన్నపూస బ్రహ్మారెడ్డి రచించిన ఎన్నికల కమిషన్ పనితీరు, ప్రజా స్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా ఉండాలన్న పుస్తకాన్ని వైయస్సార్ పార్టీ శాసన మండలి సభ్యులు ఆవిష్కరించారు. శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణను పరామర్శించేందుకు గురువారం విజయనగరం వచ్చిన శాసనమండలి అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ రంజిత్ భాష, ఎమ్మెల్సీలు విక్రాంత్ బాబు, టి.రామచంద్ర రెడ్డి,పి.సూర్యనారాయణ రాజు చేతుల మీదుగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ విషయాన్నిజనవిజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజి తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## వి.మాడుగులలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**- ముఖ్యఅతిథిగా విచ్చేసిన న్యాయమూర్తి ఎన్. లావణ్య**




**కంచరపాలెం , మార్చి 26 (మనసులో మాట) :** సెయింట్ అన్నా నవజీవన్ స్రవంతి మహిళా సంఘం ఆధ్వర్యంలో వి మాడుగులలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాడుగల న్యాయమూర్తి ఎన్. లావణ్య మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వం కల్పించిన చట్టాలతో ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అవసరమైన సందర్భాల్లో లేదు అని చెప్పడం నేర్చుకోవాలని, అలాగే పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆమె సూచించారు. సెయింట్ అన్నా సొసైటీ ప్రావిన్షియల్ మహిళల కృషిని ప్రశంసిస్తూ ధైర్యంగా, సాహసంగా ముందుకు సాగాలని ప్రోత్సహించారు. సీనియర్ అడ్వకేట్ ఐ.ఎం.అహ్మద్ మాట్లాడుతూ సమస్యలను వెంటనే కోర్టుకు తీసుకెళ్లకుం డా, పరస్పర చర్చల ద్వారా సంఘ స్థాయిలోనే పరిష్కరించుకోవాలని సూచిం చారు. ఇలా చేయడం వల్ల సమాజంలో ఐక్యత, శాంతి పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు సాంస్కృతిక కార్యక్రమా లను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. వేడుకలో సంఘం మేనేజింగ్ డైరెక్టర్ సిస్టర్ సజిత, సిస్టర్ ఏంజెల్, సిస్టర్ నిర్మల, సిస్టర్ సలీనా ఇతర సిస్టర్స్, బోర్డు సభ్యులు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## 28న చీడికాడలో శ్రీ ముత్యాలమ్మ వార్షికోత్సవం వేడుకలు


**చీడికాడ , మార్చి 26 (మనసులో మాట) :** మండల కేంద్రమైన చీడికాడలో ఈనెల 28న శ్రీ ముత్యాలమ్మ 3వవార్షికోత్సవం వేడుకలు జరుగుతా యని ఉత్సవ కమిటీ చైర్మన్ పరువాడ రామారావు తెలిపారు ఆయన గురువారం విలేకరులతో మాట్లా డుతూ ప్రతి ఏడాది ఈ వార్షికోత్సవం వేడుకలు మార్చి 28న నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ వార్షికోత్సవం వేడుకలు పరువాడ (కరణం ) కుటుంబీకుల ఆధ్వర్యంలో జరుగుతుంది అన్నారు ఈ సందర్భంగా ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయి అన్నారు మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్నసమరాధన కార్యక్రమం జరుగుతుందన్నారు సాయంత్రం జిల్లాస్థాయి ఎడ్ల పోటీలు జరిగుతాయని రామారావు తెలిపారు

## ఘనంగా బాబురావు జన్మదిన వేడుకలు



**దేవరావల్లి , మార్చి 26 (మనసులో మాట) :** మండలంలోని రైవాడ గ్రామంలో అనకాపల్లి జిల్లా యాదవ మహిళా అధ్యక్షురాలు చల్లా కృష్ణవేణి ఆధ్వర్యంలో జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షు లు భరణికాన బాబురావు పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి ఒకరిని ఒకరు తినిపించుకొని రామారావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు స్వీట్స్ డ్రింక్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో రామారావు మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకొని ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అంతకుముందు భారీ మందుగుండు సామాగ్రి కాల్చి హ్యాపీ బర్తడే బాబు రావు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అనకాపల్లి పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు చల్లానానాజీ, అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఇంటిపన్నుల వసూలును సమీక్షించిన డివిజనల్ అభివృద్ధి అధికారి



**ఎన్. రాయవరం , మార్చి 26 (మనసులో మాట) :** మండలంలోని 28 గ్రామ పంచాయతీలలో అమలు జరుగుతున్న ఇంటి పన్నులు వసూలు ప్రక్రియను డివిజనల్ అభివృద్ధి అధికారి ఇ. నాగ లక్ష్మీ గురువారం సమీక్షించారు. ఈ నెల చివరి నాటికి తప్పనిసరిగా ప్రతీ పంచాయతీలో శత శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని, ఇంటి పన్నులు చెల్లించేందుకు గృహ యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత గృహ యజమానులకు తక్షణమే ఫైనల్ నోటీసులు ఇవ్వాలని సూచించారు. నోటీసుకు స్పందించకపోతే ఏపీ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఆస్తుల జప్తుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందికి డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఆదేశాలు జారీచేశారు. పెద్దగుమ్మాలూరు పంచాయితీలోపన్ను చెల్లించిన వారికి రశీదులు అందచేసారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ,పంచాయతీ కార్యదర్శి నాగప్రభు, సచివాలయం సిబ్బంది,గ్రామ పెద్దలు నవీన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు రాజ్యాంగ ఫలాలు అందిద్దాం

**- ఎస్టీలపై దాడులు, వేధింపులను తీవ్రంగా పరిగణించాలి : రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి**



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 26 :** గిరిజనులు అందాల్సిన రాజ్యాంగ ఫలాలు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ డా. ఎన్ ప్రభాకర రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని గిరిజన సమస్య లు, వారి సంక్షేమ పథకాల అమలుపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. గత రెండు రోజులుగా జిల్లాలో పర్యటిస్తున్న చైర్మన్ గిరిజనుల నుంచి నేరుగా వినతులు స్వీకరించడం జరిగిందఅఅ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల సమస్యలను పరిష్కరించేందుకే కమిషన్ ఉందని గుర్తుచేశారు. అందులో భాగంగా గిరిజనుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సాధ్యమైనంత వరకు పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. జిల్లాస్థాయిలో జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వినూత్న ఆలోచనతో చేసిన ముస్తాబు కార్యక్రమం రాష్ట్రస్థాయిలో అమలుకావడం గర్వకారణమన్నారు. ఆ కార్యక్రమాన్ని తాను కూడా స్వయంగా పరిశీలించడం జరిగిందని, అద్భుతమైన కార్యక్రమమని కొనియాడారు. అలాగే మన్యం డాన్స్, ఆనందలహరి ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు నూతన ఉత్తేజం, ఉత్సాహంతో చదువుకుంటారని అన్నారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో గిరిజనుల సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**గిరిజన సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**

జిల్లాలో గిరిజన సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని, ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాలో పర్యటిస్తున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఎదుట వచ్చిన ప్రతి ఫిర్యాదును యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆయన అధికారులను కోరారు. గతంలో ఎస్సీ కమిషన్ పర్యటన సందర్భంగా నెలరోజుల వ్యవధిలోనే శతశాతం ఫిర్యాదులను పరిష్కరించి జిల్లా రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని కలెక్టర్ గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో ఈసారి కూడా గ్రీవెన్స్ పరిష్కార వేగం, నాణ్యతలో జిల్లాను అగ్రస్థానంలో ఉంచాలని సూచించారు. ముఖ్యంగా చట్టపరమైన చిక్కులు లేని సమస్యలను తక్షణమే పరిష్కరించి, పారదర్శక సేవలు అందించాలని స్పష్టం చేశారు. పునర్విభజనలో భాగంగా ఏర్పడిన బ్యాక్‌లాగ్ పోస్టులన్నింటిని భర్తీ చేయాలని ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించామన్నారు. ఇటీవల కలెక్టర్ల సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రిని వ్యక్తిగతంగా కలిసి జిల్లా సమస్యలను వివరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. మన్యం జిల్లాను పర్యాటక రంగంలో ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధిక జలపాతాలు కలిగిన జిల్లాగా, స్థానిక గిరిజన కమ్యూనిటీ భాగస్వామ్యంతో పర్యాటక అభివృద్ధికి మన జిల్లా ఒక నమూనాగా నిలుస్తోందన్నారు. గ్రామ ముస్తాబు కార్యక్రమం ద్వారా గిరిజన పల్లెల్లో పారిశుద్ధ్యం మెరుగుపడిందని కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. ఒకప్పుడు మలేరియాకు నిలయంగా ఉన్న ఈ ప్రాంతం, నేడు గిరిజనుల చైతన్యం వల్ల అనేక గ్రామాలు మలేరియా రహితంగా మారటం, జిల్లా సాధించిన గొప్ప విజయమని కొనియాడారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం మరియు ఉన్నతాధికారుల సహకారం నిరంతరం కొనసాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవ్ రెడ్డి మాట్లాడుతూ ఎస్టీలపై దాడులకు సంబంధించి గతేడాది 4 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది రెండు కేసులు నమోదు అయినట్లు తెలిపారు. ఎస్టీలపై జరిగే దాడుల విషయంలో పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీని చైర్మన్ ఆదేశించారు. ఆదివాసీ సంఘం నేతలు మాట్లాడుతూ.. గిరిజనులకు రాజ్యాంగపరమైన హక్కులు దక్కేలా చూడాలని, బోగస్ సర్టిఫికెట్లపై లోతైన విచారణ జరపాలని కోరారు. ఆదివాసీ గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలకు సంబంధించి అటవీశాఖ అభ్యంతరం లేకుండా చూడాలని, ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలని అన్నారు. విద్యార్థుల మృతుల కుటుంబాలకు నష్టపరిహారాన్ని చెల్లించే దిశగా చర్యలు తీసుకోవాలని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. అంతకుముందు జిల్లాలో గిరిజనుల కోసం అమలుచేస్తున్న పథకాలు, సంక్షేమం – అభివృద్ధి కోసం తీసుకున్న చర్యలపై జాయింట్ కలెక్టర్, ఇంచార్జ్ ఐటీడీఏ పిఓ సి.యస్వంత్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చైర్మన్ కు వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, జాయింట్ కలెక్టర్ సి. యస్వంత్ కుమార్ రెడ్డి, ఎస్టీ కమిషన్ సభ్యులు జి.సునీతా, కె.మల్లేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి కె హేమలత, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్నం భోజనం పథకం రద్దు చేసే కుట్రను ఖండిస్తున్నాం

**- ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిల్లో సురేంద్ర**



**పెదబయలు , మార్చి 26 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు లో గిరిజన సంఘం మండల కమిటీ సమావేశం లో ముఖ్య అతిథిగా హాజరై న రాష్ట్ర గిరిజన సంఘం అధ్యక్షులు కిల్లో సురేంద్ర మాట్లాడుతూ మధ్యాహ్నన భోజన పథకం రద్దు చేసే కుట్రలో భాగంగా గరికపాటి నరసింహారావు వ్యాఖ్యలను ఆదివాసీ గిరిజన సంఘం ఖండిస్తున్నాం అన్నారు. దళితులు,గిరిజనులు, పేద వారికి ఉపయోగ పడే మధ్యాహ్నన భోజన పథకంపై కించపరిసే వ్యాక్యాలు చేసిన ప్రవక్త గరిక పాటీ నరసింహారావు వ్యాఖ్యలను ఆదివాసీ గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. గరిక పాటీ నరసింహారావు వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రభుత్వం వైఖరి ఏమిటో ప్రకటించాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తుం దన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో మధ్యాహ్నన భోజన పథకం అమలు వలన ఆదివాసీ ప్రాంతాల్లో అక్షరాస్యత శాతం పెరిగిందని విద్యార్దులు డ్రాప్ ఔట్ బాగా తగ్గిందని తరగతి హాజరు పెరిగి విద్యాభివృద్ధికి బాగా ఉపయోగ పడుతుందని ఆదివాసీ ప్రాంతాల్లో రక్త హీనత తీవ్రంగా ఉన్న పరిస్థితుల్లో మధ్యాహ్నం భోజన పథకం వలన ఆదివాసీ విద్యార్థులకు పౌస్టిక ఆహారం అంది చిన్న పిల్లలు ఆరోగ్యం మెరుగు పడుతున్న పరిస్థితుల్లో ఇటువంటి దురుద్దేశ వాక్యాలు సరికావున్నారు. గిరిజన, దళిత పేద పిల్లలకు విద్యకు దూరం చెయ్యడనికి, మధ్యాహ్న భోజన పథకం రద్దు చేసే కుట్రలో భాగంగా గరికపాటి నరసింహారావు వ్యాఖ్యలు ఉన్నాయని ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రభుత్వం వైఖరి ఏమిటో ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఆదివాసులకు విద్యకు దూరం చేసి మధ్యాహ్నం భోజన పథకం రద్దు చేసే కుట్రలో భాగంగా గరికపాటి నరసింహారావు వ్యాఖ్యలను ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర తీవ్రంగా ఖండించారు.మధ్యాహ్న భోజన పథకం రద్దు చేసే కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని ఆదివాసీ గిరిజన సంఘం పిలిపిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం పెదబయలు మండల అధ్యక్ష కార్యదర్శులు జె.సునీల్, బి.గంగాధర్ మండల నాయకులు కె.రాజు.కె. నర్సయ్య,పీ.బుజ్జిబాబు పాల్గొన్నారు.

## తక్షణం వేతన సవరణ చేయకుంటే ఉద్యమిస్తాం : డిసిసిబి ఉద్యోగులు అల్టిమేటామ్



**రావికమతం , మార్చి 26 (మనసులో మాట) :** వేతన సవరణ పై ఆప్కాబ్ అధికారుల నిర్లక్ష్యంపై స్థానిక డిసిసిబి బ్రాంచ్ సిబ్బంది గురువారం లంచ్ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. గత 40 నెలలుగా వేతన సవరణకు ఆప్కాబ్ అధికారులు కాలయాపన చేస్తున్నారని బ్రాంచ్ మేనేజర్ నారాయణమూర్తి మండిపడ్డారు. బ్యాంకింగ్ రంగంలో కేవలం డిసిసిబి ఉద్యోగులకే వేతనాలు తక్కువ అన్నారు. ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. అయినప్పటికీ ఎటు వంటి చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ఆప్కాబ్ అధికారులు స్పందించి వేతన సవరణ తక్షణం ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ జగన్నాథం, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

# కాఫీ రైతుల పొట్ట కొడుతున్న జిసిసి గిరిజన సహకార సంస్థ

**- ఐటిడి ముట్టడి తప్పదు అంటున్న ఆదివాసి గిరిజన సంఘం నాయకులు**



**చింతపల్లి , మార్చి 26 (మనసులో మాట) :** గిరిజన సహకార సంస్థ కాఫీ కొనుగోలు చేయకపోతే పాడేరు ఐటిడిఏ ముందు కాఫీ బస్తాలతో సహా తరలివచ్చి కొనుగోలు చేసేంతవరకు ఐటీడీఏ ముందే వంట వార్పు చేస్తాం.. జి సి సి కి ఐటిడిఏ కి, హెచ్చరిక జారీ చేస్తున్న, కాఫీ రైతుల సంఘం ఆదివాసి గిరిజన సంఘం..గిరిజన ప్రాంతంలో కాఫీ రైతుల వద్ద నుంచి కాఫీ కొనుగోలు చేస్తామని చెప్పి, దళారి వ్యవస్థ నుంచి అరికడతామని ఊరు రా తిరిగిన జిసిసి అధికారులు కాఫీ బస్తాలకు సంబంధించి గోనెలు కూడా ఇవ్వడం జరిగిందని బస్తాలు పట్టి నేటికీ రెండు నెలలు కావస్తున్న తమ వద్ద నుండి ఉన్న కాఫీ గింజలు పట్టుకువెల్లా పోవడంతో ఆదివాసి కాఫీ రైతులు ఆగ్రహించారు చింతపల్లి జిసిసి డివిజనల్ కార్యాలయం ముందు ఆందోళన చేసిన అనంతరం డిసిసి డివిజనల్ మేనేజర్ వారికి వినతి పత్రం సమర్పించి రాలిగా వెళ్లి చింతపల్లి తాసిల్దార్ కి వినతిపత్రం సమర్పించారు, అనంతరం మాట్లాడిన ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్ కాఫీ రైతులు దగ్గర ఉన్న ప్రతి గింజ కొనుగోలు చేయకపోతే కాఫీ రైతులు దగ్గర ఉన్న నిల్వలతో సహా ఐటీడీఏ పీవో ఆఫీస్ ముందు తీసుకొస్తామని హెచ్చరించారు, జిసిసి లక్ష్యం చింతపల్లి .జికె విధి. కొయ్యూరు మండలంలో 490 .000మెట్రిక్ టన్నుల ని, ప్రస్తుతానికి 326.692 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారని, ఇంకా 163.308మెట్రిక్ టన్నులు జిసిసి లక్ష్యానికి ఇంకా చేరు అవ్వలేదని అన్నారు, ఇది కాఫీ రైతులు మోసం చేయడం కాదా అని నిలదీశారు, అసలే పెళ్లిళ్లు ఫంక్షన్లు ఇల్లులు కట్టుకునే సీజన్ అయినందువల్ల కాఫీ రైతులు తీవ్రమైనటువంటి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని బయట అమ్ముకోకుండా జీసీసీ అధికారులు అడ్డుపడ్డారని కాపు రైతులు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితులు ఉన్నారని మండిపడ్డారు, కాఫీ ఎపెక్స్ కమిటీ చైర్మన్గా ఐ టి డి ఓ పి ఓ ఉన్నప్పటికీ కనీసం స్వతహాగా నిర్ణయం తీసుకునే పరిస్థితి లేదని మండిపడ్డారు, అలాంటప్పుడు ఐటీడీఏ ఎందుకు కాఫీ రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు, జిసిసి చైర్మన్ కిడారి శ్రవణ్ ఎందుకు నోరు మితపలేదని అన్నారు, అల్లూరి జిల్లా ఏజెన్సీలో పండిన కాఫీ ఆర్గానిక్ కాఫీగా గుర్తింపు ఉన్నప్పటికీ ధరలు పతనం అవుతున్నప్పుడు ముందుగా ఎందుకు జీసీసీ కోలుకోలేదని ఆక్షేపించారు, గిరిజన ప్రాంతంలో అన్ని పంటలు పోయి కాఫీయే అంతర్ పంటగా బతుకుతున్న ఆదిమ జాతి గిరిజనులకు ఇది ఒక తీవ్రమైనటువంటి అన్యాయంగా గిరిజన సహకార సంస్థ ప్రభుత్వం కలిసి చేస్తుందని ఇది ఆదిమ జాతి గిరిజనులకు వంచించడం తప్ప మరొకటి కాదని హెచ్చరించారు, ఈనెల ఆఖరులోగా కాఫీ కొనుగోలు గిట్టుబాటు ధరకు చేయకపోతే ఏప్రిల్ మొదటి వారంలో బస్తాలతో సహా ఐటీడీఏ ముందు తీసుకువచ్చి కాఫీ రైతులతో వంట వార్పు నిర్వహించి కొనుగోలు శేషంతవరకు అక్కడ ఉంటామని హెచ్చరించారు, ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్ సేగ్గే సత్తిబాబు ఎంపీటీసీ. ఎస్ రమణమూర్తి ఎక్స్ ఎంపిటిసి. కాఫీ రైతులు. ఎస్ నెహ్రు. ఎస్ చిన్నబ్బాయి. ఎస్ రాజేష్. ఎస్ బాలకృష్ణ. మీ చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు



# విద్య తోనే సామాజిక ప్రగతి సాధ్యం

**- కాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వంటెద్దు సురేష్**



**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 26 (మనసులో మాట) :** నాణ్యమైన విద్య అందించడంతో పాటు అంకిత భావంతో పని చేసే ఉపాధ్యాయులు ఉన్నప్పుడే విద్యార్థుల కలలు సాకారం అవుతాయని కాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వంటెద్దు సురేష్ అన్నారు. అనకాపల్లి మండలం ఎరుకులవానిపాలెం ప్రాథమికోన్నత పాఠశాల లో గురువారం కాజ్ ఫౌండేషన్ ను లాంఛనంగా ప్రారంభించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, పాఠశాల హెచ్ ఎం కొణతాల ఫణిభూషణ శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో విద్యార్థులకు విద్యోపకరణ కిట్లు, జ్ఞాపికలు అందజేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ దివంగతులైన కల్లివిల్లి కూర్మయ్య, వంటెద్దు అప్పారావు, వంటెద్దు జగన్నాథం ల జ్ఞాపకార్థం పాఠశాలకు సోలార్ లైట్లు, ఓపెన్ లైబ్రరీ (స్వేచ్ఛా గ్రంథాలయం) నిర్మాణం చేపట్టనున్నట్లు తెలియజేశారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్ మాట్లాడుతూ విద్యా ద్వారా సామాజిక ప్రగతి సాధనకు ముందడుగు కాజ్ ఆవిష్కరణ ఉద్దేశ్యమన్నారు. కాజ్ ఫౌండేషన్ సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ అరిగా శ్రీనివాసరావు, సభ్యులు శివప్రసన్న కుమార్ అవధూత, ఉపాధ్యాయులు కే.ఎన్ మూర్తి, బీవైఎస్ఎన్ కృష్ణారావు, డి.శ్రీలత, జి.ఉమ, కె.కుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, సన్జో ఎనర్జీస్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి...!

**- మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, గిట్టుబాటు ధర కల్పించాలి**

**- అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను పరిశీలించిన కాంగ్రెస్, సిపిఎం, బిసివై పార్టీల నాయకులు**



**జియ్యమ్మవలస , మార్చి 26 (మనసులో మాట) :** అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్, సిపిఎం, భారత చైతన్య యువజన పార్టీలకు చెందిన నాయకులు కోరారు. గురువారం కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు, సిపిఎం కొమరాయుడు మండల కన్వీనర్ కొల్లి సాంబమూర్తి, భారత చైతన్య యోజన పార్టీ జిల్లా కన్వీనర్ మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు తదితరులు పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలంలోని గుమడ గ్రామంలో అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు వర్షానికి నేలకూలిన గంధారపు సూర్యనారాయణ జొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు పార్వతీపురం మన్యం జిల్లాలో పలుచోట్ల రైతు పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. మొక్కజొన్న, అరటి, కూరగాయలు తదితర పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. ఆరుగాలం శ్రమించి సాగు చేస్తున్న రైతులకు పంట చేతికొచ్చే సమయంలో ఇటువంటి నష్టాలు కలగడం బాధాకర మన్నారు. భారత వ్యవసాయం రుతుపవనాలతో జూదం అన్నట్లు రైతు పంటలకు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం కలుగుతుంది అన్నారు. పెట్టుబడి పెట్టి అంట చేతికొచ్చే సమయంలో నేలపాలు కావటం రైతులు ఆవేదన వర్ణనాతీతమన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని అన్నారు. తక్షణమే సంబంధిత వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు స్పందించి జిల్లాలో అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను అంచనా వేసి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.

**మొక్కజొన్న రైతును ఆదుకోవాలి**

ఇదిలా ఉండగా జిల్లాలో మొక్కజొన్న రైతును ఆదుకోవాలని కోరారు. పంట చేతికొచ్చే సమయంలో ఒకవైపు ప్రకృతి వైపరీత్యాల వలన కురిసే అకాల వర్షాలతో పంట దెబ్బ తినడంతో రైతులు నష్టపోయారన్నారు. దీంతోపాటు కొనుగోలు కేంద్రాలు లేక గిట్టుబాటుధర రాక దళారులకు రైతులు తమ పంట నమ్ముకునే దుస్థితి జిల్లాలో ఉందన్నారు.ఎకరాకు దాదాపు 40వేల రూపాయల వరకు పెట్టుబడి అవుతుందని రైతులు చెప్పారన్నారు. ప్రభుత్వ ధర ప్రకారం అమ్ముకుంటే 60,000 వరకు వస్తుంది అన్నారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో క్వింటా 1000 నుండి 1500 రూపాయలు వరకు అమ్ముకునే దుస్థితి ఉందన్నారు. దీనివలన రైతులు మర్చిపోతున్నారు అన్నారు. తక్షణమే కురుపాం నియోజకవర్గంలో జొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసి ప్రభుత్వ మద్దతు ధర 2400 రూపాయలకు కొను గోలు చేయాలని కోరారు. ఇదిలా ఉండగా సీడ్ జొన్న అపారంగా నష్టపోయారన్నారు.వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క చందర్రావు,పల్లెరాజగోపాల్ మాస్టారు , మంత్రపూడి వెంకటరమణ, రంగారావు, బాలు, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## బ్యాంక్ ఆఫీస్ బాయ్ అదృశ్యం



**కంచరపాలెం , మార్చి 26 (మనసులో మాట)** : బ్యాంక్ ఆఫీస్ బాయ్ అదృశ్యం అయినట్టు పోలీసులకు ఫిర్యాదు అందింది. గురువారం పోలీసులు అందించిన సమాచారం మేరకు, నగరంలో రామాటాకీస్ ప్రాంతానికి చెందిన రెడ్డి లక్ష్మణరావు (32) డాబాగార్డెన్స్ లోని ఉన్న ఐడిఎఫ్సి బ్యాంకులోని ఆఫీస్ బాయ్ గా పని చేస్తున్నాడు. ఈ నెల 12న డ్యూటీకి వెళ్లిన ఆయన తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఆయన ఫోనుకు సంప్రదించగా స్విచ్ ఆఫ్ రావడంతో చుట్టు పక్కల, బంధువుల వద్ద వెతికినా లక్ష్మణరావు ఆచూకీ లభించలేదు. దీంతో ఆయన భార్య గుమ్మడి రాము తల్లి టూటౌన్ పోలీస్ స్టేషన్ లోని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఎవరికైనా లక్ష్మణరావు ఆచూకీ తెలిసిన యెడల 94409 04716, 98482 74413, 90109 08161 నంబర్లకు సంప్రదించాలని పోలీసులు కోరారు. సీఐ వీ.వీ.సీఎం ఎర్రం నాయుడు ఆధ్వర్యంలో హెచ్ సీ జి శ్రీనివాసరావు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## సుప్రీం కోర్టు తీర్పును పునఃపరిశీలించాలి

**- సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ డిమాండ్**



**కంచరపాలెం , మార్చి 26 (మనసులో మాట)** : క్రైస్తవ మతంలోకి మారిన దళితులకు ఎస్సీ, ఎస్టీ హక్కులు వర్తించవని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తక్షణమే పునఃపరిశీలించాలని సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదె దివాకర్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. మత మార్పిడి కారణంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనుకబడిన స్థితి మారదని, కాని హక్కులను మాత్రం కోల్పోవాల్సి రావడం అన్యాయమని పేర్కొన్నారు. తీర్పు వల్ల అణగారిన వర్గాలపై మరింత వివక్ష పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత సమాజంలో కుల ఆధారిత వివక్ష ఇంకా కొనసాగుతుండగా, అలాంటి వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా ఇచ్చిన ఈ తీర్పు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అభిప్రాయపడ్డారు. ఇది మనువాద ఆలోచనలకు మద్దతు ఇచ్చే విధంగా ఉందని విమర్శించారు. కాబట్టి, కేంద్ర ప్రభుత్వం సంబంధిత సంస్థలు ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని, బాధిత వర్గాలకు న్యాయం జరిగేలా చట్టపరమైన మార్పులు తీసుకురావాలని తమ పార్టీ విజ్ఞప్తి చేస్తుందని తెలిపారు. అలాగే ప్రజాసంఘాలు, పార్టీలు ప్రజాస్వామ్య శక్తులు దీనికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని ప్రకటనలో పిలుపునిచ్చారు.

## చురుగ్గా జల్ జీవన్ మిషన్ పనులు



**కోటవురట్ల , మార్చి 26 (మనసులో మాట)** : కోటవురట్ల మండలం గొట్టివాడ శివారు అణుకు గిరిజన గ్రామంలో జల్ జీవన్ మిషన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి.

గ్రామంలో 35 గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయి. వారికి మౌలిక వసతి సదుపాయాలు కల్పించాలని హోంమంత్రి వంగలపూడి అనిత ఈ ఏడాది జనవరి నెలలో గ్రామంలో పర్యటించి అధికారులను ఆదేశించారు. గ్రామస్తుల సమస్యలను తెలుసుకున్న అధికారులు ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేసి మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు 30 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ ను గ్రామంలో నిర్మిస్తున్నారు. తర్వాత బోర్ వేసి ఇంటింటికి తాగునీటి సౌకర్యం కల్పిస్తామని గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం ఏఈ శ్రీనివాస్ గురువారం తెలిపారు. మంచిని ట్యాంక్ నిర్మాణ పనులు మరో 10 రోజుల్లో పూర్తికావస్తునట్లు తెలిపారు. గ్రామంలో ఎనిమిది మంది నిరుద్యోగ యువకులకు పోలీసులు పోలీసులు మోటార్ డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేయించారు. అలాగే గ్రామానికి సబ్ డిపో మంజూరు చేశారు. దీంతో రేషన్ కోసం 5 కిలోమీటర్లు నడిచి వెళ్లే బాధ వారికి తప్పింది. గ్రామానికి స్కూల్ కూడా మంజూరు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## నర్సీపట్నం శ్రీ మరిడమ్మ అమ్మవారి పండగకు పకడ్బందీ ఏర్పాట్లు : స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం , మార్చి 26 (మనసులో మాట)** :నర్సీపట్నంలో ఈ నెల 31, ఒకటవ తేదీలలో అంగరంగ వైభవంగా జరగనున్న శ్రీ మరిడమ్మ అమ్మవారి పండగకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు తెలిపారు. గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ వి.వి.రమణ,డిఎస్పి శ్రీనివాస్ మరియు ఎనిమిది శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. లక్ష మందికి పైగా హాజరయ్యే ఈ వేడుకల్లో భక్తుల కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రెవెన్యూ, పోలీస్, వైద్య, మున్సిపల్ తదితర శాఖల సమ న్వయంతో పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. రాత్రి వేళల్లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల దృష్ట్యా మహిళలు, పిల్లల భద్రత కోసం సుమారు 300 మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, అలాగే ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టామని వివరించారు. పారిశుధ్య నిర్వహణ కోసం అదనంగా 100 మంది కార్మికులను రప్పించడంతో పాటు, త్రాగు నీటి ఇబ్బందులు లేకుండా ఆరు వాటర్ ట్యాంకర్లను అందు బాటులో ఉంచారు. విద్యుత్ అంతరాయం కలగకుండా విశాఖ నుంచి 8 భారీ జనరేటర్లు సిద్ధం చేశామని, అగ్నిమాపక సిబ్బందిని సైతం అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. ప్రజలందరూ సహక రించి ఈ పండగను విజయవంతం చేయాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు విజ్ఞప్తి చేశారు.

## సింహాచలం దేవస్థానం ప్రకటన రూ.5 వేలు చొప్పున మంజూరు చేయాలి


**లోకల్ న్యూస్ పేపర్ అసోసియేషన్ (ఎల్ ఎన్ ఎ) అధ్యక్షుడు పి. సత్యనారాయణ**



**కంచరపాలెం , మార్చి 26 (మనసులో మాట)** : సింహాచలం దేవస్థానం స్వామివారి కళ్యాణోత్సవం, చందనోత్సవం సందర్భంగా ప్రతి ఏటా మాదిరిగానే స్థానిక దిన, వార, పక్ష, మాస పత్రికలకు యాడ్ విడుదల చేసి సహకారం అందించాలని లోకల్ న్యూస్ పేపర్ అసోసియేషన్ (ఎల్ ఎన్ ఎ) అధ్యక్షుడు పి. సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సింహాచలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జె వెంకటరావుకు ఎల్ ఎన్ ఎ ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింహాచలం లోని పరిపాలన కార్యాలయంలో గురువారం కలిసి పలు అంశాలను అయన దృష్టిలో ఉంచారు. గత సంవత్సరం కంటే ముందు రూ.5 వేలు చొప్పున స్థానిక పత్రికలకు యాడ్ విడుదల చేసే వారని, గత సంవత్సరం దాన్ని రూ.2500 తగ్గించారని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కు తెలిపారు. ఎప్పటిలాగే రూ.5వేలు చొప్పున యాడ్ విడుదల చేసి స్థానిక పత్రికలకు సహకారం అందించాలని ఆయనను కోరారు. దీనిపై కార్యనిర్వాధికారి సానుకూలంగా స్పందించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ను కలిసిన వారిలో ఎల్ఎన్ఎ ప్రతినిధులు కె.వి.ఎస్. నరసింహం, ఎం. శ్రీహరి, టి.వి.వి. సత్యనారాయణ,, ఎం.శ్రీనివాసరావు, కోటేశ్వర రావు, బి.ఏ. నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## కొండపై నేడు శ్రీరామనవమి వేడుకలు..ఏర్పాట్లు పరిశీలించిన ఎస్సై షరీఫ్





**రంపచోడవరం , మార్చి 26 (మనసులో మాట)** : పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండల పరిధిలోని శ్రీ రామ దుర్గం కొండపై శ్రీ సీతారామ కళ్యాణం కమనీయం పతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. నేడు కొండపై జరిగే కళ్యాణ మహోత్సవానికి సుమారు 20వేల మంది పైగా భక్తులు వచ్చే అవకాశం ఉంది.. కొండపై నవమి ఏర్పాట్లకు సంబంధించి గురువారం దేవీపట్నం ఎస్ఐ. కె.షరీఫ్ భక్తుల భద్రత ప్రమాణాల దృష్ట్యా పర్యవేక్షించారు. స్వామివారి ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేయాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆలయ నిర్వాహకులకు తెలిపారు.వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రత కల్పిస్తామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ స్థలాలను కేటాయించి, వాహనాల రాకపోకల సమస్య లేకుండా ఏర్పాట్లు చేసినట్లుగా దేవీపట్నం ఎస్సై కె. షరీఫ్, తెలిపారు.

## కశింకోట మండలంలోని కన్నూరుపాలెం, తాళ్లపాలెం,కశింకోట గ్రామాలలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**- 43 మందికి 22లక్షల 87వేల రూపాయిల సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత.**

**- అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ**





**కశింకోట , మార్చి 26 (మనసులో మాట)** : మండలంలోని కన్నూరుపాలెం,తాళ్లపాలెం, కశింకోట గ్రామాలలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమాలలో మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 43మందికి 22లక్షల 87వేల రూపాయిల సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు.వారికీ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.విశాఖపట్నం బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బతీసేందుకు గూగుల్ సంస్థ రాకుండా ఉండేందుకు జగన్ రెడ్డి కో అనేక కుట్రలు పన్నారని అయినప్పటికీ మంత్రి నారా లోకేష్ వాటిని సమర్థవంతంగా ఎదుర్కొన్నారని అన్నారు.సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం,అభివృద్ధి వైపు తీసుకువెళున్న ఘనత నారా చంద్రబాబు , పవన్ కళ్యాణ్ దే అని అన్నారు.విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా శాఖలో మంచి సంస్కరణలు తీసుకువస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను 100 శాతం అమలు పారుస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గొంతిన శ్రీనివాసరావు, కాయల మురళి, ఉగ్గిన రమణ మూర్తి,సిద్ధిరెడ్డి శ్రీనివాసరావు,ఉల్లింగల రమేష్, రమణ రావు,కలగా సోమేశ్వర రావు, ప్రదీప్, అక్కు నాయుడు, అక్కయమ్మ, యాండ్రా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డున పడ్డ ఫుడ్ కోర్ట్ చిరు వ్యాపారులను ఆదుకోవాలి..రెండో రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్ష




**కంచరపాలెం , మార్చి 26 (మనసులో మాట)** : రోడ్డున పడ్డ ఫుడ్ కోర్ట్ చిరు వ్యాపారులను జీవీఎంసీ, ప్రభుత్వ అధికారులు ఆదుకోవాలని సెంట్రల్ పార్క్ ఫుడ్ ట్రక్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన ఫుడ్ కోర్ట్ చిరు వ్యాపారుల రిలే నిరాహార దీక్ష గురువారానికి రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శ్రీకాంత్ మాట్లాడుతూ సెప్టెంబరు 19, 2025న మహిళా కళాశాల ఎదురుగా ఉన్న ఫుడ్ కోర్ట్ ను జీవీఎంసీ అధికారులు తొలగించడంతో అనేకమంది స్ట్రీట్ వెండర్స్ కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. ఉపాధి లేకపోవడంతో బ్యాంకు వడ్డీలు, ఫైనాన్సు, ఇళ్ళ అద్దెలు కట్టుకోలేక ఫుడ్ కోర్ట్ చిరు వ్యాపారులు నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఇప్పటికే ముగ్గురు చిరు వ్యాపారులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు, దోరాల కమిషనర్ తొలగించిన ఫుడ్ కోర్ట్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని బాధను వ్యక్తం చేశారు. రోడ్డున పడ్డ ఫుడ్ కోర్ట్ కార్మికులను ఆదుకొని, 2014 స్ట్రీట్ వెండర్స్ చట్టం పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నష్టపోయిన నైట్ ఫుడ్ కోర్ట్ స్ట్రీట్ వెండర్స్ కి నష్టపరిహారం చెల్లించాలన్నారు. తొలగించిన షాపులను తిరిగి యధా స్థానంలో కొనసాగించి తమకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. నిరాహార దీక్షలో అసోసియేషన్ కార్యదర్శి ఎం.లలిత కుమారి, సభ్యులు దుంగ శ్రీను, బొగ్గ శ్యామ్ ,లక్ష్మీ, అధిక సంఖ్యలో చిరు వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో కుదేలైన కీలక రంగాలు !

**- విద్యా, వైద్యం, వ్యవసాయంపై నిర్లక్ష్యం**
**- సూపర్ సిక్స్ హామీలకు బడ్జెట్‌లో మొండిచేయి.**
**- 17 మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు కుట్ర**
**- కూటమి వైఫల్యంపై వైసిపి ఎమ్మెల్సీ సురేష్ బాబు ధ్వజం!**




**నెల్లిమర్ల , మార్చి 26 (మనసులో మాట)** : ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై వైసిపి ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం నెల్లిమర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యా, వైద్య, వ్యవసాయ రంగాలను కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. బడ్జెట్ కేటాయింపుల నుంచి క్షేత్రస్థాయి అమలు వరకు ప్రభుత్వం అన్నింటా విఫలమైందని విమర్శించారు.

**బడ్జెట్‌లో 'సూపర్ సిక్స్'కు మొండిచేయి**

ఎన్నికల సమయంలో ఆర్భాటంగా ప్రకటించిన 'సూపర్ సిక్స్' పథకాలకు బడ్జెట్‌లో సరైన కేటాయింపులు లేవని సురేష్ బాబు ఎద్దేవా చేశారు. మహిళలకు ఇస్తామన్న ఆర్థిక సాయం ఊసే లేదు. యువతకు ఇస్తామన్న భృతిపై బడ్జెట్‌లో స్పష్టత కరువైందన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా హామీల అమలులో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు.

**వైద్యరంగానికి గ్రహణం.. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ!**

వైద్యరంగం విషయంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పేదలకు శాపంగా మారబోతున్నాయని ఎమ్మెల్సీ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో మంజూరు చేసిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షలా మారుతుందని, సామాన్యులకు ఉచిత వైద్యం కష్టమవుతుందని హెచ్చరించారు. విజయనగరం పెద్దాసుపత్రిని మెడికల్ కళాశాల ప్రాంగణానికి తరలిస్తే విద్యార్థులకు, రోగులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని సూచించారు.

**విద్యా వ్యవస్థలో వెనకడుగు**

గత వైసిపి ప్రభుత్వంలో 'నాడు-నేడు' ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చామని, ఇంగ్లీషు మీడియం, ట్యాబ్‌ల పంపిణీతో ప్రభుత్వ విద్యను బలోపేతం చేశామని ఆయన గుర్తు చేశారు. కానీ నేడు ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై శ్రద్ధ తగ్గడంతో విద్యార్థులు మళ్లీ ప్రైవేటు పాఠశాలల బాట పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

**కుదేలైన వ్యవసాయం.. ఎరువుల కరువు**


రైతులకు వెన్నుదన్నుగా నిలిచిన రైతు భరోసా కేంద్రాల వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.రైతులకు అవసరమైన యూరియా, ఇతర ఎరువులను సకాలంలో సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

**భోగాపురం ఎయిర్‌పోర్ట్: రోడ్డు కనెక్టివిటీపై నిర్లక్ష్యం**

భోగాపురం అంతర్జాతీయ?విమానాశ్రయం నిర్మిస్తున్నా, సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడంపై సురేష్ బాబు స్పందించారు. వైజాగ్ నుండి భోగాపురం చేరుకోవడానికి ప్రస్తుతం 2.30 గంటల సమయం పడుతోందని, దీనివల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. విమానాశ్రయానికి కనెక్టివిటీగా వెంటనే 6 లైన్ల రహదారి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమపాళ్లలో తీసుకెళ్లిన వైసీపీ పాలనకు, కేవలం ప్రచారానికే పరిమితమైన కూటమి పాలనకు ప్రజలు తేడా గమనిస్తున్నారని సురేష్ బాబు పేర్కొన్నారు.



## స్కూటీ, బొలెరో ప్రమాదంలో మరొక మైనర్ బాలుడు మృతి



**రావికమతం , మార్చి 26 (మనసులో మాట)** : మండల కేంద్రం భవిష్య శ్రీ ట్రేడర్స్ వద్ద గురువారం జరిగిన ప్రమాదంలో మరొక మైనర్ బాలుడు మృతి చెందారు. ఎదురు ఎదురుగా ప్రయాణిస్తున్న స్కూటీ,బొలెరో ఢీకొన్న విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో స్కూటీపై ఉన్న ముగ్గురు మైనర్ బాలురు కు తీవ్ర గాయాలు అయిన విషయం కూడా తెలిసిందే. వీరిలో దిగుమర్తి పండు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో మరణించిన విషయం కూడా తెలిసిందే. అనకాపల్లి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరొక మైనర్ బాలుడు చేవ్వేటి కోటేశ్వరరావు 15 కూడా అనకావల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని ఎస్ఐ రఘువర్మ తెలిపారు.

## భీమిలికి రూ.38.96 కోట్ల జల్ జీవన్ మిషన్ నిధులు

**భీమునిపట్నం , మార్చి 26 (మనసులో మాట)** :జల్ జీవన్ మెషీన్ కింద గ్రామీణ మంచినీటి వ్యవస్థను పటిష్టం చేయడం కోసం భీమిలి నియోజకవర్గానికి రూ. 38 .96 కోట్లు మంజూరు చేస్తూ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో 79 పనులకు ఈ మొత్తాన్ని ఖర్చు చేసేలా స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశి భూషణ్ కుమార్ ఆదేశాలిచ్చారు. భీమిలి నియోజకవర్గంలో పెండింగ్ పనులకు అధిక నిధులు ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీసుకువెళ్లడంతో భారీగా నిధులు విడుదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 3 వేల పనులకు గాను రూ. 1,814 కోట్లు కేటాయించారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

## 28,29 తేదీలలో ఏపీ ఎస్సీ కమిషన్ సభ్యులు సీతారాం రాక



**నర్సీపట్నం , మార్చి 26 (మనసులో మాట) :** ఎన్నో ఏళ్ల పాటు పెండింగ్లో ఉన్న షెడ్యూల్డ్ కులాలవారి సమస్యలు పరిష్కరించుటకు ఎస్సీ కమిషన్ సభ్యులు నర్సీపట్నం వస్తున్నారు. మార్చి 28,29, తేదీలలో ఆయన నర్సీపట్నం పర్యటించనున్నారు శనివారం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1 గంటవరకు అర్జీలు స్వీకరణ,2.30 నుండి 5 గంటలవరకు అధికారులతో సమీక్ష జరుగుతుంది. 29 వ తేదీ ఆదివారం ఫీల్డ్ విజిటింగ్,సమస్యలు అక్కడిక్కడే పరిష్కరిస్తారు, గురుకుల హాస్టళ్లు,సోషల్ వెల్ఫేర్ హాస్టల్ తనిఖీలు, నాతవరం మండలం గాంధీ నగరం నర్సీపట్నం మండలం అమలాపురం,గొలుగొండ మండలం నాగాపురం ,జమ్మవరం గ్రామాల్లో భూ సమస్యల పై రెండు రోజుల పర్యటనలో ఎస్సీ కమిషన్ సభ్యులతో పాటు ఏపీ స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య పాల్గొంటారు ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గాథాడ సహదేవుడు, రెల్లి హక్కులపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు పాల్గొన్నారు

## కురుపాం ఎక్సైజ్ కార్యాలయం ను తనిఖీ



**జియ్యమ్మవలస , మార్చి 26 (మనసులో మాట) :**ఉమ్మడి విజయనగరం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ పైడి రామచంద్రరావు వార్షిక తనిఖీల లో భాగంగా కురుపాం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ను నేడు సందర్శించి అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నవోదయం2.0 కార్యక్రమం విజయవంతం కావాలంటే A మరియు దీ విభాగాలు గల గ్రామాలలో ఒకటికి మించి ఎక్కువ సారాయి కేసుల్లో పట్టుబడితే వారి పై హిస్టరీ షీట్ తెరిచి నిరంతర నిఘా పెట్టి ప్రివెంటివ్ డిటెన్షన్ ప్రయోగించాలని ఆదేశించారు.

పెండింగ్ కేసుల్లో త్వరితగతిన కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసి నిందితులకు శిక్షలు పడేలా సాక్ష్యాలు ప్రవేశపెట్టాలని, ఒడిస్సా రాష్ట్రం నుండి రవాణా అవుతున్న అక్రమ మద్యం, నాటు సారా జిల్లాలో ప్రవేశించకుండా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు . నాటుసారా తయారీ, అక్రమ రవాణా, అమ్మకం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో..ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు సబ్ ఇనస్పెక్టర్ జై రాజ శేఖర్, సిబ్బంది హాజరయ్యారు.

## మారుమూల గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహణ



**కొయ్యూరు , మార్చి 26 (మనసులో మాట) :** బూదరాళ్ల పంచాయతీ పరిధిలోని మారుమూల గ్రామాలు చల్దిగడ్డ, కొత్తపల్లి గ్రామాల్లో డాక్టర్ జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 50 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ నాయక్ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, పరిశుభ్రత ప్రాముఖ్యత, వాతావరణ మార్పుల దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కాలినడకన గ్రామమంతా తిరిగి వివిధ రకాల ఆరోగ్య సమస్యలను గుర్తించి, తగిన సూచనలు అందించారు.ఈ వైద్య శిబిరంలో ఏఎన్ఎం లు,ఎం ఎల్ హెచ్ పీ లు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## 1వ తేది నాటికి సర్వే పనులు ప్రారంబించకపోతే 2 న కలెక్టర్ ఆఫీసు వద్ద ఆందోళన

**విమాడుగుల , మార్చి 26 (మనసులో మాట) :** మాడుగుల ఎప్రిల్ 1 వ తేదీ నాటికి సర్వే పనులు ప్రారంబించక పోతే 2 న కలెక్టర్ వద్ద ఆందోళన చేస్తామని అడ్డు కొండ చుట్టు ఉన్న గిరిజనులు పేదలు స్పష్టం చేశారు సాగులో ఉన్న బంజరు భూములకు తక్షణమే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తు గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట వంద లాది మంది గిరిజన లబ్ది దారులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు విరిగి మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి వెంకన్న గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఇరట నరసింహమూర్తి వ్యవసాయ కార్మికసంఘం గిరిజన సంఘాల నాయకులు కె భావాని బి టి దొర తదితరులు పాల్గోని మద్దతు పలికారు అనంతరం వారు మట్లాడారు ఉరలోవ కొండ నాగుళ్ళకొండ. కోప్పు కొండమ్మ అడ్డుకొండల చుట్టూ గతంలో పట్టాలు ఇచ్చిన వారి అందరికీ వెబ్ లెండ్ లో నమోదు చేయాలని అడ్డు కొండ చుట్టు ఉన్న కామకూటం. కోండవీది. లోవక్రిష్ణపురం. ఎల్.కె. గదబురు గ్రామాల గిరిజనులు సాగులో ఉన్న వారి అందరిని గుర్తించి పట్టాలు ఇవ్వాలని గత సంవత్సరం సెప్టెంబరు నెలలో సిసిఎల్ఎ జిల్లా కలెక్టర్ అదేశాలు ఇవ్వడం జరిందన్నారు దింతో మాడుగుల రెవెన్యూ అధికారులు ఉరలోవ కొండ. నాగుళ్ళకొండ. కోప్పు కొండమ్మ.కోండ లు కోంత మేరకు సర్వేలు పనులు నిర్వహించిన అడ్డు కొండ చుట్టు పక్కల గ్రామాల పేదలు సాగులో ఉన్న వారికి కనీసం సర్వేచేయ





లేదన్నారు దీని వలన వందలాది మంది గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని తెలిపారు కూటమి ప్రభుత్వ వచ్చిన తరువాత పేదలు సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వక పోగా భూ బ్యాంక్ పేరు చేప్పి ఉన్న భూము ఎలా లాక్కోవాలని చూస్తుందని తెలిపారు, తరతరాలుగా సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వక పోవడంతో ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకాలు స్కీములు పియం కీషాన్ రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు అమలు కావడం లెదన్నారు ఆదివాసిల పట్ల ప్రభుత్వ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తందని అగ్రహారం వ్యక్తం చేశారు ఉన్నతాధికారులు ఆదేశాలు పట్టించుకోని అదికారులపై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేసారు అనంతరం తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు తహశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ ఇప్పటికే మూడు కొండలు సర్వే పనులు పూర్తి చేసామని రిసర్వేలు జరుగుతున్నందున సర్వేయర్లు కొరత ఉందని ఎప్రిల్ 15 నుండి అడ్డు కొండ చుట్టూ పేదలు సాగులో ఉన్న భూములు అన్ని సర్వే పూర్తి చేసి అసైన్డ్ రికార్డు తయారు చేసి ఉన్నతాధి కారులకు పట్టాలు ఇవ్వాలని కోరుతామని తెలిపారు ఈకార్యక్రమంలో బూరుగు. పోతురాజు. సోమల. రాజారావు. పాడి.చిన్నారి. నందిల.రాజులమ్మ. సోముల.వరలక్మి. సోముల.కోండమ్మ. కోట.అప్పారావు. అధిక సంఖ్యలో గిరిజనలు మహిళలు పాల్గొన్నారు,

## ఆత్మ వారి సౌజన్యంతో రైతులకు శిక్షణా కార్యక్రమం

**ఎలమంచిలి , మార్చి 26 (మనసులో మాట) :** ఎలమంచిలి మండలంలో ఎలమంచిలి గ్రామంలో ఎలమంచిలి యస్ రాయవరం మండల పరిధిలో ఉన్నటువంటి అభ్యుదయ రైతులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఆత్మ వారి సౌజన్యంతో చేపట్టడం జరిగినది ఈ కార్యక్రమంలో బిసిటి హరిపురం కు చెందిన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్లో వరి రకములను వేసేటప్పుడు భూమి ఆరోగ్యవంతంగా ఉండాలంటే ప్రాథమికగా జనుము జీలుగా వంటి పచ్చిరొట్ట ఎరువులను నెలలో వేసుకోవాలని తెలియజేశారు. ముఖ్యంగా పురుగులు మరియు తెగుళ్ల బెడద తట్టుకునే రకాలను నూతన వంగడాలను యుటిఆర్ 181 మరియు ఆర్జీఎల్ 7016 అలాగే ఎమ్ టి యు 12 62 రకములను ఫౌండేషన్ మరియు బ్రీడర్ రకములను వేసుకోవాలని



సలహాలు ఇవ్వడం జరిగింది. కొక్కిరాపల్లి ప్రధాన డాక్టర్ శాస్త్రవేత్త కుమారి మాట్లాడుతూ రబీలో దేశంలోనే అగ్రగామిగా రిలీజ్ అయిన వై ఎల్ ఎమ్ 146 రకమును రైతు సోదరులు వినియోగించుకోవాలని తద్వారా అధిక దిగుబడులు సాధించుటకు ఉపయోగంగా ఉంటుందని చెప్పారు. ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలు నువ్వు పంటకు మేలు చేస్తుంది అని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి మరియు ఎస్ రాయవరం మండల వ్యవసాయ అధికార్లు మోహన్ రావు సౌజన్య మాట్లాడుతూ రైతులు మరియు ప్రజలు ఆరోగ్యం వంతంగా ఉండాలంటే రైతులు మిల్లెట్స్ చిరుధాన్యాలు పంటలు పండించుకోవాలని సూచించారు. రాపేటి శ్రీనివాసరావు పొలంలో చోడి పంట వేసి ఉన్నారు దానిలో అంతర కృషి గురించి సైకిల్ వీడర్లు వాడే విధానం తెలియజేశారు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి తులసీమని మాట్లాడుతూ రాబోయే సంవత్సరంలో ఎలినినో కారణంగా తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని దాని పిదప నీటి ఎద్దడిని తట్టుకునే రకములను పంటలను వ్యవసాయ అధికారులు మరియు శాస్త్రవేత్తల అనుసరించి సలహాలు పాటించాలని ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో రాపేటి శ్రీను మల్ల బాబురావు, సిద్దిల్ల అప్పారావు, మల్ల గణేష్, తోట గణేష్ రాయవరం రైతుల అప్పారావు మరియు వ్యవసాయ సిబ్బంది అందరూ పాల్గొన్నారు

## బాలల హక్కుల పరిరక్షణలో పౌర భాగస్వామ్యం అవసరం

- గ్రామ స్థాయి నుంచే చట్టాలపై అవగాహన కల్పించాలి
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు

**శ్రీకాకుళం , మార్చి 26 (మనసులో మాట) :** చిన్నారుల హక్కుల రక్షణ, పౌరుల సాధికారత క్షేత్రస్థాయి నుంచే మొదలుకావాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు ఆకాంక్షించారు. గురువారం స్థానిక కార్యాలయంలో 'బాలల స్నేహపూర్వక న్యాయ సేవలు' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అట్టడుగున ఉన్న పౌరులకు సైతం చట్టపరమైన హక్కులపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని హరిబాబు ఆదేశించారు. ఎవరికైనా పథకాలు



అందకపోయినా లేదా తిరస్కరించబడినా, వెంటనే సంబంధిత శాఖలతో సంప్రదించి వారికి న్యాయం చేకూర్చాలని సూచించారు. ముఖ్యంగా బాలలకు 'మంచి స్పర్శ - చెడు స్పర్శ' పై అవగాహన కల్పించాలని కోరారు. కుల, నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డులు, ఆధార్, సదరం వంటి అవసరమైన పత్రాలను పొందేందుకు బాధితులకు తగిన సహాయం అందించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో డీసీపీఓ కె.వి. రమణ, సమగ్ర శిక్షా ప్రతినిధి కె. రామకృష్ణ, వైద్యులు వాసుదేవరావు, రామదాస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఐఐఐటీ విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

**శ్రీకాకుళం , మార్చి 26 (మనసులో మాట) :** క్యాంపస్లో విద్యార్థుల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని ఐఐఐటీ శ్రీకాకుళం డైరెక్టర్ ప్రొఫెసర్ సంద్ర అమరేంద్ర కుమార్ పేర్కొన్నారు. గురువారం శివాని ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో పియుసి విద్యార్థులకి, ఐఐఐటీ ప్రాంగణంలో విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా యూనిఫాం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలనా అధికారి డాక్టర్ ముని రామకృష్ణ, డీన్



డాక్టర్ శివ రామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ వాసు, క్యాంపస్-2 ఇన్-ఛార్జ్ సాగర్, వెల్ఫేర్ డీన్లు సింహాచలం, యోగేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

## కంచర్ల మీడియా గ్రూప్ అదినేత, సినీ నిర్మాత కంచర్ల అచ్చుతరావు సేవలు ప్రశంసనీయం

### అపదలో ఉన్న జర్నలిస్ట్ లకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న కంచర్ల

**పాడేరు,మార్చి , మార్చి 26 (మనసులో మాట) :** బైక్ ప్రమాదం లో గాయపడిన కొయ్యురు విలేకరి అచ్యుత్ కు కంచర్ల మీడియా అధినేత కంచర్ల అచ్యుతరావు మరో సారి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. కొయ్యూరు మండల విలేకరి అచ్యుత్ వార్త సేకరణలో భాగంగా మండల కేంద్రానికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యాడు.ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన కంచర్ల అచ్యుత రావు, ఆలస్యం చేయకుండా గాయ పడిన విలేకరి అచ్యుత్కు రూ. 5,000 ఆర్థిక సహాయం అందించారు. తన వద్ద పనిచేస్తున్న విలేకరికి కష్టం వచ్చిందని తెలిసిన వెంటనే స్పందించి సహాయం అందించడం







ఆయన సహృదయతకు నిదర్శనమని ప్రముఖ సంఘ సేవకులు కంచర్ల అచ్చుతరావు కు పలువురు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా కొయ్యూరు మండల విలేకరి అచ్యుత్, అల్లూరి సీతా రామరాజు జిల్లా ఇంచార్జ్ బి.లవకుశ కంచర్ల అచ్యుతరావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## రోలుగుంటలో ఉపాధి హామీ పనుల పై సామాజిక తనిఖీ

**రోలుగుంట , మార్చి 26 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన రోలుగుంట మండల పరిషత్ కార్యాలయంలో 18వ విడత సోషల్ ఆడిట్ ప్రజా వేదికను అధికారులు ఈరోజు నిర్వహించారు.2024 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు – మొత్తం 879 పనులకు ఖర్చు చేసిన నిధులు.19.69 కోట్లు ఎలా వినియోగించారో ఇప్పుడు పూర్తిగా పరిశీలించడం జరిగింది. దీనికి డ్వామా పీడీ పూర్ణిమా దేవి, ఎంపీడీవో నాగేశ్వరరావు పర్యవేక్షణలో రికార్డులన్నీ గ్రామం స్థాయిలో పరిశీలించడం జరిగింది.గ్రామాల్లో చేసిన పనులు నిజంగా జరిగాయా? నాణ్యత ఎలా ఉంది? డబ్బు సరైన విధంగా ఖర్చు అయ్యిందా? లేదా వీటి అన్నింటి మీద ప్రజల సమక్షంలో ఆడిట్ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీ ఫలితాలు ఎవరి పని ఎలా ఉందో స్పష్టంగా ప్రజల సమక్షంలో వివరించడం జరిగింది. అయితే నెల రోజులుగా జరిగిన ఈ సామాజిక తనిఖీ బృందం ఈరోజు డోమా పిడి పూర్ణిమ దేవి మరియు ప్రజలు ప్రజా ప్రతినిధులు సమక్షంలో వివరించడం





జరిగింది.

ఈ సందర్భంగా డోమాపీడీ పూర్ణాదేవి మాట్లాడుతూ ప్రస్తుతం రోలు గుంట మండలంలో ఎటువంటి సమస్యలు లేవని అంతా సజావుగా జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక తనిఖీ బృందంతో పాటు ఎంపీపీ వైస్ శ్రీనివాసరావు, తేదేపా పార్టీ మండల అధ్యక్షుడు పంచాడ చంద్ర, ఏ పీ ఓ, ఈశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్లు మెట్లు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు -2026

- రెవెన్యూ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలి
- ఐకమత్యమే మహాబలం
- రెవెన్యూ ఉద్యోగుల ఐక్యత వృద్ధిలాలి
- అధ్యక్షులు, ఏపీఆర్ఎస్ఏ కె. శ్రీరాములు


**శ్రీకాకుళం , మార్చి 26 (మనసులో మాట) :** రెవెన్యూ ఉద్యోగులు క్రీడల పోటీల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఎపిఆర్ఎస్ఏ అధ్యక్షులు కె. శ్రీరాములు గురువారం పిలుపునిచ్చారు. ఐకమత్యమే మహాబలం – రెవెన్యూ ఉద్యోగుల ఐక్యత ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసుల సంఘం, శ్రీకాకుళం జిల్లా శాఖ, జిల్లాలోని అందరు రెవెన్యూ ఉద్యోగులకు ఆఫీస్ సబోర్డినేట్ నుండి డెప్యూటీ కలెక్టర్ వరకు,అవుట్సోర్సింగ్ ఉద్యోగులు, సర్వే ఉద్యోగులు, గణాంకాధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు మొదలగు వారు రేపటి నుండి (తేది 27, 28, 29 ల్లో) మూడు రోజుల పాటు జరిగే "శ్రీకాకుళం జిల్లా రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు"లో పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు. దాదాపు ఎనిమిది సంవత్సరాల (2018 నుండి ఇప్పటి వరకు) తరువాత, ఈ సంవత్సరం 2026లో ఈ కార్యక్రమం, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఐఏఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఐఏఎస్ ల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రోజువారి



విధుల్లో రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సవాళ్లు, ఒత్తిడి నుండి కొంత మేర ఉపశమనం కలిగించేందుకు దోహద పడతాయనే సదుద్దేశంతో ఉద్యోగుల్లో నైతిక స్థైర్యం, ఆత్మస్థైర్యం, మానసిక ఉల్లాసం, ఉద్యోగుల ఐక్యత పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు స్థానిక కోడిరామ్మూర్తి స్టేడియం వద్దకు చేరుకోవాలని కోరుతూ, జిల్లా రెవిన్యూ క్రీడాకారుల మార్చ్ ఫాస్ట్ ద్వారా ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలియజేస్తూ, ఉద్యోగులందరికీ ఈ మూడు దినములలో భోజన సదుపాయాలు కల్పించడం జరిగినదని తెలుపుతూ, ఆఖరి దినమైన ఆదివారం సాయంత్రం 4 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయని చెప్పారు. రెవిన్యూ ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై ఈ రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను పండగలా జరుపుకోవాలని ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసుల సంఘం తెలిపింది.


## సీతారామ కళ్యాణోత్సవాలుకు ముస్తాబైన రామాలయాలు

**ఎస్.రాయవరం , మార్చి 26 (మనసులో మాట) :** శ్రీరామనవమి సందర్భంగా ఎస్. రాయవరం మండలంలోని పలు రామాలాయాల్లో శ్రీసీతారామ కళ్యాణో త్సవాలును నిర్వహించేందుకు ఆలయాలును అందంగా తీర్చిదిద్దారు.మండలంలోని పలుగ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలను ప్రతిఏటాచైత్ర మాసం శుక్లపక్షం నవమి, పునర్వసు నక్షత ఘడియలలో ఘనంగా కళ్యాణోత్సవంనిర్వహిస్తారు.పలుగ్రామాల్లో ని రామాలయాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసారు. మండలంలోనిదార్లపూడి, రామయ్య పట్నం, తిమ్మాపురం, కోరుప్రోలు, ఎస్. రాయవరం, సైతారుపేట, పెద్దగుమ్ములూరు గోకులపాడు, గెడ్డపాలెం ,ఒమ్మ వరం గ్రామాల్లో కళ్యాణోత్సవ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## రాములోరి ఉత్సవాలకు అంతా సిద్ధం



**దేవరాపల్లి , మార్చి 26 (మనసులో మాట) :** శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు గ్రామాల్లో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆయా గ్రామాల నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో రామ మందిరాల్లో పెండ్లి రాటలు, చలువ పందిర్లు, పూల డెకరేషన్లతో పాటు విద్యుత్ అలంకరణతో ఆలయాలను గురువారం సర్వంగ సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామాల్లో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి పట్టణ ప్రాంతాల్లో ఉన్న వారంతా సీతారాముల కళ్యాణం తిలకించేందుకు ఇప్పటికే పల్లెలకు చేరుకుంటున్నారు. దీంతో పల్లెల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ ఉత్సవాలను పరిష్కరించుకొని అన్ని గ్రామాలలో భారీగా అన్న సమారాధన కార్యక్రమాలు ఏర్పాటుకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు సిద్ధమవుతున్నారు.

## ఘనంగా అనకాపల్లి జిల్లా యాదవ్ సంఘం అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**కె.కోటపాడు , మార్చి 26 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సాయినాథ బాబురావు జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. నిస్వార్థపరుడు సమాజ సేవకుడు నిగర్వి అయినటువంటి భరణికనా సాయినాథ బాబురావు 71 వ జన్మదిన వేడుకలు ఘనంగా మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా యాదవ సంఘం మీడియా ఇంచార్జ్ ఎలమంచిలి ధర్మారావు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు బాబురావు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ ఉపాధ్యక్షులు నంబారు అప్పారావు, కోటపాడు మండల యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పళ్ళ అప్పారావు కే కోటపాడు గ్రామ కమిటీ సభ్యులు గంగు నాయుడు మణికంఠ రమణ శివ తదితరులు పాల్గొన్నారు.

## డొమెస్టిక్ సిలిండర్ వాడితే 6- ఏ కేసు నమోదు



**దేవరాపల్లి , మార్చి 26 (మనసులో మాట) :** కమర్షియల్ గ్యాస్ స్థానంలో వాణిజ్య సంస్థలు డొమెస్టిక్ సిలిండర్లు వాడితే 6–ఏ కేసులతో పాటుగా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సివిల్ సప్లైస్ డిప్యూటీ తహశీల్దార్ ఎ.రవిబాబు హెచ్చరించారు. గురువారం దేవరాపల్లి మండల కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఓ టిఫిన్ సెంటర్లో ఆకస్మిక దాడులు నిర్వహించి కమర్షియల్ గ్యాస్ స్థానంలో డొమెస్టిక్ సిలండర్ వాడుతున్న టిఫిన్ సెంటర్ యజమానిపై కేసు నమోదు చేశారు. గ్యాస్ సిలిండర్ను సీజ్ చేశారు. మరిన్ని హోటల్స్ పై దాడులు కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాడుగుల నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో నిరంతరం తనిఖీలు కొనసాగుతాయని ఇప్పుడు వరకు కె.కోటపాడు మండలంలో నలుగురిపై 6–ఏ కేసులను నమోదు చేసి 13 గ్యాస్ సిలిండర్లను సీజ్ చేసినట్లు వెల్లడించారు. ఆయన వెంట దేవరాపల్లి విఆర్ఓ బి.నాగేశ్వరరావు, భారత్ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు ఉన్నారు.

### క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాలకు దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎ.జగన్మోహనరావు**


**పాడేరు రూరల్ , మార్చి 26 (మనసులో మాట) :** జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వరంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎ. జగన్మోహనరావు గారు తెలిపారు. 2026 – 2027 సంవత్సరానికి మే 1 నుండి 31వ తేదీ వరకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించ బడుతున్నాయనీ, ఈ శిబిరాలలో 8 నుండి 14 సంవత్సరాల బాలబాలికలకు పాల్గొనాలన్నారు. ఈ శిబిరంలో జిల్లాలోని ఆసక్తి కలిగిన క్రీడాకారులు, క్రీడా అసోసియేషన్లు, వాయామ ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకులు మరియు సీనియర్ క్రీడాకారులు శిబిరాల నిరహణకు ఈ నెల మార్చి 31లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# వాహ్ వా..! వర్చువల్ గ్రీవెన్స్..!

- సత్ఫలితాలు ఇస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆలోచన
- ఆనందం వ్యక్తం చేస్తున్న శ్రీకాకుళం వాసులు
- హస్తినలో ఉన్నా..అందుబాటులో ఉండటం పట్ల హర్షం
- వినతులకు పరిష్కార మార్గం.. బాధితుల్లో ఆనందం




**శ్రీకాకుళం , మార్చి 26 (మనసులో మాట) :** వినూత్నంగా వినతులు స్వీకరిస్తూ... వేగంగా వాటికి పరిష్కార మార్గాలను సూచిస్తూ.. ఓ వైపు కేంద్ర మంత్రిగా హస్తినలో క్షణం తీరిక లేని వ్యవహారాలను నడుపుతున్న సమయంలో సైతం.. సిక్కోలు ప్రజలతో తన సంబంధాలను యధావిధిగా కొనసాగిస్తున్నారు కింజరాపు రామ్మోహన్ నాయుడు. ఓ వైపు పార్లమెంట్ సమావేశాలు, మరోవైపు పౌర విమానయాన శాఖలో వరుస సమీక్షలు, నిర్వహణ కార్యక్రమాలు.. ఇవన్నీ డిల్లిలో జోరుగా సాగుతున్న సమయంలోనే తన జిల్లా ప్రజల వినతులకు సైతం తగిన ప్రాధాన్యత ఇస్తూ.. తాను ఏ ప్రాంతంలో ఉన్నా తన ప్రజలతో మమేకం అయ్యే వినూత్న కార్యక్రమానికి కొద్ది రోజుల క్రితం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్వీకారం చుట్టారు. వర్చువల్ గ్రీవెన్స్ తో రామ్మోహన్ నాయుడు చేపట్టిన ఈ కార్యక్రమం మంచి ఫలితాలను ఇస్తోంది. డిల్లి నుండి ముందుగా ఫలానా సమయంలో వర్చువల్ గ్రీవెన్స్ నిర్వహిస్తారు అని శ్రీకాకుళం నగరంలోని ఎనభై అడుగుల రహదారిలో అయన క్యాంప్ కార్యాలయంకు సమాచారం వస్తుంది. తక్షణం శాసనసభ్యుల వారి కార్యాలయాలకు ఈ సమాచారం చేరవేయ్యడంతో కేంద్ర మంత్రి డిల్లిలో కంప్యుటర్ ముందు వచ్చి కూర్చునే సమయానికి శ్రీకాకుళం క్యాంప్ కార్యాలయం సైతం వినతులతో సిద్ధంగా ఉంటుంది. సరాసరిగా మూడు



గంటల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. వరుసగా బాధితులు వచ్చి కేంద్ర మంత్రితో తమ సమస్యను చెప్పుకోవడం, అక్కడే ఉన్న వారి అధికారిక వ్యక్తిగత సహాయకులు.. సంబంధిత అధికారులకు వినతుల్లో సమాచారాన్ని చేరవేయ్యడం, అధికారులతో కేంద్ర మంత్రి నేరుగా మాట్లాడి సమస్యను వివరించడం.. సమీప భవిష్యత్ లో సమస్య పరిష్కారం కావడం.. ఇది వర్చువల్ గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా వినతులు గట్టెక్కుతున్న తీరు. గురువారం నాడు సాయంత్రం మూడు గంటలకు ఈ వర్చువల్ గ్రీవెన్స్ కార్యక్రమం మరోసారి ప్రారంభం కాగా.. మూడు గంటల పాటు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జిల్లా వాసుల నుండి వినతులను స్వీకరించారు. బాధితులతో మాట్లాడి.. వారి కష్టాన్ని తెలుసుకుని.. అక్కడికక్కడే అధికారులకు వాటిని చేరవేసి.. వీలున్నవాటికి పరిష్కారాన్ని చూపించారు. బదిలీలు, ఉపాధి అవకాశాలు, పొరుగున ఉన్న ఒరిస్సా, తెలంగాణా రాష్ట్రాలలో జిల్లా వాసుల ఇబ్బందులు.. ఇలా అనేక అంశాల వారిగా వినతులు కేంద్ర మంత్రి చెంతకు చేరగా.. వాటికి పరిష్కార మార్గాలను చూపించారు. కళింగపట్నం లో ముంపు సమస్యను అమిత్ షా వద్ద ప్రస్తావించినందుకు ధన్యవాదాలు తెలిపిన పరిసర మత్స్యకారులు.. త్వరితగతిన ఆ సమస్య పరిష్కారం అయ్యేలా, నిధుల మంజూరు జరిగేలా చూడాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఇలా డిల్లీలో ఉన్నా.. నేరుగా ఇలా తమతో మాట్లాడి.. తమ సమస్యలను ఓపికగా పరిష్కరిస్తూ ఉండటం పట్ల జిల్లా వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## 29 న అనకాపల్లి లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపేందుకు సన్నహాలు

**- టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్ పరిశీలన**

**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 26 (మనసులో మాట) :** తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అనకాపల్లి లో ఈనెల 29 న ఘనంగా జరిపేందుకు సన్నహాలు జరుగుతున్నాయి. ఈసందర్భంగా గురువారం అనకాపల్లి లో ఎన్టీఆర్ విగ్రహాలు ఉన్న పలు చోట్ల పర్యటించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ వేడుకలు నిర్వహణ ఏర్పాట్లు ను పరిశీలించారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ మార్చి 29, 1982 లో తెలుగువారి ఆత్మగౌరవం కోసం నందమూరి తారకరామారావు చే స్థాపించబడి రాష్ట్రవ్యాప్తంగా సామాజిక మార్పుకు మరియు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ 44 వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. సినీ ప్రపంచంలో ఒక వెలుగు వెలిగినటువంటి ఎన్టీ రామారావు తనకు ఇంతటి గౌరవాన్ని ఇచ్చిన ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. మద్రాసీలుగా పిలవబడే తెలుగువారికి తెలుగువారిగా ఒక గుర్తింపును తీసుకువచ్చిన ఘనత ఎన్టీ రామారావు కే దక్కుతుందన్నారు. అనకాపల్లి పట్టణంలో ఎక్కడైతే ఎన్టీఆర్ విగ్రహాలు ఉన్నాయో అక్కడ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి కార్యకర్త ఎక్కడైతే ఎన్టీ రామారావు విగ్రహాలు ఉన్నాయో వాటిని ముందుగానే శుభ్రపరచుకుని ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవలసిన అవస్యకత ఉందన్నారు. కొత్త తరానికి యువతకు తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, గొప్పతనం తెలియచెప్పే విధంగా ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవాలని పిలుపునిచ్చారు . రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథకాలను పరిపాల నను, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నాయకత్వాన్ని బల పరిచే విధంగా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లా లన్నారు. దీనిలో భాగంగానే



ఎన్టీఆర్ స్టేడియం వద్ద గల ఎన్టీఆర్ విగ్రహాన్ని దత్తత తీసుకొని ఆధునికరించడం జరిగిందని తెలిపారు. దీనికి తెలుగుదేశం పార్టీని గుర్తు చేసే విధంగా నినాదాలను కూడా అక్కడ వ్రాయించడం జరుగుతుందన్నారు. అలాగే రింగ్ రోడ్డులో గల ఎన్టీఆర్ విగ్రహాన్ని కూడా అందంగా ముస్తాబు చేసి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ,పార్టీ శ్రేణులు, నాయకులు ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లోపాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో శిలపశెట్టి బాబి, ఒమల కాశీ, దొడ్డి రమణ,కొత్త గోపి కృష్ణ, మొల్లి రమణ బాబు,కోటిపల్లి శ్రీను, కాండ్రేగుల రవి కిషోర్, ఆళ్ల ప్రవీణ్, కంచెరపు రామబాబు,దాడి శ్రీను, బుద్ద శేఖర్, బోట్ట సంతోష్,బాలు, తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గొండు శంకర్

**శ్రీకాకుళం , మార్చి 26 (మనసులో మాట) :** గత 15 సంవత్సరాలుగా సీపన్నాయుడుపేట ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యకు ఇక శాశ్వత పరిష్కారం లభించనుంది. ఇటీవల శ్రీకాకుళం నియోజకవర్గ 50వ డివిజన్లో పర్యటించిన సందర్భంలో ప్రజలు కల్వర్టు నిర్మాణానికి సంబంధించిన తమ సమస్యలను ఎమ్మెల్యే గొండు శంకర్ కి వినతిగా సమర్పించారు. ప్రజల సమస్యలను తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే స్పందించి, కల్వర్టు పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. సీపన్నాయుడుపేట పరిసర పరిధిలో సుమారు 300 మీటర్ల ప్రాంతంలో వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడి, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగేవి. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం సుమారు రూ.39 లక్షల వ్యయంతో కల్వర్టు నిర్మాణ పనులను ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే గొండు శంకర్ స్వయంగా పనుల ప్రగతిని పరిశీలించారు. పనులు నాణ్యతతో, సమయానికి పూర్తయ్యేలా అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ



కల్వర్టు నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు పూర్తిగా తగ్గిపోతాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న ఈ కల్వర్టు త్వరగా పూర్తవుతుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్ కృషిని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీపాన రామ, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిటకే వైద్య సేవలు

**- మీ ఇంటికి మీ డాక్టర్' అంబులెన్స్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్**

**పాడేరు , మార్చి 26 (మనసులో మాట) :** అల్లూరి జిల్లా గ్రామీణ మారుమూల ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలో మీ ఇంటికి మీ డాక్టర్ ప్రాజెక్టులో భాగంగా నూతనంగా మంజూరైన అంబులెన్స్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గల మారుమూల ప్రాంతాలకు అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి రాలేని రోగుల కోసం, ఈ ప్రాజెక్టు ద్వారా వైద్యులే నేరుగా ప్రజల ఇళ్ళ వద్దకు వెళ్లి చికిత్స అందిస్తారు. ఈ అంబులెన్స్ లో అధునాతన వసతులు, అంబులెన్స్‌లో ప్రాథమిక చికిత్సకు అవసరమైన మందులు, పరికరాలు డాక్టర్, నర్స్, ఏ నేమ్ అనుభవజ్ఞులైన సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ ప్రాజెక్టు పనితీరును నిరంతరం జిల్లా వైద్యాధికారి పర్యవేక్షిస్తామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్య రంగంలో తీసుకువస్తున్న వినూత్నమైన మార్పులు మాతృ మరణాల రేటును తగ్గించడమే కాకుండా, పేద ప్రజలకు ఆర్థిక భారం లేకుండా వైద్యం అందేలా చేస్తాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యముతో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి



ఆధ్వర్యంలో మీ ఇంటికి మీ డాక్టర్ వినూత్న ప్రాజెక్ట్ లో భాగంగా మొబైల్ మెడికల్ యూనిట్ ను సుమారు రూ. 1.20 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ యూనిట్ ను మారుమూల గిరిజన ప్రాంతాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ అంబులెన్స్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ఏర్పాటు చేశామన్నారు.

ఈ అంబులెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టర్ అధికారి, రెడ్ క్రాస్ చైర్మన్ తిరుమని శ్రీ పూజ, ట్రైనీ కలెక్టర్ కె.సాహిత్, జిల్లా వైద్య శాఖ అధికారి కృష్ణమూర్తి నాయక్, రాష్ట్ర మెడికల్ బోర్డు మెంబర్ టీ నర్సింగరావు, డిఆర్ఓ అంబేద్కర్, ఇండియన్ రెడ్ క్రాస్ మేనేజ్మెంట్ కమిటీ రాష్ట్ర మెంబర్ బి నాగరాజు, వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు, సెక్రటరీ జి గౌరీ శంకర్రావు కోశాధికారి పి సూర్యారావు, రెడ్ క్రాస్ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, టీ ప్రసాద నాయుడు, రవి సుబ్రహ్మణ్యం జయలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, స్టాఫ్ నర్స్ ఫార్మసిస్టులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం తో పాటు, సమస్యల పరిష్కారం, సానుకూల స్పందనపై దృష్టిసారించాలి

**- జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పీఓ తిరుమాని శ్రీ పూజ**


**పాడేరు రూరల్ , మార్చి 26 (మనసులో మాట) :** జిల్లాలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ , విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, విద్యాలయాల్లో మౌలిక వసతుల కల్పన, సానుకూల స్పందనపై దృష్టి సారించే విధముగా చర్యలు చేపట్టాలని ఏపీడబ్ల్యువోస్,అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ప్రధానోపాధ్యాయులకు, ప్రిన్సిపల్లతో జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమాని శ్రీ పూజ ఆదేశించారు . గురువారం పాడేరులోని ఐటిడిఏ సమావేశ మందిరంలో గిరిజన విద్యా సంస్థల్లో అందిస్తున్న విద్య, వసతుల కల్పనపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గిరిజన సంక్షేమ విద్యా సంస్థల పనితీరుపై దృష్టి సారించాలని , ముఖ్యంగా ఇంటిగ్రేటెడ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ (ఐవిఆర్ఎస్ ) ద్వారా అందిన ఫీడ్‌బ్యాక్ మరియు సాధారణ పాఠశాల పరిపాలన సమస్యలను పరిష్కరించిందన్నారు. ఐవిఆర్ఎస్ కాల్ డేటాను విశ్లేషించడానికి అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ ఐవిఆర్ కాల్స్ ద్వారా తల్లిదండ్రుల, భాగస్వాముల నుండి అందిన ప్రతికూల ఫీడ్‌బ్యాక్ వెనుక గల కారణాలను నిశితంగా పరిశీలించడం జరుగుతుందనీ, ఎక్కువగా మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజనానికి సంబంధించినవే వస్తున్నాయని, సమస్యల మూల కారణాలను గుర్తించి, వాటిని తక్షణమే సరిదిద్దాలని ఆమె అధికారులకు సూచించారు.



ఐవిఆర్ఎస్ ప్రశ్నలకు వృత్తిపరంగా, బాధ్యతాయుతంగా స్పందించే విధానంపై ఏటిడబ్ల్యూవో లకు, ప్రధానోపాధ్యాయులకు నిర్దిష్ట సూచనలు జారీ చేయబడ్డాయనీ, పారదర్శకతను మెరుగుపరచడానికి, ఫిర్యాదులను సమర్థవంతంగా పరిష్కరించడానికి ప్రతి కాల్ ఒక అవకాశమన్నారు. పాఠశాల సమస్యలు, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సౌకర్యాలు, విద్యా పురోగతి, హాస్టల్ ప్రాంగణాల నిర్వహణ వంటి విస్తృత పాఠశాల స్థాయి సమస్యలను పరిష్కరించాలనీ, గిరిజన విద్యార్థులందరికీ అనుకూలమైన అభ్యసన వాతావరణాన్ని కల్పించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. జవాబుదారీతనంతో కూడిన విధులను నిర్వర్తించడంలో నిర్లక్ష్యం వహించినా లేదా పదే పదే వచ్చే ఫిర్యాదులను పరిష్కరించడంలో విఫలమైనా దానిని తీవ్రంగా పరిగణిస్తామన్నారు. గిరిజన విద్యలో జిల్లా అగ్రగామిగా నిలిచేందుకు అంకితభావంతో పనిచేయాలని సిబ్బందిని కోరారు. పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్ సంబంధించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించి శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు హాస్టల్స్ లో వాడే తడి చెత్తలను కిచెన్ గార్డెన్లో ఎరువుగా వినియోగించాలని, పొడి చెత్తను స్వచ్ఛ రథని అందించి, పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగాచేసుకోవాలన్నారు .ఈ సమావేశం లో డిడి ట్రైబల్ వెల్ఫేర్ పీబీకే పరిమిల,గిరిజన వివిధ మండలాల ఏటిడబ్ల్యూవో లు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, డిప్యూటీ వార్డెన్లు, ప్రిన్సిపల్స్ పాడేరు ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ప్రధానోపాధ్యాయులు, తదితరులు హాజరయ్యారు.

## బొంతువలస ఘాటీలో 600 లీటర్ల ఫ్యూలింగ్ ఆయిల్ వ్యాన్ బోల్తా

**గూడెం/ సీలేరు , మార్చి 26 (మనసులో మాట) :** మండలంలోని పెదవలస పంచాయతీ బొంతువలస ఘాటీలో నేషనల్ హైవే నిర్మాణం చేపడుతున్న ట్రిప్పర్ లారీలకు వినియోగించే ఫ్యూలింగ్ ఆయిల్ వ్యాను రాజమండ్రి నుంచి వస్తూ అదుపుతప్పి తిరగబడింది సుమారు వ్యాన్ పై మూడు పెద్ద ట్యాంకులతో ఫ్యూలింగ్ ఆయిల్ సుమారు 600 లీటర్ల పైబడి ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ కి గాయాలు కాగా మరొకరికి ఏమి కాలేదని బొంతువలస గ్రామస్తులు తెలిపారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న నేషనల్ హైవే సిబ్బంది హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకొని జెసిబి తో తిరగబడిన వాహనాన్ని క్లియర్ చేసి మరమ్మత్తులకు తరలించారు.



## ఆంధ్ర విశ్వ కళాపరిషత్ వైస్ ఛాన్సలర్ ఆచార్య రాజశేఖర్ చేతుల మీదగా డాక్టరేట్ పట్టానందుకుంటున్న పైడి రాజ

**వి మాడుగుల , మార్చి 26 (మనసులో మాట) :** శతాబ్దికాలంగా ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఆంధ్ర విశ్వ కళాపరిషత్ 91 మరియు 92వ స్నాతకోత్సవాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు ఉపన్యాసకులు డాక్టర్ పులవర్తి పైడిరాజుకు తెలుగు విభాగంలో బెల్లంకొండ లక్ష్మణ సూరి రచనలు – పరిశీలన అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసిందని కళాశాల ప్రిన్సిపల్ జి.జయలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ అధ్యాపకుల పరిశోధన విద్యార్థుల



పాఠ్యాంశాలపై ఉత్తమమైన ఫలితాలను, ఉన్నతమైన ప్రభావాన్ని చూపుతుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు విద్యార్థులు డాక్టర్ పైడిరాజుని అభినందించారు.

మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

శుక్రవారం 27 మార్చి 2026






# నేడు భద్రాద్రిలో...

# కోదండ రాముని కళ్యాణం

- రెండు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి భద్రాద్రి రాముడు కళ్యాణాన్ని వీక్షించేందుకు తరలివస్తున్న భక్తులు
- తెలంగాణ ముఖ్యమంత్రి సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు
- ఉష్ణ గుండాల వద్ద పోటెత్తిన భక్తులు

**ఎటపాక( మనసులో మాట) మార్చి 26:** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన ఆంధ్ర రాష్ట్ర సరిహద్దున ఉన్న భద్రాద్రి సీతారామచంద్రస్వామి కళ్యాణం నేడు అంగరంగ వైభవంగా పండితుల వేదమంత్రాల నడుమ ప్రభుత్వ లాంఛనాలతో జరుగుతుంది.

కోదండ రాముని కళ్యాణానికి భద్రాద్రి ఆలయం చూడముచ్చటగా ముస్తాబయింది. సీతారాముల కళ్యాణానికి సాంప్రదాయంగా వస్తున్న ఆనాటి నవాబుల కాలం నుండి ఈనాటి వరకు రాములవారికి పట్టు వస్త్రాలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకురానున్నారు. అలాగే ఆంధ్ర ప్రాంతం అయినా ఎటపాక మండలంలోని గుండాల వద్ద ప్రసిద్ధిగా ఉష్ణగుండాల వద్ద భక్తులు రద్దీ పెరిగింది. గుండాల వద్ద నీళ్లను కాళ్లు కడుక్కుని తలపై చల్లుకుంటే కోర్కెలు తీరుతాయి అనే నమ్మకంతో భక్తుల సంఖ్య ముందు ఉష్ణ గుండాల వద్దకు వచ్చి ఆ తరువాత భద్రాద్రి రామయ్యను దర్శించుకుంటారు. కన్నులు విందుగా రాములు కళ్యాణానికి ఆంధ్ర,తెలంగాణ,ఒరిస్సా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్న తరుణంలో ఆలయ ఈవో అలాగే అధికారులు పోలీస్ సిబ్బంది ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. వీధిలో స్టేడియంలో ఆరుబయట చలువ పందిళ్ళ నడుమ జరిగే కోదండ రాముని కళ్యాణానికి నలుమూల నుండి భక్తులు తరలి రావాలని ఆలయ అధికారులు తెలిపారు.





# పల్లెల వైపు పట్టణ ప్రజలు

- యుద్ధం విధానం పెరుగుతుంది...

- భయభ్రాంతులతో ఇతర దేశాల ప్రజలు...

**కాకినాడ (మనసులో మాట) మార్చి 26..** రానున్న రోజులలో గ్యాస్, పెట్రోల్, ఇతర వస్తువులు అందుబాటులోకి లేకపోతే పల్లెల వైపుకి పట్టణ ప్రజలు ప్రయాణించక తప్పదు. ఉద్యోగస్తులకు వర్క్ ఫ్రం హోం వంటి విధానాలు రావచ్చు. ఆనాటి కట్టెల పొయ్యలపై వంటల రుచులు ఆహ్వానించక తప్పదు. ఎడ్లబండ్లు, సైకిళ్లు వంటి ఇతర వాహనాలతో అలనాటి కాలాన్ని చూడబోతున్నామా అనే విదంగా ఉంది. వేసవికాలం పైగా పంట పొలాలు పచ్చగా ఉండకపోవచ్చు కానీ మామిడి చెట్లు తదితర చెట్ల కింద కూర్చుని సరదాగా గడిపే రోజులు పట్టణ ప్రజలకు రాబోతుందా అనిపిస్తుంది. ప్రస్తుతానికి భారతదేశ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు చూపుతో కేంద్ర ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్ వంటి వస్తువులను కొనుగోలు చేయడం వలన ప్రస్తుతానికి అంతగా ఇబ్బంది కలగడం లేదు. ఆ తరువాత జరిగే పరిణామాలపై ముందు జాగ్రత్త చర్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఆలోచన చేస్తున్నారు అయితే సోషల్ మీడియాలో వచ్చే వివిధ వార్తలు కారణాలతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.



# నగర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

- కమిషనర్ రాహుల్ మీనా

**రాజమహేంద్రవరం, (మనసులో మాట) మార్చి 26..** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నగర ప్రజలందరికి కమిషనర్ రాహుల్ మీనా శుభాకాంక్షలు తెలియజేశారు. సకల గుణధాముడు, పితృవాక్పరి పాలకుడు శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శప్రా యమని పేర్కొన్నారు. ఏటా వసంత రుతువులో చైత్రశుద్ధ నవమి రోజు వైభవంగా జరిగే శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఎన్ని కష్టాలు ఎదురైనా శ్రీరామచంద్రుడు ఏనాడూ ధర్మాన్ని వీడలేదన్నారు. లోకకళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్రబంధం అజరామ రమైనదని.. ఆ పుణ్య దంపతుల కళ్యాణం ఈ లోకానికి పండుగ రోజని తెలియజేశారు. నగర ప్రజలందరికీ సకల శుభాలు కలిగేలా శ్రీసీతారాముల ఆశీస్సులు నిండుగా లభించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## వంట గ్యాస్, పెట్రోల్ కు ఎటువంటి కొరతా లేదు..

# ప్రజలెవ్వరూ ఆందోళన చెందవద్దు

- ప్రజల అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయి
- వంట గ్యాస్ సరఫరాపై గట్టి నిఘా పెట్టాలి - బ్లాక్ మార్కెట్ కు తరలించే వారిపై కేసులు నమోదు చేయండి
- పీఎన్ జి గ్యాస్ వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కలిగించాలి
- నిత్యాన్నదానం నిర్వహించే దేవాలయాలు, సంక్షేమ వసతి గృహాలకు పి ఎన్ జి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
- జిల్లాలో గ్యాస్, పెట్రోల్ సరఫరాపై అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష





**ఏలూరు, మార్చి , 26(మనసులో మాట)..** జిల్లాలో వంట గ్యాస్, పెట్రోల్ కు ఎటువంటి కొరతా లేదని ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లో గురువారం జిల్లాలో గ్యాస్, పెట్రోల్ సరఫరాపై అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో గృహ వినియోగదారులకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి కొరతా లేదని, ప్రజల భవిష్యత్తు అవసరాలకు కూడా సరిపడా గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. జిల్లాలో గృహ వినియోగదారులకు సంబంధించి వంట గ్యాస్ రోజుకు సగటున 10 వేల వరకు బుకింగ్స్ నమోదవుతున్నాయని, వాటికి నిర్ణయించిన సమయంలోగా అందిస్తున్నామన్నారు. అదేవిధంగా పెట్రోల్, డీజిల్ కూడా ప్రజల అవసరాల మేరకు నిల్వలు ఉన్నాయన్నారు. గ్యాస్ బుక్ చేసుకున్నవారికి ఎక్కువ రోజులు వేచిఉండకుండా నిర్ణీత సమయంలోగా గ్యాస్ సరఫరా చేసేలా గ్యాస్ ఏజెన్సీస్ చర్యలు తీసుకోవాలన్నారు. పి ఎన్ జి గ్యాస్ కనెక్షన్ చాలా తక్కువ ఖర్చుతోనే ఏర్పాటు చేసుకోవచ్చుని, జిల్లాలో పైపు లైన్ ద్వారా నాచురల్ గ్యాస్ సరఫరా పై ప్రజలకు విస్తృతమైన అవగాహన కలిగించి గృహ, వాణిజ్య అవసరాలకు పి ఎన్ జి గ్యాస్ కనెక్షన్ల ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నిత్యాన్నదానం నిర్వహించే దేవాలయాలు, సంక్షేమ వసతి గృహాలకు గ్యాస్ కొరత లేకుండా చూడాలని, పి .ఎన్ .జి. గ్యాస్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కొంతమంది దురుద్దేశ్యపూర్వకంగా సోషల్ మీడియా ద్వారా గ్యాస్, పెట్రోల్ కొరత ఉందని వదంతులను వ్యాప్తి చేస్తున్నారని, వాటిని నమ్మవద్దని, అవసరానికి మించి గ్యాస్, ఆయిల్ కొనుగోలు చేసి నిల్వ ఉంచుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్యాస్, పెట్రోల్, డీజీల్ కొరత ఉన్నదంటూ వదంతులు వ్యాప్తి చేసేవారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రస్తుత సమయంలో గృహ వినియోగ గ్యాస్ వాణిజ్య అవసరాలకు మరలకుండా పటిష్టమైన నిఘా పెట్టాలని, బ్లాక్ మార్కెట్ చేసే ఏజెన్సీలపై కేసులు నమోదు చేయాలన్నారు. పెట్రోల్, డీజిల్ కూడా ప్రజల అవసరాల మేరకు నిల్వలు ఉన్నాయని, ఎటువంటి ఆందోళనకు గురికావద్దని ప్రజలకు అధికారులు తెలియజేయాలన్నారు.

## ముద్రగడ నివాసంలో వైయస్సార్ సిపి

# రాజకీయ ప్రముఖుల భేటీ



**కాకినాడ (మనసులో మాట) మార్చి 26..** కిర్లంపూడిలోని మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం నివాసానికి మాజీ మంత్రి సీనియర్ నాయకులు అంబటి రాంబాబు, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుల జక్కంపూడి రాజా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు ముద్రగడ పద్మనాభం ని వారి అబ్బాయి ముద్రగడ గిరిబాబు ని మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి పాలుపంచు కున్నారు. నాయకుల రాకతో ముద్రగడ నివాసం వద్ద సందడి నెలకొంది.

# అల్లిపూడి కేజీబీవీని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- అల్లిపూడి సచివాలయంలో నలుగురు ఉద్యోగస్తులకు సోకాస్ నోటీసులు



**కోటనందూరు(మనసులో మాట) మార్చి 26..** కోటనందూరు మండలం, అల్లిపూడి కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయమును జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి ఆకస్మిక తనిఖీ చేసినట్లు ప్రిన్సిపాల్ జి రాజేశ్వరి తెలియజేశారు. పాఠశాల తరగతి గదులు, కిచెన్, డైనింగ్ హాల్, డార్మిటరీ,టాయిలెట్స్, ఆర్వో ప్లాంట్, పనితీరును స్వయంగా చూశారు. గ్యాస్ సరఫరా మరియు నిల్వల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తెలియజేయాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. 10వ తరగతి విద్యార్థులు వ్రాస్తున్న పరీక్షలు ,గురించి విద్యార్థినీలతో మాట్లాడారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా మిగిలిన పరీక్షలను బాగా వ్రాయాలని 100% ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థినీలకు సూచనలు ఇచ్చారు. పాఠశాల ప్రాంగణంలో గల నూతన భవన నిర్మాణ పనులను అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ జి. రాజేశ్వరి పాఠశాల ప్రస్తుత పనితీరును కలెక్టర్ కు తెలియచేసినట్లు,ఎటువంటి అవసరాలు ఉన్నా స్వయంగా తెలియపరచాలని కలెక్టర్ చెప్పడం జరిగిందని,పాఠశాలలో గల విద్యార్థుల హాజరు, బోధనా సిబ్బంది హాజరు, పాఠశాల వసతి,ఆహారం, తాజా కూరగాయలు, ఆహార నిల్వలు వంటి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని ప్రిన్సిపాల్ జి. రాజేశ్వరి తెలియజేశారు.

# విద్యార్థులు అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ - పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ



**రాజమహేంద్రవరం, (మనసులో మాట) మార్చి 26 :** విద్యార్థులు దాతలు కల్పించిన అవకాశాలు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయి చేరుకోవాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. చందసత్రంలో సత్రం ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పేద విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. చందసత్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చెక్కులను కూటమి నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు కారణంగా చదువు మధ్యలో ఆపేయకుండా ఇలాంటి ఉపకార వేతనాలు వారికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. మన తలరాతలు మార్చే శక్తి కేవలం చదువుకే ఉంది... ఆస్తులు, సంపదలు లేకపోయినా చదువు ఉంటే మనిషి ఎక్కడికైనా వెళ్లగలడు... పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదు" అని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో చాలా ప్రతిభ ఉందని, సరైన ప్రోత్సాహం ఇస్తే వారు పెద్ద పెద్ద స్థాయిలకు చేరుకుంటారని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను చదువులో ప్రోత్సహించాలని, చిన్న వయసులోనే బాధ్యతలు పెట్టకుండా వారి చదువుపై దృష్టి పెట్టాలని కోరారు. అలాగే సమాజంలో ఉన్న దాతలు, సేవా సంస్థలు పేద విద్యార్థులకు సహాయం చేయడానికి ముందుకు రావాలని, విద్యకు సహాయం చేయడం అంటే ఒక కుటుంబాన్నే కాదు, ఒక తరం భవిష్యత్తును మార్చినట్టేనని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి పౌరులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని సత్రం నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, జిల్లా దేవదాయ శాఖ అధికారి ఈ.వి సుబ్బారావు, సత్రం కార్యనిర్వహణాధికారిని వి శ్రీకృష్ణ దేవి, సిబ్బంది, సత్రం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్యాస్ పెట్రోల్ సరఫరాపై సోషల్ మీడియా వదంతులు నమ్మొద్దు

**- జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**

కాకినాడ (మనసు లో మాట) మార్చి 26.. జిల్లాలో గ్యాస్, పెట్రోల్ సరఫరాపై సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మొద్దని, సరఫరా సమృద్ధిగా ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో పరిస్థితి సమీక్షించేందుకు 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని వినియోగదారులు తమ సమస్యలను 8886903611కు ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. ఎల్పిజీ గ్యాస్ సరఫరాలో గృహ అవసరాలకే తొలి ప్రాధాన్యత అని, పరిశ్రమలకు పరిమితులు ఉన్నాయని తెలిపారు.

పిఎన్జీ కనెక్షన్లు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో భాగ్యనగర్ గ్యాస్ కనెక్షన్లు 24,292 పనిచేస్తుండగా 35092 కనెక్షన్లు మనుగడలో లేవని, మరో 35వేల కనెక్షన్లు పెంచేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నామన్నారు. వినియోగదారులు అవసరమైనప్పుడు మాత్రమే ఎల్పిజీ గ్యాస్ బుక్ చేసుకోవాలని సూచించారు. హోటల్లో వినియోగిస్తున్న 210 గృహ అవసరాల సిలెండర్లు స్వాధీనం చేసుకుని 124 కేసులు నమోదు చేశామని చెప్పారు. హోటళ్ళు సంక్షేమ హాస్టళ్లు, ఆసుపత్రులకు గ్యాస్ సరఫరాలో ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎటువంటి లోటు లేదని, జిల్లాలోని 175 బంకులు తగినన్ని నిల్వలతో పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్వో సత్యనారాయణ రాజు సివిల్ సప్లైస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు బజార్ ను పరిరక్షించాలి

- రైతుల ఉపాధిని కాపాడాలి
- ఆక్రమణలకు గురైన రైతు బజార్ స్థలాన్ని సర్వే చేసి రైతులకు అప్పగించాలి
- బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్న 93 కులాల బీసీ ఐక్యవేదిక నాయకులు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ తక్షణం అరెస్ట్ చేయాలి
- కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల రైతు బజార్ వద్ద అఖిల భారత రైతు - కూలి సంఘం (ఏఐకేఎంఎస్), భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో రైతుల ధర్నా
- జిల్లా జాయింట్ కలెక్టర్ కు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు రైతుల వినతి



కాకినాడ (మనసులో మాట) మార్చి 26.. కాకినాడ బస్టాండ్ వద్ద గల రైతు బజార్ వద్ద గురువారం ఉదయం ఏఐకేఎంఎస్, ఐఎఫ్టియు సంఘాల నాయకత్వంలో రైతులు పెద్ద ఎత్తున ధర్నా చేశారు. అనంతరం రైతులు ప్రదర్శనగా కలెక్టరేట్ కి వెళ్లి తమ డిమాండ్ల పరిష్కారం కోసం జాయింట్ కలెక్టర్ కు, అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇచ్చారు.

ఈ సందర్భంగా రైతులను, ప్రజలను ఉద్దేశించి ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు జనిపల్లి సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి పి వెంకట్ నాయుడు, ఐఎఫ్టియు నాయకులు జె వెంకటేశ్వర్లు, జి ఆదినారాయణ, ఆర్ రఘువులు, ఎం ఏసు, జి బాలరాజు, రైతు నాయకులు కనకారావు, వీర్రాజు మాట్లాడారు.

పి వెంకట్ నాయుడు మాట్లాడుతూ రైతు బజార్ ను 1999లో ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందని, ఇది ప్రజలకు సరసమైన ధరలకు నిత్యవసర వస్తువులు, కూరగాయలు, ఆకుకూరలు, గుడ్లు, వంట నూనెలు 10 తరాలు అందుబాటులో ఉన్నాయని, 200 మంది రైతులు ఈ రైతుబజారుపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారని, ఇట్లాంటి

రైతు బజార్ ను ఆక్రమించడానికి కొంతమంది ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. 93 కులాల బీసీ ఐక్య వేదిక నాయకులు అని చెప్పుకుంటున్న మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నాడని, రైతు బజార్ స్థలాన్ని రైతు బజారుకు ఆనుకొని ఉన్న భాస్కర్ గణేష్ మరి కొంతమంది ఆక్రమించారని, ఆక్రమణలు తొలగించి రైతులకు మరింత సౌకర్యవంతంగా రైతు బజార్లు తీర్చిదిద్దాలని కోరారు. రైతులపై బెదిరింపులకు, అదిరింపులకు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న భాస్కర్ గణేష్ ను తక్షణం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

### జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేందుకు

# నూతన పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి

- ఫుడ్ ప్రాసెసింగు యూనిట్ల స్థాపనకు సంబంధిత అనుమతులు నిర్ణీత కాలంలో జారీ చెయ్యాలి
- సేంద్రియ విధానంలో సాగుచేసిన ఉత్పత్తులకు బ్రాండింగ్ ఇమేజీతో పాటు మార్కెటింగు సౌకర్యం కల్పించాలి
- జిల్లా సమగ్ర అభివృద్ధికి నూతన పెట్టుబడి దారులను ఆకర్షించేలా అధికారులు మనస్సు పెట్టి పనిచేసి లక్ష్యాలను అధిగమించాలి
- జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్ష



ఏలూరు, మార్చి 26(మనసులో మాట).. జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో గురువారం జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (ఐ×జూజ) సమావేశంలో సంబంధిత శాఖలు అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా. యం.జె.అభిషేక్ గౌడ, సంబంధిత శాఖలు అధికారులతో కలసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి జిల్లాలో పరిశ్రమలు ప్రగతిని,గత మాసంలో జరిగిన జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలుపై జరిగిన ప్రగతిని, పెండింగ్లో ఉన్నవి, భవిష్యత్తు కార్యాచరణను మండలాలు, శాఖలు వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో కోకో సిటీని పెదవేగి మండలం రామసింగవరంలో ఏర్పాటుచేసేందుకు ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందన్నారు. 173 ఎకరాల్లో క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం చేస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని సూచించారు. జిల్లా గిరిజన ప్రాంతాల్లో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు మరింత ఎక్కువగా స్థాపించుటకు ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు. గిరిజన తండాల్లో యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెంచి గిరిజన కుటుంబాలకు ఆర్థికంగా బలోపేతం చెయ్యాలని అన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు లక్ష్యం 168 కాగా వివిధ, 85 ఏర్పాటు చేయడం జరిగిందని, మిగిలినవి ఈ నెల చివరినాటికి పూర్తి చెయ్యాలని సూచించారు. ఆయా బ్యాంకులకు స్వయంగా వెళ్ళి సంప్రదించి రుణాలు మంజూరు చేయించాలని అన్నారు. చింతలపూడి నియోజవర్గంలోని ఇండస్ట్రియల్ పార్కులో రోడ్డులు, డ్రైనేజీలు పూర్తయ్యాయని మిగతా పనులు వారం రోజుల్లో పూర్తి చెయ్యాలని ఆదేశించారు. ఏలూరు నియోజకవర్గంలో భూసేకరణ పూర్తి చేసి, వారం రోజులు లోపుగా పనులు మొదలు పెట్టాలని సూచించారు. పోలవరం నియోజకవర్గంలో భూమి లెవెలింగు పనులు పూర్తి చెయ్యాలని, దెందులూరు నియోజకవర్గంలో భూములు ఇచ్చిన రైతులకు భూమి పరిహారం మంజూరుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉంగుటూరు నియోజక వర్గంలో భూములు ఇచ్చిన రైతులకు భూమి పరిహారం మంజూరుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నూజివీడు నియోజకవర్గంలో డిపట్టాదారులతో జిల్లా జాయింటు కలెక్టరు అధ్యక్షతన సమావేశం నిర్వహించి, భూ పరిహారాన్ని నిర్ణయించాలని అన్నారు. కైకలూరు నియోజక వర్గంలో పశువర్ధక శాఖ నుండి క్లియరెన్స్ కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపించడం జరిగిందని, మంజూరు ఉత్తర్వులు రాగానే ఏపిఐఐసిహ అప్పగించాలని సూచించారు.

సింగిల్ విండో పథకం ద్వారా త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని, అవసరాన్ని బట్టిహ ఒక్క రోజులోనే అనుమతులు మంజూరు చేసి ప్రతి యూనిట్ ను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఋణాలు మంజూరులో ప్రత్యేక దృష్టి సారించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న రుణాలను క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు, టూరిజం, వ్యవసాయ అనుబంధ రంగాలు, ఆక్వా రంగాలలో నూతన వరవడులు గుర్తించి ప్రైవేటు పెట్టుబడులు దారులను మరింత ఆకర్షించేలా జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రైవేటు పెట్టుబడిదారులను ఆహ్వానించి ప్రభుత్వం నుండి వారికి కావలసిన సౌకర్యాలు, సహాయం అందించడం కోసం వారితో సమావేశాలు ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేసి, మంచి ప్రగతిని సాధించాలని అధికారులకు సూచించారు.

# నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలి

- జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కి వినతిపత్రం - జాబ్ క్యాలెండర్ కాదు జాబ్ లెస్ క్యాలెండర్
- నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాల్సిందే - ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై బాబి



కాకినాడ (మనసులో మాట) మార్చి 26.. కాకినాడ జిల్లా కాకినాడ అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్ర సమితి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా కాకినాడ కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కి ఏఐవైఎఫ్ కాకినాడ జిల్లా సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి. వై బాబి కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిరుద్యోగ సమస్యలు పరిష్కారం చేస్తారని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న సుమారు రెండు లక్షల 35 వేల ఉద్యోగాలు అలాగే ఇతర పద్ధతిలో 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న నిరుద్యోగ సమస్యలు పక్కన పెట్టారని అన్నారు. నామ మాత్రానికి జాబ్ క్యాలెండర్ పేరుతో కోటి యాభై లక్షల మంది సుమారుగా నిరుద్యోగులు ఉంటే వేళల్లో జాబు కేలండర్ విడుదల చేసి నిరుద్యోగుల్ని నిరంత్సాహపరిచారని విమర్శించారు. ఉద్యోగం లేక 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని మాటల తప్ప ఆ ఊసేపరిచారని ఆయన అన్నారు వెంటనే నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల 35 వేల ప్రభుత్వ ఉద్యోగాలతో వెంటనే కొత్త జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరారు లేకుంటే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కార్యచరణ సిద్ధం చేసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం వీరబాబు నాని సూరంపూడి ఏఐవైఎఫ్ సోషల్ మీడియా కన్వీనర్ ప్రభు తేజ. కోటి. సతీష్. తదితరులు పాల్గొన్నారు

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

- సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం పార్లమెంటులో చట్టాన్ని చేసేవిధంగా చర్యలు తీసుకోవాలి
- క్రైస్తవ మతం తీసుకుంటే ఎస్సీ లకు రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తీవ్రంగా ఖండించిన బి.ఎస్.పి



రాజమహేంద్రవరం(మనసులో మాట) మార్చి 26.. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ ( బి.ఎస్.పి ) తూర్పుగోదావరి జిల్లా కార్యవర్గం డిమాండ్ చేసింది. గురువారం రాజమండ్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి. ఎస్. పి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మపు చిత్ర సేను మాట్లాడుతూ క్రైస్తవ మతం తీసుకుంటే ఎస్సీ లకు రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. 2021లో పాస్టర్ చింతాడ ఆనంద్, అక్కల రామిరెడ్డి కేసులో మార్చి 24వ తేదీన చింతాడ ఆనంద్ కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు క్రైస్తవ మతం తీసుకున్న వారికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు వర్తించదని తీర్పు ఇచ్చిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు విచారకరమని పేర్కొన్నారు. ఈ తీర్పు వల్ల దళితులపై దాడులు, అత్యాచారాలు పెరిగే అవకాశం ఉందని, విద్యా ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితులు నెలకొంటాయని ఆందోళన చేశారు. ఈ తీర్పులో బౌద్ధమతం, సిక్కు మతం తీసుకున్న వారికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వర్తిస్తుందని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. సిక్కు మతం , బౌద్ధమతం తీసుకుని వారికి వర్తించినట్లే క్రైస్తవ మతం తీసుకున్న వారికి కూడా వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రపతిని సైతం గుడిలోకి రాకుండా అడ్డుకొని అవమానించారని, దళిత క్రైస్తవులకు అట్రాసిటీ కేసులు వర్తించకపోతే మరింత వివక్షత ఎక్కువవుతుందని అన్నారు. 1950 లో సిక్కు మతం తీసుకున్న దళితులకు ఎస్సీ హోదా కల్పించారని, 1990లో బౌద్ధమతం తీసుకున్న దళితులకు ఎస్సీ హోదా కల్పించినట్లు వివరించారు. బౌద్ధులకు, సిక్కులకు ఎస్సీ హోదా కల్పించినట్లే దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే విధంగా పార్లమెంటులో చట్టాన్ని తీసుకురావాలని కోరారు. 2005 లో బెహన్ మాయావతి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని బహిరంగ సభలో డిమాండ్ చేసినట్లు తెలిపారు. మాజీ ప్రధాని ప్రధాని మన్మోహన్ సింగ్ కు రెండుసార్లు లేఖ రాశారని అన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే బిల్లు పార్లమెంట్లో ప్రవేశపడితే తాము మద్దతుగా ఓటు వేస్తామని ప్రతిపాదించారని వివరించారు. 2004 నుంచి 2014 వరకు అధికారంలో ఉన్న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. ప్రధాని మోడీ మత రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం పర్యటించిన ఆ రాష్ట్ర మతాలను బట్టి వ్యవహరిస్తున్నారని అన్నారు. మతాలను విడగొట్టి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు.

ప్రతిపక్ష హోదాలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పుపై వ్యాఖ్యలు చేయకపోవడం విచారకరమని అన్నారు. వెంటనే దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించి రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన అన్ని రిజర్వేషన్లు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

బహుజన సమాజ్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పట్నాల విజయకుమార్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు దళితుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలు ఆడియో రికార్డింగ్ వైరల్ అవుతున్నాయని వాటిని నిరూపించు కోవాల్సిన బాధ్యత ఆయనపైనే ఉందని అన్నారు. దళితులను కించపరుస్తూ మాజీ ఎమ్మెల్సీ మాట్లాడిన మాటలు ఏ రాజకీయ పార్టీ ఖండించకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయని అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో స్థానిక ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజు క్రైస్తవులు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో గుడి కడతాం ఎవరితో చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ దౌర్జన్యం చేశాడని అన్నారు. అలాగే గన్నవరం నియోజవర్గం కుందనపల్లి గ్రామంలో దళిత వర్గానికి చెందిన మృతదేహాన్ని ఖననం చేసేందుకు తీసుకు వెళుతుంటే అగ్రవర్ణాల వారు అడ్డుకున్నారని అన్నారు. అలాగే రాజమండ్రిలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు దళితులను కించపరుస్తూ మాట్లాడాలని అన్నారు. రాష్ట్రంలో ఒక దళిత వర్గాన్ని టార్గెట్ చేస్తూ వ్యాఖ్యలు చేస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో బీఎస్.పి నాయకులు బయ్యే మునీంద్ర, పల్లేటి అబ్బులు, కొండపల్లి సూరిబాబు, కొత్తపల్లి శేఖర్, సాకిరి ధర్మరాజు, కొంకి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కడియం నర్సరీలకు అంతర్జాతీయ మార్కెట్లలో విస్తరణ అవసరం

- ఎగుమతుల దిశగా ముందడుగు వేయాలి.
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

రాజమహేంద్రవరం(మనసులో మాట) మార్చి 26..అందమైన పూలు, అలంకరణ మొక్కలకు ప్రఖ్యాతి గడించిన కడియం నర్సరీ రైతులు అంతర్జాతీయ అవకాశాలను అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. కడియం మండలం కడియపులంక సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ మెన్ అసోసియేషన్ ఫార్మర్స్ భవనంలో నర్సరీ అసోసియేషన్, ఉద్యాన శాఖ సంయుక్తంగా నిర్వహించిన కడియం నర్సరీ నుండి ఎగుమతికి గల అవకాశాలు, వ్యూహాలపై వర్క్‌షాప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కడియం నర్సరీలకు జాతీయ స్థాయిలో మంచి బ్రాండ్ ఇమేజ్ ఉన్నప్పటికీ అంతర్జాతీయ స్థాయిలో విస్తరణకు ఇంకా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో ఎగుమతుల దిశగా మరింత చొరవ చూపాలని రైతులకు సూచించారు. దేశవ్యాప్తంగా నర్సరీల నుంచి కోట్ల రూపాయల విలువైన మొక్కలు విదేశాలకు ఎగుమతి అవుతున్నప్పటికీ, ఎంతో పేరెన్నికగన్న కడియం నుంచి తక్కువ స్థాయిలో ఎగుమతులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సరైన అవగాహన లేకపోవడం వల్లనే రైతులు అంతర్జాతీయ అవకాశాలను పూర్తిగా వినియోగించుకోలేకపోతున్నారని తెలిపారు. ప్రస్తుతం సుమారు 10 నర్సరీ సంస్థలు మాత్రమే ఎగుమతి లైసెన్సులు కలిగి ఉన్నాయని, ఈ సంఖ్యను గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇతర దేశాల మార్కెటింగ్ విధానాలు, ఎగుమతి అవకాశాలపై అవగాహన పెంపొందించుకుంటే రైతుల ఆదాయం మరింతగా పెరుగుతుందని వివరించారు.

నర్సరీ రైతులు గ్లోబల్ మార్కెట్లను లక్ష్యంగా చేసుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఈ దిశగా ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సరీ అసోసియేషన్ అధ్యక్షులు రత్నం అయ్యప్ప, ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, పంతం గణపతి, అన్నందేవుల చంటి, మార్గాని ఏడుకొండలు, సురపురెడ్డి బాబి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎన్ మల్లికార్జునరావు, ఎపెడా ప్రతినిధి సుఖేష్, ప్రాంతీయ పూల పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎస్ రాజు, సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె కమలాకర్ బాబు, కడియం హార్టికల్చర్ హెచ్ఓ సుధీర్ కుమార్, గాదా నాగేశ్వరరావు, కుప్పాల దుర్గారావు, పుల్లా రామారావు, బోడపాటి గోపి, తాసిల్దార్ సునీల్ కుమార్, ఎంపీడీవో రమేష్, పలువురు నర్సరీ అసోసియేషన్ సభ్యులు, హార్టికల్చర్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలి

- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేయాలి
- తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పిలుపు
- మంగళగిరి కార్యాలయంలో క్లస్టర్ ఇన్చార్జిలకు శిక్షణా తరగతులు



తణుకు( మనసులో మాట) మార్చి 26.. తెలుగుదేశం పార్టీను క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా రాబోయే ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పిలుపునిచ్చారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో నూతన క్లస్టర్ ఇన్చార్జిలకు గురువారం నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగత రూపకల్పన, విధానాలు క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థుల విజయానికి నాంది పలకాలని ఈ సందర్భంగా కోరారు. పోటీలో పాల్గొనే అభ్యర్థులు విజయం సాధించే దిశగా కార్యకర్తలు, నాయకులు క్షేత్రస్థాయిలో సమిష్టిగా పని చేయాలని ఎమ్మెల్యే రాధాకృష్ణ నిర్దేశం చేశారు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## వ్యాపారులకు డొమెస్టిక్ సిలిండర్లు

### - సామాన్యులకు క్యూలైన్లు



ముమ్మిడివరం( మనసులో మాట) మార్చి 26. గ్యాస్ వినియోగదారులు గ్యాస్ బుక్ చేసిన 15 రోజులు అయినప్పటికీ కనీసం రసీదు తీసుకోవడానికి కూడా క్యూ లైన్ లో తీవ్ర అసౌకర్యాల గురై టోకెన్ తీసుకోవడం జరిగింది. అయినప్పటికీ పలు కార్మిక సంఘాలు అధికారులు తీరిపై తీవరంగా స్పందించడం జరిగింది. ఈ నేపథ్యంలో గ్యాస్ వాహనాలు డోర్ డెలివరీకి బుధవారం నుండి వెళ్తున్నప్పటికీ గ్యాస్ బుక్ చేసుకున్న పలువురు వినియోగదారులకు ఇప్పటికీ అందడం లేదని వాపోతున్నారు. అయితే మండలం లో పలువురు వ్యాపారులు యదేచ్ఛగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు వాడడం పట్ల వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీ పైన, పౌరసరఫరాలు అధికారులు పైన తీవ్ర ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులకు బ్లాక్ లో డొమెస్టిక్ గ్యాస్ బండ్లు ఎలా వస్తున్నాయని సర్వత్రా ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను జిల్లా కలెక్టర్ ఆదేశాలను, తుంగలో తొక్కి సామాన్య ప్రజలకు గ్యాస్ అందించడంలో సంబంధిత అధికారులు గ్యాస్ ఏజెన్సీలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని వినియోగదారులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీల వద్ద స్టాక్ రిపోర్ట్ తో పాటు వినియోగదారులు బుక్ చేసుకున్న తేదీలను నోటీసు బోర్డులో పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు వాడకుండా డొమెస్టిక్ గ్యాస్ వాడుతూ వ్యాపారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్‌గా ఎస్.కె.డి.వి. ప్రసాద్



**అమలాపురం( మనసులోమాట) మార్చి 26:** రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ శాఖలో పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ప్రోహిబిషన్ & ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా అమలాపురం లో విధులు నిర్వహిస్తున్న ఎస్.కె.డి.వి. ప్రసాద్ అసిస్టెంట్ కమిషనర్‌గా పదోన్నతి పొందారు. 2025-26 ప్యానెల్ ఇయర్‌కు సంబంధించి డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ సిఫార్సుల మేరకు రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ జీవో ఎంఎస్ నంబర్ 192ను విడుదల చేసింది. ఎస్.కె.డి.వి. ప్రసాద్‌ను రోస్టర్ పాయింట్ ౹ా-60 కింద అసిస్టెంట్ కమిషనర్‌గా ఎంపిక చేశారు. ఏపీ స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ 1996, రూల్ 10 (ఖ) ప్రకారం ఈ అడ్హాక్ పదోన్నతి కల్పించారు. ప్రసాద్‌తో పాటు మరో 10 మంది సూపరింటెండెంట్లకు కూడా అసిస్టెంట్ కమిషనర్లుగా ప్రమోషన్ లభించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా ఈ ఉత్తర్వులను జారీ చేశారు.

### శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు పనుల వేగావంతానికి

# ప్రతి విభాగం సమన్వయంతో కృషి చేయాలి



**గుంటూరు, (మనసులోమాట) మార్చి 26 :** శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు పనుల వేగావంతానికి ప్రతి విభాగం సమన్వయంతో కృషి చేయాలని, నిర్మాణ సంస్థ తగిన సిబ్బందిని కేటాయించుకొని పనులను త్వరితగతిన చేపట్టాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో వివిధ విభాగాల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ వంతెన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయడానికి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ప్రధానంగా ఇప్పటికే మార్కింగ్ ఇచ్చి, స్ట్రక్చర్ లు తొలగించి, నిర్దేశిత రుసుం చెల్లించిన ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు తొలగింపు చేపట్టాలని సిపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. ఆర్&బి, సిపిడిసిఎల్ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ట్రాఫిక్ డైవర్ట్ చేసే మార్గాలతో బ్యానర్ లను ఏర్పాటు చేయాలన్నారు. నిర్దేశిత వంతెన నిర్మాణ మార్గంలో ఎక్కడైనా మార్కింగ్ సమస్యలు ఉంటే జిఎంసి సిటి ప్లానర్ ని సంప్రదించాలన్నారు. అన్ని శాఖల నుండి నిర్మాణ పనులకు పూర్తి సహకారం ఉన్నందున పనులను వేగంగా చేయలని నిర్మాణ సంస్థ ప్రతినిధులకు స్పష్టం చేశారు. అలాగే బృందావన్ గార్డెన్స్, లక్ష్మీపురం రోడ్ ల్లో కూడా విద్యుత్ స్తంభాలను షిఫ్ట్ చేయాలన్నారు. సమావేశంలో ఆర్డీఓ కె.శ్రీనివాసరావు, సిపిడిసిఎల్ ఎస్ఈ రమేష్ బాబు, ట్రాఫిక్ డిఎస్పీ శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఏసిపి రెహ్మాన్, ఆర్&బి ఈఈ విశ్వనాధరెడ్డి, ట్రాఫిక్ సిఐలు సింగయ్య, అశోక్ కుమార్, ఆర్ఓబీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## యండగండిలో ఘనంగా దివాకర్ల తిరుపతి శాస్త్రి 154వ జయంతి ఉత్సవాలు!



**ఉండి, (మనసులో మాట) మార్చి 26 :** తెలుగు సాహిత్యాన్ని సామాన్యుడి చెంతకు చేర్చిన మహా పండితులు తిరుపతి వెంకట కవుల్లో ఒకరైన దివాకర్ల తిరుపతి శాస్త్రి స్వగ్రామం యండగండి కావడం పట్ల గ్రామ ప్రజల అదృష్టంగా భావిస్తున్నారని దివాకర్ల సాహితీ సంస్థకు చెందిన యండగండి సహకార సంఘం కార్యదర్శి చెరుకువాడ రవికుమార్ వర్మ పేర్కొన్నారు. తిరుపతి వెంకట కవులలో ఒకరైన దివాకర్ల తిరుపతి శాస్త్రి 154వ జయంతి సందర్భంగా గ్రామస్తులు యండగండి శాఖా గ్రంథాలయంలో ఉన్న దివాకర్ల తిరుపతి శాస్త్రి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాహితీ మిత్రులు ప్రతి ఏటా దివాకర్ల తిరుపతి శాస్త్రి జయంతి ఉత్సవాల ఘనంగా నిర్వహిస్తున్న చెరుకువాడ రవికుమార్ను, దండు సూర్యనారాయణరాజును, రుద్దరాజు లక్ష్మి ని ఘనంగా సత్కరించారు. గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కన్నా శివన్నారాయణ, సిహెచ్ లెనిన్ బాబు, మాటూరి భాస్కర్ గుప్త, జర్నలిస్ట్ సిహెచ్ బంగారు రావు మాట్లాడు తూ సాహిత్యాన్ని సామాన్యుడు విని పరవశించి పోయే స్థాయిలో సాహిత్యాన్ని సామాన్యుడు అందించిన మహనీయులు తిరుపతి శాస్త్రి అని త మా గ్రామంలో పుట్టటం తమ గ్రామస్తులు అదృష్టమని పేర్కొన్నారు. గ్రామంలో శాఖ గ్రంధాలయం లో మాజీ మంత్రి రంగనాథరాజు పెద్ద తండ్రి చెరుకువాడ సూర్యనారాయణ రాజు ఆధ్వర్యంలో గ్రంథాల యంలో తిరుపతి శాస్త్రి విగ్రహం ఏర్పాటు చేయిం చడం వలన గ్రామానికి చెందిన ప్రతి ఒక్కరు తిరుపతి విగ్రహాన్ని తనివి తీరా చూసి ఆనందించి పరవశించి పోతున్నారని పలువురు సాహితీ అభిమానులు పేర్కొన్నారు.

### అంగ వైకల్యాన్ని జయించిన

# ఆణిముత్యం 'సింహాద్రి శృతి

**- ఏపీ పారా అథ్లెటిక్ ఛాంపియన్షిప్ -2026 లో పలు పతకాలు గెలుపు**

**- భవిత దివ్యాంగ క్రీడాకారిణికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ అభినందనలు,రూ.4 వేలు నగదు బహుమతి**



**కాజులూరు (మనసులో మాట) మార్చి 26..** మండలం లోని పెనుమళ్ళ గ్రామానికి చెందిన భవిత కేంద్రం దివ్యాంగ క్రీడాకారిణి సింహాద్రి శృతి 8వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2026 పోటీలలో ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించిన సందర్భంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ఆమెను అభినందించి రూ. 4 వేలు నగదు బహుమతి అందజేశారు. నెల్లూరులోని ఏ.సి. సుబ్బారెడ్డి స్టేడియంలో 2026 జనవరి 27న నిర్వహించిన రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలలో సింహాద్రి శృతి టి/ఎఫ్20 విభాగంలో మహిళల షాట్‌పుట్ పోటీలో తృతీయ స్థానం (3.94 మీటర్లు), 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం (2:07.2 సెకండ్లు) సాధించి ప్రతిభ చాటి జిల్లాకు రాష్ట్రస్థాయిలో కీర్తి ప్రతిష్టలు అందించింది. అదేవిధంగా ఇతర విభాగాల్లో కూడా పాల్గొని ప్రశంసలు అందుకుంది.

ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ దివ్యాంగులు క్రీడల్లో రాణించడం ఎంతో గర్వకారణమని, సింహాద్రి శృతి వంటి క్రీడా కారిణులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ భవిత సెంటర్లకు ఫిజియోథెరపీ పరికరాలు, వినికిడి యంత్రాలు, ట్రై సైకిల్ అందజేసినట్లు గుర్తు చేశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిత కేంద్రంలో చదువుకుంటున్న దివ్యాంగ, మానసిక విద్యార్థులకు పలుమార్లు ఆర్థిక సహాయం అందించా మన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో సింహాద్రి శృతి కి మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. శృతికి శిక్షణ ఇచ్చిన కోచ్ జయప్రకాశ్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శృతి ఎస్ఓబి కోచ్ ఎం జయప్రకాశ్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల వైద్య శిబిరాలు మంచి స్పందన..


**- జర్నలిస్టుల వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవడం అభినందనీయం..**

**- డిఎంఅండ్ హెచ్ఓ డా.జె. నరసింహా నాయక్**




**కాకినాడ (మనసులో మాట) మార్చి 26..** జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు నిర్వహించిన వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె.నరసింహనాయక్ పేర్కొన్నారు. గురువారం స్థానిక రాఘవ 24 అవర్స్ ఎమర్జెన్సీ హాస్పిటల్ లో వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాఘవ 24 అవర్స్ ఎమర్జెన్సీ హాస్పిటల్ సహకారంతో జర్నలిస్టులకు వైద్య శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరానికి సుమారు 225 మందికి పైగా జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ వైద్య శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు, ఆర్థోపెడిక్, దంత వైద్యం, ఈసీజీ, 2 డి ఎకో, గైనకాలజీ, మానసిక వైద్యం ఆర్ ఎఫ్ టి, ఎల్ ఎఫ్ టి, తదితర 60 రకాల పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, నేత్ర వైద్యులు, ఆర్థోపెడిక్, తదితర వైద్య నిపుణులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం నిర్వహణకు సహకరించిన వైద్యులను, వైద్య సిబ్బందిని, పాత్రికేయులను, రాఘవ 24 అవర్స్ హాస్పిటల్ యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సమాజాభివృద్ధిలో భాగస్వాములైన పాత్రికేయులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఉండేందుకు ప్రభుత్వం ఇటువంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాఘవ 24 అవర్స్ ఎమర్జెన్సీ హాస్పిటల్ చైర్మన్ ఎన్.నగేష్ బాబు మాట్లాడుతూ.. జర్నలిస్టుల వైద్య శిబిరం నిర్వహించడంలో తమను భాగస్వాములను చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టులకు ఆరోగ్య సమస్యల పరిష్కారానికి మెరుగైన వైద్యం అందించేందుకు తమకు ఆసుపత్రిలో డబ్ల్యూజెహెచ్ఎస్ ఇన్సూరెన్స్ సదుపాయం ఉందని ఈ సదుపాయాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఇంచార్జి డిప్యూటీ డైరెక్టర్ ఆర్.వీ.ఎస్. రామచంద్రరావు, ఏఈఐఈ సీ.బాబురావు, డివిజనల్ పీఆర్ఓ పి.రవి; అడిషనల్ డీఎంహెచ్ఓ డా. ఎస్ చలమయ్య, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. సావిత్రి,డీఐవో డా.సుబ్బరాజు, పీఓఆర్బీఎస్కె డా.అరుణ, రామారావు పేట, ప్రతాప్ నగర్ యుపీహెచ్సీ వైద్యాధికారులు డా.జ్యోత్స్న, డా.ఆజీజ్; రాఘవ ఆసుపత్రి నుంచి డా.ఎన్. రాఘవ చౌదరి, డా.టీ.కావ్య, డా.రామ్ ప్రసాద్, డా.ఎన్.ఝాన్సీ, డా.వీ.లోకేష్ ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.



## శెట్టిబలిజల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు దొమ్మేటి

**- గుబ్బల శ్రీనివాస్**

**రాజోలు (మనసులోమాట) మార్చి 26 :** శెట్టిబలిజ అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని గోదావరి సెంట్రల్ డెల్టా ఫాసెట్ కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ పేర్కొన్నారు. దివంగత దొమ్మేటి వెంకటరెడ్డి వర్ధంతి సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోసం జిల్లా రాజోలు మండలం తాటిపాక గ్రామం ప్రధాన కూడలిలో ఉన్న వెంకటరెడ్డి విగ్రహానికి తాలూకా శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుబ్బల శ్రీనివాస్ మాట్లాడుతూ శెట్టిబలిజల ఆత్మగౌరవ ప్రతీక, సామాజిక విప్లవకారుడు మరియు శెట్టిబలిజ సంక్షేమ సంఘ వ్యవస్థాపకులు కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి సేవలు మరువలేనివని అన్నారు. కోనసీమ ప్రాంతంలో శెట్టిబలిజల విద్యాభివృద్ధికి, సామాజిక సమానత్వానికి, ఆత్మగౌరవానికి ఆయన చేసిన కృషి వెలకట్టలేనిది అన్నారు. శెట్టిబలిజల అభ్యున్నతి కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అన్నారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ, సామాజిక ఐక్యతను పెంపొందించు కోవడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కేతా వెంకటలక్ష్మి, రాజోలు తాలూకా శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ మూర్తి, రాజోలు మండల ఎంపీపీ కడలి శ్రీ దుర్గా మోహన్ కాండ్రేగుల రాము, బొక్క వీర వెంకటేశ్వర రావు, గుబ్బల శ్రీనివాస్, పిల్లి శ్రీరామ్ మూర్తి, గుబ్బల మనోహర్, అప్పారి వెంకటేశ్వర రావు, పితాని సూరిబాబు, కట్టా సూరిబాబు, కడలి కిషోర్, చెల్లింగి నర్సింహా రావు, దొంగ రాధ కృష్ణ, భైర శెట్టి మధు, కోళ్ళ ఈశ్వర ప్రసాద్, కాండ్రేగుల దుర్గ ప్రసాద్ , గుబ్బల కుమార్, చెల్లింగి శ్రీను పాల్గొన్నారు.

## అపర భద్రాద్రిలో కళ్యాణ వేడుకలు ప్రారంభం



**పెదపూడి (మనసులో మాట) మార్చ్ 26;** యావత్తు భారతదేశంలోని అపరభద్ర తిరిగే పరిస్థితి చెందిన పెదపూడి మండలం గొల్లల మామిడాడ రామాలయంలో కల్యాణ ఉత్సవాలు అంగరంగ వైభవంగా గురువారం ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్త ద్వారంపూడి శ్రీ రామ మురళీకృష్ణ శ్రీనివాస్ రెడ్డి మీనా దంపతులు యజ్ఞకర్తలుగా ఆలయ అర్చకులు రేజేటి కూర్మ వెంకట రంగనాథ ఆచార్యులు, రేజేటి వెంకట నరసింహాచార్యులు ఆధ్వర్యంలో విశ్వక్సేన ఆరాధన, అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణ , విశేష పూజలు, హోమాలతో పూజా కార్యక్రమాలను, మేళ తాళాలు మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో కల్యాణ వేడుకలను ప్రారంభించారు. లోక కళ్యాణార్థం ప్రతి ఏటా 1889 నుండి ఈ రామాలయంలో కళ్యాణ వేడుకలు జరగటం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించే సీతారామ కళ్యాణ వేడుకలకు పూర్తిస్థాయిలో ఏర్పాటును చేపట్టినట్లు ఆలయ ధర్మకర్త ద్వారంపూడి శ్రీరామ మురళీకృష్ణ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సీతమ్మ తల్లిని పెళ్లి కుమార్తెగా, శ్రీరామచంద్రుని పిండు కుమారుడిగా అలంకరించారు పరిసర గ్రామాల భక్తులు, యాత్రికులు ప్రజలు పాల్గొన్నారు

## సీసీ కెమెరాలు ఏర్పాటు పర్యవేక్షించిన ఎస్సై జ్వాలా సాగర్



**ముమ్మిడివరం(మనసులో మాట)మార్చి 27..** ముమ్మిడివరం మండలం అయినాపురం సెంటర్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసారు. గురువారం స్థానిక సర్పంచ్ మోకా రామారావు,ఎస్ ఐ.డి. జ్వాలా సాగర్ ఏర్పాట్లను పరిశీలించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలోనూ అంబేద్కర్ విగ్రహాల భద్రత, లాండ్ ఆర్డర్ సమస్య వంటి సమస్యలు వస్తే సీసీ ఫుటేజ్ లు ద్వారా పరిశీలించడం జరుగుతుందన్నారు.గ్రామపంచాయతీ పరిధిలో అన్ని అంబేద్కర్ విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుకు ఆయా సంఘాలు ముందుకు రావాలన్న స్థానిక సర్పంచ్ మోకా రామారావు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అంబెద్కర్ యువజన సంఘం ప్రెసిడెంట్ తో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రామాలయానికి మైక్ సెట్ బహుకరించిన చిలుకూరు రామ్ కుమార్



**రౌతులపూడి (మనసులో మాట )మర్చి 26 :** మండలంలోని లచ్చిరెడ్డిపాలెం గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన రామాలయముకు భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా మాజీ అధ్యక్షులు చిలుకూరు రాంకుమార్ మైక్ సెట్ ను మరియు రామకోటి పుస్తకాలను అందించారు. రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శ్రీ రాముని యొక్క జీవిత చరిత్ర తెలుసుకోవాలని ప్రతి ఒక్కరూ తమ పిల్లలకి రామాయణం చదవడం నేర్పించాలని హిందూ ధర్మాన్ని కాపాడాలని ఆయన అన్నారు. కాకినాడ జిల్లా యువ మోర్చా మాజీ అధ్యక్షుడు చిత్రా పాపారావు, మరియు లచ్చిరెడ్డిపాలెం గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## కొత్తపేట / ఐనవిల్లి మండలం లో లంక గ్రామాన్ని విలీనం చేయండి..

### ముక్తేశ్వరం - కోటిపల్లి వంతెన నిర్మించండి



**కపిలేశ్వరంపురం, (మనసులో మాట )మార్చి 26,** కపిలేశ్వరపురం మండలం లో ఉన్న ఆద్దంకి వారి లంక గ్రామాన్ని దగ్గర లో ఉన్న ఐనవిల్లి మండలం లో గాని, కొత్తపేట మండలం లో గాని విలీనం చేయాలని ఆ గ్రామ వార్డ్ మెంబర్ చెల్లె డేవిడ్ రాజ్ కోరారు. గురువారం అయన విలేకర్లతో మాట్లాడారు.ఇక్కడి ప్రజలు ప్రభుత్వ సంబంధ సర్టిఫికెట్స్, రెవిన్యూ రికార్డ్స్, పోలీస్ స్టేషన్ తదితర పనుల కోసం కోటిపల్లి గోదావరి దాటి మండలకేంద్రం కపిలేశ్వరపురం కి వెళ్లవలిసి వస్తోందని, అధికారులు లేకపోతే మళ్ళీ మళ్ళి వెళ్ళవలసి వస్తోశీదని, ఇది వృధా ఖర్చు, సమయం వృధా అవుతోందని అయన ఆవేదన చెందారు.కోటిపల్లి రాత్రి 7 గంటలు దాటితే పడవలు ఉండక పోవడం తో రావులపాలెం బ్రిడ్జ్ లేదా యానాం బ్రిడ్జ్ దాటి చుట్టూరా తిరిగి రావాల్సి వస్తోందని దీనివల్ల 70 కిలోమీటర్లు చుట్టూ తిరుగుతున్నారని, గోదావరి అవతల వైపు దగ్గర బంధువులు, స్నేహితులు ఇళ్ళకు వివాహది శుభా అశుభ కార్యక్రమాలకు వెళ్లి రావాలన్నా.. రాత్రి ఆలస్యం అయితే భార్య పిల్లలతో చీకట్లో ప్రయాణం సాగించాలంటే రాత్రి యానాం వంతెన, లేదా రావులపాలెం వంతెన బ్రిడ్జిల వైపు దారి కనపడక ప్రయాణం సాగించవలసి ఉంటే ఒళ్ళు జలదరిస్తోందని వాపోయారు.లేదా ముక్తిశ్వరం –కోటిపల్లి వారధి నిర్మించాలని డేవిడ్ రాజ్ కోరారు.ప్రజల సౌకర్యం కోసం, పరిపాలన సౌలభ్యం కోసం అద్దంకి వారి లంక కు 5 కిలోమీటర్లు దగ్గర లో ఉన్న ఐనవిల్లి లో గాని, 10 కిలోమీటర్లు లోపు ఉన్న కొత్తపేట మండలం లో గాని తమ లంక గ్రామాన్ని విలీనం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గతం లో పంచాయతీ తీర్మానం చేసి కలెక్టర్ కు గ్రీవెన్స్ లో దరఖాస్తు చేసినట్లు అయన తెలిపారు. పరిపాలన సౌలభ్యం కోసం అంటూ డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో ఉన్న మండపేట నియోజకవర్గం ని పాలకులు తూర్పు గోదావరి జిల్లా లో విలీనం చేసినట్లే, అద్దంకివారి లంక గ్రామాన్ని దగ్గర లో ఉన్న మండలం లో ఐనవిల్లి లేదా కొత్తపేట మండలం లో విలీనం చేసి పజా సమస్యలకు పరిష్కారం చూపాలని డేవిడ్ రాజు కోరారు.

## దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పు ను పునః పరిశీలించాలి..

### - దళిత నేత పాలింగి కృష్ణ కిషోర్



**కపిలేశ్వరపురం( మనసులో మాట ) మార్చి 26..** దళిత క్రైస్తవుల అంశంపై వెలువడిన తాజా సుప్రీంకోర్టు తీర్పుపై దళిత నాయకులు పాలింగి కృష్ణ కిషోర్ తీవ్రంగా ఖండించారు. ఈ తీర్పు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని,పునః పరిశీలించాలన్నారు. ముఖ్యంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 మరియు ఆర్టికల్ 25లను నేరుగా ఉల్లంఘిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఆర్టికల్ 15 ప్రకారం మతం, కులం ఆధారంగా వివక్ష చూపరాదని రాజ్యాంగం స్పష్టంగా చెబుతోంది. అలాగే ఆర్టికల్ 25 ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛను హామీ ఇస్తుంది. ఈ నేపథ్యంలో, ఒక వ్యక్తి మత మార్పిడి చేసుకున్న కారణంగా అతనికి లభించే సామాజిక రక్షణలను తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. మత స్వేచ్ఛను కుల హక్కులతో అనుసంధానం చేయడం సరైన పద్ధతి కాదని ఆయన స్పష్టం చేశారు.

అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా ఈ తీర్పుపై పునర్విచారణ కోరుతూ సుప్రీంకోర్టులో అప్పీల్ దాఖలు చేయాలని ఆయన కోరారు.

క్రైస్తవం, ఇస్లాం లేదా బౌద్ధం వంటి మతాలకు మారినప్పటికీ, షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులు సామాజికంగా ఎదుర్కొనే వివక్ష పూర్తిగా తగ్గిపోలేదని ఆయన గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన కారంచేడు, చుండూరు ఘటనలను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, మత మార్పిడి జరిగినా కుల ఆధారిత హింస ఇంకా కొనసాగుతూనే ఉందని తెలిపారు.

ఈ తీర్పు వల్ల క్రైస్తవం లేదా ఇస్లాం మతాలను అనుసరించే లక్షలాది అణగారిన పౌరులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎస్‌సి/ఎస్‌టి అట్రాసిటీస్ చట్టం కింద లభించే రక్షణలు వారికి అందకపోవడం, వారి భద్రతపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ఈ తీర్పు మత స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ విలువలపై ప్రభావం చూపే అంశంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. మందిరాలకు వెళ్లినంత మాత్రానా ఎస్ సి లు వారు యొక్క హక్కులు కోల్పోతే ప్రతి క్రిస్మస్ కి వచ్చిన నాయకులు కూడా వారి మతం మారిపోయి వారి యొక్క పదవులు రద్దు చేయబడతాయి అని రాజ్యాంగం లో సవరణలు తీసుకురావాలని అయన అని డిమాండ్ చేశారు.

## దేశ ఆర్థిక పురోగతికి దివాళా చట్ట సవరణ బిల్లు దోహదం

### దేశంలో ఎన్.సి.ఎల్.టి బెంచ్ లు మరిన్ని ఏర్పాటు చేయాలి - లోక్ సభ లో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ (మనసులో మాట) మార్చి 26..** దేశ ఆర్థిక పురోగతికి 'దివాళా చట్ట సవరణ బిల్లు-2025' ఎంతగానో దోహదం చేస్తుందని, దేశ ప్రయోజనాల దృశ్యా కేంద్రం ప్రవేశపెట్టిన సవరణ బిల్లుకు జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం లోక్ సభ లో కేంద్రం ప్రవేశపెట్టిన దివాళా చట్ట సవరణ బిల్లు-2025 పై జరిగిన చర్చ లో జనసేన పార్టీ తరఫున ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడి బిల్లుకు మద్దతు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నాయకత్వంలో దేశం గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందన్నారు, నేడు భారత్ ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందన్నారు, అయితే దేశ ఆర్థిక వ్యవస్థ మరింత సమర్థవంతంగా పని చేయాలంటే మూలధనం అనుత్పాదక రంగాల నుండి ఉత్పాదక రంగాలకు వేగంగా మారాలన్నారు, ఆర్థిక సర్వే 2025-26 ప్రకారం దేశంలో వివిధ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్ సి ఎల్ టి) బెంచ్ ల ముందు 30 వేలకు పైగా కేసులు పెండింగ్ లో ఉండడం, కేసుల పరిష్కారానికి పదేళ్లు పైగా పట్టడంవల్ల రుణ దాతల నమ్మకాన్ని దెబ్బతీయడంతో పాటు, పెట్టు బడిదారుల నమ్మకం కోల్పోతుందన్నారు. సవరణ బిల్లు ద్వారా కేవలం 150 రోజుల్లోనే కేసులు పరిష్కరించడం తో పాటు, గ్రూపు దివాలా వ్యవస్థ ద్వారా అనుబంధ సంస్థల సమస్యలను ఒకేసారి పరిష్కరించవచ్చునని తెలిపారు, దీంతో పాటు కేసుల సత్వర పరిష్కారం, పెండింగ్ కేసులు తగ్గించేందుకు దేశం లో లా ట్రిబ్యునల్ బెంచ్ లు మరిన్ని పెంచాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. మరోవైపు దివాలా చట్ట సవరణ తో ఆంధ్రప్రదేశ్ కు మేలు జరుగుతుందన్నారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని, సవరణ బిల్లు ద్వారా రాష్ట్రంలో పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచడంతో పాటు, అనేక కీలక రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించేందుకు దోహదం చేస్తుందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన సవరణ బిల్లు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ విశ్వాసం వ్యక్తం చేశారు.

### కాకినాడ జిల్లాలో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ సరఫరాకు ఎటువంటి....

## సమస్యలేదు ఆందోళన వద్దు

### - వినియోగదారులకు జేసి అపూర్వ భరత్ విజ్ఞప్తి




**కాకినాడ (మనసులో మాట) మార్చి 26..** కాకినాడ జిల్లాలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, అసత్య వార్తలను, వదంతులను నమ్మవద్దని, అవసరం ఉన్నపుడే కొనుగోళ్లు, బుకింగ్ లు చేయాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ వినియోగదారులను కొరారు. గురువారం మధ్యాహ్నం ఆయన కలెక్టరేట్ పిఆర్జీఎస్ హాలులో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు.పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల నేపద్యంలో కాకినాడ జిల్లాలో పెట్రోల్, డీజిల్, ఎల్పిజీ గ్యాస్ నిల్వలు, సరఫరా అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లాలోని 175 ఆయిల్ బంక్ లలో జిల్లా అవసరాలకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు, అలాగే 42 ఎల్పీజీ ఏజెన్సీల వద్ద వంటగ్యాస్ సిలిండర్లు నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను వినియోగదారులు నమ్మవద్దని, ఆందోళనకు లోనై అవసరం లేకున్నా కొనుగోళ్లు జరపవద్దని ఆయన కోరారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ సరఫరాల నిరంతర పర్యవేక్షకు జిల్లా స్థాయిలో సివిల్ సప్లైస్, రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో 8886903611 నెంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. అలాగే మండల స్థాయిలో తహసీల్దార్ కార్యాలయాల్లో కూడా కంట్రోల్ రూములు పనిచేస్తున్నాయన్నారు.

సోషల్ మీడియా వదంతుల కారణంగా వినియోగదారులలో కలిగిన ఆందోళన కారణంగా మాత్రమే తాత్కాలికంగా రీఫిల్ బుకింగ్స్ పెరిగాయని, అన్ని అవుట్ లెట్ లు, ఎజెన్సీలలో "మొదట బుక్ చేసిన వారికి ముందుగా" ఎఫ్ ఐ ఎఫ్ ఓ విధానంలో వినియోగదారులకు సరఫరా సజావుగా జరుగుతోందని జెసి తెలియజేశారు. ఓ సి ఎల్ , హెచ్ పి సి ఎల్, బీపీసీ ఎల్ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు గృహ అవసరాలకు ప్రాధాన్యత ఇస్తున్నాయని, పరిశ్రమలకు, బల్క్ సరఫరాలు తాత్కాలికంగా పరిమితం చేయడం జరిగిందన్నారు. . జిల్లాలోని 175 బంకులు, 42 ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా జరుగుతున్న సరఫరాలపై నిశితమైన పర్యవేక్షణ ఏర్పాటు చేసామన్నారు. పిఎన్జీ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని, జిల్లాలో భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ సంస్థకు చెందిన 24,292 పి ఎన్ జి కనెక్షన్లు క్రియాశీల వినియోగంలో ఉండగా, మున్సిపల్ ప్రాంతాల్లో దశలవారీగా ఒక నెలలో మరో 35,000 కొత్త పిఎన్జీ కనెక్షన్లు ఏర్పాటు చేసేందుకు సంస్థ చర్యల చేపట్టిందన్నారు. ప్రస్తుతం వినియోగంలో లేని 35,092 పి ఎన్ జి కనెక్షన్లను తక్షణమే యాక్టివేట్ చేయాలని ఆదేశించామన్నారు. తగిన నిల్వలు అందుబాటులో ఉన్నందునన, వినియోగదారులు అవసరమైనప్పుడు మాత్రమే ఎల్ పి జి సిలిండర్లను బుక్ చేయాలని, అవసరాలకు మించి పెట్రోలు, డీజిల్ కొనుగోలు చేసి ప్రమాదకరంగా నిల్వ చేసుకోవద్దని జెసి ప్రజలకు విజ్ఞప్తి చేసారు. విజిలెన్స్, ఎన్ఫోర్స్‌మెంట్, జిల్లా సివిల్ సప్లైస్, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ శాఖల అధికారులు హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, టీ స్టాళ్లలో తనిఖీలు నిర్వహిస్తున్నారని, గత 12 రోజుల్లో వాణిజ్య వినియోగానికి ఉపయోగిస్తున్న 210 గృహ ఎల్ పి జి సిలిండర్లు స్వాధీనం చేసుకుని, 124 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లా సివిల్ సప్లైస్ అధికారి, ఆర్డీఓ లు, తహసీల్దార్లు, ఏఎస్ఓలు, సిఎస్డీటీలు ఎల్పీజీ ఏజెన్సీలను నిత్యం సందర్శిస్తూ, తనిఖీలు మరియు ప్రజా అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నాని తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతుల వల్ల వినియోగదారులు ఆందోళనకు గురికాకుండా , నిజానిజాలను తెలియజేస్తూ సరఫరా సంబంధిత వార్తలు, చిత్రాల సమాచారం ప్రజలకు జారీ చేస్తున్నారన్నారు. జాయింట్ కలెక్టర్గా వ్యక్తిగతంగా తానే రోజువారీ సమీక్షల ద్వారా ఎల్ పి జి సరఫరా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నానని తెలియజేశారు. గత వారం జగ్గంపేట మండలంలో తాత్కాలికంగా ఆందోళన పరిస్థితి ఏర్పగా, వెంటనే ఆయిల్ కంపెనీలను సమన్వయం చేసి సరఫరా పెంచడం ద్వారా సమస్యను పరిష్కరించామని, ప్రస్తుతం సరఫరా సజావుగా కొనసాగుతోందని జేసి తెలిపారు. హాస్టళ్లు, సంక్షేమ సంస్థలు, ఆసుపత్రులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ఎటువంటి ఫిర్యాదులు సమస్యలు లేవన్నారు. జిల్లాలో 175 పెట్రోల్ బంకులు తగిన నిల్వలతో, సమగ్ర పర్యవేక్షణలో పనిచేస్తున్నాయని, పెట్రోల్ (ఎం ఎస్ ), డీజిల్ సరఫరాలో ఎటువంటి లోటు లేదని స్పష్టం చేసారు. పెట్రోల్, డీజిల్‌ను డబ్బాలు, సీసాల్లో నిల్వ చేసుకోవడం అత్యంత ప్రమాదకరమని, ఆవిధంగా నిల్వలు చేయవద్దని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్ ఎస్ ఎస్ సత్యన్నారాయణ రాజు, సివిల్ సప్లయిస్ అధికారులు పాల్గొన్నారు.

### గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన



**అమలాపురం (మనసులోమాట) మార్చి 26:** గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అక్షరాస్యత ను పెంచడంలో క్షేత్రస్థాయి అవగాహన కార్య క్రమం ముఖ్య పాత్ర పోషిస్తుందని ఆర్‌బిఐ మేనేజర్లు ఎ. రామకృష్ణ, సి. నవీన్ కుమార్ లు అన్నారు. గురువారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏపీ ప్రాంతీయ కార్యాలయం వారు స్థానిక పట్టణంలోని హోటల్ శుభ గృహలో క్షేత్రస్థాయి ఆర్థిక అక్షరా స్యత కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆర్‌బిఐ మేనేజర్లు స్వయం సహాయక బృందాల సభ్యులు, మహిళా పారిశ్రామికవేత్తలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులతో సమావేశమై, అంబుడ్స్‌మన్ పథకం, కేవైసీ , క్లెయిమ్ చేయని డిపాజిట్లు, బ్యాంకు నోట్ల భద్రతా లక్షణాలు, ఆర్‌బిఐ విధులు, బీమా పథకాలు, డిఐసిజిసి మొదలైన అంశాల గురించి స్పష్టమైన అవగాహనను కల్పించారు. ఆర్థిక అవగాహన, చేరిక దిశగా ఆర్‌బిఐ చేపట్టిన కార్యక్రమాలను పరిచయం చేసి, పాల్గొన్న వారి సందేహాలను నివృత్తి చేస్తూ స్పష్టమైన సమాధానాలు అందించారు. సామాన్య ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి బ్యాంకింగ్ ఆర్థిక సేవలపై అవగాహన కల్పించడం పొదుపు, ప్రణాళిక భవిష్యత్తు అవసరాల కోసం పిల్లల చదువు, వివాహం, వైద్యం ప్రతి నెలా కొంత మొత్తాన్ని పొదుపు చేయాలన్నారు.

ఆడంబరాలకు పోకుండా అనవసర ఖర్చులను తగ్గించుకోవాలని ఆర్బిఐ సూచిస్తుందన్నారు. భద్రత నగదు రహిత డిజిటల్ లావా దేవీలు, మొబైల్ బ్యాంకింగ్, మరియు డెబిట్ కార్డుల వినియోగా న్ని ప్రోత్సహించాలన్నారు.

బ్యాంక్ పాస్‌వర్డ్‌లను ఎవరికీ బ్యాంక్ అధికారులమని చెప్పేవారికి కూడా తెలియజేయకూడదన్నారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌లలో వచ్చే లింకులను క్లిక్ చేయవద్దన్నారు.

**క్రెడిట్ క్రమశిక్షణ..**

వడ్డీ వ్యాపారుల దగ్గర కాకుండా, బ్యాంకులు లేదా గుర్తింపు పొందిన ఆర్థిక సంస్థల నుండి మాత్రమే రుణాలు తీసుకోవాల న్నారు తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లించడం ద్వారా సిబిల్ స్కోర్ మెరుగుపడుతుందన్నారు. దీనివల్ల భవిష్యత్తులో సులభంగా రుణాలు లభిస్తాయన్నారు

**ప్రభుత్వ పథకాలు..**

ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన ,ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన వంటి తక్కువ ప్రీమియం పథకాలపై అవగాహన ఉండాల న్నారు.అటల్ పెన్షన్ యోజన ద్వారా వృద్ధాప్యంలో ఆర్థిక భరోసా పొందాలన్నారు. బ్యాంకు సేవల్లో ఏవైనా లోపాలు ఉంటే లేదా మోసపోయి నట్లయితే, మొదట సంబంధిత బ్యాంకులో ఫిర్యాదు చేయాలన్నారు. 30 రోజుల్లో పరిష్కారం లభించకపోతే, =దీ× ఒంబుడ్స్‌మన్ కి ఫిర్యాదు చేసే హక్కు వినియోగదా రులకు ఉంటుందన్నారు

మీ డబ్బును రెట్టింపు చేస్తామనే నకిలీ స్కీమ్ లను నమ్మవద్దన్నారు ఎల్లప్పుడూ రిజర్వ్ బ్యాంక్ గుర్తింపు పొందిన సంస్థ లలోనే పెట్టుబడి పెట్టాల న్నారు.ఈ అవగాహన కార్యక్రమం ఆర్థిక సాక్షరత పెంపులో మైలురాయిగా నిలిచిందన్నారు ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం కేశవ వర్మ, పిడి మెప్మా పెంచాలయ, డిఆర్‌డిఎ డిపిఎం అన్నపూర్ణ, జిఎం డిఐసి అరుణ, యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యుబిఐ), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ), కెనరా బ్యాంక్, భారతీయ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.



## జూదం స్థావరాలపై పోలీసులు ఆకస్మిక దాడి

### - అదుపులో 17 మంది, 9,650 రూపాయలు నగదు స్వాధీనం

### - ఎస్సై టి రామకృష్ణ

**కోటనందూరు(మనసులో మాట )మార్చి 26..** కోటనందూరు మండలం, అల్లిపూడి లో జూదం(కాయిన్స్) ఆడుతున్న స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడి చేసినట్లు ఎస్సై టి రామకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, డిఎస్పి సత్యనారాయణ, రూరల్ సీఐ చెన్నకేశవరావు ఆదేశాలతో పక్కా సమాచారంతో 25-3-2026 తేదీ బుధవారం సాయంత్రం సమయంలో దాడి చేశామని ఈ సమయంలో 17 మంది వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నట్లు, వారి వద్ద నుండి 9,650 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో జూదం, అసాంఘిక కార్యక్రమాల పై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

## వెంకన్న హుండీ లెక్కింపు



**మండపేట (మనసులో మాట ) మార్చి 26..** మండపేట లో వేంచేసియున్న శ్రీవేంకటేశ్వర స్వామి వారి హుండి ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ ఆద్వర్యంలో లెక్కించారు. దేవాదాయ తనిఖీదారులు బాలాజీరామ్ పర్యవేక్షణలో హుండీ తెరిచారు.ఫిబ్రవరి 6 న లెక్కింపు జరగగా ఆర్థిక ముగింపు సంవత్సరం తిరిగి గురువారం 50 రోజులకు హుండీ లెక్కించారు. స్వామి వారికి రూ 2,45,208 లు హుండీ ద్వారా ఆదాయం వచ్చిందని తెలిపారు. పరకామణి సేవలో 40 మంది సేవకులు మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల కమిటీ చైర్మన్ వాకచర్ల వీర వెంకట సత్యనారాయణ గుప్తా, కమిటీ సభ్యులు కోన ఉషాకుమారి,బి ప్రసాద్,కె విద్యాసాగర్,కోడూరి శ్రీనివాస్,పట్నాల నాగేశ్వరరావు,ఆలయ అర్చకులు,గుమస్తా సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### అమలాపురం ఇరిగేషన్ కార్యాలయంలో

## చెట్లు తొలగింపు



**అమలాపురం(మనసులో మాట) మార్చి 26 :** డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముఖ్య కేంద్రమైన అమలాపురం ఇరిగేషన్ డివిజనల్ కార్యాలయం వద్ద గత కొద్ది రోజుల నుండి కార్యాలయ భవనానికి రిపేర్లు ప్రారంభించారు. ఈనేపద్యంలో కార్యాలయం చుట్టూ ఉన్న ప్రహరీ గోడ పాత గేట్లు స్థానంలో కొత్త గేట్లు పెట్టి రిపేరుచేసే క్రమంలో గోడను పడగొట్టి వేరే చోట గేట్లు పెట్టారు. ఈ క్రమంలో కార్యాలయం చుట్టూ ఉన్న కొబ్బరి చెట్లతో పాటు భారీ వేప చెట్టును కూడా తొలగించారు. ఈ కార్యాలయంలో ఉన్న ఈ వేప చెట్టు నీడలో ఉద్యోగస్తులు వాహనాలు పెట్టుకోవడానికి అనువుగా ఉండేది. కానీ కార్యాలయం భవనం రిపేర్ పేరుతో చెట్లు తొలగించడం పట్ల సర్వత్ర విమర్శలు వెళ్ళు వెత్తుతు న్నాయి. ప్రభుత్వ కార్యాలయాలు వద్ద చెట్లు తొలగించాలంటే ఫారెస్ట్, స్థానిక తహసిల్దార్ అనుమతులు కావాలి. అయితే చెట్లు తొలగింపులో ఎవరు అనుమతులు తీసుకున్నారని దానిపై పలువురు విమర్శిస్తున్నారు. అలాగే డివిజన్ పరిధిలో గల కొత్తపేట మండలం వాడపాలెం లాకుల వద్ద ఇటీవల ఒక భారీ వేపచెట్టు పడిపోవడంతో ఆ చెట్టును కూడా అధికారులు తొలగించారు అయితే ఈ భారీ వృక్షాలు కు సంబంధించి మానవులు ఎక్కడ ఉన్నాయని దానిపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అలాగే ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో కార్యాలయం వద్ద గోడల నిర్మించే పనిలో సిమెంటు పనులు కూడా అక్కడ పని చేసే లస్కర్ల చేత అధికారులు చేయించారు.దీనిపై కూడా పలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.



KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



## చీరపై గోరింటాకు తో రామాయణం

### శ్రీ రామనవమి ప్రత్యేకం.. ఇద్దరు బాలికల నైపుణ్యం...

మండపేట ( మనసులో మాట ) మార్చి 26
చీరపై గోరింటాకు ఉపయోగించి రామాయణం లోని ముఖ్య ఘట్టాలను చిత్రీకరించారు. శ్రీ రామనవమి సందర్భంగా ఇద్దరు బాలికలు దీనిని రూపొందించారు. మండపేట లోని శ్రీ సత్య డ్రాయింగ్ అకాడమీ కు చెందిన విద్యార్థినిలు వంకల శివలీల, రామిశెట్టి మౌనిక చీర పై ఎలాంటి కెమికల్స్ లేకుండా గోరింటాకు తో రామాయణ కావ్య దివ్య దృశ్యాలు రూపొందించారు. విభిన్నమైన ప్రాజెక్ట్ తయారు చేశారు. ఎటువంటి కలర్స్ ఉపయోగించకుండా కేవలం గోరింటాకు తో చీరపై రామాయణం గొప్ప తనాన్ని వివరిస్తూ రామాయణం లో ముఖ్య ఘట్టాలను చిత్రాలేఖనం రూపంలో రూపొందించారు. పర్యావరణానికి హాని చేయకుండా దీన్ని ఎన్నుకున్నారు. ఈ ప్రాజెక్ట్ తమ గురువు మందపల్లి సత్యానందం ఆధ్వర్యం లో రూపొందించారు.

## పుణ్యక్షేత్రాల దైవదర్శనకు వెళ్లే యాత్రికులకు శుభవార్త

### ఐఆర్‌సిటిసి రైల్వే శాఖా సకల సదుపాయాలు

### ఐఆర్‌సిటిసి ఏరియా మేనేజర్ ఎం రాజా



**కోటనందూరు(మనసులో మాట) మార్చి 26..** పుణ్యక్షేత్ర దైవదర్శనానికి వెళ్లే యాత్రికులకు భారతీయ రైల్వే క్యాటరింగ్ మరియు పర్యాటక సంస్థ లిమిటెడ్ (ఐ ఆర్ సి టి సి) దక్షిణ మధ్య రైల్వే 'భారత్ గౌరవ పర్యాటక రైలు' ను నడుపుతుందని ఐ ఆర్ సి టి సి ఏరియా మేనేజర్ ఎం రాజా అన్నారు. కాకినాడ జిల్లా, తుని రైల్వే స్టేషన్ లో మీడియాతో మాట్లాడుతూ వచ్చేనెల 27వ తేదీన విశాఖపట్నం నుండి బయలుదేరి అరుణాచలం, కాంచీపురం, మహాబలిపురం, మధురై, తిరుచ్చి,తంజావూరు, తిరువన్నామలై (అరుణాచలం), దివ్య దక్షిణ యాత్రలో పూర్తి చేస్తుందని, 7 రాత్రులు 8 రోజులు ఉంటాయని, పెద్దలకు 14,700 రూపాయలు,పిల్లలకు 13,800 రూపాయలు ఉంటుందని, యాత్రికులకు రక్షణ సేవలు, బీమా సౌకర్యము, టిఫిన్ భోజనం మరియు రాత్రి భోజన సదుపాయాలు కలిపి ఈ టిక్కెట్ ధర అని తెలియజేశారు. మరియు యాత్రలో మీకు గైడ్ ను కూడా ఏర్పాటు చేస్తారని తెలియజేశారు. అలాగే ఉత్తరాది రాష్ట్రాల యాత్రలకు అన్ని సదుపాయాలు ఉన్నాయని, ఈ అవకాశాలను యాత్రికులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. వివరములకు 9281495848, 9281030714,7670900698,7670900675,7670900482,7670900689 నెంబర్లలో సంప్రదించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఐ ఆర్ సి టి సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా ఎగ్జిబిషన్ సందర్శించిన ఎమ్మెల్యే పంతం నానాజీ





**కాకినాడ (మనసులో మాట) మార్చి 26..** గవర్నమెంట్ ఐ.టి.ఐ ప్రాంగణంలో డి.ఆర్.డి.ఏ- సెర్ప్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా ఎగ్జిబిషన్ ను కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) సందర్శించారు. ఈ ఎగ్జిబిషన్లో రాష్ట్రంలో నీ వివిధ జిల్లాల నుంచి వచ్చిన చేనేత బొమ్మలు , వస్త్రాలు , ఆభరణ ప్రాంగణాన్ని పరిశీలించి , స్టాల్స్ నిర్వాహకులతో ఆయన మాట్లాడారు. కుటుంబ ఆర్థిక అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. మెప్మా , డ్వాక్రా మహిళలు టెక్నాలజీని వినియోగిస్తూ సాధిస్తున్న విజయాలు గర్వకారణమన్నరు. మహిళల ఆర్థిక స్వావలంబనతో కుటుంబాలు , సమాజం రాష్ట్రం మరింత బలపడతాయని ఆశిస్తున్నారు. హస్తకళలు కళాకారుల ఇతర ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్లోని వివిధ ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం మెగా డ్వాక్రా ఎగ్జిబిషన్లను నిర్వహిస్తుందన్నారు. డ్వాక్రా బజార్ లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి మహిళా పారిశ్రామిక వేత్తలు వివిధ రకాల ఉత్పత్తులు మార్కెటింగ్ కోసం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ లో చేనేత వస్త్రాలు, హస్త కళా వస్తువులు, గృహ అలంకరణ వస్తువులు లభిస్తాయనీ, ఈ మహిళా పారిశ్రామిక ట్రేడ్ ఫెయిర్ ను సందర్శించి మహిళా ఉత్పత్తులను, మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని ఆయన కోరారు. అనంతరం ఎగ్జిబిషన్ కళావేదిక యందు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఎమ్మెల్యే పంతం నానాజీ వెంట పలువురు డీఆర్డీఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పెద్దనాపల్లిలో గొల్లపల్లి చెల్లయ్య మెమోరియల్... నాటక కళాపరిషత్ ఉభయ రాష్ట్రాల ఆహ్వాన నాటికల పోటీలు

## శ్రీ సీతారాముల 103 వ కళ్యాణ మహోత్సవములు



**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 26..** ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామం లో ఈనెల 27 తేది నుండి జరగనున్న శ్రీ రామనవమి పండుగను వైభోగంగా జరిపేందుకు సర్వం సిద్ధం చేసారు. పెద్దనాపల్లి గ్రామంలో గ్రామ పెద్దలు 1923 సం.లో నిర్మించిన పురాతన రామాలయం నందు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవము నిర్వహించడం జరుగుతుందని ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహ మూర్తి తండ్రి గారి జ్ఞాపకార్థం ఎర్పాటు చేసిన గొల్లపల్లి చెల్లయ్య మెమోరియల్ నాటక కళాపరిషత్ ద్వారా అనేక కార్యక్రమాలతో నిర్వహించడం జరుగుతుందని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి తెలిపారు. శ్రీ సీతారాముల 103 వ కళ్యాణ మహోత్సవములతో పాటు గొల్లపల్లి చెల్లయ్య మెమోరియల్ నాటక కళాపరిషత్ ద్వారా ఉభయ రాష్ట్రాల ఆహ్వాన నాటికల పోటీ లను జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల క్రీడా మైదానం, పెద్దనాపల్లి నందు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మార్చి 27 తేది నుండి 30 తేది వరకు తొమ్మిది నాటిక ప్రదర్శనలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి తెలిపారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గ శాసనసభ్యులు టి.టి.డి పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తోపాటు పలువురు ప్రముఖులు లకు ఆహ్వానం తెలియజేసమని తెలిపారు.ప్రజలందరూ ఈ నాటికలను తిలకించి కళా రంగాన్ని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను గొల్లపల్లి బుజ్జి, కళాపరిషత్తు సభ్యులు తన అనుచరులతో ప్రదర్శన చేపట్టారు.

## ఉపాధి కూలీలకు పూర్తిస్థాయిలో పనులు కల్పించాలి

### - ఎంపీడీవో జె .రాంబాబు



కాజులూరు (మనసులో మాట) మార్చి 26.. ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రజల జీవనోపాధికి ప్రధాన ఆధారంగా నిలుస్తోందనీ ముఖ్యంగా ఉపాధి కూలీలకు సంవత్సరమంతా స్థిరమైన పనులు లభించాలంటే, ప్రణాళికాబద్ధంగా పనులను అమలు చేయడం అత్యవసరమని ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరుపై నిర్వహించిన సమీక్షలో ఎంపీడీవో జే రాంబాబు కీలక సూచనలు చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మండలంలోని 26 గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లతో ఉపాధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఫీల్డ్ అసిస్టెంట్లను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూలీలకు సరిపడా పనులు కల్పించడంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నారనీ పనుల ఎంపిక నుంచి అమలు వరకు ప్రతి దశలో వారు జాగ్రత్తగా వ్యవహరించాలని ఎంపీడీవో పేర్కొన్నారు. ముఖ్యంగా నీటి సంరక్షణ, భూసంస్కరణ, చెక్‌డ్యామ్‌లు, చెరువుల పునరుద్ధరణ వంటి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇవి కేవలం ఉపాధి కల్పించడమే కాకుండా, గ్రామాల అభివృద్ధికి కూడా దోహదపడతాయని ఆయన అన్నారు. సమీక్ష సమావేశంలో పనుల కేటాయింపులో పారదర్శకత, కూలీల హాజరు నమోదు, వేతనాల చెల్లింపులో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూలీలు నిరంతరం పని పొందేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, అవసరమైతే కొత్త పనులను గుర్తించి ప్రతిపాదించాలని సూచించారు. అదనంగా, మహిళా కూలీలకు కూడా సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రతి అర్హ కుటుంబానికి ఉపాధి హామీ పథకం ప్రయోజనాలు అందేలా చూడాలని అన్నారు.ఉపాధి కూలీలకు పూర్తిస్థాయిలో పనులు కల్పించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, దీనికి ఫీల్డ్ అసిస్టెంట్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎంపీడీవో జే రాంబాబు స్పష్టం చేశారు. మండలంలోని 26 గ్రామాలకు సంబంధించి ప్రస్తుతం 660 మంది ఉపాధి పనులు చేస్తున్నారని ఏప్రిల్ ఒకటి నుండి పూర్తిస్థాయిలో పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో బీ. వెంకటలక్ష్మిఉపాధి హామీ పథక ఈసీ రాజేంద్ర ఫీల్డ్ అసిస్టెంట్లు అధ్యక్షుడు యాళ్ళ వీరార్జున్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం నేత యింటి వీరన్న మృతి



**తణుకు మనసులో మాట మార్చి 26..** భవన నిర్మాణ కార్మిక సంఘం,ఏఐటీయూసీ,సీపీఐ సీనియర్ నాయకులు యింటి వీరన్న (86) అశ్వస్థతతో గురువారం తణుకు సజ్జాపురంలో ఆయన నివాసంలో మృతి చెందారు. ఆయన భార్య, నలుగురు కుమార్తెలు కాగా భార్య, ఒక కుమార్తె గతంలోనే మృతి చెందారు.

తణుకు ప్రాంతంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకునిగా సుదీర్ఘ కాలంగా పనిచేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఎనలేని పోరాటాలు నిర్వహించారు.భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరినీ సంఘటిత పరచి అనేక ఐక్య ఉద్యమాలు నిర్వహించారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు సాధనకు జరిగిన ఉద్యమంలో ప్రముఖ పాత్ర నిర్వహించారు.ఛలో పార్లమెంట్ కు జరిగిన ఆందోళనలో జాతీయ నాయకత్వంతో కలసి ఆనాటి ప్రధాని పివి నరశింహారావును కలసిన వారిలో వీరన్న వున్నారు. తణుకు పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శిగా జిల్లా ఉపాధ్యక్షునిగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సుదీర్ఘ కాలం పనిచేశారు. సీపీఐ తణుకు పట్టణ కమిటీ సభ్యునిగా, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిగా కోశాధికారిగా, ఉపాధ్యక్షులుగా పనిచేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల, కార్మిక సమస్యలు పరిష్కారానికి సీపీఐ నిర్వహించిన అనేక పోరాటాల్లో వీరన్న క్రియాశీలక పాత్ర నిర్వహించారు. జీవితాంతం కార్మిక ఉన్నతికే నిర్విరామంగా శ్రమించారు. ఇంటి వీరన్న భౌతికకాయానికి సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, పట్టణ కమిటీ సభ్యులు గారప్రసాద్ సీపీఐ, ఏఐటీయూసీ పతాకాలను భౌతికకాయంపై కప్పి పూలమాలల వేసి నివాళులర్పించారు.వీరన్న మృతి సీపీఐ, ఏఐటీయూసీ బడుగు బలహీన వర్గాలకు తీర్చలేనిదని నివాళులర్పించారు.భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడు కొక్కిరిమెట్ట సత్తిబాబు, గండి రామకృష్ణ, ఎన్జీఓ సంఘ నాయకులు పి.శ్రీనివాసులు తదితరులు వీరన్న భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఇంటి వీరన్న భౌతికకాయాన్ని రాజమండ్రి జిఎస్ఎల్ మెడికల్ కళాశాలకు విద్యార్థుల పరిశోధనలకు అప్పగించారు.



## శ్రీ చిద్ఘనానందాశ్రమ 52వ వార్షికోత్సవ మహాసభలు

### ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి పూర్వ జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్

**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 26..** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో వెలసిన శ్రీ చిద్ఘనానందాశ్రమ 52వ వార్షిక భక్తి, జ్ఞాన వేదాంత మహాసభలు ఘనంగా ప్రారంభమ య్యాయి. ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పూర్వ జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆశ్రమ వ్యవస్థాపకులు సద్గురు దేవులు బ్రహ్మీభూత శ్రీ అచ్యుతానంద భారతీ స్వామి వారి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సమాజంలో ఆధ్యాత్మిక చింతన, వేదాంత జ్ఞానం పెంపొందించడంలో ఇటువంటి ఆశ్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. పూజ్యపాద శ్రీ యోగానంద భారతీ స్వామి వారి దివ్య ఆశీస్సులతో జరుగుతున్న ఈ మూడు రోజుల వేడుకల్లో (మార్చి 23 నుండి మార్చి 25 వరకు) భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ప్రసంగాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### మిడ్ డే మీల్ పథకం అమలుపై పెద్దిపాలెం పాఠశాలను

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల పరిశీలన



**కాకినాడ (మనస్సు మాట) మార్చి 26..** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం (మిడ్ డే మీల్) అమలు తీరును ప్రత్తిపాడు మండలం, పెద్దిపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పరిశీలించిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించి, వంటశాలలో భద్రపరచిన కూరగాయలను, వంట సామాగ్రిని తనిఖీ చేశారు. కొద్దిసేపు విద్యార్థులతో ముచ్చటించి వారికి అందిస్తున్న ఆహార నాణ్యత గురించి, మెనూ ప్రకారం రోజు వారికి అన్ని వండి పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.వారికి పెడుతున్న మధ్యాహ్న భోజనంపై విద్యార్థులంతా సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు ఎన్ డి ఏ కూటమి శ్రేణులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగరారులకు అందించే సేవలలో లోటుపాట్లకు చర్యలు తప్పవు


### - జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు



**తాడేపల్లిగూడెం, (మనసులో మాట) మార్చి 26 :** జిల్లాలో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందుతున్నాయో లేదో తెలుసుకునేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గురువారం తాడేపల్లిగూడెం పట్టణంలోని సన్ రేస్ పెట్రోల్ బంక్ మరియు సాయి లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల సందర్భంగా పెట్రోల్ బంక్‌లో ఇంధన నిల్వలు, పెట్రోల్ మరియు డీజిల్ నాణ్యత, కొలతల కచ్చితత్వం, డిస్పెన్సింగ్ యంత్రాల సక్రమ పనితీరు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. వినియోగదారులకు ఎలాంటి లోపాలు లేకుండా, నాణ్యమైన ఇంధనం సరఫరా చేయాలని బంక్ నిర్వాహకులను ఆయన ఆదేశించారు. అనంతరం సాయి లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్, గ్యాస్ సిలిండర్ల నిల్వలు, సరఫరా విధానం, బుకింగ్ వ్యవస్థ, వినియోగదారులకు సమయానికి డెలివరీ జరుగుతున్నదా అనే అంశాలపై సమగ్రంగా విచారణ చేశారు. వినియోగదారుల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. గ్యాస్ ఏజెన్సీల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలనీ, ఎటువంటి అవకతవకలు సహించబోమని ఆయన హెచ్చరించారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

### గొల్లపాలెంలో రూ 4.31 లక్షలకు

## ఆసూళ్ళ వేలంపాట ఖరారు..



**కాజులూరు (మనసులో మాట) మార్చి 26..** మండలంలోని గొల్లపాలెంలో వారపుసంతలు, డైలీ మార్కెట్లలో ఆసూళ్ళ వసూళ్ళ నిర్వహణకు గురువారం వేలంపాట నిర్వహిచారు. పంచాయితీ కార్యదర్శి సూర్యప్రకాశ్ ఆధ్వర్యంలో జరిగిన వేలం పాటలో డిప్యూటీ ఎంపిడీఓ చక్రపాణి పాల్గొని రెండు విభాగాలుగా వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన పలువురు పోటీపడగా కట్టా శ్రీను వారపుసంత ఆసూళ్ళు. వసూళ్ళుకు రూ ఒక లక్ష 30 వేలు హెచ్చుధరకు పాట దక్కించుకోగా మాత నాగారాజు డైలీ మార్కెట్లలో అసూళ్ళ వసూళ్ళకు రూ. మూడు లక్షల ఒక వెయ్యి హెచ్చుధరకు పాట దక్కించుకున్నారు. గత ఏడాది మొత్తం అసూళు ్ళ పాట రూ 3. 96 లక్షలకు జరుగగా ఈ ఏడాది 4. 31 లక్షలకు పెరిగిందని డిప్యూటీ ఎంపీడిఓ చక్రపాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ పోతురాజు ప్రశన్నమౌనిక, ఉపసర్పంచ్ తాడి భువనేశ్వరీదేవి, పాలకవర్గ సభ్యులు అంగర శ్రీను. పంచాయతీరాజ్, రెవిన్యూ సిబ్బంది పాల్గోన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## నేడు జరిగే పరిణామాలపై అప్పుడే చెప్పిన పోతులూరి వీర బ్రహ్మంగారు...

**కాకినాడ ( మనసులో మాట ) మార్చి 26..** నేడు జరుగుతున్న విషయాలపై అప్పుడే పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానంలో అమెరికా ప్రస్తావన దక్షిణ అమెరికా గా కలియుగాంతాన జరిగే విపరీత పరిణామాలు వస్తాయని చెప్పారు. ఆ విషయాలను ఇప్పుడు జరుగుతున్న పరిస్థితి వాస్తవానికి మరింత దగ్గరగా ఉన్నాయని వెల్లడవుతుంది. సాంకేతిక మార్పులు, విదేశీ ఆధిపత్యం గురించి చెప్పబడింది. కలియుగాంతంలో పశ్చిమ దేశాల (అమెరికా వంటి) నుండి వింత వింత వ్యాధులు, విమాన ప్రయాణాలు, మరియు సంస్కృతిలో మార్పులు వస్తాయని ఆయన సూచించారు. అప్పుడే చెప్పారు వీరబ్రహ్మం గారి కాలజ్ఞానంలో అమెరికాకు సంబంధించి కొన్ని ముఖ్యమైన అంశాలు పశ్చిమ దేశాల ఆధిపత్యం, పాశ్చాత్య దేశాల నుండి విజ్ఞానం పెరిగి, ప్రపంచంపై వారి ప్రభావం పెరుగుతుందని కాలజ్ఞానం చెబుతోంది. సాంకేతిక మార్పులు గాలిలో తేలే ఇనుప పెట్టెలు (విమానాలు), దూర ప్రాంతాలను చూసే అద్దాలు (టివి/ఇంటర్నెట్) వంటి సాంకేతికత అమెరికా వంటి దేశాల నుండి వస్తాయని చెప్పబడింది. ప్రకృతి విపత్తులు కాలజ్ఞానంలో పేర్కొన్న ప్రకారం, అమెరికాలో కూడా పెద్ద ఎత్తున ప్రకృతి వైపరీత్యాలు, భూకంపాలు సంభవిస్తాయి. జీవన శైలి మార్పులు సంప్రదాయాలకు భిన్నమైన జీవనశైలి, విదేశీ దుస్తులు, ఆహారపు అలవాట్లు ప్రపంచవ్యాప్తం అవుతాయని, ఇది కలియుగ లక్షణమని సూచించారు. వీరబ్రహ్మం గారు చెప్పిన భవిష్యవాణిలో చాలా వరకు నిత్యజీవితంలో నిజమవుతున్నాయని ప్రజల విశ్వాసం.

## ఏజెన్సీ ప్రాంతంలో గ్యాస్ కొరత లేదు...

- జి సి సి మేనేజర్ కె. విజయలక్ష్మి



**రంపచోడవరం (మనసులో మాట) మార్చి 26..** అడ్డతీగల మండలం జిసిసి కార్యాలయం నందు జిసిసి మేనేజర్ కె విజయలక్ష్మి గురువారం పాత్రికేయులతో సమావేశమయ్యారు ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ ఏజెన్సీలో గ్యాస్ కొరత లేదని అదేవిధంగా అడ్డతీగల పెట్రోల్ కొరత లేదని ఆమె తెలిపారు. ఎవరు ఆందోళన చెందవద్దని గ్యాస్ బుక్ చేసుకున్న తరువాత మూడు రోజుల తర్వాత గ్యాస్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కొంతమంది వినియోగదారులు ఖాళీ గ్యాస్ సిలిండర్ లేకుండానే గ్యాస్ బుక్ చేస్తున్నారని అటువంటివారు స్పేర్ బండ ఉంచుకుని గ్యాస్ బుక్ చేసుకోవాల్సిందిగా కోరారు. విద్యాసంస్థల కి వారికి కావలసిన గ్యాస్ సరఫరా జరుగుతుందని తెలిపారు. ఎవరికి ఎటువంటి సమాచారం కావాల్సిన మా కార్యాలయ సిబ్బందిని సంప్రదించవలసిందిగా తెలిపారు. వదంతులు నమ్మొద్దని తెలిపారు

## తెలుగు రాష్ట్రాల్లో సెలవులు



**కాకినాడ (మనసులో మాట) మార్చి 26..** తెలుగు రాష్ట్రాల్లో రేపు సెలవు శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం తెలుగు రాష్ట్రాల్లో సెలవు ఉండనుంది. ప్రభుత్వాలు పబ్లిక్ హాలిడేగా పేర్కొనడం తో స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు మూసి ఉండనున్నాయి. అలాగే బ్యాంకులకు కూడా సెలవు ఉండనుంది. 28న నాలుగో శనివారం, 29న ఆదివారం కాబట్టి వరుసగా 3 రోజులు బ్యాంకులు మూసి ఉంటాయి.

# కాకినాడలో పెట్రోల్ దొంగలు బాబోయ్ దొంగలు

**- పెట్రేగిపోతున్న పెట్రోల్ దొంగలు - వాహనదారులు జర జాగ్రత్త**

**- కాకినాడ నగరంలో వాహనదారులకు ముఖ్యమైన హెచ్చరిక**




**కాకినాడ (మనసులో మాట) మార్చి 26..** ఇటీవల కాకినాడ నగరంలో పెట్రోలు దొంగతనాలు విరివిగా పెరుగుతున్నాయి. రాత్రి సమయంలో పార్క్ చేసిన బైక్స్, కార్ల నుంచి పెట్రోలు దొంగలు తీసేస్తున్న ఘటనలు ఎక్కువగా జరుగు తున్నాయి. యుద్ధం కారణంగా పెట్రోలు డీజిల్ గ్యాస్ దొరకదనే అపోహలపై సోషల్ మీడియాలో వచ్చే వార్తలు కథనలకు స్పందించి కాకినాడ నగరంలో రాత్రి సమయంలో బయట ఉన్న వాహనాల నుంచి పెట్రోల్ దొంగలు దొంగతనాలు చేస్తున్నారు.

**వాహనదారులు తప్పనిసరిగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

వాహనాన్ని ఎప్పుడూ లైటింగ్ ఉన్న ప్రదేశంలో పార్క్ చేయండి. ఇంటి దగ్గర అయితే సీసీటీవీ లేదా సెక్యూరిటీ ఉండే చోట ఉంచండి. పెట్రోలు ట్యాంక్ లాక్ తప్పనిసరిగా వాడండి.

అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

రాత్రి సమయంలో వీధుల్లో వాహనాన్ని ఒంటరిగా విడిచిపెట్టకండి. ఈ పరిస్థితిని గుత్తిరికి ప్రతి వాహన యజమాని తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటూ ఉండాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారుకాగా కాకినాడలో ఇటీవల కాలంలో వాహనాలలో ఉండే పెట్రోల్ ను దొంగలు దొంగతనం చేయడంతో వాహన యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రమైన కాకినాడలో పోలీస్ ఉన్నతాధికారులు ఉన్నా సరే ఈ దొంగతనాలు జరగడం విడ్డూరంగా ఉందని పలువురు వాహన యజమానులు ఎద్దేవా చేస్తున్నారు. దీన్ని సవాల్ గా తీసుకొని జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా అంతట పటిష్టమైన చర్యలు చేపట్టాలని, పెట్రోల్ దొంగల భరతం పట్టడానికి ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి చర్యలు చేపట్టాలని కాకినాడ జిల్లా వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

**- పదవీకాలం ముగిసిన తరువాత తాత్కాలిక పరిపాలనకు...**

**- జిల్లా యంత్రాంగం చర్యలు**

**రంపచోడవరం (మనసులో మాట) మార్చి 26..** పోలవరం జిల్లా గ్రామ పంచాయతీలలో పదవీకాలం ముగిసి న నేపథ్యంలో గ్రామస్థాయి పరిపాల నలో ఎటువంటి అంత రాయం కలగకుండా జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. పంచాయతీ రాజ్ శాఖ మార్గదర్శకాల మేరకు అడ్డతీగల మండలంలోని పలు గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు 2026 మార్చి 25 తేదీతో విడుదల కాగా, 2026 ఏప్రిల్ 3 నుండి అమలులోకి రానున్నాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం, గ్రామ పంచాయతీలకు ఎన్నికలు పూర్తయ్యి కొత్త సర్పంచ్‌లు, సభ్యులు బాధ్యతలు స్వీకరించే వరకు తాత్కాలికంగా ప్రత్యేక అధికారులు పరిపాలనను నిర్వహించనున్నారు. ఈ చర్యలు గ్రామస్థాయి పాలనలో నిరంతరత కొనసాగించేందుకు తీసుకున్నవిగా అధికార వర్గాలు వెల్లడించాయి. పంచాయతీ రాజ్ వ్యవస్థలో ఖాళీలు ఏర్పడినప్పుడు పరిపాలన కొనసాగించేందుకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం, 1994లోని సెక్షన్ 143(3) ప్రకారం జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక అధికారులను నియమించే అధికారం ఉంది. ఈ నిబంధనలను ఆధారంగా తీసుకొని పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ జారీ చేసిన జి.ఓ. ఎం.ఎస్. నెం.47 (మార్చి 11 వ తేది 2026) ను అమలు చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా కమిషనర్ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి వచ్చిన మెమో, అడ్డతీగల మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ద్వారా అందిన గ్రామ పంచాయతీ వివరాల ఆధారంగా నియామకాలు ఖరారు చేయబడ్డాయి.

# తల రాతను మార్చలేం కానీ..

# తలకు హెల్మెట్ పెట్టి చావును తప్పించవచ్చు

**- రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్**



**కొత్తపేట మనసులో మాట మార్చి 26..** హెల్మెట్ భారం కాదు.. మన ప్రాణానికి రక్షణ కవచమని మన కోసం ఇంట్లో ఎదురుచూసే ప్రాణాలున్నాయని, హెల్మెట్ ధరించడం మర్చిపోకూడదని, తల రాతను మార్చలేం కానీ... తలకు హెల్మెట్ పెట్టి చావును తప్పించుకోవచ్చునని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ అన్నారు. ఆలమూరు మండలం జొన్నాడ నుండి మడికి వరకు 216ఏ జాతీయ రహదారిపై వెళ్ళు ద్విచక్ర వాహనదారులకు ఆలమూరు ఎస్సై జి నరేష్ తో కలిసి హెల్మెట్ దారణపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్మెట్ ధరించి మీ ప్రాణాలు కాపాడుకోవాలని, రహదారి ప్రమాదాల నివారణే లక్ష్యంగా హెల్మెట్లు ధరించాలని అన్నారు. స్టైల్ కోసం హెల్మెట్ వదలద్దని, మన లైఫ్ కోసం హెల్మెట్ మరువద్దని, బైక్ రేస్ కాదు.. హెల్మెట్ లేకపోతే నీజీవితం లాస్ అని మీ తల మీ కుటుంబానికి ఆస్తిని దానిని జాగ్రత్తగా చూసుకోండని హెచ్చరించారు. అనంతరం హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రధాన ఉపయోగాలను వివరిస్తూ ప్రాణాపాయం నుండి రక్షణ రోడ్డు ప్రమాదాల్లో సంభవించే మరణాలలో 80 శాతం పైగా తలకు తగిలిన గాయాల వల్లే జరుగుతాయని, హెల్మెట్ ధరించడం వల్ల మెదడుకు గాయం అయ్యే ప్రమాదం 70శాతం నుండి 80శాతం వరకు తగ్గుతుందని, కంటి రక్షణ హెల్మెట్ ముందు ఉండే గ్లాస్ ప్రయాణ సమయంలో గాలి, ధూళి, పురుగులు, ఇసుక రేణువులు కంట్లో పడకుండా కాపాడుతుందని, దీనివల్ల దృష్టి మళ్ల కుండా ప్రశాంతంగా వాహనం నడపవచ్చునని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల జరిమానాలు కట్టాల్సిన అవసరం ఉండదుని, ఇది మీ ఆర్థిక పొదుపుతో పాటు బాధ్యతా యుతమైన పౌరుడిగా గుర్తింపునిస్తుందని అన్నారు. అనంతరం హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పు

# పునః పరిశీలన చేయాలని నిరసన ప్రదర్శన

**- ఎస్సీ రిజర్వేషన్ ఎత్తివేయడానికి బీజేపీ కుట్ర...**

**- ఎస్సీ లు క్రైస్తవ మతం స్వీకరిస్తే అంటారనితనం పోతుందా...?**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు**




**కాకినాడ (మనసులో మాట) మార్చి 26..** క్రైస్తవం స్వీకరించిన వ్యక్తులు ఎస్సిల కిందకు రారని సుప్రీం కోర్టు స్పష్టంచేయడం పై ఆ ధర్మాసనం తీర్పు ను పున పరిశీలన చేయాలని కోరుతూ సీపీఐ, సామాజిక హక్కుల వేదిక కాకినాడ జిల్లా ఆధ్వర్యంలో గురువారం ఉదయం స్థానిక గాంధీనగర్ పార్క్ నుండి ప్రతాప్ నగర్ బ్రిడ్జి వరకు ర్యాలీ నిర్వహించారు కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, సామాజిక హక్కుల వేదిక చైర్మన్ తాటిపాక మధు మాట్లాడుతూ హిందూ, బౌద్ధ, సిక్కు మతాల వారు మినహా ఏ మతాలవారూ ఎస్సిల కిందికి రారంటూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించడం విచారకరం అని అన్నారు షెడ్యూల్డ కులాల వ్యక్తులు క్రైస్తవంలోకి మారిన రోజే ఎస్సి హోదా కోల్పోతారంటూ ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ తీర్పును వెలువరించిందిని ఈ తీర్పు దళిత క్రిస్టియన్ల మనుగడకు గొడ్డలిపెట్టు అని మధు అన్నారు దళిత క్రైస్తవులను ఎస్సి జాబితాలో కొనసాగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ గతం నుండీ డిమాండ్ చేస్తున్నమనీ ఆయన అన్నారు మతం మారినంత మాత్రాన అంటరానితనం పోదనేది వాస్తవం అని పైగా బౌద్ధ, సిక్కుమతాలలో చేరిన వారికి మాత్రం ఎస్సి హోదా వర్తిస్తుందని చెప్పడం, క్రిస్టియన్లకు మాత్రం ఎస్సి హోదా పోతుందని చెప్పడం సరైందికాదని అన్నారు దళిత క్రిస్టియన్లకు ఎస్సి హోదా కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పుపట్ల పున:పరిశీలన జరపాలని కోరుతున్నాంమనీ అన్నారు ఇప్పటికే మోదీ ప్రభుత్వం క్రమక్రమంగా రిజర్వేషన్ లు ఎత్తివేయడానికి కుట్ర చేస్తోందని ఆరోపించారు దీనిపై అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు ను కలుపుకుని ఒక పక్క న్యాయం పోరాటం మరో పక్క ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని మధు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క శ్రీనువాస్ రావు, ఏఐటీయూసీ నాయకులు ఎంఎస్ నారాయణ, ఎస్సీ సంఘాల నేతలు కొల్లబాతుల రాజు , గంగాభవాని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## గీతామందిరం లో రాములోరి కళ్యాణానికి వాణి, రఘుపతి సౌజన్యంతో

# మంగళ సూత్రాలు బహుకరణ

**గోకవరం (మనసులో మాట), మార్చి 26 :** ప్రముఖ ఆధ్యాత్మిక పీఠం సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహింపబడే గీతామందిరం లో సీతారాముల కళ్యాణాన్ని పురస్కరించుకుని గోకవరం గ్రామానికి చెందిన గండి వాణి, గంటా రఘుపతి సౌజన్యంతో సుమారు రూ 35 వేలు విలువచేసే రెండు మంగళసూత్రములు ట్రస్టు ఫౌండర్ ట్రష్టి తోట సాయిబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ సూర్య పీఠం ట్రస్టు నిర్వహణ పట్ల విశ్వాసంతో దాతలు వారి అమూల్యమైన ఆమోదరపూర్వక ఆశీర్వాదాలు అందించడం అభినందనీయమన్నారు.

## పెనికెలపాడు, శృంగవృక్షం గ్రామాలకు కంబాల సీతారాముల విగ్రహాలు బహుకరణ



**గోకవరం (మనసులో మాట), మార్చి 26 :** దేవిపట్నం మండలం పెనికెలపాడు గ్రామం అలాగే తుని మండలం శృంగవృక్షం గ్రామాలకు సంబంధించి రామాలయం ఆలయాలకి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు శ్రీరామనవమి పురస్కరించుకొని గురువారం గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద రూ 75 వేలుతో శ్రీరాముడు, సీతా, లక్ష్మణ్, హనుమన్ విగ్రహాలను ఆయా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు కంబాల శ్రీనివాసరావు ని పూలమాలలతో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు.

## సీతారాముల కళ్యాణం కి ఏర్పాట్లు పూర్తి



**కాజులూరు (మనసులో మాట) మార్చి 26..** కాజులూరు మండలంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. శుక్రవారం జరిగే సీతారాముల కళ్యాణం సందర్భంగా మండలంలోని 26 గ్రామాలకు చెందిన ఆలయాలు పండుగ శోభతో కళకళలాడుతున్నాయి. ప్రతి గ్రామంలో భక్తి భావన ఉప్పొంగుతూ, ఆలయాలను పుష్పాలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఈ మహోత్సవం హిందూ సంప్రదాయంలో ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంది. శ్రీరాముడు, సీతాదేవి కల్యాణాన్ని స్మరించుకునే ఈ వేడుకను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. కాజులూరు మండలంలోని ప్రజలు ఈ ఉత్సవాన్ని సామూహికంగా నిర్వహించడం ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. గ్రామస్థులు కలిసి విరాళాలు సేకరించి, అన్నదానం, భజనలు, హరినామ సంకీర్తనలు వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అలాగే, పూజా కార్యక్రమాల నిర్వహణకు పండితులను ఆహ్వానించి, శాస్త్రోక్తంగా కల్యాణ వేడుకలు జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. మహిళలు మంగళహారతులతో పాల్గొని, యువత సేవా కార్యక్రమాలలో చురుకుగా వ్యవహరిస్తున్నారు. పిల్లలు కూడా సాంప్రదాయ వేషధారణలో పాల్గొని ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. భద్రతా పరమైన ఏర్పాట్లను కూడా అధికారులు పకడ్బందీగా చేపట్టారు. భక్తుల రాకపోకలను సులభతరం చేసేందుకు రవాణా, పార్కింగ్ వంటి సదుపాయాలను కల్పించారు. స్వచ్ఛంద సేవకులు భక్తులకు మార్గదర్శనం చేస్తూ సేవలందిస్తున్నారు. ఈ విధంగా కాజులూరు మండలంలో సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తి, ఆనందాల నడుమ ఘనంగా జరగనుంది. గ్రామాల మధ్య ఐక్యతను, సంప్రదాయాల పట్ల ఉన్న గౌరవాన్ని ప్రతిబింబించే ఈ ఉత్సవం ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచనుంది.



## భద్రాద్రి కళ్యాణం కొబ్బరికాయలను తిలకించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, (మనసులో మాట) మార్చి 26 :** భద్రాద్రి శ్రీ సీతారాములవారి దివ్య కళ్యాణ మహోత్సవానికి మండపేట నుండి ప్రత్యేకంగా తయారు చేసిన కళ్యాణ కొబ్బరి బొండాలు భద్రాచలం తరలించబడుతున్న సందర్భంగా రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వాటిని తిలకించి నమస్కరించారు.

మండపేటకు చెందిన కాజులూరి వెంకట అచ్యుత రామరెడ్డి మహాలక్ష్మి దంపతులు ప్రతి సంవత్సరం భద్రాచలం శ్రీ సీతారాములవారి కళ్యాణానికి కొబ్బరి బొండాలు తయారు చేసి సమర్పించడం పరంపరగా కొనసాగిస్తున్నారు. ఈ బొండాలను భద్రాచలం తీసుకెళ్తూ మార్గమధ్యంలో రాజమండ్రిలోని గంగరాజు కోవా అధినేత నిమ్మలపూడి గోవింద్ నివాసం వద్ద కొద్దిసేపు బస చేయడం ఆనవాయితీగా ఉంది. ఈ రోజు కూడా అదే విధంగా జరుగగా, పక్కనే చందసత్రంలో ఒక కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అక్కడికి వెళ్లి భద్రాద్రికి తీసుకెళ్తున్న కొబ్బరి బొండాలను దర్శించుకున్నారు.

2000 సంవత్సరం నుంచి భద్రాచలం వెళ్లి స్వామి వారికి ఈ కొబ్బరి బొండాలు సమర్పించడం తనకు దక్కిన అదృష్టమని రామరెడ్డి తెలిపారు. గత 26 సంవత్సరాలుగా ప్రతి శ్రీరామ నవమి సందర్భంగా స్వామివారి కళ్యాణానికి ఈ బొండాలు సమర్పిస్తున్నామని చెప్పారు. సాధారణంగా హిందూ వివాహాలలో వధూవరుల చేతుల్లో పచ్చని కొబ్బరి బొండాలు ఉంచడం సంప్రదాయం కాగా, ప్రత్యేక అలంకరణతో తయారు చేసే రామరెడ్డి బొండాలు కళ్యాణానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

ఈ ఏడాది ఉగాది పర్వదినం నుంచి బొండాల తయారీ ప్రారంభించి బుధవారం పూర్తి చేశారు. భద్రాచలం శ్రీ సీతారాములవారి కళ్యాణం ఈ నెల 27న శ్రీరామ నవమి సందర్భంగా జరగనుంది. ఈ సందర్భంగా కొబ్బరి బొండాలతో పాటు కురిడీ కొబ్బరి చిప్పలు రెండు జతలు, ప్రత్యేక కర్పూర దండలు, తలంబ్రాలు, పట్టు వస్త్రాలు, గాజులు, పూలు కూడా సమర్పించనున్నారు. మల్లె, కనకాంబరం, చామంతి, గులాబి వంటి ఐదు రకాల పూలను అక్షింతలుగా సమర్పిస్తారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే ఒంటిమిట్ట శ్రీ సీతారాములవారి కళ్యాణం ఈ నెల 30న జరగనుండగా, అక్కడ కూడా రామరెడ్డి దంపతులు కళ్యాణ బొండాలు సమర్పించనున్నారు. అదేవిధంగా విజయనగరం రామతీర్థం, సింహాచలం, గొల్లల మామిడాడ, సత్యవాడ, రామచంద్రాపురం, ఏడిద, మండపేట శ్రీ సీతారామ క్షేత్రం తదితర దేవాలయాలకు కూడా శ్రీరామ నవమి సందర్భంగా కొబ్బరి బొండాలు అందజేస్తారు. మొత్తం 13 దేవాలయాలకు 34 కొబ్బరి బొండాలు సిద్ధం చేశారు. ప్రతి ఏడాది అంతర్వేది, అన్నవరం, ద్వారక తిరుమల, బిక్కవోలు, యాదాద్రి తదితర ఆలయాలకు కూడా స్వామివారి కళ్యాణాలకు బొండాలు తయారు చేసి ఉచితంగా అందజేస్తున్నామని రామరెడ్డి తెలిపారు. ఈ బొండాల తయారీలో తన భార్య మహాలక్ష్మి, కుమార్తెలు శరణ్య, నైనా శ్రీ ఎంతో సహకరిస్తున్నారని చెప్పారు.

భక్తి, నిష్ఠలతో స్వామివారికి ఈ సేవ చేయడం తమ కుటుంబానికి దక్కిన అదృష్టమని రామరెడ్డి తెలిపారు. స్థానికులు పెద్ద సంఖ్యలో వచ్చి ఈ కళ్యాణ కొబ్బరి బొండాలను దర్శించుకుంటున్నారు. రామరెడ్డి తయారు చేసే బొండాలు ఎంతో ప్రసిద్ధి చెందగా, సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు తమ ఇళ్లలో జరిగే కళ్యాణాలకు కూడా ఈ బొండాలను తీసుకెళ్లినట్లు తెలిపారు.

## ఎక్సైజ్ ఎసై బాధ్యతలు చేపట్టిన "దీప్తి"



**రాజమహేంద్రవరం, (మనసులో మాట) మార్చి 26 :** పేదరికాన్ని జయించి గ్రూప్-2 ద్వారా ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికైన తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం దామిరెడ్డిపల్లికి చెందిన చింతపర్తి దీప్తి బాధ్యతలు చేపట్టారు. ఈ అమ్మాయికి పెద్దాపురం సర్కిల్ లో పోస్టింగ్ ఇచ్చారు. ఆ మేరకు దీప్తి ఎక్సైజ్ సిఐ కు జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చి బాధ్యతలు స్వీకరించారు. విద్య వాలంటీర్ గా పనిచేస్తూ కష్టపడి చదువుకుని ఈ విజయాన్ని సాధించిన దీప్తికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఫైనాన్స్ కంపెనీలో పనిచేసే తండ్రి రాజు(ఇస్సాకు) అంగన్వాడి టీచర్ గా పనిచేసే తల్లి సుమలత కష్టపడి దీప్తి చదువుకు పూర్తి సహాయ సహకారాలు అందించారు. ఆ తల్లిదండ్రులు కూడా ఇప్పుడు అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. కుమార్తెను పోలీసు యూనిఫాం లో చూసుకుని వారంతా మురిసిపోతున్నారు. ఆ గ్రామంలో కూడా దీప్తి ఫ్లెక్స్ లు వేసి అభినందనలు తెలిపారు. చదువ విలువ ఏమిటో ఆ ప్రాంత వారందరికీ దీప్తి ద్వారా మరింతగా తెలిసిందని చెప్పవచ్చు.

# నేడే భద్రాచలంలో ఘనంగా శ్రీ రాముడి కళ్యాణం

- భద్రాచలంలో రాముడి కళ్యాణం అభిజిత్ లగ్నంలో నిర్వహిస్తారు
- అభిజిర్లగ్నం అంటే సూర్యుడు నడినెత్తి మీదకు వచ్చే సమయం
- ఇది దోష రహిత ముహూర్త సమయం



**కాకినాడ (మనసులో మాట) మార్చి 26..** దీనినే గ్రామాల్లో గడ్డ పార ముహూర్తం అంటారు. అంతటి గొప్ప వైశిష్ట్యం కలిగింది భద్రాచలం శ్రీరామనవమి వేడుక. శ్రీరామనవమి అంటే రాముడి పెండ్లి రోజే కాదు. అది ఆయన పుట్టినరోజు కూడా... చైత్ర శుద్ధ నవమి నాడు రాముడి జననం. మరి పుట్టిన రోజు పెండ్లి రోజుగా ఎలా మారిందో ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన విషయం. శ్రీరాముడి పుట్టిన రోజును పెండ్లి రోజుగా నిర్ణయించిన ఆ గొప్ప ముహూర్తాన్ని ఎవరు నిర్ణయించారు అనే ప్రశ్న అందరికీ రావచ్చు..

నేడు ప్రపంచ వ్యాప్తంగా రాముడు జన్మించిన చైత్ర శుద్ధ నవమి రోజున రాముడి కళ్యాణం జరగటానికి మూల కారకుడు, ఆద్యుడు ఆ దివ్య ముహూర్త రూపకర్త, సృష్టికర్త మన భక్త రామదాసు. ఇంతటి గొప్ప ముహూర్త నిర్ణయం జరిగింది 400 సంవత్సరాల క్రితం భద్రాచలంలో అన్నది అందరూ తెలుసుకోవలసిన విషయం. రాముడి కళ్యాణం నిర్వహించాలని భక్త రామదాసు 400 సంవత్సరాల క్రితం భావించారు. అందు కోసం మంచి ముహూర్తాన్ని చూడాలని పండితులను కోరారు. భద్రాచలం లోని పూజాది కార్యక్రమాలు అన్ని పాంచరాత్ర ఆగమం ప్రకారం జరుగుతాయి. (శ్రీరంగంలో మాదిరిగా).

పాంచరాత్ర ఆగమ శాస్త్రంలోని పరమ పురుష సంహితలో ఉన్న ఒక శ్లోకం ప్రామాణికంగా రాముడి కళ్యాణ ముహూర్తాన్ని పండితులు నిర్ణయించారు. అదే చైత్ర శుద్ధ నవమి. అవతార పురుషులు, దివ్యమూర్తుల కళ్యాణ ముహూర్తాలు నిర్ణయించే సందర్భంలో ప్రామాణికం అయిన ఒక శ్లోకం అయిన ఎస్య అవతార దివసే తస్య కల్యాణ ఆచరేత్ (పరమ పురుష సంహిత) అంటే ఏ రోజు జన్మిస్తే ఆ రోజు కళ్యాణం చేయడం. రాముడు జన్మించింది చైత్ర శుద్ధ నవమి. అందుకే రాముడి కల్యాణశీ ఆయన పుట్టినరోజునే చేస్తున్నారు. ఇంతటి విశిష్ట కల్యాణ ముహూర్త నిర్ణయం జరిగిన పుణ్యక్షేత్రం భద్రాచలం. అందుకు ఆద్యుడు, రూపకర్త, ఈ ముహూర్త సృష్టికర్త భక్త రామదాసు. వాల్మీకి రామాయణంలో కానీ, పద్మ పురాణంలో కానీ రాముడి కళ్యాణం చైత్ర శుద్ధ నవమి రోజున జరిగినట్లు ఎక్కడా చెప్పబడ లేదు. కానీ, నాడు భద్రాచలంలో నిర్ణయించబడిన ఈ విశేష ముహూర్తం విశ్వవ్యాప్తమై, చైత్ర శుద్ధ నవమి రోజున ప్రపంచ వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు జరుగుతున్నాయి. ఆ ముహూర్తనిర్ణయ స్థల కేంద్ర బిందువు భద్రాచలం కాగా, ఆ ముహూర్త సృష్టికర్త భక్త రామదాసు.

### అన్ని పార్టీల్లో కాపులు మద్దతు ఇవ్వాలి

# చంద్రబాబు పై ధర్మ పోరాటం చేస్తాం

### తనను అన్యాయంగా వేధించారు
### నలబై శాతం ఓటు బ్యాంక్ తో వైసిపి - అంబటి రాంబాబు




**మండపేట మనసులో మాట మార్చి 26..** రాష్ట్రం లో అన్ని పార్టీల్లో ఉన్న కాపులు తను చేస్తున్న ధర్మ పోరాటానికి మద్దతు ఇవ్వాలని వైసిపి నేత అంబటి రాంబాబు విజ్ఞప్తి చేశారు. మండపేట వైసిపి కార్యాలయంలో రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మన్ మండపేట వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనను అన్యాయంగా జైలు కు తరలించి హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి చంద్రబాబు, కుటమి నాయకులు మూల్యం చెల్లించుకొనే సమయం దగ్గరలో ఉందన్నారు.

కాపుల్ని బీసీల్లో చేరుస్తామని చెప్పి మోసగించిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. బిసి అంశం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉందని నిజాయితీగా వెల్లడించిన వ్యక్తి తమ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంతో అంటగాగుతున్న టిడిపి జనసేన పార్టీ లు కాపులను బీసీ లో చేర్చే అంశాన్ని ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. తాను సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్న వ్యక్తిని అన్నారు. మర్రి చెన్నారెడ్డి రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తాను మొదటిసారిగా శాసనసభలో అడుగు పెట్టానన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తో పాటు తాను నడిచానన్నారు. ఆయన మరణించిన అనంతరం జగన్మోహన్ రెడ్డితో కలిసి ప్రయాణం చేస్తున్నానని పేర్కొన్నారు. ఏదో విధంగా తనను బెదిరిస్తే బెదిరిపోతానని భావించి తనపై కుట్రపూరితంగా అన్యాయంగా జైల్లో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ప్రయోగం విఫలమైందని ఎద్దేవా చేశారు. తనకు రాష్ట్రవ్యాప్తంగా విపరీతమైన సానుభూతి లభించిందని పేర్కొన్నారు. తనను అన్యాయంగా జైల్లో పెట్టారని ఉక్రోషం కోపం తన సామాజిక వర్గంలో కలిగిందని దీంతో తనను అందరూ ఎంతో ఆప్యాయతగా పలకరించి మద్దతు అందజేశారని వివరించారు. కూటమి చేసిన ప్రయోగం వికటించిందని ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలని కూటమి నాయకులకు సలహా ఇచ్చారు. కుట్రపూరితంగా తనని ఇరికించారన్నారు. దీనిపై తాను న్యాయస్థానాల ద్వారా పోరాటాలు చేసి వారికి తగిన బుద్ధి చెబుతానని స్పష్టం చేశారు. తాను కష్టకాలం ఉన్నప్పుడు ఎవరైతే తన వద్దకు వచ్చి పలకరించారో వారందరినీ కలిసి తాను కృతజ్ఞతలు తెలియజేసుకుంటునాన్నని పేర్కొన్నారు. దీని కోసమే రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేస్తున్నానని తెలిపారు. ముద్రగడ పద్మనాభం కురసాల కన్నబాబు తోట త్రిమూర్తులు వంటి నేతలను కలిసి తన కష్టకాలంలో అండగా నిలిచినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపినట్లు పేర్కొన్నారు. టిడిపిలో ఉన్న కాపు నేతలు జనసేన లోని కాపు నేతలు కూడా తనను ఫోన్లో పలకరించి అన్యాయం జరిగిందని చెప్పారన్నారు. ప్రజాస్వామ్య వాదులు అందరూ ఆందోళన చెందిన పరిస్థితి ఏర్పడిందన్నారు. చంద్రబాబు లోకేష్ లపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు తాను పోరాటం చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రజాస్వామ్యం వాదులంతా తన పోరాటానికి మద్దతు ఇవ్వాలన్నారు. వైఎస్ఆర్సిపి కి 40 శాతం ఓటింగ్ వచ్చిందన్నారు. 40% ఓటు బ్యాంకు కలిగిన వైఎస్సార్సీపీలో తాను సీనియర్ నాయకుడన్నారు. జనాభా లో 20% కన్నా ఎక్కువ ఉన్న కాపు కులంలో పుట్టి పెరిగిన నాయకుడు నని అన్నారు. ఇతర పార్టీలో ఉన్న కాపు నాయకులు సైతం తనకు మద్దతు ఇవ్వాలన్నారు. ఎన్నికల్లో ఎవరికి ఓట్లు వేసుకుంటారో వేసుకోండి మద్దతు మాత్రం తనను ఇవ్వాలన్నారు. సుదీర్ఘమైన పోరాటానికి తెరతీస్తున్నట్లు ప్రకటించారు. న్యాయస్థానం ఆశ్రయిస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తన ఇంటిపై దారుణంగా దాడి చేసిన వారందరికీ గుణపాఠం చెప్పే విధంగా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

తన ఇంటిపై పోలీసుల సమక్షంలో దాడి జరిగి, అక్రమ కేసులు నమోదు చేసి 18 రోజులు జైలు పాలు చేయడంపై తీవ్ర అవేదన వ్యక్తం చేశారు. సామాన్యుల పరిస్థితి ఏమిటో ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవాలని వాపోయారు..

టీడీపీ శ్రేణులు తనపై దుర్భాషాడిన సందర్భంలో ఆవేశంలో అనుచిత వ్యాఖ్యలు చేశానని చెప్పారు. వెంటనే పశ్చాత్తాపం చెంది మీడియా సమావేశంలో క్షమాపణ చెప్పానని అంబటి తెలిపారు. అయినప్పటికీ పోలీసుల సమక్షంలోనే కొందరు టీడీపీ కార్యకర్తలు తన ఇంటిపై దాడి చేసి ఫర్నిచర్, కార్లు, ఇతర వస్తువులను ధ్వంసం చేశారని ఆవేదన చెందారు.

ఇంటిపై దాడి చేసిన వారిపై స్టేషన్ బెయిల్ మంజూరు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ దుర్ఘటనలను ప్రతి ఒక్కరూ ఖండించాలని, దీనిపై న్యాయపోరాటం చేస్తానని అంబటి హెచ్చరించారు.

రాజమండ్రి జైలులో ఉన్నప్పుడు విడుదలైన తర్వాత తనను వ్యక్తిగతంగా కలసి సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మన్ మండపేట వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ, పార్టీ పరంగానే కాకుండా సామాజిక వర్గం పరంగా కూడా అంబటి రాంబాబుకు సంఘీభావం తెలిపానని చెప్పారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిరంకుశ పాలనను ప్రశ్నించే గొంతును నొక్కాలనే దుర్మార్గపు చర్యగా అంబటి అరెస్ట్‌ను అభివర్ణించారు. ఈ సమావేశంలోవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోపాలపురం నియోజకవర్గ పరిశీలికులు తోట రామకృష్ణ, వైసిపి భీమవరం నియోజవర్గ ఇన్చార్జ్ చినిమిల్లి వెంకటరాయుడు, వైసిపి నాయకులు వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి, రెడ్డి రాధా కృష్ణ, కర్రి పాపారాయుడు, తోట పృథ్వీ రాజ్, టౌన్ ప్రెసిడెంట్ పిల్లి శ్రీనివాస్, పోతంశెట్టి ప్రసాద్, పిల్లా వీరబాబు, ఎంపీపీలు జుత్తుక వెంకటలక్ష్మి, నవుడు నౌడు వెంకటరమణ, రాయవరం మండలం మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్స్ సిరివరపు శ్రీనివాస్, నక్కా సింహాచలం, కపిలేశ్వరపురం మండలం మాజీ ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, దుర్గారావు, గూటం సత్యనారాయణ, సలాది వీరబాబు, పేరాబత్తుల రామకృష్ణ, మండపేట రూరల్ కన్వీనర్ అడబాల బాబ్జి, కుడిపూడి రాంబాబు, పెదపాటి సత్యనారాయణమూర్తి, ఓగిరాల దేవి, జిన్నూరి సాయిబాబా, కొప్పిరెడ్డి ప్రసాద్, శ్రీ శ్రీ, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పలివెల సుధాకర్, గారపాటి అశోక్, మందపల్లి రవి, ఎర్రగుంట అయ్యప్ప, సాధనాల శివ, అన్ని గ్రామాల ఎంపీటీసీ, సర్పంచ్లు, పార్టీ ప్రెసిడెంట్స్, తదితరులు సహా అధి సంఖ్యలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రంగంపేట పి.హెచ్.సి.లో హెచ్ పి వి వ్యాక్సిన్లు



**అనపర్తి ( మనసులో మాట) మార్చి 26:** అనపర్తి నియోజకవర్గం రంగంపేట గ్రామంలో ఉన్నటువంటి పీ హెచ్ సీ లో 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల మూడు నెలల వరకు వయసు ఉన్న బాలికలందరికీ కూడా ఎచ్. పి. వి. వ్యాక్సిన్లు వేయడం జరుగుతుంది. ఆ హెచ్ పి వి వ్యాక్సిన్లు వలన ఉపయోగాలను వివరిస్తూ, అలాగే అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు రామకృష్ణా రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధి, అలాగే అనారోగ్య సమస్యల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోగాల బారిన పడకుండా ఏ విధమైనటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో అన్ని జాగ్రత్తలను ఎప్పటికప్పుడు డాక్టర్లతోనూ వైద్య సిబ్బందితో తీసుకున్నటువంటి అనపర్తి శాసనసభ్యులు రామకృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, అలాగే బాలికలు అందరూ కూడా ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్న రాజమండ్రి గవర్నమెంట్ హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు యలమాటి రాంబాబు, ఎన్డీఏ నాయకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వుండవిల్లి గంగాధరం, జనసేన నాయకులు మేడిశెట్టి త్రిమూర్తులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి

### - ఇంజరం పాఠశాలలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ ప్రారంభం

**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి 26:** సకల సౌకర్యాలతో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని ఇంజరం సర్పంచ్ ముద్దన వెంకట శివరామ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు కోరుకొండ కిరణ్కుమారి కోరారు. గురువారం ఇంజరం హైస్కూల్లో హెచ్ఎం కోట శ్రీధర్ అధ్యక్షతన 2026-27 విద్యాసంవత్సరంలో విద్యార్థుల ప్రవేశానికి సంబంధించి ఏర్పాటు చేసిన ఎన్రోల్మెంట్ డ్రైవ్ను డీసీ చైర్మన్ వేగేశ్న భాస్కరరాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే ప్రత్యేకతలను వివరించి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం ఏఎంసీ డైరెక్టర్ ఆకెళ్ల నాగేశ్వరరావు, కె.వీరపండు, చేదూరి అరవింద్. ఎస్ఎంసీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాళ్లకూరు వెంకటేశ్వర స్వామి వారి 75 రోజులకు గాను 16,61,147రూ. విరాళాలు



**కాళ్ళ. (మనసులో మాట) మార్చ్.26 :** కాళ్ల మండలం కాళ్లకూరు గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభూః శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో గురువారం ఉదయం 9:30 నుంచి హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. 75 రోజులకు గాను రూ 16 లక్షల 61 వేల 147 లు వచ్చాయి. పాలక మండలి సభ్యులు,ఆలయ చైర్మన్,కార్యనిర్వాహక అధికారి కూసంపూడి శ్రీనివాసరాజు సమక్షంలో హుండీ లెక్కలు లెక్కింపు పాలకమండలి సభ్యులు గ్రామస్తులు భక్తులు మహిళ మండల సభ్యులు తదితరులు పాల్గొని హుండీ లెక్కింపు జరిగిందని ధర్మకర్తల మండలి చైర్మన్ అడ్డాల శివరామరాజు, మరియు,ఈవో అరుణ్ కుమార్ తెలిపారు.

## ముద్దాయిలు న్యాయవాదులను పెట్టుకోలేకపోతే ఉచిత న్యాయవాదులను వినియోగించుకోవాలి



**భీమవరం, (మనసులో మాట) మార్చి. 26 :** భీమవరం స్థానిక ఉపకారాగారాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ ఎస్. శ్రీదేవి,ఆకస్మికంగా సందర్శించి జైలు ముద్దాయిలతో మాట్లాడారు. ముద్దాయిలు న్యాయవాదులను పెట్టుకోలేకపోతే ఉచిత న్యాయవాదులను ఏర్పాటు చేస్తామన్నారు. జైలులో త్రాగునీరు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు. ముద్దాయిలకు అందిస్తున్న ఆహారం రుచి చూసారు. స్టోర్ రూమ్ ను, పరిసరాలను పరిశీలించారు. ఈ విజిట్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె రత్నప్రసాద్, 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి. హనీష కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాదులు కె.వెంకటరమణ, పి. అంబేద్కర్, డి.హనీష, ఎ.పద్మ, ఎన్.వి.డి.మాలిక, ఎస్.నాగబాబు, బి. సురేష్ కుమార్, డి.రవికిరణ్, ఎం. బి.భవాని, పారా లీగల్ వాలంటీర్ ఎస్. సత్యనారాయణ రాజు, జైలు సిబ్బంది తదితరులు.పాల్గొన్నారు.

## అనపర్తి ఎమ్మెల్యే పొలమూరులో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 కార్యక్రమం ప్రారంభం



**అనపర్తి( మనసులో మాట) మార్చి 26:** పొలమూరులో శ్రీదేవి ఫంక్షన్ హాల్ లో అనపర్తి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న 24 గంటల నిరంతర ప్రశిక్షణ కార్యక్రమం ఈ రోజు సాయంత్రం 5 గంటలకు ఘనంగా ప్రారంభమైంది. ఈ మహత్తర కార్యక్రమం రేపు సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. భారతీయ జనతా పార్టీ అనపర్తి నియోజకవర్గ స్థాయి పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 కార్యశాల లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించి కార్యశాలలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం బిజెపి నాయకులు కర్రి బులిరెడ్డి, గొళ్ళు హేమ తులసి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

KANCHARLA

మనసులో మాట

సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ

కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప

శుక్రవారం 27 మార్చి 2026





# ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ పదిలం



- దేశంలోనే మొదటిసారి మహిళలకు ఆస్తిలో సమానహక్కు
- ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పాలన
- సమగ్ర ప్రణాళికతో ఆదర్శ నియోజకవర్గంగా కుప్పం
- పెద్ద ఎత్తున పరిశ్రమల రాకతో కుప్పానికి మహర్దశ
- 3వ రోజ కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి

**కుప్పం, పుట్టపర్తి (మనసులో మాట) మార్చి 26:** : పరిశ్రమల రాకతో కుప్పానికి మహర్దశ పట్టబోతోందని, అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించారని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా 3వ రోజు భువనేశ్వరి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా శాంతిపురం మండలం శివ పురంలోని నివాసంలో స్థానిక నేతలతో నారా భువనేశ్వరి బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం శాంతిపురంలో అన్న క్యాంటీన్ ను ప్రారంభించారు. ఆ తర్వాత రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఐటీడీపీ కార్యకర్త రవి కుటుంబసభ్యులను నారా భువనేశ్వరి పరామర్శించారు. రామకుప్పం,మణేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహాలను ఆవిష్కరించారు. రామకుప్పంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామకుప్పం మండలం బల్ల గ్రామంలో మహిళలతో నారా భువనేశ్వరి సమావేశమయ్యారు. అనంతరం రామకుప్పంలో టీడీపీ కార్యకర్త ముజాహిద్ ఇంటికి వెళ్లి కుటుంసభ్యులతో మాట్లాడారు. సంక్షేమ కార్యక్రమాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి రామకుప్పం మండలం గోవిందపల్లి గ్రామానికి వెళ్లిన నారా భువనేశ్వరి ఇటీవల మరణించిన టీడీపీ కార్యకర్త ఆనంద్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు.

**ఎన్టీఆర్ హయాంలో మహిళాభ్యున్నతికి బాటలు..**

కుప్పం నియోజకవర్గం రామకుప్పంలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. దీంతో కిలోమీటరు మేర వారితో పాటే భువనేశ్వరి కలిసి నడిచారు. విగ్రహావిష్కరణ అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఎన్టీఆర్ తెలుగుదేశం స్థాపించారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారు. పేదలకు పట్టెడన్నం పెట్టేందుకు రూ. 2 కే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టిన మహనీయుడు ఎన్టీఆర్. మగవారితో సమానంగా మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించారు. రిజర్వేషన్లు కల్పించారు. ప్రత్యేకంగా మహిళల కోసం పద్మావతి మహిళా యూనివర్సిటీ స్థాపించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. డ్వాక్రా స్థాపించి మహిళల ఆర్థిక అభ్యున్నతికి బాటలు వేశారు. పేదలకు పట్టెడన్నం పెట్టాలనే ఉద్దేశంతో అన్న క్యాంటీన్లు ప్రవేశపెట్టారని నారా భువనేశ్వరి అన్నారు. అనంతరం రామకుప్పంలోని డాక్టర్ బి.ఆర్. అంబేర్కర్ విగ్రహానికి భువనేశ్వరి పూలమాల వేసి నివాళులర్పించారు.

**కుప్పం అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక..**

రామకుప్పం మండలం బల్ల గ్రామంలో పర్యటించిన నారా భువనేశ్వరి మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ...ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు గారు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర, స్వర్ణ కుప్పం లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు. పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం చంద్రబాబు గారి సమర్థ నాయకత్వానికి నిదర్శనం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ , అనకాపల్లి జిల్లాలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటవుతున్నాయి. చంద్రబాబు గారిని 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన కుప్పం ప్రజలకు రుణపడి ఉంటాం. కుప్పానికి పరిశ్రమల రాకతో స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం కింద కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఆర్థిక సాయం చేస్తున్నారు. దీపం పథకం ద్వారా మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నారు. పేదలకు ఆరోగ్య భరోసా కల్పించేందుకు సంజీవని ప్రాజెక్టు తెచ్చారు. ఇళ్లపై సోలార్ ప్యానెల్స్, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలను కుప్పానికి తీసుకొచ్చారు. డ్వాక్రా స్థాపించి మహిళలకు ఆర్థిక భద్రత కల్పించారు. కుప్పంలో ఎలీప్ సంస్థలో శిక్షణ తీసుకుంటున్న మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారు. చంద్రబాబు గారికి ప్రజలే ముఖ్యమని, సాయం కోసం వచ్చిన వారు ఏ పార్టీ అని ఆలోచించరని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటారని నారా భువనేశ్వరి తెలిపారు.



## శ్రీరామ నవమి సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ శ్యాం ప్రసాద్ శుభాకాంక్షలు

**పుట్టపర్తి (మనసులో మాట) మార్చి 26:** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ఐఏఎస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదర్శ పురుషుడు శ్రీరామచంద్రుని ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

ప్రతి ఇంటా సుఖశాంతులు, ఐశ్వర్యం, సౌభాగ్యాలు విరాజిల్లాలని కోరుతూ, ప్రజలు ధర్మం, సత్యం, క్రమశిక్షణ వంటి ఉన్నతమైన విలువలను తమ జీవితాల్లో అలవర్చుకోవాలని సూచించారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

ఈ పర్వదినం సందర్భంగా ప్రజలు ఆనందంగా, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సూచించారు.

## ప్రతి గ్రామములో సుచి, శుభ్రత ఉండేవిధంగా చర్యలు చేపడతాం

### - మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు




**ధర్మవరం మార్చి 26 (మనసులో మాట)..** మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీలలో సూచి శుభ్రత ఉండే విధంగా తప్పక చర్యలు చేపడతామని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఎన్డీఏ నాయకులు ముఖ్యఅతిథిగా విచ్చేసి పట్టణంలోని 20 గ్రామ పంచాయతీలకు మూడు చక్రాల సైకిల్ వాహనాలు 19, ఒక్కొక్క వాహనముకు ఆరు డబ్బులు చొప్పున పరికరాలను అందజేశారు. అనంతరం జండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి ఎన్ డి ఏ నాయకులు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా వచ్చిన నిధుల ద్వారా గ్రామ పంచాయతీల అభివృద్ధి చేయుటకు, పరిశుభ్రత ధ్యేయంగా చేయుటకు ఈ వాహనాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజలు కూడా పరిశుభ్రతకు సహకరించినప్పుడే ప్రతి గ్రామంలో పరిశుభ్రత ఏర్పడుతుందన్నారు. గ్రామ పరిశుభ్రతకు పంచాయతీ కార్యదర్శులు పూర్తి బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశు, పరిపాలన అధికారి అబ్దుల్ నబీ, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డ్ డిప్యూటీ ఎంపీడీవో శేషావలి, మాజీ జెడ్పిటిసి సభ్యులు రామాంజనేయులు, గొట్లూరు శీన, ఏలుకుంట్ల రమణ, విజయ సారథి, ఆ దెప్పా నాయుడు, జంగం నరసింహులు, బిజెపి నాయకుడు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 1 నుంచి ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు నిలిపివేత?

### - డా. బషీర్ వెల్లడి

**ధర్మవరం, మార్చి 26 (మనసులో మాట)..** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం రాష్ట్రంలో ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు నిలిపివేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చినట్లు స్పందన ఆసుపత్రి అధినేత డాక్టర్ బషీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వాలు మారుతున్నా తమ సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ అనుమతితో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా రోగులకు అన్ని విధాలుగా తోడ్పాటునిస్తూ వారి ఆరోగ్యాన్ని కాపాడుతున్నామని వివరించారు. అయితే, ప్రభుత్వం ప్రైవేట్ ఆసుపత్రులకు చెల్లించాల్సిన సుమారు రూ. 3,000 కోట్ల బకాయిలు ఇంకా విడుదల కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, వైద్య సేవల ప్యాకేజీ రేట్లు పెంచాలని, అర్బన్ హెల్త్ సెంటర్లకు స్పష్టమైన రోడ్ మ్యాప్ ఇవ్వాలని, పారదర్శకమైన చెల్లింపు విధానం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## తుంపర్తి కాలనీ ప్రజల మౌలిక వసతులపై పరిశీలన

### - ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి



**ధర్మవరం మార్చి 26 (మనసులో మాట)..** మండల పరిధిలోని తుంపర్తి కాలనీ ప్రజల మౌలిక వసతులపై జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు ఆర్డిఓ సూర్యనారాయణ రెడ్డి తో పాటు తాసిల్దార్ సురేష్ బాబు తుంపర్తి కాలనీకి వెళ్లారు. గత రెండు రోజుల కిందట ఆర్ఎస్పీ రాష్ట్ర నాయకుడు మందుల నరేంద్ర పట్టణంలోని మార్కెట్ యార్డ్ గోడౌన్లో జిల్లా కలెక్టర్ వచ్చినప్పుడు తుంపర్తి ప్రజల సమస్యలను వివరించడం జరిగిందని, అందుకనే కలెక్టర్ ఆదేశాల మేరకు రావడం జరిగిందని అధికారులు తెలిపారు. అనంతరం ఆర్ఎస్పీ రాష్ట్ర నాయకుడు మంజుల నరేంద్ర ప్రజల మౌలిక వసతులపై వినతి పత్రాన్ని అందజేశారు. నరేంద్ర మాట్లాడుతూ పట్టణానికి సమీపంలోని తుంపర్తి కాలనీలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర మౌలిక వసతులు లేక ప్రాథమిక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కాలనీలో 1300 మంది కుటుంబాలు నివసిస్తున్నాయని, వసతులు లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, అంగన్వాడి కేంద్ర, ప్రభుత్వ రేషన్ షాపులు, తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగిందని తెలిపారు. అనంతరం అధికారులు అక్కడ ఉన్నటువంటి సమస్యలపై పరిశీలించి త్వరగా జిల్లా కలెక్టర్కు నివేదిక పంపి సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుంపర్తి కాలనీలో గల శ్రీనివాసులు, బాబు నాయక్, రంగస్వామి, సురేషు, ఓం నాతు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



### అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయం నందు

## ప్రజా దర్బార్

### ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ప్రాధాన్యతల వారీగా పరిష్కారమయ్యేల చర్యలు తీసుకుంటామని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ గారు పేర్కొన్నారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలనుంచి అర్జీలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపి పరిష్కరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు సూచించారు.ం

## సోమిరెడ్డి జన్మదినం సందర్బంగా విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, పంపిణి



**సర్వేపల్లి (మనసులో మాట) మార్చి26..** పొదలకూరు పట్టణం వినాయక మాన్యం, శ్రామిక నగర్లో విద్యార్థులకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి. చంద్రమోహన్ రెడ్డి, జన్మదినం సందర్భంగా గురువారం టిఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత ఆధ్వర్యంలో ప్లేట్లు, గ్లాసులు, పంపిణి చేశారు. అనంతరం తిరుపతి పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు కలగట్ల. సందీప్, మాట్లాడుతూ ఎమ్మెల్యే సోమిరెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా వుందన్నారు. మంత్రి నారా లోకేష్ అడుగుజాడల్లో నడుస్తూ పేద విద్యార్థులుకు ప్లేట్లు, గ్లాస్లు, అందజేశామన్నారు. అదేవిదంగా ప్రతిసంవత్సరం విద్యార్థులకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తునామన్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డికి దేవుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండి మున్ముందు మరేంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు, తెలుగుయువత, నాయకులు, పాల్గొన్నారు.

## సర్పంచుల వీడ్కోలు సమావేశం



పలమనేరు మార్చ్ 26( మనసులో మాట) : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సర్పంచులకు సన్మాన కార్యక్రమాన్ని పలమనేరు మండల రూరల్ ఎంపీపీ రోజా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భాస్కర్ మాట్లాడుతూ.... పంచాయతీ సర్పంచుల కాలం ముగియడంతో వారందరినీ పిలిపించి శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. అనంతరం రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు మాట్లాడుతూ.... పంచాయతీలలో సర్పంచులదే కీలక పాత్ర అని పేర్కొన్నారు. ఐదేళ్ల కాలంలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కొన్ని పనులు చేయలేకపోవడంతో తమకు బాధగా ఉందని తెలిపారు. ఇన్ని రోజులు సర్పంచులు అధికారులకు సహకరించినందుకు ఎంపీడీవో భాస్కర్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశ అనంతరం వారికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోజా, జడ్పిటిసి మల్లిక రంగనాథం, రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు, సర్పంచుల సంఘం అధ్యక్షులు విశ్వనాథరెడ్డి, వైస్ ఎంపీపీ గజేంద్ర, మాజీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, తిరుమలేష్ నాయుడు, గోవింద స్వామి, ఈవోఆర్డి, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్షలకు 24 మంది విద్యార్థులు గైరహాజర్

**సర్వేపల్లి (మనసులో మాట) మార్చి 26..** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం నాల్గవ , ఆరోవ (రెగ్యులర్ & సప్లీమెంటరీ ) మార్చి 2026 సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలలో ఈరోజు అనగా 26.03.2026 ఉదయం , మధ్యాహ్నం జరిగిన డిగ్రీ పరీక్షలో మొత్తం 164 మంది విద్యార్థులకు గాను 140 మంది హాజరు కాగా 24 మంది గైర్హాజరు అయ్యారనీ పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ మధుమతి తెలియజేశారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



## ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరము ప్రవేశాలుకు దరఖాస్తులు చేసుకోండి..

### - ప్రిన్సిపాల్ పద్మశ్రీ

**ధర్మవరం మార్చి 26 (మనసులో మాట)..** పట్టణంలోని గుట్ట కింద పల్లి లో గల పి ఎం శ్రీ ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం-2026-27 సంవత్సరం కు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం పదవ తరగతి పరీక్ష రాసిన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పరీక్ష ఫీజులలో ఎస్సీ, ఎస్టీ వారికి 150 రూపాయలు, ఓసి, బీసీ, ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులకు 200 రూపాయలు చెల్లించవలెనని తెలిపారు. ఏప్రిల్ 30వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. మా కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఇసి, ఎంఈసి గ్రూపులు కలవని తెలిపారు. పదవ తరగతి మార్కుల మెరిట్ ద్వారా రిజర్వేషన్ రూల్ ప్రకారం సీట్లు లభిస్తాయని తెలిపారు. అంతేకాకుండా ఎంపీపీ, బిపిసి విద్యార్థులకు ఐఐటి, జేఈఈ, నీట్, ఎంసెట్ లకు ఆన్లైన్ లేదా ఆఫ్లైన్లో కోచింగ్ ఉచితంగా ఇవ్వబడుతుందని తెలిపారు. బాలికలకు ఉచిత వసతి సౌకర్యం కలదన్నారు. మరిన్ని వివరాలకు కళాశాల ఎందుకని, సెల్ నెంబర్ 7981171568కు గాని 6305974274 కు గాని సంప్రదించాలన్నారు. కావున ఈ అవకాశమును తల్లిదండ్రులు తమ పిల్లలకు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అడవి ప్రాంతాల్లో పొగత్రాగడం, అగ్గిపెట్టెలు వాడటం లేదా వంటలు చేయడం వంటివి మానుకోవాలి

### - జిల్లా ఫారెస్ట్ అధికారి వినీత్ కుమార్



**కడప, మనసులో మాట మార్చి 26..** : ఎండాకాలంలో అడవులను రక్షించడం మనందరి బాధ్యతనీ ముఖ్యంగా వేసవిలో అడవి మంటలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి, అడవి ప్రాంతాల్లో పొగత్రాగడం, అగ్గిపెట్టెలు వాడటం లేదా వంటలు చేయడం వంటివి మానుకోవాలనీ. చిన్న నిప్పు రవ్వ కూడా పెద్ద ప్రమాదానికి దారి తీయవచ్చని జిల్లా ఫారెస్ట్ అధికారి వినీత్ కుమార్ తెలిపారు.

అడవి మార్గాల్లో మరియు జనావాసాలకు దగ్గరగా ఉన్న అడవి అంచులలో పేరుకుపోయిన ఎండుటాకులను ఎప్పటికప్పుడు తొలగించాలని దీనివల్ల మంటలు వేగంగా వ్యాపించకుండా ఉంటాయని అన్నారు.

ఎండలకు అడవిలోని వాగులు, వంకలు ఎండిపోతాయని అడవి జంతువులు నీటి కోసం బయటకు రాకుండా అడవిలోనే 'సాసర్ పిట్స్' లేదా కృత్రిమ కుంటలను ఏర్పాటు చేసి నీటిని నింపుతున్నామని అన్నారు.

అడవి సమీపంలో నివసించే ప్రజలకు అడవి మంటల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తూ మంటలు అంటుకున్న వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించేలా వారిని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు..

అంతేకాకుండా జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణాపై ప్రత్యేక నిగా ఉంచామని అంతేకాకుండా జాతీయ రహదారులు వంటి వాటిపై ఫారెస్ట్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని ఎర్రచందనం జరగకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక బృందాలతో రిక్కీ నిర్వహిస్తున్నామని తెలిపారు.

కడప నగరంలో ఏదైతే ప్రజలకు సమీపంలో ఉన్న నగరవణం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు అదేవిధంగా చిన్నపిల్లల ఆడుకునే విధంగా ఏర్పాటు చేశామని అంతే కాకుండా జిల్లాలోని బద్వేల్ నియోజకవర్గంలో మరియు అదేవిధంగా జమ్మలమడుగు నియోజకవర్గంలో నూతనంగా నగరవణాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నాయని వీటన్నిటిని మార్చి వాటిలోగా ప్రజల్లోకి అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఆర్డీటికి ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్

### - రావులచెరువులో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్‌కు ఘన నివాళి



**ధర్మవరం మార్చి 26 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మండలంలోని రావులచెరువు ఎస్సీ కాలనీలో ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ సందర్భంగా కాలనీవాసులు ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాలనీవాసులు మాట్లాడుతూ, కరువు ప్రాంతంగా పేరుగాంచిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో గ్రామీణ పేదల సమస్యలను అర్థం చేసుకుని వారికి అంకితభావంతో సేవలందించిన మహానుభావుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అని కొనియాడారు. ఆయన దూరదృష్టి, గొప్ప ఆలోచనలతో స్థాపించబడిన రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటి) సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం, వ్యవసాయం, క్రీడల రంగాల్లో విశేష సేవలు అందించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటి సంస్థకు ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ మంజూరు చేయడం శుభపరిణామమని కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ద్వారా సంస్థ సేవలు మరింత విస్తరించి పేదలకు ఉపయోగపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సావిత్రమ్మ, నాగేంద్రమ్మ, పెద్దక్క, అరుణ, శశికళ, బాల ఓబులమ్మ, కొల్లక్క, సాలమ్మ, కాలనీ వాసుల ప్రజలు పాల్గొన్నారు

## తుంపర్తి కాలనీ ప్రజల ప్రాథమిక సమస్యలు పరిష్కరించాలి

### - రేవలేషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకుడు మంజుల నరేంద్ర



**ధర్మవరం మార్చి 25 (మనసులో మాట)..** పట్టణంలోని తుంపర్తి కాలనీలో ప్రజా ప్రాథమిక సమస్యలు పరిష్కరించాలని తుంపర్తి కాలనీలో సమస్యల పరిశీలనకు వచ్చిన ఆర్డీవో, నార్యనారాయణ రెడ్డి,ఎమ్మార్వో సురేష్ బాబు కి వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం ఆర్.ఎస్.పి పార్టీ రాష్ట్ర నాయకుడు మంజుల నరేంద్ర మాట్లాడుతూ పట్టణానికి సమీపంలోని తుంపర్తి కాలనీలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ప్రాథమిక సమస్యలను ఎదుర్కొంటున్నారు ప్రభుత్వం నిరుపేదలకు నివాస సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కాలనీలో ప్రస్తుతం సుమారు 1300 వందల కుటుంబాలు నివసిస్తున్నాయి. అయితే ఇంత పెద్ద జనాభా ఉన్నప్పటికీ కనీస మౌలిక వసతులు కూడా అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడతా ఉన్నారు ప్రధానంగా ప్రాథమిక పాఠశాల,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ రేషన్ షాపులు, తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆర్డీవో, ఎమ్మార్వో సురేష్ బాబు ని కోరడం జరిగింది స్పందించిన అధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలను పరిష్కరించే దిశగా మేము కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు,బాబు నాయక్, రంగస్వామి, సురేష్,ఓం నాథ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించకపోవడం

# రాజ్యాంగ ఉల్లంఘనే

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య




భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వపు హక్కును దళిత క్రైస్తవులకు వర్తింపజేయడంలో జరుగుతున్న చారిత్రక అన్యాయంపై గుజ్జుల ఈశ్వరయ్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మతం మారినంత మాత్రాన దళితులు ఎదుర్కొంటున్న సామాజిక వివక్ష రాత్రికి రాత్రే మాయం కాదని, దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ద్వారా కేవలం హిందూ దళితులకు మాత్రమే ఎస్సీ హోదాను పరిమితం చేశారు అని ఆ తర్వాత 1956లో సిక్కులకు, 1990 బౌద్ధులకు సవరణలు చేసి హోదా కల్పించిన ప్రభుత్వం క్రైస్తవ దళితులను విస్మరించడం ఆర్టికల్ 14 (సమానత్వం) మరియు ఆర్టికల్ 15 (వివక్ష రహితం) ఉల్లంఘనే అన్నారు. ఆర్టికల్ 25 (మత స్వేచ్ఛ) ప్రకారం ఒక వ్యక్తి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించినందుకు గాను, అతనికి రాజ్యాంగపరంగా అందాల్సిన సామాజిక రక్షణలను తొలగించడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు.

జి ఓ యం ఎస్ నం . 341 (సాంఘిక సంక్షేమ శాఖ) ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో దళిత క్రైస్తవులను 'బిసి-సి' (దీజ-జ) వర్గంగా గుర్తించారు. అయితే, వీరికి అందుతున్న 1% రిజర్వేషన్ వారి జనాభా ప్రాతిపదికన ఏమాత్రం సరిపోదని, వీరికి పూర్తిస్థాయి ఎస్సీ (రాజ) హోదా కల్పించాల్సిన అవసరం ఉందని ఈశ్వరయ్య గుర్తుచేశారు.

విజయవాడ మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న వేలాది దళిత క్రైస్తవ కుటుంబాలు నేటికీ సామాజికంగా వెలివేతకు గురవుతున్నాయి. వీరికి ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం (ఎస్ సి/ఎస్ టి అట్రాసిటీ చట్టం) రక్షణ లేకపోవడం వల్ల దాడులు జరిగినప్పుడు న్యాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదికలో దేశవ్యాప్తంగా దళిత క్రైస్తవుల పరిస్థితి ఇతర ఎస్సీల కంటే హీనంగా ఉందని, మతంతో సంబంధం లేకుండా వారికి ఎస్సీ హోదా ఇవ్వాలని సిఫార్సు చేసింది అన్నారు.

కుమారప్ప కమిటీ & సచార్ కమిటీ నివేదిక ప్రకారం క్రైస్తవ దళితులలో 75% పైగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. వీరు విద్య, ఉపాధి రంగాల్లో తీవ్రంగా వెనుకబడి ఉన్నారుఅన్నారు.

కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను సవరించి, దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలి అని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం దళిత క్రైస్తవుల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించి, విద్యార్థులకు ఎస్సీలతో సమానంగా స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ సదుపాయాలు కల్పించాలి.

మతం మారిన దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ఎస్ సి/ఎస్ టి అట్రాసిటీ చట్టంను వారికి కూడా వర్తింపజేయాలి అన్నారు.

"న్యాయం అనేది మతానికి బందీ కాకూడదు. సామాజిక వెనుకబాటుతనం ప్రాతిపదికన దళిత క్రైస్తవులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు" అని స్పష్టం చేశారు.

## మార్కాపురం రోడ్డు ప్రమాదంలో

# పొదలకూరు వాసి మృతి

### తోకంచిలో విషాదం...





**సర్వేపల్లి మనసులో మాట మార్చి 26..** మార్కాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పొదలకూరు వాసి మృతి చెందాడు. పొదలకూరు పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ (తోకంచి) కి చెందిన వెంకటేశ్వర్లు సజీవ దహనమయ్యాడు. దీంతో ఆ ఇంట్లో సంతోషంగా జరగాల్సిన శ్రీరామనవమి పండుగ ఆ కుటుంబానికి శోకాన్ని మిగిల్చింది.జగిత్యాల నుండి కనిగిరి వైపు వస్తున్న హరికృష్ణ ట్రావెల్స్ బస్సు, మార్కాపురం సమీపంలోని రాయవరం గ్రామం వద్ద ప్రమాదానికి గురై.. అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో సుమారు 13 మంది వరకు సజీవదహనం అయ్యారు.పలువురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారిలో వెంకటేశ్వర్లు ఒకరు. వెంకటేశ్వర్లు స్వగ్రామం ఉదయగిరి సమీపంలోని దాసరపల్లి. గత మూడేళ్లుగా పొదలకూరు పంచాయతీ పరిధిలోని తోకంచి (వెంకటేశ్వర్ నగర్)లో నివసిస్తున్నాడు. బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత సంక్రాంతి పండుగ తర్వాత జగిత్యాల జిల్లాలో బేల్దారి పనుల కోసం వెంకటేశ్వర్లు వెళ్లాడు. శ్రీరామ నవమి పండుగలు కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని బయలుదేరాడు. అయితే ఆ ప్రయాణమే అతని జీవితానికి చివరి ప్రయాణమైంది. తమ బంధువులతో కలసి పామూరు వద్ద దిగి, అక్కడి నుంచి పొదలకూరు చేరుకోవాలని అనుకున్న వెంకటేశ్వర్లు కనిగిరి వైపు వస్తున్న ఆ బస్సులో ఎక్కారు. అయితే అదే బస్సు తన పాలిట మృత్యువని వెంకటేశ్వర్లు ఊహించలేక పోయాడు. వెంకటేశ్వర్లుకు ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. పెద్ద కూతురుకు పెళ్ళి అయ్యింది. మరో కూతురు ఎనిమిదో తరగతి చదువుతోంది. 18 ఏళ్ల కుమారుడు తండ్రిలాగే కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని ఆదుకుంటున్నాడు. ఈ ప్రమాదం వార్త తెలిసిన వెంటనే అతడి భార్య మమత సంఘటన స్థలానికి చేరుకుంది. ఇంటి వద్ద తల్లి, చెల్లెలు, పిల్లలు కన్నీటి పర్యంతమై విలపిస్తున్నారు. ఇక మాకు దిక్కెవరు అంటూ ఆ కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. దీంతో తోకంచిలో విషాద వాతావరణం నెలకొంది.ఒక కుటుంబానికి అండగా ఉన్న వ్యక్తి..పండుగ కోసం ఇంటికి వస్తూ శవంగా మారిపోవడం చూపరులను సైతం కంటతడి పెట్టిస్తోంది.




### కరువు ప్రాంతమైన అనంతలో పేదవాడి గుండెచప్పుడు వినిపించిన

# మహానుభావుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్

**అనంతపురం, మనసులో మాట మార్చి 26..** కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థకు ఎఫ్సీఆర్ఏ రెన్యువల్ మంజూరు చేసిన సందర్భంగా... శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండల కేంద్రంలో ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షులు దాసగానపల్లి కుల్లాయప్ప ఆధ్వర్యంలో ప్రజా సంఘాలు,ఎన్డీఏ కూటమి నాయకులు కలిసి ఫాదర్ విన్సెంట్ ఫెరెర్ ఘాట్ వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ( ఆర్డిటి) హాస్పిటల్ వరకు ర్యాలీ నిర్వహించి,కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దాసగానపల్లి కుల్లాయప్ప మీడియాతో మాట్లాడుతూ కరువు ప్రాంతమైన అనంతలో పేదవాడి గుండెచప్పుడు వినిపించిన మహానుభావుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అని తెలిపారు. అదేవిధంగా ఆయన గొప్ప ఆలోచనలతో స్థాపించిన ఆర్డిటి సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం, వ్యవసాయం, క్రీడల రంగాల్లో విశేష సేవలు అందించిందన్నారు.

అనంతపురం జిల్లాతో పాటు కర్నూలు జిల్లాలో కూడా సేవలను విస్తరించిన ఆర్డిటి,ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని చెప్పారు.ఈ సంస్థ సేవలపై తమకు గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

### విఎస్‌యు బిఈడి, బిపి ఈడి పరీక్షల్లో

# ఇద్దరు విద్యార్థుల డిబార్

**సర్వేపల్లి మనసులో మాట మార్చి 26..** విక్రమ సింహపురి వర్సిటీ పరిధిలో 24 నుంచి ప్రారంభమైన బి.ఈడి, బి.పి.ఈడి పరీక్షలు తెలిసిందే అయితే గురువారం జరిగిన పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు లేపారైనట్లు పరీక్షల నిర్వహణ అధికారి తెలిపారు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల పరిధిలో బి.పి.ఈడి మరియు బి.ఈడి కోర్సుల సెమిస్టర్ పరీక్షలు మంగళవారం నుంచి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.

**కొనసాగుతున్న సెమిస్టర్ పరీక్షలు**

ప్రస్తుతం జరుగుతున్న ఈ పరీక్షల్లో భాగంగా:

ఉదయం జరిగిన 4వ సెమిస్టర్ బి.ఈడి మరియు 4వ సెమిస్టర్ బి.పి.ఈడి పరీక్షలకు మొత్తం 1247 విద్యార్థులు కాగా 1200 మంది హాజరు కాగా 47 మంది గైహాజరు అయినారు.మధ్యాహ్నం జరిగిన బి.ఈడి 1వ సెమిస్టరు పరీక్షలకు మొత్తం 1331 విద్యార్థులకు గాను 1266 మంది హాజరు కాగా 65 మంది గైహాజరు అయినారు. ఉదయం జరిగిన పరీక్ష కేంద్రం రావుస్, నెల్లూరు నందు ఒక విద్యార్థి ,మధ్యాహ్నం జరిగిన పరీక్ష కేంద్రం డి ఆర్ డబ్ల్యు గూడూరు నందు ఒక విద్యార్థి డీబార్ అయినారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు.

# విజేత స్కూల్లో ముందస్తు శ్రీరామనవమి వేడుకలు



**సర్వేపల్లి మనసులో మాట మార్చి 26..** పొదలకూరుపట్టణంలోని విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు శ్రీరామనవమి వేడుకలు గురువారం గణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ +.కామాక్షి మాట్లాడుతూ "శ్రీరామనవమి" అనగా సాక్షాత్తు విష్ణుమూర్తి ఏడవ అవతార మూర్తుడైన శ్రీరాముని జన్మదినం అని ఆమె తెలిపారు. అదేవిధంగా ఆ "శ్రీరాముడు" ఆదర్శ పురుషుడని, ధర్మానికి మరియు నీతికి నిదర్శనం అని కూడా చెప్పారు. ఈ రోజున సీతారాముల కళ్యాణం జరపడం మరియు వీక్షించడం వల్ల కుటుంబంలో సంతోషం, శాంతి కలుగుతుందని కూడా తెలియజేశారు. ఈ రోజున మనం అనేక విధాలుగా చెప్పుకోవచ్చు అని అనగా రాముడి జననం, మరియు సీతారాముల కళ్యాణం మరియు రాముడు అయోధ్యకు తిరిగివచ్చి పట్టాభిషిక్తుడైన రోజుగా కూడా భావిస్తారని మరియు "శ్రీరామనవమి" రోజున ఉపవాసం, పూజలు, రామాయణ పారాయణం చేయడం వల్ల అడ్డంకులు తొలగి సుఖసంతోషాలు కలుగుతాయని ఆమె ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులకు మరియు విద్యార్థినీ,విద్యార్థులకు తెలియపరిచారు. విజేత స్కూల్లో ఈ చైత్రమాసంలో వచ్చే ఎండలను తట్టుకోవటానికి శరీరానికి చలువ చేసే వడపప్పు మరియు పానకంనుమరియు గుగ్గిళ్లను ఆ దేవునికి నైవేద్యంగా సమర్పించి పిల్లలందరికీ పంచి పెట్టడం జరిగింది. అలాగే తమలపాకులలో "శ్రీరామ" అనే నామం రాసి ఈ కార్యక్రమాన్ని మరింత మెరుగుపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ +. కామాక్షి గారు మరియు విద్యార్థినీ,విద్యార్థులు మరియు ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# ధర్మవరం మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి బాధ్యతల స్వీకరణ

### శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య

**ధర్మవరం మార్చి 26 (మనసులో మాట)..** ధర్మవరం మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా ఆర్డీవో గా విధులు నిర్వర్తిస్తున్న సూర్యనారాయణ రెడ్డి పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య ప్రత్యేక అధికారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వము, కలెక్టర్ ఆదేశాల మేరకు తాను బాధ్యతలను స్వీకరించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. తన విధులను బాధ్యతగా నిర్వర్తిస్తానని, పురపాలక ప్రజలకు న్యాయం చేకూర్చుతారని తెలిపారు. పట్టణములో రోజువారి చెత్త సేకరణ, డంపింగ్ యార్డుల నిర్వహణ, శుభ్రతపై ప్రత్యేక డ్రైవరు నిర్వహిస్తానని, ప్రతివాటుకు సమయానికి తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. మురుగునీటి కాలువల శుభ్రపరిచే పనులు వేగవంతం చేసి నీరు నిల్వ సమస్యలను నివారిస్తానని తెలిపారు. మరమ్మతుకు నోచుకోని రోడ్లను మరమ్మత్తులు చేయించి వీధి దీపాలు నిర్వహణ అవసరమైన చోట్ల కొత్త వసతులను ఏర్పాటు చేస్తా నని తెలిపారు. ఆస్తి పన్ను, నీటి పన్నులను సమర్థవంతంగా నిర్వహించి మున్సిపాలిటీకి ఆర్థిక స్థితిని మెరుగుపరుచుటకు కృషి చేస్తానని తెలిపారు. ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ద్వారా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తానని తెలిపారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకొని పట్టణ ప్రణాళికను కాపాడుతారని తెలిపారు. పట్టణ పరిశుభ్రతపెట్ల దృష్టి ప్రత్యేకంగా పెడతానని తెలిపారు. ఆన్లైన్ సేవలను బలోపితం చేసి ప్రజలకు సులభంగా సేవలు అందేలా చేస్తానని తెలిపారు. అన్ని విభాగాల అధికారులతో సమన్వయంగా ఉంటూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తానని తెలిపారు.

# బండపై బాదుడు

- గ్యాస్ ఏజెన్సీల అదనపు బాదులు
- టిట్కో గృహాలో నివసిస్తున్న ప్రజలు అంటే గ్యాస్ డెలివరీ బాయ్స్ కి అంత చులకన
- డెలివరీపై ఎక్స్ ట్రా చార్జీలంటూ దోపిడీ సిలిండర్ పై రూ.50 నుంచి రూ.70ల వసూల్ చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు





**నెల్లూరు ప్రతినిధి, మనసులో మాట (మార్చి 26):** నెల్లూరు జిల్లా గూడూరులో భారత్ గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వినియోగదారులపై భారం మోపుతున్నారు. డెలివరీ బాయ్స్ ద్వారా ఒక్కో బండపై బిల్లుకంటే రూ. 50 నుంచి రూ.70 వరకూ అదనంగా బాదేస్తున్నారు. వంటగ్యాస్ సరఫరా ఏమో కానీ దారుణమైన దోపిడీ కొనసాగుతున్నది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం తరచూ సిలిండర్ రేట్లను పెంచుతూ వాతలు పెడుతున్నది. మరోవైపు గ్యాస్ ఏజెన్సీలు సైతం వినియోగదారులను నిలువునా దోచుకుంటున్నాయి. గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు చేస్తోన్న అక్రమ దోపిడీతో వినియోగదారులపై ఏటా కోట్లాది రూపాయలు అదనపు భారం పడుతున్నది. ఎల్పీజీ సిలిండర్లను వినియోగదారులకు సరఫరా చేయడం ద్వారా సంబంధిత చమురు సంస్థల నుంచి గ్యాస్ ఏజెన్సీలకు కమీషన్ వస్తుంది. వినియోగదారుడు చెల్లించే మొత్తంలో సిలిండర్ సరఫరాకు సంబంధించిన రుసుము కూడా అంతర్లీనంగా ఉంటుంది. ఇంటికే సిలిండర్ తెచ్చి ఇవ్వాల్సిన గ్యాస్ ఏజెన్సీలు మధ్యలో డెలివరీ బాయ్స్ రూపంలో ఇష్టానుసారంగా దోపిడీ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే గాంధీ నగర్ లో ఉన్న ఏపీ టిట్కో అపార్ట్మెంట్స్ లో గ్యాస్ సిలిండర్ కి 950 రూపాయలు గాను 1010 రూపాయలు దాకా వసూలు చేస్తున్నారు. 60 రూపాయలు ఎక్స్ట్రాగా ఎందుకు కట్టాలి అని వినియోగదారుడు అడిగితే మీ అపార్ట్మెంట్స్ గూడూరు నుండి చాలా కిలోమీటర్స్ ఉన్నందువలన మేము 60 రూపాయలు ఎక్కువగా వసూలు చేస్తున్నామని నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారు. 60 రూపాయలు ఎగస్ట్రాగా తీసుకున్నప్పటికీ అపార్ట్మెంట్స్ పై వరకు తీసుకురమ్మని అడిగితే దానికి ఎగస్ట్రా డబ్బులు ఇవ్వాలని లేదంటే పై వరకు తీసుకురామని కఠినంగా మాట్లాడుతున్న భారత్ గ్యాస్ డెలివరీ బాయ్. మహిళలు బతిమిలాడినా కానీ నిర్లక్ష్య సమాధానం చెబుతూ ఇష్టమైతే గ్యాస్ తీసుకోండి వద్దంటే మేమే రిటన్ తీసుకెళ్తామని హేళనగా మాట్లాడుతున్న భారత్ గ్యాస్ డెలివరీ బాయ్. ఈ విషయంపై ఫిర్యాదులు చేసినా ఎలాంటి పట్టింపు లేకుండా పోతోంది. గ్రామాల్లోనూ గ్యాస్ ఏజెన్సీలు విచ్చల విడిగా పెరిగాయి. దోపిడి విషయంలో మాత్రం అంతా సిండికేట్గా మారి డెలివరీ బాయ్స్ రూపంలో తెగబడుతున్నారు. గూడూరు మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో భారత్ గ్యాస్ వినియోగదారులు అదనపు వసూళ్లతో అల్లాడిపోతున్నారు. గ్యాస్ సిలిండర్ డెలివరీ చేసే క్రమంలో డెలివరీ బాయ్స్ సామాన్యుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అదనపు మొత్తాన్ని డిమాండ్ చేస్తుండటంతో వినియోగదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరిగిన ధరలతో ఇబ్బంది పడుతుంటే, డెలివరీ ఛార్జీల పేరుతో చేస్తున్న ఈ అక్రమ వసూళ్లు పెను భారంగా మారాయని వినియోగదారులు వాపోతున్నారు. డబ్బులు ఇవ్వని పక్షంలో సిలిండర్లు ఇవ్వమని మొండికేస్తున్నారని, గ్రామాల్లో ఇది మరీ ఎక్కువగా ఉందని వారు పేర్కొంటున్నారు.

అధికారుల పర్యవేక్షణ కరువు. గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం పర్యవేక్షణ లోపం వల్లే డెలివరీ బాయ్స్ ఈ ఆగడాలకు పాల్పడుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదంతా జరుగుతున్నా.. సంబంధిత శాఖ అధికారులు గానీ ఈ అక్రమ వసూళ్లపై దృష్టి సారించకపోవడం గమనార్హం.

**అధికారులు స్పందించాలి..**

సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వెయ్యాలని టిట్కో అపార్ట్మెంట్స్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే సిలిండర్లను సరఫరా చేసేలా చూడాలని, నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్



**అనంతపురం, (మనసులో మాట) మార్చి26..** అనంతపురం పట్టణంలోని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో "ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్" కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడినవి. ఈ తనిఖీలలో 2 టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ రామకృష్ణ గారు, హెల్త్ డిపార్ట్మెంట్ అధికారి శ్రీ శ్రీరాములు గారు, అలాగే ఈగల్ సెల్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ హనుమంతు గారు మరియు సిబ్బంది సంయుక్తంగా పాల్గొన్నారు. పాఠశాలలు మరియు కళాశాలల పరిసర ప్రాంతాల్లో (100 మీటర్ల లోపల) ఉన్న బడ్డీ కొట్టులు, కిరాణా దుకాణాలు తదితర వ్యాపార సంస్థలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దుకాణదారులకు విద్యాసంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తుల అమ్మకం చేయడం జుహ్రూ చట్టం ప్రకారం నేరం అని తెలియజేయడం జరిగింది. నియమాలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించబడినవి. ఈ తనిఖీలలో ఎటువంటి మాదక ద్రవ్యాలకు సంబంధించిన పదార్థాలు గుర్తించబడలేదు. ప్రజలు, ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా, ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని సంబంధిత అధికారులు తెలిపారు.



# గాలి కుంటి వ్యాధికి శఉచిత టీకాలు

**బాలాయపల్లి మనుస్సులో మాట:-** గాలి కుంటి వ్యాధికు ఉచిత టీకాలు వేస్తున్నట్లు పశు వైద్య శాఖ అధికారి అశోక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని అక్క సముద్రం గ్రామంలో గాలి కుంటి వేదకు సంబంధించి ఉచితంగా టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు తీవ్రమైన జ్వరం నీరసం నోటి నుండి నోటి నుండి తీగల వలె చొంగ, కొద్దిపాటి ఎండకు కూడా రొప్పడం, గాలి కుంటి వేదవలన పాల ఉత్పత్తి తగ్గి రైతు ఆర్థికంగా నష్టం కలుగుతుంది ఈ పాలు దూడలు తాగితే మృతి చెందతాయి. వైద్యం నిర్లక్ష్యం చేస్తే పశువులు మృత్యుండే అవకాశం ఉందని తెలిపారు పశువుల్లో వ్యాధిని నిరోధించి పాల ఉత్పత్తి తప్పకుండా క్రమబద్ధీకరించవచ్చు ఈ టీకాలు వేయడం వల్ల తెలిపారు మగ పశువులలో పని సామర్థ్యం తగ్గకుండా కాపాడుకోవచ్చు అన్నారు నాలుగు నెలలు వయసు దాటిన ప్రతి ఆవు గేదె జాతి పశువులకు తప్పనిసరిగా వేయించాలని కోరారు ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాసోమిరెడ్డి జన్మదిన వేడుకలు



సర్వేపల్లి (మనసులో మాట )మార్చి 26 సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం. పొదలకూరు మనుబోలు, తోటపల్లి గూడూరు , ముత్తుకూరు మండలాలలో గురువారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆయా మండలాల పరిధిలో భారీ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు, పంచుకున్నారు. బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. పొదలకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ టిడిపి అధ్యక్షులు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడులు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం ప్రజాసేవే ధ్యేయంగా పనిచేసే సోమిరెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాల తో రాజకీయంగా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఆయనకు ప్రజాసేవలో మరింత ఉత్సాహంగా పనిచేసే శక్తినివ్వాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోనే ఐదు మండలాలలో ఘనంగా నిర్వహించారు పొదలకూరు మండల తెలుగు యువత అధ్యక్షుడు వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, కోవూరు వెంకటేశ్వర్లు నాయుడు, ఏ. శ్రీనివాసులు, కే.సురేష్ యాదవ్ అన్నలూరు చెన్న కృష్ణమ నాయుడు, నాగేళ్ళ వెంకటేశ్వర్లు నాయుడు, కొంగి మస్తానమ్మ, కొంగి వెంకటరమణయ్య, ఆశీర్వాదం, అమర్తలూరు చెంచయ్య పిన్నెల ప్రభాకర్, మీరా మధు తదితరులు పాల్గొన్నారు. సోమిరెడ్డి జన్మదినం సందర్భంగా పొదలకూరు పట్టణంలోని శ్రామికనగర్, వినాయకమాన్యం కాలనీల్లోని విద్యార్థులకు టీ ఎన్ ఎస్ ఎఫ్ తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కలగట్ల సందీప్ ప్లేట్లు, గ్లాసులు అందజేశారు.

# ఆదర్శాలకు నిలయం.. రాముని చరితం



HK

## నేడు శ్రీరామనవమి

మానవతా విలువల పునరుద్ధరణకు మార్గదర్శి రాముడు. లోకకల్యాణం కోసం, ధర్మ సంస్థాపన కోసం విష్ణుమూర్తి ధరించిన అవతారాలలో అత్యంత సంపూర్ణమైనది, ఆదర్శవంతమైనది 'శ్రీరామ అవతారం'. చైత్ర శుద్ధ నవమి నాడు పునర్వసు నక్షత్రంలో జన్మించిన రాముడు, కేవలం ఒక దేవుడిగా మాత్రమే కాకుండా.. ఒక కొడుకుగా, అన్నగా, భర్తగా, స్నేహితుడిగా, రాజుగా ఎలా ఉండాలో ఆచరించి చూపిన 'మర్యాదా పురుషోత్తముడు'. శ్రీరామనవమి సందర్భంగా ఆ మహనీయుని వైభవంపై ప్రత్యేక కథనం.

**రాముని వైభవం:**

ధర్మమే విగ్రహరూపం"రామో విగ్రహవాన్ ధర్మః" - అంటే రాముడు అంటేనే ధర్మం. సత్యం, శౌర్యం, కరుణ, సహనం వంటి పదహారు కళలతో శోభించిన మూర్తి ఆయన. తండ్రి మాట కోసం రాజ్య సుఖాలను తృణప్రాయంగా వదిలి అడవులకు వెళ్ళిన త్యాగమూర్తి. అధికార దాహం పెరిగిపోతున్న నేటి సమాజానికి రాముని 'పితృవాక్య పరిపాలన' ఒక గొప్ప పాఠం.

**అన్నదమ్ముల అభిమానం - అనురాగాల అనుబంధం**

రామాయణంలో రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నుల మధ్య ఉన్న సోదర ప్రేమ అసమానమైనది. అన్న అడుగుజాడల్లో నడిచే లక్ష్మణుడు, అన్న పాదుకలనే సింహాసనంపై ఉంచి రాజ్యం ఏలిన భరతుడు.. వీరి అనుబంధం నేటి తరానికి ఆదర్శం. ఆస్తుల కోసం, అధికారాల కోసం తమ్ముళ్లు, అన్నలు తలపడే ఈ రోజుల్లో, ఒకరి కోసం ఒకరు సర్వస్వాన్ని త్యాగం చేసుకున్న వీరి చరిత్ర సోదరత్వానికి నిలువుటద్దం.

**సీతమ్మ గొప్పతనం:**

సహనానికి మారుపేరు.. శ్రీరాముని అర్ధాంగిగా సీతాదేవి భారతీయ నారికి ఆదర్శప్రాయురాలు. రాజభోగాలను వదిలి భర్త వెంట అడవులకు వెళ్ళిన సాధ్వి ఆమె. అగ్నిపరీక్షలకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి, రావణుడి చెరలో ఉన్నా తన పాతివ్రత్యంతో ధర్మాన్ని కాపాడిన మహాసాధ్వి. కష్టకాలంలో భర్తకు అండగా నిలవడంలోనూ, మాతృమూర్తిగా తన బాధ్యతను నెరవేర్చడంలోనూ సీతమ్మ చూపిన సహనం అనంతం. హనుమంతుని విశ్వాసం: అచంచల భక్తిరామాయణంలో హనుమంతుడు లేని రామకథను ఊహించలేం. స్వామి భక్తికి, అంకితభావానికి హనుమంతుడే నిదర్శనం. రాముడిపై ఆయనకున్న విశ్వాసం సముద్రాన్ని దాటించింది, లంకను దహించేలా చేసింది. "రామ" నామమే తన ప్రాణమని నమ్మిన హనుమంతుడు, సేవకుడిగా ఎలా ఉండాలో లోకానికి చాటిచెప్పాడు. అందుకే రాముడు ఉన్నచోట హనుమంతుడు, హనుమంతుడు ఉన్నచోట రాముడు కొలువై ఉంటారు.



**రామరాజ్యం:**

సుపరిపాలనకు చిరునామాప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకునే పాలనే 'రామరాజ్యం'. కులమత భేదాలు లేకుండా, పేద ధనిక తారతమ్యం లేకుండా సాగిన ఆ పరిపాలన నేటికీ పాలకులకు ఒక దిక్సూచి. అడవిలో ఉన్న వేళ గుహుడిని కౌగిలించుకున్నా, శబరి పెట్టిన ఫలాలను స్వీకరించినా అది రాముడికే సాధ్యమైంది.

శ్రీరాముని చరిత్ర కేవలం చదవడం కోసం కాదు, ఆచరించడం కోసం. సత్యం, ధర్మం, త్యాగం, ఓర్పు అనేవి రాముడు మనకు వదిలి వెళ్ళిన ఆస్తులు. కష్టాలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా, ధర్మాన్ని వీడకుండా ఎలా జీవించాలో రాముని జీవితం మనకు నేర్పుతుంది. ఈ శ్రీరామ నవమి వేళ, ఆ రాముని ఆదర్శాలను మన జీవితాల్లో కొంతైనా అన్వయించుకోవడమే మనం ఆ స్వామికి ఇచ్చే నిజమైన నీరాజనం. శ్రీరామనవమి అంటే కేవలం పానకం, వడపప్పు స్వీకరించడం మాత్రమే కాదు.. రాముడిలోని ఆదర్శాలను మన జీవితంలోకి ఆహ్వానించడం. సత్యం, ధర్మం, త్యాగం అనే పునాదులపై నిర్మితమైన రాముని చరిత్ర ఎప్పటికీ అజరామరం. ఈ పవిత్ర పర్వదినాన ఆ రాముని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుందాం.

– జై శ్రీరామ్!

# నాటకం

## సర్వజనీయం – సర్వకాలీనం

ప్రపంచంలో మొట్టమొదటి నాటకాన్ని ఏథెన్స్ నగరంలో డైనోసిస్ అనే థియేటర్లో ప్రదర్శించారని చరిత్ర చెబుతోంది. భారతదేశంలో క్రీ.పూ నాల్గవ శతాబ్దంలో భరతముని రాసిన నాట్య శాస్త్రమే నాటకానికి స్ఫూర్తి అన్న మరో వాదన కూడా వుంది. అతి ప్రాచీనమయిన కళల్లో నాటకం ఒకటి. భారతీయ రంగస్థలం రుగ్వేద కాలం నుండీ ఉందని అంటారు. మొట్ట మొదటి నాటకం అక్షరరూపం దాల్చింది మాత్రం సంస్కృత భాషలోనే. కాళిదాసు అభిజ్ఞాన శాకుంతలం, విక్రమోర్వశీయం, మాళవికాగ్నిమిత్రం, భవభూతి రచించిన మాలతీమాధవీయం, ఉత్తరరామ చరిత్ర ప్రాచీన నాటికలయినా ఇప్పటికీ అవి అపురూపమైనవి. ఆయా నాటకాలు నేటికీ ఆదరణీయమైనవే! సుమారుగా ఒకే కాలంలో పాశ్చాత్య దేశాల్లోనూ, భారతదేశంలోనూ నాటక ప్రక్రియ మొదలయ్యింది. ఇప్పట్లో లాగ అప్పట్లో దేశాల మధ్య రాకపోకల్లేవు. అసలు దేశం ఉనికే తెలీదు. అలాంటిది ఒకే ప్రక్రియ రెండూ వేర్వేరు చోట్ల ప్రాణం పోసుకోవడానికి ముఖ్య కారణం మానవ సంబంధాలూ, సమాజమూనూ. నాటకం వీటినుండే పుట్టింది. గడిచిపోయిన దాన్ని కళ్ళముందు జరిగుతోందన్న భ్రమని కలగజేయడమే నాటకం. ఆ భ్రమకి వాస్తవ రూపం ఇచ్చేది నాటక రచన అన్నది నిర్వివాదం.

నాటకం సర్వజనీయం - సర్వకాలీనం.

కాలాన్ని బట్టీ, ప్రదేశాన్ని బట్టీ, సంస్కృతిని బట్టీ రూపం మారుతుంది తప్ప అంతర్లీనంగా నాటక మూల సూత్రం మాత్రం అందరికీ ఒక్కటే! అందువల్లే నాటకం బహుళాదరణ పొందిన రంగస్థల ప్రక్రియ. ప్రస్తుతమున్న నాటకం కాల క్రమేణా రూపం మార్చుకుంటూ విశ్వజనీయమయ్యింది.

"రంగస్థలం వినోద ప్రదేశమే కాదు, వివిధ సంస్కృతుల్నీ, జాతుల్నీ, మనుషుల్నీ ఒకటిగా కలిపే ప్రక్రియ. దానిక్కావలసింది రంగస్థలం, నాటకాభిమానులూ. అక్కడే మనం ఆనందిస్తాం. దుఃఖంలోకి నెట్టబడతాం, ఆలోచనలకి అంకురార్పణ చేస్తాం, స్ఫూరి చెందుతాం. ఇదీ రంగస్థల మహత్యం." ప్రపంచ రంగస్థల దినోత్సవం అంటే రంగస్థల అనుభవాలని పంచుకోడం కాదు. ఈ సందర్భంగా ప్రాంతీయ నాటక రంగ అనుభవాన్ని ప్రపంచానికి తెలియ చెప్పే రోజు. నాటక ప్రక్రియపై జానపద కళలు విలసిల్లుతున్న రోజులలో, రాజుల పరిపాలనా కాలంలో ప్రజల వినోదం కోసం అత్యధికంగా ఆదరింపబడిన కళ నాటకం. నాటకం... సంగీతం, పాటలు, నృత్యాలతో కూడుకొన్న ప్రక్రియ. యక్షగానానికి రూపాంతరమైన నాటకానికి సూత్రధారుడే ఆయువుపట్టు. ఇందులోని పాత్రలన్నీ తమను తామే పరిచయం చేసుకొంటూ రంగప్రవేశం చేస్తాయి. పదహారవ శతాబ్దంలో ప్రారంభమైన నాటక ప్రక్రియను చిందు భాగవతము యక్షగాన నాటకం, వీధి భాగవతం, బయలాట అనీ పిలుస్తారు. వీధి నాటకాలను ఎక్కువ ప్రచారంలోకి తెచ్చినవారు కూచిపూడి భాగవతులు. కాకతీయుల కాలంలో ప్రదర్శించిన క్రీడాభిరామం కూడా ఒక నాటకమే. తెలుగు నాటకరంగ చరిత్ర, తెలుగులో ఆదికవిగా పేరుగాంచిన నన్నయ్య తన భారత అవతారికలో 'రసాన్విత కావ్యనాటకముల్ పెక్కుజూచితి" అనడాన్ని బట్టి, నన్నయ కాలానికి నాటక ప్రదర్శనలుండేవని అర్థం చేసుకోవచ్చు. తర్వాత తెలుగులో సురభి నాటకాలు, గయోపాఖ్యానం...ఇలా పౌరాణిక, చారిత్రక కథల ఆధారంగా చాలా నాటకాలు రంగస్థలాన్ని ఏలాయి. ప్రాచీన సంస్కృత నాటకం: కాళిదాసు రచించిన "అభిజ్ఞాన శాకుంతలం", "విక్రమోర్వశీయం", "మాళవికాగ్నిమిత్రం", భవభూతి రచించిన నాటకాలు ప్రసిద్ధమైనవి. తొలి తెలుగు నాటకం: ఆధునిక కాలంలో వెలువడిన తొలి తెలుగు నాటకం కోరాడ రామచంద్రశాస్త్రి రచించిన "మంజరీ మధుకరీయము" (1860 ప్రాంతాల్లో). హెన్రిక్ జోహన్ ఇబ్సెన్ . నార్వేజియన్ నాటక రచయిత, రంగస్థల దర్శకుడు మరియు కవి, మరియు ఆధునిక వాస్తవిక నాటక పితామహుడిగా పరిగణించబడ్డాడు. వ్యవహారిక భాషలో మొట్టమొదటిసారి తెలుగులో వచ్చిన నాటకం.కన్యాశుల్కం గురజాడ అప్పారావు రచించిన తెలుగు నాటకం. తెలుగులో తొలి ఆధునిక రచనల్లో ఒకటిగా పేరుపొందింది. కన్యాశుల్కం నాటకం రెండు కూర్పులను రాసి ప్రచురించారు. మొదటి కూర్పు 1897 లో ప్రచురించబడింది. ఈ నాటకం మొట్టమొదటి ప్రదర్శన 1892 ఆగస్టు 13న విజయనగరంలో జగన్నాథ విలాసిన థియేటర్లో ప్రదర్శించడం జరిగింది. అంతకు ముందు 5 సంవత్సరాల క్రితం ఈ రచన జరిగిందని తెలుస్తోంది. అయితే 1909లో ప్రచురించిన రెండవ కూర్పే ప్రస్తుతం అత్యంత ప్రాచుర్యం పొంది, ప్రజాదరణ పొందిన కన్యాశుల్కం. అగ్నిహోత్రావధాన్లు తన చిన్న కుమార్తెకు చిన్నతనంలోనే ధనాశతో కన్యాశుల్కం తీసుకుని ముసలివాడైన లుబ్ధావధాన్లకు రామప్పంతులు మధ్యవర్తిత్వంతో పెళ్ళిచేయ నిశ్చయిస్తారు. తన మేనకోడలికి ఆ అవస్థ తప్పించేందుకు అగ్నిహోత్రుని బావమరిది కరటకశాస్త్రి గుంటూరు శాస్త్రులుగా పేరుమార్చుకుని రామప్పంతులు వద్ద ఉంటున్న సహృదయురాలైన సాని మనిషి మధురవాణి సాయంతో తన శిష్యుడికి ఆడవేషం వేసి లుబ్దావధాన్లుకు పెళ్ళిచేస్తారు. గుంటూరుశాస్త్రి కన్యాశుల్కంతో ముందు, మారువేషంలోని శిష్యుడు నగలు, బట్టలతో తర్వాత పారిపోతారు. మరోవైపు గిరీశం అనే మోసగాడు అగ్నిహోత్రావధాన్లు మొదటి కుమార్తె, విధవరాలు అయిన బుచ్చెమ్మను మాయచేసి లేవదీసుకుని పోతారు. వీటన్నిటితో జరిగిన గలాభాలో లుబ్దావధాన్లు, అగ్నిహోత్రావధాన్లు దావాలు తెస్తారు. నిజాయితీపరుడు, సంఘసంస్కర్త అయిన సౌజన్యరావు పంతులు ఈ సమస్యను పరిష్కరిస్తాడు. మధురవాణి సౌజన్యరావు పంతులుకు గిరీశం నిజస్వరూపం తెలియజేయగా, అతనితో బుచ్చెమ్మ పెళ్ళి తప్పించి శరణాలయానికి పంపడంతో నాటకం ముగుస్తుంది. సాంఘిక దురాచారాలను ఖండిస్తూ అనేక నాటకాలు వెలువడ్డాయి. వాటిలో కాళ్ళకూరి నారాయణరావు రచించిన "చింతామణి", "వరవిక్రయం", "మధుసేవ" సమస్యల ఆలంబనగా వెలసిన నాటకాలు. ఇలా వుండగా సంప్రదాయాల ఆధిక్యాన్ని రూపుమాపడం కోసం రచనలు చేసినవారు త్రిపురనేని రామస్వామి, ముద్దుకృష్ణ, గుడిపాటి వెంకట చలం, ఆమంచర్ల గోపాలరావు మొదలగువారు. ఈ కాలంలో దువ్వూరి రామిరెడ్డి గారి "కుంభరాణా", విశ్వనాథ సత్యనారాయణ వారి "నర్తనశాల" ఉత్తమ విషాద రూపకాలు.

తొమ్మిది దశాబ్దాల క్రితం...

1930 తర్వాత ఆంధ్ర రాష్ట్ర ఉద్యమానికి సంబంధించిన నాటకాలు కూడా వెలిశాయి.అయితే మూర్ హోల్డ్, బెంగాలీలో బాదల్ సర్కార్ నుంచి ఆధునిక తెలుగు నాటక రంగం రంగస్థలం వీడి, వీధినాటకాల ద్వారా తమ ప్రాచుర్యాన్ని నిలబెట్టుకుంది. నందమూరి తారక రామారావు ముఖ్య మంత్రిగా ఉన్న కాలంలో కాస్త రంగస్థల కళాకారులకు కాలనీలు, ప్రదర్శనలకు అవకాశాలు ఉండేవి. రానురాను ఆ శోభక కూడా కరు మరుగయింది. ఏటా నంది నాటకాలు పేరు చెప్పి ఓ పది పదిహేను నాటకాలు వేయించి ప్రభుత్వమూ చేతులు దులిపేసుకుంటుంది. నాటకరంగ అభివృద్ధి బహుమతుల ద్వారా జరగదన్న చిన్నవిషయం ఎందుకు అర్థం కాదో తెలీదు. నాటక ప్రదర్శనకి అన్ని సౌకర్యాలూ, సదుపాయాలతో మంచి థియేటరు కావాలి. కేవలం కళా ప్రదర్శనకే పరిమితమైన థియేటర్లు మనకి లేవు. సంతాప సభకీ, సత్కార సభకీ రవీంద్ర భారతే దిక్కు. రాజధాని నగరమే ఇలా వుంటే విశాఖపట్టణం, వరంగల్లూ, విజయవాడా, తిరుపతి వంటి నగరాల గురించి చెప్పనవసరం లేదు. నాటక రంగాన్ని మరో మెట్టుకి తీసుకెళ్ళాలంటే ప్రభుత్వమే కాదు, నాటక ప్రియులూ నడుం కట్టాలి. ఎక్కడ థియేటర్లు లేవు. కనీసం కళాపోషణకు ప్రభుత్వ సహకారం కూడా లేదు. సినీ పరిశ్రమని అభివృ ద్ధి చేసే క్రమంలో దానిమూలాలను మరిచి పోయి..రంగస్థల అభివృద్ధి ఆలోచనను అటకెక్కించారు. ముఖ్యంగా ప్రదర్శనలని ఆదరించి ప్రేక్షకులూ వారివంతు చేయూత ఇవ్వాలి. ప్రపంచ రంగస్థల పటంలో తెలుగు నాటకానికీ ఒక స్థానం కల్పించాలి. ప్రపంచ రంగస్థల ఉద్దేశ్యం కూడా అదే! ఆ రోజు త్వరలోనే వస్తుందని ఆశిద్దాం.

# వాస్తవిక భావోద్వేగాల కళారూపం

## – నేడు ప్రపంచ నాటక దినోత్సవం





''ప్రపంచమొక రంగస్థలం.. మనమంతా పాత్రధారులం" అన్న షేక్స్పియర్ మాటలు నాటక ప్రాధాన్యతను చాటిచెబుతాయి. నాటకం కేవలం వినోదం మాత్రమే కాదు, అది జీవితానికి అద్దం పడుతుంది. మనిషిలోని భావోద్వేగాలను, సామాజిక పరిస్థితులను కళ్లకు కట్టినట్లు చూపే అద్భుత కళారూపం నాటకం. నాటకం అంటే కేవలం నటన కాదు, జీవితంలో దాగి ఉన్న నిజాలను వేదికపై ఆవిష్కరించడం. నేడు ప్రపంచ నాటక దినోత్సవం. ఈ సందర్భంగా నాటక రంగ విశిష్టతను, చరిత్రను మరియు తెలుగు నాటక ప్రస్థానాన్ని స్మరించుకుందాం.

**నేపథ్యం, చరిత్ర :**

అంతర్జాతీయ నాటక సంస్థ 1962లో ప్రపంచ నాటక దినోత్సవాన్ని ప్రారంభించింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా నాటక ప్రియులు ఈ వేడుకను జరుపుకుంటారు. 'నాటకం మరియు శాంతి సంస్కృతి' అనే నినాదంతో అంతర్జాతీయ సందేశాన్ని ప్రచారం చేయడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యం. 1962లో మొదటి అంతర్జాతీయ సందేశాన్ని ఫ్రాన్స్‌కు చెందిన జీన్ కాక్టో అందించారు.

**భారతీయ నాటక రంగం – ప్రాచీన వైభవం**

భారతీయ నాటక కళకు వేల ఏళ్ల చరిత్ర ఉంది. ఋగ్వేద కాలం నుండే నాటక లక్షణాలు ఉన్నట్లు ఆధారాలున్నాయి. ప్రాచీన భారతీయ సాహిత్యంలో మహాకవి కాళిదాసు రచించిన "అభిజ్ఞాన శాకుంతలం" మొట్టమొదటి మరియు అత్యంత ప్రసిద్ధ నాటకంగా గుర్తింపు పొందింది. ఆ తర్వాత భవభూతి వంటి కవులు ఈ కళను మరింత సుసంపన్నం చేశారు.

**తెలుగు నాటక ప్రస్థానం :**

తెలుగు నాటక చరిత్ర అత్యంత ప్రాచీనమైనది. ఆదికవి నన్నయ్య తన భారత అవతారికలో "రసాన్విత కావ్యనాటకముల్ పెక్కుజూచితి" అని పేర్కొనడం ద్వారా వెయ్యేళ్ల క్రితమే తెలుగు నేలపై నాటక ప్రదర్శనలు ఉండేవని అర్థమవుతోంది.

జానపద రూపాలు: యక్షగానం, చిందు భాగవతం, వీధి భాగవతం, బయలాట వంటి రూపాల్లో నాటకం ప్రజలకు చేరువైంది. కూచిపూడి భాగవతులు వీధి నాటకాలను విశేష ప్రచారంలోకి తెచ్చారు.



సురభి నాటకాలు: పౌరాణిక, చారిత్రక కథలతో సురభి నాటక సమాజాలు తెలుగు నాటక రంగాన్ని ఏలాయి.

ఆధునిక నాటకం – సామాజిక విప్లవం1860 ప్రాంతంలో కోరాడ రామచంద్రశాస్త్రి రచించిన "మంజరీ మధుకరీయము" తొలి తెలుగు నాటకంగా చరిత్రకెక్కింది. అయితే, తెలుగు నాటక రంగంలో ఒక పెనుమార్పు తెచ్చిన రచన గురజాడ అప్పారావు "కన్యాశుల్కం".

**కన్యాశుల్కం విశిష్టత:**

1892 ఆగస్టు 13న విజయనగరంలో మొదటిసారి ప్రదర్శించబడిన ఈ నాటకం, వ్యవహారిక భాషలో వచ్చిన తొలి గొప్ప సామాజిక నాటకం. గిరీశం, మధురవాణి, అగ్నిహోత్రావధాన్లు వంటి పాత్రల ద్వారా నాటి సమాజంలోని కన్యాశుల్కం, బాల్య వివాహాలు వంటి దురాచారాలను గురజాడ ఎండగట్టారు.

**సాంఘిక స్పృహ – సంస్కరణలు**

కాలక్రమేణా నాటకం ఒక శక్తివంతమైన సామాజిక ఆయుధంగా మారింది. కాళ్ళకూరి నారాయణరావు: చింతామణి, వరవిక్రయం, మధుసేవ నాటకాల ద్వారా సామాజిక సమస్యలపై పోరాడారు.

**అభ్యుదయ రచయితలు:** త్రిపురనేని రామస్వామి, ముద్దుకృష్ణ, చలం వంటి వారు సంప్రదాయాల ఆధిక్యాన్ని ప్రశ్నించారు.

**విషాద రూపకాలు:** విశ్వనాథ సత్యనారాయణ గారి 'నర్తనశాల', దువ్వూరి రామిరెడ్డి 'కుంభరాణా' ఉత్తమ విషాద నాటకాలుగా నిలిచాయి.

**ఆధునిక పోకడలు**

ఆధునిక నాటక పితామహుడిగా పిలవబడే హెన్రిక్ ఇబ్సెన్ ప్రభావం ప్రపంచ నాటక రంగంపై ఎంతో ఉంది. బెంగాలీలో బాదల్ సర్కార్ వంటి వారి స్ఫూర్తితో ఆధునిక తెలుగు నాటకం వీధి నాటకాల ద్వారా ప్రజల్లోకి చొచ్చుకుపోయింది. 1930 తర్వాత ఆంధ్ర రాష్ట్ర ఉద్యమానికి కూడా నాటక రంగం ఊపిరి పోసింది. నేటి డిజిటల్ యుగంలో వినోద సాధనాలు ఎన్ని వచ్చినా, ప్రత్యక్షంగా ప్రేక్షకుల ముందు ప్రదర్శించే నాటకానికి ఉన్న ఆదరణ, ఆ అనుభూతి అద్వితీయం. నాటక రంగాన్ని కాపాడుకోవడం అంటే మన సంస్కృతిని, సామాజిక చైతన్యాన్ని కాపాడుకోవడమే.

**ఎం.విజయభాస్కర్..**
**మనసులో మాట ..విజయనగరం**





మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

తెలంగాణ

హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం

శుక్రవారం 27 మార్చ్ 2026




# జీఎస్టీ సవరణ బిల్లుకు అసెంబ్లీ పచ్చజెండా!

**అధికారుల హోదాల పునర్వ్యవస్థీకరణకు సర్కార్ నిర్ణయం**

**పాలనా సౌలభ్యం కోసమే మార్పులన్న మంత్రి జూపల్లి**

**హైదరాబాద్, మార్చి 26 (మనసులో మాట):**

తెలంగాణ శాసనసభలో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) చట్ట సవరణ బిల్లుకు ఆమోదం లభించింది. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లుపై విస్తృత చర్చ జరిగిన అనంతరం.. సభ ఏకగ్రీవంగా దీనిని ఆమోదించింది. ప్రధానంగా పన్నుల విభాగంలోని ఉన్నతాధికారుల హోదాలను పునర్వ్యవస్థీకరించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ మార్పులను తీసుకువచ్చింది.

### హోదాల్లో కీలక మార్పులు

ప్రస్తుతం ఉన్న 'సేల్స్ టాక్స్ కమిషనర్' పోస్టు పేరును ఇకపై 'చీఫ్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్'గా మార్చారు. అలాగే అదనపు కమిషనర్ (గ్రేడ్-1) హోదాను 'స్టేట్ టాక్స్ కమిషనర్'గా మారుస్తూ చట్ట సవరణ చేశారు. కేంద్ర ప్రభుత్వం.. ఇతర రాష్ట్రాలలోని ఉన్నతాధికారుల హోదాలతో తెలంగాణ అధికారుల హోదాలను సమన్వయం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

### ఆర్థిక భారం ఉండదు

ఈ బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఈ మార్పుల వల్ల రాష్ట్రానికి ఎలాంటి ఆర్థిక భారం గానీ.. నష్టం గానీ ఉండదని స్పష్టం చేశారు. కేవలం పరిపాలనాపరమైన సౌలభ్యం.. మెరుగైన సంప్రదింపులు.. సమన్వయం కోసమే ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అధికారుల హోదాల్లో మార్పులు చేయడం ద్వారా జీఎస్టీ అమలులో ఎదురయ్యే సాంకేతిక పరమైన ఇబ్బందులను సులభంగా అధిగమించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. మంత్రి వివరణతో సంతృప్తి చెందిన సభ.. చివరగా బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# మార్కాపురం బస్సు ప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

**ఏపీ అధికారులతో సమన్వయం చేయాలని సీఎస్ కు ఆదేశం**

**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం**





**హైదరాబాద్, మార్చి 26 (మనసులో మాట):** మార్కాపురం వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిర్మల్ నుంచి నెల్లూరు వెళ్తున్న బస్సు టిప్పర్‌ను ఢీకొన్న ఘటనలో పలువురు మృతి చెందడం.. మరికొందరు తీవ్రంగా గాయపడటంపై ఆయన విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

### ఏపీ అధికారులతో సీఎస్ చర్చలు

ప్రమాద బాధితుల వివరాలు తెలుసుకోవాలని ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ అధికారులతో సంప్రదింపులు జరిపి పూర్తి సమాచారం సేకరించాలని సూచించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలని కోరారు. సీఎం ఆదేశాల మేరకు సీఎస్ రామకృష్ణారావు ఏపీ సీఎస్‌తో మాట్లాడి సహాయక చర్యలపై చర్చించారు.

### మంత్రి పొంగులేటి విచారం

ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం జిల్లా పరకాల క్వారీ సమీపంలో జరిగిన ఈ ప్రమాదం అత్యంత బాధాకరమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. బస్సు అగ్నికి ఆహుతి కావడంతో ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చేకూరాలని ప్రార్థించారు. గాయపడిన వారికి అత్యవసర వైద్యం అందించేందుకు ఏపీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పేదల వైద్యమే పరమావధి

**గడిచిన 27 నెలల్లో రూ.4,500 కోట్ల ఖర్చు**

**1.15 కోట్ల కుటుంబాలకు 'ఇందిరమ్మ బీమా'**

- రూ.10 లక్షలకు పెరిగిన ఆరోగ్యశ్రీ పరిమితి
- కొత్తగా 10 వేల సూపర్ స్పెషాలిటీ పడకలు
- ఆసుపత్రుల నిర్వహణకు ప్రత్యేక విభాగం
- గత ప్రభుత్వ బకాయిల చెల్లింపు
- సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 26 (మనసులో మాట):**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ విద్య.. వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. బుధవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన జోక్యం చేసుకుని పేదల సంక్షేమంపై తన చిత్తశుద్ధిని చాటారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుంటూనే నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించడానికి మరిన్ని నిధులు సమకూరుస్తామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన 27 నెలల కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2046 కోట్లు.. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 2,400 కోట్లు కలిపి మొత్తం 4,500 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు గణాంకాలతో వివరించారు.

### గత బకాయిలు తీరుస్తూనే పెంపు

గత ప్రభుత్వం తమపై బకాయిల భారాన్ని మోపిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ కింద వారసత్వంగా వచ్చిన 600 కోట్ల రూపాయల బకాయిలను మోస్తూనే.. పేదల కోసం చికిత్స పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచామన్నారు. గతంలో నెలకు సగటున 52 కోట్లు ఖర్చు చేస్తే.. ప్రస్తుతం తమ ప్రభుత్వం 89 కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు 2,408 కోట్ల రూపాయల ఆరోగ్యశ్రీ నిధులను ప్రభుత్వ.. ప్రైవేట్ ఆసుపత్రులకు చెల్లించామని వివరించారు.

### ఇందిరమ్మ బీమా.. 10 వేల పడకలు

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సామాజిక ఆర్థిక సర్వే లెక్కల ప్రకారం 1.15 కోట్ల కుటుంబాలకు 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని అమలు చేయబోతున్నట్లు సీఎం ప్రకటించారు. పేదల్లో ధీమా కల్పించడమే దీని లక్ష్యమన్నారు. అలాగే నిమ్స్.. టిమ్స్.. ఉస్మానియా వంటి ఆసుపత్రుల ద్వారా రాష్ట్రంలో కొత్తగా 10 వేల అత్యాధునిక పడకల సామర్థ్యాన్ని అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. ఉస్మానియా ఆసుపత్రిని 3 వేల కోట్లతో కొత్తగా నిర్మిస్తున్నామని.. పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

### వైద్య రంగంలో సంస్కరణలు

వైద్యులు కేవలం చికిత్సపైనే దృష్టి సారించేలా ఆసుపత్రుల నిర్వహణ విధానంలో మార్పులు తెస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అడ్మినిస్ట్రేషన్ బాధ్యతల కోసం ప్రత్యేక అధికారులను నియమిస్తామన్నారు. విదేశాల్లో ఉన్న నిపుణులైన వైద్యులు రాష్ట్రంలోని పేదలకు ఉచిత సేవలు అందించేలా ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా ఒక వేదికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి విద్య.. వైద్యం రెండు కళ్లని.. రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# దావోస్ పెట్టుబడులపై 'శ్వేతపత్రం' సిద్ధం



- రాష్ట్రానికి రూ. 2.19 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు
- విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, మార్చి 26 (మనసులో మాట):** దావోస్ పర్యటనలో కుదుర్చుకున్న పెట్టుబడులు.. ఒప్పందాలపై శాసనసభలో విపక్ష సభ్యులు చేసిన విమర్శలను మంత్రి శ్రీధర్ బాబు ఘాటుగా తిప్పికొట్టారు. ఈ పర్యటనల ద్వారా తెలంగాణకు మొత్తం 2.19 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. ప్రభుత్వం మొత్తం 44 ఎంఓయూలు కుదుర్చుకుందని.. ఈ ఒప్పందాల అన్నింటిపై శ్వేతపత్రం విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

### వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు

ఈ భారీ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో సుమారు 68,150 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి వివరించారు. కేవలం 2024 దావోస్ పర్యటనలోనే 18 ఒప్పందాలు జరిగాయని.. వాటి ద్వారా 40,232 కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని తెలియజేశారు. పరిశ్రమల ఏర్పాటు వల్ల రాష్ట్రానికి బహుళ ప్రయోజనాలతో పాటు స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి దొరుకుతుందని ధీమా వ్యక్తం చేశారు. సుమారు 81,800 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టే ఆరు కంపెనీలకు ఇప్పటికే భూముల కేటాయింపు ప్రక్రియ పూర్తయిందని శ్రీధర్ బాబు వెల్లడించారు. దీని ద్వారా ప్రభుత్వానికి 1,540 కోట్ల రూపాయల ఆదాయం సమకూరిందని పేర్కొన్నారు. మరో మూడు కంపెనీలు 30 వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని.. వాటికి అవసరమైన భూములను గుర్తించే పనులు జరుగుతున్నాయని వివరించారు.

### నిజామాబాద్ ఐటీ టవర్ పురోగతి


నిజామాబాద్ ఐటీ టవర్ కార్యకలాపాలపై కూడా మంత్రి సభలో స్పష్టతనిచ్చారు. అక్కడ ప్రస్తుతం 11 కంపెనీలు తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. మొత్తం 681 సీట్ల సామర్థ్యంతో నిర్మించిన ఈ టవర్‌లో ప్రస్తుతం 276 మంది ఉద్యోగులు విధుల్లో ఉన్నారని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ద్వితీయ శ్రేణి నగరాల్లో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# ఆరోగ్యశ్రీపై అసత్యాలు

**మైక్ కట్ చేసి గొంతు నొక్కే ప్రయత్నం..**

**ఖర్చుల పెంపు సహజం.. ఘనతేమీ లేదు : హరీష్ రావు**

**ఆసుపత్రుల నిర్మాణంలో జాప్యంపై విమర్శలు**



**హైదరాబాద్, మార్చి 26 (మనసులో మాట):** రాష్ట్రంలో ఆరోగ్య రంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలను మాజీ మంత్రి.. ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా తప్పుబట్టారు. అసెంబ్లీలో వాస్తవాలు చెప్పనీయకుండా ప్రభుత్వం తన మైక్ కట్ చేసిందని మండిపడ్డారు. ప్రజలకు నిజాలు తెలియకుండా అడ్డుకోవడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ ఖర్చులపై ప్రభుత్వం చెబుతున్న లెక్కల్లో కొత్తదనం లేదని హరీష్ రావు విమర్శించారు. 2014 జూన్ 2 నాటికి ఆరోగ్యశ్రీ కోసం నెలకు 32 కోట్ల రూపాయలు ఖర్చయ్యేవని.. 2023 నాటికి అది 68 కోట్లకు చేరిందని గుర్తు చేశారు. జనాభా పెరుగుదల.. వైద్య ఖర్చుల పెరుగుదల వల్ల ఇప్పుడు ఆ మొత్తం పెరగడం సహజమని పేర్కొన్నారు. ఇందులో కాంగ్రెస్ సాధించిన ఘనత ఏమీ లేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో మొదలైన ఆసుపత్రుల నిర్మాణాలను ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆరోపించారు.

### వైద్య సేవలపై నిర్లక్ష్యం

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు అండగా ఉండేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ ఆదాయం నుంచి వాటా పెంచిందని హరీష్ రావు వివరించారు. ఆసుపత్రుల పనులు పూర్తి చేసి ఉంటే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేవని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉంటే ఆ ఆసుపత్రులన్నీ పూర్తయ్యేవని స్పష్టం చేశారు.

# భాగ్యనగరంలో శోభాయాత్రకు సర్వం సిద్ధం!

- రామయ్య ఊరేగింపుకు భారీగా ఏర్పాట్లు
- నిరంతర నిఘా.. కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు

**హైదరాబాద్, మార్చి 26 (మనసులో మాట):**

శ్రీరామనవమి శోభాయాత్రను పురస్కరించుకుని భాగ్యనగరంలో శుక్రవారం భారీ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. సీతారాంబాగ్ దేవాలయం నుంచి కోఠిలోని హనుమాన్ వ్యాయామశాల వరకు ఈ యాత్ర సాగనుంది. ఈ ప్రధాన మార్గంలో వాహనాల రాకపోకలకు అనుమతి ఉండదు. యాత్ర ప్రశాంతంగా సాగేందుకు అడుగడుగునా సీసీ కెమెరాల నిఘాతో పాటు వేలాది మంది పోలీసులతో భద్రతను పటిష్టం చేశారు.

### ట్రాఫిక్ మళ్లింపు వివరాలు

శోభాయాత్ర సాగే సమయంలో వాహనాలను ఇతర మార్గాల్లోకి మళ్లించనున్నారు. సీతారాంబాగ్.. బోయిగూడ కమాన్ నుంచి మల్లేపల్లి చౌరస్తా వైపు ట్రాఫిక్ మళ్లిస్తారు. మంగళ్‌హాట్.. గాంధీ విగ్రహం.. పురానాపూల్.. జుమేరాత్ బజార్ నుంచి వచ్చే వాహనాలను టక్కర్‌వాడీ జంక్షన్ వైపు పంపిస్తారు. ఎంజే బ్రిడ్జ్.. బేగంబజార్.. అఫ్జల్‌గంజ్.. సిటీ కాలేజీ వైపు వెళ్లే వాహనాలు జుమేరాత్ బజార్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. అబిడ్స్ ప్రధాన తపాలా కార్యాలయం.. సుల్తాన్ బజార్.. కోఠి ప్రధాన రోడ్ల వద్ద రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నారు.

### భక్తులకు పోలీసుల విన్నపం

బేగంబజార్.. అఫ్జల్‌గంజ్.. ఎంజే మార్కెట్.. కోఠి.. కాచిగూడ ప్రాంతాల్లో భారీగా రద్దీ ఉండే అవకాశం ఉంది. ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని.. పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.



శోభాయాత్రను అత్యంత వైభవంగా.. ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సిద్ధమయ్యాయి. 2010లో ప్రారంభమైన ఈ యాత్ర దేశవ్యాప్త గుర్తింపు పొందిందని.. భక్తులు క్రమశిక్షణతో వేడుకలను జరుపుకోవాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ సూచించారు.

# గద్దర్ సతీమణి విమలకు డిప్యూటీ సీఎం పరామర్శ

**నిమ్స్‌లో అందుతున్న వైద్యంపై ఆరా**

**మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పరామర్శ**

**మెరుగైన చికిత్స అందించాలని అధికారులకు ఆదేశం**



**హైదరాబాద్, మార్చి 26 (మనసులో మాట):** దివంగత ప్రజా గాయకుడు గద్దర్ సతీమణి విమల గాల్ బ్లాడర్ సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి గురువారం ఆసుపత్రిని సందర్శించారు. చికిత్స పొందుతున్న విమలను పరామర్శించి ఆమెకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విమలమ్మకు అందుతున్న వైద్య సేవలపై నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్పతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చర్చించారు. గాల్ బ్లాడర్ సమస్య తీవ్రత.. ప్రస్తుతం అందిస్తున్న చికిత్స వివరాలను ఆరా తీశారు. ప్రభుత్వం తరఫున ఆమెకు అత్యుత్తమ వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. విమలమ్మ త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు.. ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బడుగుల ఆశాజ్యోతి.. ధర్మభిక్షం!

**గీత కార్మికుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం**

**హయత్‌నగర్‌లో ఘనంగా 15వ వర్ధంతి వేడుకలు**



**ఎల్బీనగర్, మార్చి 26 (మనసులో మాట):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి.. నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 15వ వర్ధంతి వేడుకలు హయత్‌నగర్‌లోని సీపీఐ మండల కార్యాలయంలో ఘనంగా జరిగాయి. మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ సామిడి శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం.. కార్మికుల హక్కుల కోసం ధర్మభిక్షం చేసిన నిస్వార్థ సేవలను స్మరించుకున్నారు. వెనుకబడిన.. దళిత.. గిరిజన వర్గాల విద్యార్థులు చదువుకోవాలనే గొప్ప సంకల్పంతో 1951లోనే ఆయన నల్లగొండలో తొలి హాస్టల్ నిర్మించారని కొనియాడారు. ఎంతో మంది జీవితాల్లో విద్యాకాంతులు నింపిన గొప్ప దార్శనికుడు ఆయనేనని గుర్తు చేశారు.

**గీత కార్మికుల కోసం పోరాటం**

గీత కార్మికుల హక్కుల సాధన కోసం 'గీత పనివారల సంఘం' ఏర్పాటు చేసి.. వారి అభ్యున్నతికి.. ఆత్మగౌరవానికి అహర్నిశలు పోరాడిన మహనీయుడు ధర్మభిక్షం అని శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన చూపిన పోరాట మార్గంలోనే కమ్యూనిస్టులు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి.. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బొంగు అరుణ్ కుమార్ గౌడ్.. మండల సహాయ కార్యదర్శులు కర్నె సుజాత.. మర్రి శోభన్.. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మండల కార్యదర్శి సరిత.. గిరిజన సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి జైపాల్.. నాయకులు శ్రీను.. సోమన్న.. అంజయ్య.. కార్యకర్తలు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# బోర్లను రిపేరు చేయించండి!

**చేతిపంపులను అందుబాటులోకి తేవాలని సీపీఐ వినతి**



**ఎల్బీనగర్, మార్చి 26 (మనసులో మాట):**

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు.. సరూర్నగర్ మండల కార్యదర్శి బాతరాజు నర్సింహ.. జిల్లా సమితి సభ్యులు రామావత్ సక్రు నాయక్ నేతృత్వంలో అధికారులను కలిశారు. సరూర్నగర్ మండల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మౌనికకు తాగునీటి సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాతరాజు నర్సింహ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ నగర్ చివరి బస్టాప్ వద్ద ఉన్న నల్ల పోచమ్మ గుడి ఆవరణలోని చేతి పంపు.. రెండో దశలోని బోర్లను వెంటనే బాగు చేయాలని కోరారు. ఎండాకాలం కావడంతో ప్రజలకు నీటి అవసరం పెరుగుతుందని.. వీటిని మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వేసవిలో నల్లాల ద్వారా నీరు సక్రమంగా రాని పక్షంలో ప్రజలు ఈ చేతిపంపులపైనే ఆధారపడతారని గుర్తు చేశారు. బస్తీల్లోని ఇలాంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని.. బోర్ల మరమ్మతు పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి అధికారులు స్పందించాలని కోరారు.

# ఎంఎంటీఎస్‌కు మహర్దశ..

- సర్వీసులు పెంచాలని సీఎం ఆదేశం!
- కార్యాలయ సమయాల్లో రైళ్ల సంఖ్య పెంపు.. సమయపాలన తప్పనిసరి
- స్టేషన్లకు మినీ బస్సులు.. ప్రయాణికులకు మెరుగైన వసతులు



**హైదరాబాద్, మార్చి 26 (మనసులో మాట):** హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శాసనమండలి హాల్‌లో ఎంఎంటీఎస్ సేవలపై గురువారం ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. కార్యాలయాల సమయాల్లో ఎంఎంటీఎస్‌ల సంఖ్యను పెంచడంతో పాటు.. ఖచ్చితమైన సమయ పాలన పాటిస్తూ సర్వీసులను నడపాలని అధికారులను ఆదేశించారు. నగరవాసులకు ప్రయాణం సులభతరం చేసేలా రైల్వే వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ఎంఎంటీఎస్ రైళ్లలో ప్రయాణికుల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పట్టడంపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఎంఎంటీఎస్ స్టేషన్లు లోపలికి ఉండటం.. అక్కడికి ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు వీలు లేకపోవడమే ప్రధాన అడ్డంకిగా గుర్తించారు. ఈ సమస్యను అధిగమించేందుకు స్టేషన్ల వరకు రాకపోకలు సాగించేలా ప్రత్యేకంగా మినీ బస్సులను నడిపే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. స్టేషన్లలో ప్రయాణికులకు అవసరమైన అన్ని రకాల వసతులను కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నాణ్యమైన సౌకర్యాలు ఉన్నప్పుడే ప్రజలు ఎంఎంటీఎస్ వైపు మొగ్గు చూపుతారని అభిప్రాయపడ్డారు. రైల్వే శాఖ తన స్వయం ఆదాయ వనరులను పెంచుకునేందుకు ప్రయత్నించాలని సూచించారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీని పెంచడం.. ప్రయాణికుల సంఖ్యను పెంచడానికి ఉన్న అవకాశాలపై సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కీలక సమావేశంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు.. ప్రభుత్వ ఉన్నతాధికారులు.. దక్షిణ మధ్య రైల్వే అధికారులు పాల్గొన్నారు. నగర రవాణా వ్యవస్థలో ఎంఎంటీఎస్ పాత్రను మరింత క్రియాశీలం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వీరు సుదీర్ఘంగా చర్చించారు.

# హార్వర్డ్ ఏఐ సదస్సులో సీఎం రేవంత్ కీలక ప్రసంగం!

- హార్వర్డ్ కెన్నడీ స్కూల్‌లో కృత్రిమ మేధపై తొలి సింపోజియం
- బడ్జెట్ సమావేశాల దృష్ట్యా వర్చువల్‌గా హాజరుకానున్న ముఖ్యమంత్రి
- ప్రపంచ స్థాయి నిపుణులతో కలిసి ఏఐ భవిష్యత్తుపై చర్చ



**హైదరాబాద్, మార్చి 26 (మనసులో మాట):** అమెరికాలోని ప్రతిష్టాత్మక హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన హెచ్ కే ఎస్ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ విభాగం తొలిసారిగా నిర్వహిస్తున్న కృత్రిమ మేధ (ఏఐ) సింపోజియంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. మార్చి 27న (శుక్రవారం) జరిగే ఈ అంతర్జాతీయ సదస్సులో ప్రభుత్వ.. పరిశ్రమ.. విద్యా రంగాలకు చెందిన ప్రముఖులు ప్రపంచవ్యాప్తంగా మారుతున్న ఏఐ పరిస్థితులపై చర్చించనున్నారు. హార్వర్డ్ పూర్వ విద్యార్థి అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఈ సదస్సులో కీనోట్ ప్రసంగం చేయాల్సిందిగా యాజమాన్యం ఆహ్వానించింది.

**వర్చువల్‌గా ప్రసంగం**

ప్రస్తుతం తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలోని బోస్టన్ నగరానికి వెళ్లడం లేదు. దీనికి బదులుగా ప్రత్యేక ఏర్పాటు ద్వారా ఇక్కడి నుంచే వర్చువల్ పద్ధతిలో ఆయన ప్రసంగించనున్నారు. హార్వర్డ్ కెన్నడీ స్కూల్ ఫ్యాకల్టీ డీన్ జెరెమీ వీన్ స్టెయిన్ ప్రారంభోపన్యాసంతో ఈ సదస్సు మొదలవుతుంది. బిజినెస్ అండ్ గవర్నమెంట్ పీఐసీ.. ఏఐ అండ్ టెక్ పాలసీ కాకస్ వంటి ప్రముఖ సంస్థల సహకారంతో హార్వర్డ్ క్యాంపస్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

**ఏఐ భవిష్యత్తుపై లోతైన చర్చ**

ఈ సదస్సులో పాలన.. ఆర్థిక పోటీతత్వం.. భౌగోళిక రాజకీయాలు.. మానవ వనరులపై కృత్రిమ మేధ ప్రభావం వంటి కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి. వీటితో పాటు ఏజీఐ దిశగా పరుగు.. వర్ధమాన దేశాల్లో ఏఐ.. కంప్యూట్ భౌగోళిక రాజకీయాలు.. విద్య.. ఉపాధి భవిష్యత్తు వంటి అంశాలపై ప్యానల్ చర్చలు నిర్వహించనున్నారు.

**ప్రపంచ స్థాయి నిపుణుల భాగస్వామ్యం**

ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన మేధావులు పాల్గొంటున్నారు. ఎక్స్ ప్రైజ్ సీఈఓ అనూషే అన్సారీ.. ప్రపంచ బ్యాంకు ప్రతినిధి ఇల్లంగో పచ్చముత్తు.. హార్వర్డ్ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ కు చెందిన ఫాతిమా సుమార్.. బ్రూకింగ్స్ ఇన్‌స్టిట్యూషన్‌కు చెందిన లాండ్రీ సిగ్నే వంటి ప్రముఖులు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. ప్రపంచం గర్వించదగ్గ మేధావుల మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

# భద్రాచలానికి మహర్దశ..

**586 కోట్లతో రామాలయ అభివృద్ధి!**

**తొలి దశలో 351 కోట్లతో పనుల ప్రారంభం**

**నేడు సీతారాముల కల్యాణానికి సీఎం రేవంత్ రెడ్డి రాక**

**ముత్యాల తలంబ్రాలు.. పట్టువస్త్రాల సమర్పణ**

**ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**భద్రాచలం, మార్చి 26 (మనసులో మాట):** శ్రీరాముడు నడయాడిన భద్రాచల పుణ్యక్షేత్రం అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీగా నిధులు మంజూరు చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొత్తం 586 కోట్ల రూపాయలతో రామాలయంతో పాటు భద్రాచలం పట్టణాన్ని మూడు దశల్లో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మొదటి దశలో 351 కోట్ల రూపాయలతో చేపట్టే పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా శంకుస్థాపన చేస్తారని వివరించారు. శుక్రవారం శ్రీరామనవమి పురస్కరించుకుని భద్రాచలంలోని మిథిలా కళ్యాణ మండపంలో జరిగే స్వామివారి కల్యాణ వేడుకల ఏర్పాట్లను మంత్రి గురువారం పరిశీలించారు.



**ముఖ్యమంత్రి పర్యటన ఖరారు**

సీతారామచంద్రస్వామి దంపతులకు ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు.. పట్టువస్త్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్పించనున్నారని మంత్రి తుమ్మల తెలిపారు. ఇందుకోసం శుక్రవారం భద్రాచలానికి వస్తున్న ముఖ్యమంత్రికి ప్రజల తరఫున ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదారులు.. రైల్వే కనెక్టివిటీ.. ఎయిర్‌పోర్టు ఏర్పాటు దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయని పేర్కొన్నారు.

**వచ్చే ఏడాది పుష్కరాల ఏర్పాట్లు**

పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరిలో నావిగేషన్ సిస్టమ్ ఏర్పాటుకు అవకాశం ఉందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే పనులు మొదలుపెట్టినట్లు చెప్పారు. కల్యాణం వీక్షించే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. ఏర్పాట్లపై దేవాలయ అధికారులు.. సిబ్బందికి మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు.



# ధర్మభిక్షం పోరాటస్ఫూర్తి యువతకు ఆదర్శం!

**సాయుధ పోరాట యోధుడి 15వ వర్ధంతి వేడుకలు**

**పేదల పక్షపాతి ఆశయ సాధనకు కమ్యూనిస్టుల పిలుపు**

**ఎల్బీనగర్, మార్చి 26 (మనసులో మాట):** భారత కమ్యూనిస్టు పార్టీ సరూర్నగర్ మండల కార్యాలయమైన ధర్మభిక్షం భవన్‌లో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు.. నల్లగొండ మాజీ ఎంపీ కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 15వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నర్సింహ.. సీపీఐ నాయకులు మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

**అలుపెరగని ప్రజా పోరాటాల ధీశాలి**

ఈ సందర్భంగా బాతరాజు నర్సింహ మాట్లాడుతూ.. పేదల కోసం అలుపెరగని పోరాటం చేసిన మహానుభావుడు ధర్మభిక్షం అని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన సాగించిన ఉద్యమ ప్రస్థానం.. పోరాటస్ఫూర్తి నేటి యువతీ యువకులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఎండి మహబూబ్.. రామావత్ సక్రు నాయక్.. ఎన్టీఆర్ నగర్ శాఖ కార్యదర్శి మహమ్మద్ ఇస్మాయిల్.. ఇస్తారి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# చిన్నారుల భవిష్యత్తుకు భరోసా

- అంగన్‌వాడీల్లో 'పోషణ సఖి' నియామకంపై ఆలోచన
- తొలుత 29 పాఠశాలల్లో ప్రయోగాత్మక అమలు
- సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్, మార్చి 26 (మనసులో మాట):** రాష్ట్రంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య.. పోషకాహారం అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్ గురువారం రాష్ట్ర శాసనమండలి హాల్‌లో ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ భేటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. మంత్రి సీతక్క.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు.. ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణలో పదేళ్లలోపు పిల్లల్లో పోషకాహార లోపం.. విద్యా సామర్థ్యాల స్థితిగతులపై రూపొందించిన నివేదికలను కార్తీక్ మురళీధరన్ ఈ సందర్భంగా సీఎం దృష్టికి తెచ్చారు.

### పోషకాహార లోపంపై హెచ్చరిక

చిన్న వయసులో పోషకాహార లోపం ఉంటే భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని మురళీధరన్ వివరించారు. ప్రాథమిక స్థాయిలో సరైన బోధన అందకపోతే విద్యార్థులు మానసిక వేదనకు గురవుతారని.. వీటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన సూచించారు. వీటిపై తాము ఇప్పటికే ప్రత్యేక శ్రద్ధ పెట్టామని ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం అందించేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్లు వెల్లడించారు.

### పోషణ సఖి నియామకం

అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు.. ఆయాలతో పాటు పోషకాహార పంపిణీని పర్యవేక్షించేందుకు అదనంగా మరొకరిని నియమించాలని మురళీధరన్ సూచించారు. దీనిపై స్పందించిన అధికారులు.. 'పోషణ సఖి' పేరుతో అదనపు నియామకాలు చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రతిపాదనను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

### పైలట్ ప్రాజెక్టుగా అమలు

మురళీధరన్ సూచించిన అంశాలను కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలోని 29 స్కూల్ కాంప్లెక్స్‌లలో ప్రయోగాత్మకంగా అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఆర్థికవేత్తతో సమన్వయం చేసుకుంటూ ఈ అంశంపై సమగ్ర నివేదిక రూపొందించి త్వరగా సమర్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# పాత్రికేయులు ఉద్యోగులు కారు.. ప్రజాస్వామ్య రక్షకులు!

- అసెంబ్లీలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- వృద్ధాప్యంలో ఆసరాగా ఉండేలా పింఛను ఇవ్వాలి
- ఆరోగ్య కార్డులు.. జీవిత బీమాతో భద్రత కల్పించాలి
- విలేకరుల సంక్షేమంపై ప్రభుత్వానికి కీలక సూచనలు

**హైదరాబాద్, మార్చి 26 (మనసులో మాట):**

క్షేత్ర స్థాయిలో ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న పాత్రికేయులు వృద్ధాప్యంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆయన విలేకరుల సంక్షేమంపై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే విలేకరులకు కూడా కనీస పింఛను వ్యవస్థను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### ఆరోగ్య భద్రత అవసరం

పాత్రికేయులు నిత్యం ఎన్నో ప్రమాదకర పరిస్థితుల మధ్య విధులు నిర్వర్తిస్తుంటారని సభకు గుర్తు చేశారు. వారికి.. వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా లేదా రాయితీతో కూడిన ఆరోగ్య బీమా సౌకర్యంతో పాటు ఆరోగ్య కార్డులు అందజేయాలని ప్రభుత్వానికి సూచించారు.

### సామాజిక భద్రత కరవు

పాత్రికేయులకు భవిష్య నిధి.. జీవిత బీమా తదితర సామాజిక భద్రతా పథకాలు సరైన విధంగా అమలు కావడం లేదని కూనంనేని విమర్శించారు. ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రత్యేకంగా పత్రికా రంగ కార్మికుల సంక్షేమ పథకాన్ని తీసుకురావాలని కోరారు. వారికి కనీస జీవన భద్రత కల్పించడం ప్రభుత్వ కనీస బాధ్యత అని బలంగా వ్యక్తం చేశారు.

### ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం

వార్తా మాధ్యమాలను ప్రజాస్వామ్యానికి నాలుగో



స్తంభంగా ఆయన అభివర్ణించారు. సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే అలాంటి వర్గాన్ని నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం తగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పాత్రికేయులు కేవలం ఉద్యోగులు మాత్రమే కాదని.. వారు నిజమైన ప్రజాస్వామ్య రక్షకులని కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు.

# ఇదేం భిక్ష కాదు.. జర్నలిస్టుల హక్కు!

- వృద్ధాప్య పింఛను సాధన కోసం ఉద్యమిద్దాం
- అసెంబ్లీలో ప్రతిధ్వనించిన పాత్రికేయుల ఆవేదన
- వయసు పైబడిన డెస్క్ జర్నలిస్టుల కష్టాలు వర్ణనాతీతం
- ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకుందాం

**హైదరాబాద్, మార్చి 26 (మనసులో మాట):** వయోవృద్ధులైన పాత్రికేయులకు పింఛను సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరేందుకు ఒకప్పుడు సంఘాల నాయకులు సైతం వెనకాడారు. అది సాధ్యమయ్యే పనేనా అంటూ అజెండాలో చేర్చడానికే భయపడిన పరిస్థితి. కానీ ఇటీవలే శాసనసభ సాక్షిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ప్రభుత్వ వర్గాల నుంచి సానుకూల స్పందన వ్యక్తమైంది. ఇక మిగిలింది పాత్రికేయ మిత్రులు.. సంఘాల నేతలు ఐక్యంగా పోరాడి ఈ హక్కును సాధించుకోవడమే.

### డెస్క్ జర్నలిస్టుల దయనీయ స్థితి

వార్తా సంస్థల్లో పని చేసే డెస్క్ జర్నలిస్టుల పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. శరీరంలో సత్తువ ఉన్నన్ని రోజులు ఏదో ఒక సంస్థలో పని చేస్తారు. వయసు మీద పడిన తర్వాత పని చేయలేరు. ఒకవేళ చేయగలిగే శక్తి ఉన్నా.. అవకాశాలు ఇచ్చే నాథుడు ఉండడు. దీనికి తోడు వృద్ధాప్యంలో వచ్చే అనారోగ్య సమస్యల కారణంగా తరచూ సెలవులు పెట్టాల్సి వస్తుంది. యాజమాన్యాలకు ఇది ఇబ్బందికరం కావడంతో వారికి ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. పని చేసినన్ని రోజులు రెక్కల కష్టంతో పూట గడుపుకున్న వారికి.. వయసు మళ్లిన తర్వాత సొంత ఖర్చులకు చేతిలో చిల్లిగవ్వ లేని దుస్థితి ఎదురవుతోంది. సొంత పిల్లల చేతిలో చీవాట్లు తినాల్సిన పరిస్థితి వస్తోంది. అవసరాలు తీర్చమని అడిగితే విసుక్కునే పిల్లల మధ్య బతకడం వారికి శాపంగా మారుతోంది.

### ప్రభుత్వం ఆదుకోవాలి.. హక్కు సాధించుకోవాలి

ఇలాంటి దయనీయ పరిస్థితి ఏ ఒక్క పని చేసే పాత్రికేయుడికి రాకూడదంటే ప్రభుత్వ సహకారం అత్యంత ఆవశ్యకం. అరవై ఏళ్లు పైబడిన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం బేషరతుగా వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలి. ప్రజలకు.. ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ జీవితాలను ధారపోసిన వారిని ఆదుకోవాల్సిన బాధ్యత పాలకులపైనే ఉంది. ఇది ప్రభుత్వాలు వేసే భిక్ష ఏమాత్రం కాదు.. ఇది అక్షర కార్మికుల హక్కు. అందరం ఏకమవుదాం.. పోరాడి సాధించుకుందాం. పాత్రికేయుల ఐక్యత వర్ధిల్లాలి!

# పెండింగ్ పనులు వేగవంతం చేయాలి: కళ్లెం నవజీవన్ రెడ్డి

- నియోజకవర్గంలో డ్రైనేజీ.. పైప్‌లైన్ పనులపై సమీక్ష
- ప్రజల సౌకర్యార్థం త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం

**ఎల్బీనగర్, మార్చి 26 (మనసులో మాట):** ఉమ్మడి హయత్ నగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మి ప్రియా కాలనీ.. దుర్గా నగర్.. పీ అండ్ టీ కాలనీ.. గాయత్రీ నగర్.. సామ నగర్ నుండి పాత జాతీయ రహదారి వరకు కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ పనులను హయత్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా హయత్ నగర్ జలమండలి కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశమై పెండింగ్‌లో ఉన్న మంచినీటి పైప్‌లైన్ పనుల పురోగతిని సమీక్షించారు. జలమండలి డీజీఎం నాగరాజ్.. మేనేజర్ ప్రియాంకలతో కలిసి పనుల ఆలస్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నివాస ప్రాంతాల్లో పెండింగ్‌లో



ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. తాను పదవిలో ఉన్నా లేకున్నా.. హయత్ నగర్ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో పుష్కలంగా ఇంధన నిల్వలు

**పెట్రోల్.. డీజిల్ కొరతపై ఆందోళన వద్దు**

**బంకుల వద్ద తగ్గిన రద్దీ.. నిరంతర నిఘా**

**గ్యాస్ సిలిండర్ల సరఫరాలోనూ అంతరాయం లేదు**



**హైదరాబాద్, మార్చి 26 (మనసులో మాట):** రాష్ట్రంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని.. ఇంధన కొరతపై ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బుధవారం ఒక్కరోజే 2,123 ట్యాంకర్ల పెట్రోల్‌ను సరఫరా చేసినట్లు వివరించారు. సాధారణంగా రోజువారీ వినియోగం కంటే 84 శాతం అధికంగా పెట్రోల్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు. సుమారు 22,127 కిలోలీటర్ల డీజిల్ ఆయిల్ కంపెనీల ద్వారా సరఫరా అయిందని పేర్కొన్నారు.

### బంకుల వద్ద ముమ్మర తనిఖీలు

హైదరాబాద్ నగరవ్యాప్తంగా 596 పెట్రోల్ బంకులు ఉన్నాయని.. ప్రతి బంకు వద్ద పౌరసరఫర.. రెవెన్యూ.. పోలీస్.. లీగల్ మెట్రాలజీ అధికారుల బృందాలు నిరంతరం తనిఖీలు చేస్తున్నాయని కమిషనర్ తెలిపారు. బుధవారం నాటితో పోలిస్తే గురువారం బంకుల వద్ద రద్దీ గణనీయంగా తగ్గిందని చెప్పారు. నిల్వలు సరిపడా ఉన్నందున ప్రజలు కంగారు పడి వాహనాలను క్యూలో నిలపాల్సిన అవసరం లేదని సూచించారు. రాష్ట్రంలో గృహ వినియోగం కోసం సుమారు 1.28 కోట్ల ఎల్పీజీ కనెక్షన్లు ఉన్నాయని.. ప్రతిరోజూ 2.20 లక్షల బుకింగ్స్ జరుగుతున్నాయని స్టీఫెన్ రవీంద్ర వివరించారు. బుధవారం 2.19 లక్షల సిలిండర్లను సరఫరా చేశామన్నారు. వినియోగదారులు ఒక్కసారిగా అధిక సంఖ్యలో బుకింగ్స్ చేయడం వల్ల కొంత ఇబ్బంది ఎదురవుతోందని.. కానీ సరఫరాలో లోటు లేదని స్పష్టం చేశారు. పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) ద్వారా కూడా గ్యాస్ సరఫరా నిరంతరాయంగా కొనసాగుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పీఎన్జీ.. సీఎన్జీ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించాల్సి ఉందని కమిషనర్ పేర్కొన్నారు. కొత్త ప్లాంట్ల ఏర్పాటుకు 24 గంటల్లోనే అనుమతులు ఇవ్వడంతో పాటు పలు రాయితీలు కల్పించాలని కేంద్రం సూచించినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంధన వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ట్యాంక్ బండ్ పై ధర్మభిక్షం విగ్రహం ఏర్పాటు చేయాలి!

**సూర్యాపేట జిల్లాకు ఆయన పేరు పెట్టాలని డిమాండ్**

**అబ్దుల్లాపూర్ మెట్‌లో ఘనంగా వర్ధంతి వేడుకలు**




**రంగారెడ్డి జిల్లా, మార్చి 26 (మనసులో మాట):** నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు.. తెలంగాణ సాయుధ పోరాట యోధులు.. గీత పనివారల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 15వ వర్ధంతి వేడుకలు అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. సీపీఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి అజ్మీర్ హరి సింగ్ నాయక్ అధ్యక్షత వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి.. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు ధర్మభిక్షం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### నిరుపేదల గళం.. ధర్మభిక్షం

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. కామ్రేడ్ ధర్మభిక్షం నిరుపేదల పక్షాన నిలబడి నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించారని కొనియాడారు. అనేక భూ పోరాటాలు చేపట్టి పేదలకు భూములు పంపిణీ చేయించారన్నారు. ముఖ్యంగా ఫ్లోరోసిస్ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలని పార్లమెంట్‌లో గళం ఎత్తిన ధీశాలి అని గుర్తు చేశారు. గీత కార్మికుల హక్కుల పరిరక్షణకు చట్టబద్ధత కల్పించడంలో ఆయన కృషి వెలకట్టలేనిదని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ధర్మభిక్షం విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని నాయకులు డిమాండ్ చేశారు. అలాగే సూర్యాపేట జిల్లాకు బొమ్మగాని ధర్మభిక్షం పేరు నామకరణం చేయాలని కోరారు. ప్రజా పోరాటాల్లో ఆయన చూపిన మార్గం అందరికీ ఆదర్శనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి.. మాజీ ఎంపీపీ బబ్బురి మంజుల దేవేందర్ గౌడ్.. మాజీ జెడ్పీటీసీ బిగి దాసు గౌడ్.. బాటసింగారం రైతు సేవా సహకార సంఘం మాజీ చైర్మన్ పురం యాదిరెడ్డి పాల్గొన్నారు. వారితో పాటు అబ్దుల్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ తోర్పునూరి ప్రవీణ్ కుమార్ గౌడ్.. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బాత్ లక్ష్మణ్.. మండల సహాయ కార్యదర్శి కేతరాజు మంజుల నరసింహ.. నాయకులు మధు.. రమేష్ నాయక్.. రవి.. సైదులు ముదిరాజ్.. అన్నపూర్ణ.. రాములు.. లక్ష్మి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక

# మాజీ ఎంపీ రంజిత్ రెడ్డికి కేటీఆర్ పరామర్శ

**మాతృ వియోగంపై ప్రగాఢ సానుభూతి**

**కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్**



**హైదరాబాద్, మార్చి 26 (మనసులో మాట):**

చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల కన్నుమూయడంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం వారి నివాసానికి వెళ్లారు. రంజిత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్.. ఆయన తల్లిగారి చిత్రపటానికి నివాళులర్పించారు. మాతృ వియోగం ఎవరూ పూడ్చలేని లోటని.. ఈ కష్ట సమయంలో రంజిత్ రెడ్డి కుటుంబం ధైర్యంగా ఉండాలని ఆయన కోరారు. రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడిన కేటీఆర్.. ఆ తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కేటీఆర్ వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు.. ముఖ్య కార్యకర్తలు కూడా ఉన్నారు.

# ఆహార వ్యాపారులకు శుభవార్త.. 30న 'లైసెన్స్ మేళా'!

**కలెక్టరేట్‌లో ప్రత్యేక రిజిస్ట్రేషన్ శిబిరం**

**సద్వినియోగం చేసుకోవాలన్న ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్**

**జనగాం, మార్చి 26 (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర ఆహార పరిరక్షణ కమిషనర్ ఆదేశాల మేరకు జనగాం జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకుల (ఫుడ్ బిజినెస్ ఆపరేటర్స్) కోసం ఈ నెల 30న (సోమవారం) ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఖీూూా×) లైసెన్స్.. రిజిస్ట్రేషన్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆహార భద్రత అధికారి సి.హెచ్. వినీల్ కుమార్ తెలిపారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం (ఐడీఓసీ) లోని రూమ్ నంబర్ +2లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ మేళా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఆహార వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కొత్తగా లైసెన్సులు పొందడం.. పాత వాటిని రెన్యువల్ చేసుకోవడం చేయాలని వినీల్ కుమార్ కోరారు. నిబంధనల ప్రకారం ప్రతి ఆహార వ్యాపారికి ఎఫ్ఎస్ఎస్ఏఐ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని గుర్తు చేశారు. ఈ మేళాకు సంబంధించిన ఇతర సందేహాల కోసం ఆహార భద్రత అధికారిని 7306335795 నంబర్‌లో.. గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌ను 9985820544 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు. వ్యాపార నిర్వాహకులు అవసరమైన పత్రాలతో హాజరై తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేసుకోవాలని సూచించారు.

# 31న జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు!

**ప్రతిభ గల క్రీడాకారులకు అద్భుత అవకాశం**

**పెద్దపల్లి ఐటీఐ మైదానంలో నిర్వహణ**

**పెద్దపల్లి, మార్చి 26 (మనసులో మాట):** తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు.. జిల్లా కలెక్టర్ అనుమతితో ఈ నెల 31వ తేదీన జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన.. క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి ఎంపికైన క్రీడాకారులు మాత్రమే ఈ జిల్లా స్థాయి పోటీలకు అర్హులని ఆయన స్పష్టం చేశారు. మార్చి 31న మంగళవారం ఉదయం 10 గంటలకు పెద్దపల్లి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ) మైదానంలో ఈ పోటీలు ప్రారంభమవుతాయి. మండల స్థాయి నుంచి ఎంపికైన క్రీడాకారులు నిర్ణీత సమయానికి మైదానానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. ఎంపిక పోటీలకు వచ్చే క్రీడాకారులు ఆధార్ కార్డు.. ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుంచి పొందిన బోనఫైడ్ సర్టిఫికేట్.. పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం.. 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్.. ఐదు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు.. తాజా కుల ధృవీకరణ పత్రం వెంట తెచ్చుకోవాలి. ఒక సెట్ అసలు పత్రాలతో పాటు జిరాక్స్ పత్రాలను కూడా సమర్పించాల్సి ఉంటుంది. 4వ తరగతిలో ప్రవేశం కోరే విద్యార్థులు 01.09.2017 నుండి 31.08.2018 మధ్య జన్మించి ఉండాలి. 31.08.2026 నాటికి ఉన్న వయస్సును మాత్రమే ఎంపికకు ప్రామాణికంగా తీసుకుంటామని జిల్లా యువజన.. క్రీడల శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గిరిజన గురుకులాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్!

**ఏప్రిల్ 7 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తుకు గడువు**

**మహబూబాబాద్, మార్చి 26 (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్రంలోని 16 ప్రతిభ గురుకుల పాఠశాలల్లో (సీఓఈ) 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రవేశాల కొరకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రాంతీయ సమన్వయకర్త పీ. రత్న కుమారి తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ వివరాలను వెల్లడించారు. ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన ఈ కళాశాలల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యతో పాటు ఐఐటీ.. జేఈఈ.. నీట్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ లభిస్తుందని రత్న కుమారి పేర్కొన్నారు. నిరుపేద గిరిజన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ప్రభుత్వం ఈ గొప్ప అవకాశాన్ని కల్పిస్తోందని వివరించారు. ఈ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 7వ తేదీని చివరి గడువుగా నిర్ణయించారు. ఏప్రిల్ 19న రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.ఈ దరఖాస్తుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని.. ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రవేశ పరీక్షలో కనబరిచిన ప్రతిభ.. మెరిట్ ఆధారంగానే ఎంపిక ప్రక్రియ ఉంటుందని స్పష్టం చేశారు.

# నల్గొండకు అభివృద్ధి కళ

- కోమటిరెడ్డి వరాల జల్లు!
- నాగారంలో 11.25 కోట్లతో పరిపాలన భవనాల మంజూరు
- కనగల్‌లో 6 కోట్లతో ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన



**నల్గొండ, మార్చి 26 (మనసులో మాట):**

సూర్యాపేట జిల్లా నాగారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం.. మండల ప్రజా పరిషత్ ఆఫీసు.. పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణానికి రాష్ట్ర రోడ్లు.. భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇందుకోసం రోడ్లు.. భవనాల శాఖకు చెందిన విలువైన స్థలాన్ని కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. సుమారు 11.25 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ నూతన భవనాలను నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు కూడా త్వరలోనే వెలువడనున్నాయి. ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా ఈ పరిపాలన భవనాలు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

**కనగల్‌లో విద్యా సౌరభం**

నల్గొండ జిల్లా కనగల్ మండల కేంద్రంలో 6 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాభివృద్ధి ద్వారానే సమాజ ప్రగతి సాధ్యమని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను చేరువ చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ నూతన భవనం అందుబాటులోకి వస్తే స్థానిక విద్యార్థులకు మెరుగైన వసతులు దొరుకుతాయని.. ఉన్నత చదువులకు మరిన్ని అవకాశాలు ఏర్పడతాయని వివరించారు.

**అధికారులకు మంత్రి ఆదేశాలు**

నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని.. నిర్ణీత కాలంలో పనులు పూర్తి చేసి భవనాన్ని త్వరగా విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు.. అధికారులు.. పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వంద శాతం పన్ను వసూళ్లే లక్ష్యం

- ఏప్రిల్ 2న గ్రామ సభలకు పటిష్ట ఏర్పాట్లు
- అక్రమ నిర్మాణాలపై కొరడా.. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ
- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, మార్చి 26 (మనసులో మాట):** గ్రామాలలో వంద శాతం పన్ను వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పంచాయతీ శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో ఉన్న ప్రతి నిర్మాణం యొక్క అసెస్మెంట్ పూర్తి చేయాలని.. ప్రతి ఇంటి నుంచి ఆస్తి పన్ను తప్పనిసరిగా వసూలు చేయాలని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని.. అనుమతి లేని వాటికి వెంటనే నోటీసులు జారీ చేయాలని అధికారులను కోరారు.

**పన్ను ఎగవేతదారులపై కఠినంగా ఉండాలి**

మండల కేంద్రాల్లోని వ్యాపార సంస్థల పూర్తి వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆస్తి పన్ను చెల్లించని పక్షంలో రైస్ మిల్లర్లు.. ఇతర వాణిజ్య సంస్థలను మూసివేయాలని ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్లు.. ప్రభుత్వ కార్యాలయాలు.. రాజకీయ పార్టీల ఆఫీసుల నుంచి కూడా పన్నులు వసూలు చేయాలని.. పెండింగ్‌లో ఉన్న ప్రతి ఒక్కరికీ డిమాండ్ నోటీసులు ఇవ్వాలని సూచించారు. అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించాలని.. లేని పక్షంలో వాటిని తొలగించాలని స్పష్టం చేశారు.

**పారిశుద్ధ్యం.. గ్రామ సభల నిర్వహణ**

రోడ్లపై చెత్తాచెదారం లేకుండా నిత్యం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా చూడాలని.. మద్యం షాపుల వద్ద అపరిశుభ్రత ఉంటే భారీ జరిమానాలు విధించాలని తెలిపారు. ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ సభలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గత రెండేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను ప్రజలకు వివరించాలని సూచించారు. గ్రామ సభలపై ముందస్తుగా విస్తృత ప్రచారం కల్పించాలని పేర్కొన్నారు.

**ఏప్రిల్ 16న మండల స్థాయి వేడుకలు**

ఏప్రిల్ 16న మండల స్థాయిలో నిర్వహించే కార్యక్రమాల్లో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు.. వ్యవసాయ పరికరాల పంపిణీ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వివిధ శాఖల ద్వారా ఆస్తుల పంపిణీ.. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య.. డీఎల్పీవోలు.. ఎంపీవోలు.. ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత

**కొడంగల్ ఆసుపత్రిలో అవగాహన!**

**'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా శిక్షణ**

**ఫైర్ ఎక్స్ టింగ్విషర్ల వాడకంపై సిబ్బందికి అవగాహన**



**కొడంగల్, మార్చి 26 (మనసులో మాట):** కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా అగ్ని ప్రమాదాల నివారణ.. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక అధికారి (ఎస్ ఎఫ్ ఓ) పి. ప్రభాకర్ నేతృత్వంలో జరిగిన ఈ శిబిరంలో వైద్యులు.. సిబ్బందికి ప్రమాద సమయాల్లో ఎలా అప్రమత్తంగా ఉండాలో వివరించారు. ముఖ్యంగా ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు రోగుల ప్రాణాలను కాపాడేందుకు అనుసరించాల్సిన పద్ధతులను ప్రత్యక్షంగా వివరించారు. ప్రమాదం జరిగినప్పుడు మంటలను అదుపు చేసేందుకు ఫైర్ ఎక్స్ టింగ్విషర్లను ఎలా వాడాలో సిబ్బందికి ఎస్ ఎఫ్ ఓ వివరించారు. నిప్పు రాజుకున్న వెంటనే తడబడకుండా.. చాకచక్యంగా వ్యవహరించి ప్రాణ.. ఆస్తి నష్టాన్ని ఎలా తగ్గించాలో సూచించారు. ఆసుపత్రిలోని సిబ్బంది అందరికీ వీటిపై కనీస అవగాహన ఉండాలని.. తద్వారా పెను ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. రోగులు.. వారి సహాయకులు అగ్ని ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ అగ్నిమాపక కేంద్రం సిబ్బంది సయ్యద్ మతీన్.. వై. శ్రీనివాస్.. వి. రాధాకృష్ణ.. సి. భాను ప్రకాష్.. జీ. వెంకటప్ప పాల్గొన్నారు. వారితో పాటు ఆసుపత్రి వైద్యులు.. ఇతర వైద్య సిబ్బంది పెద్ద ఎత్తున హాజరై అగ్నిమాపక విన్యాసాలను పరిశీలించారు. తమకు ఉన్న సందేహాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# అజీజ్ నగర్‌కు గుడిమల్కాపూర్ మార్కెట్?

**అసెంబ్లీలో ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రతిపాదన**

**సానుకూలంగా స్పందించిన స్పీకర్.. మంత్రి సీతక్క**

**చేవెళ్ల, మార్చి 26 (మనసులో మాట):** హైదరాబాద్‌లోని గుడిమల్కాపూర్ మార్కెట్‌ను మొయినాబాద్ మండలంలోని అజీజ్ నగర్‌కు తరలించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కోరారు. అజీజ్ నగర్‌లోని ప్రభుత్వ స్థలంలో ఈ మార్కెట్ ఏర్పాటు చేస్తే చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని శంకర్ పల్లి.. మొయినాబాద్.. చేవెళ్ల.. షాబాద్.. నవాబ్ పేట్ మండలాల రైతులకు ఎంతో మేలు కలుగుతుందని ఆయన వివరించారు. ఈ ప్రతిపాదన వల్ల రైతులకు మార్కెట్ సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులకు మంచి ధరలు లభిస్తాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. అజీజ్ నగర్‌లో మార్కెట్ ఏర్పాటు చేయడం వల్ల రైతులకు రవాణా ఖర్చులు భారీగా తగ్గుతాయని.. వ్యాపార అవకాశాలు మెరుగుపడతాయని ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. స్థానికంగా మార్కెట్ అందుబాటులో ఉంటే నియోజకవర్గంలోని వేలాది మంది రైతులకు అది వరంలా మారుతుందని తెలిపారు. నగరంలోకి వెళ్లాల్సిన అవసరం లేకుండానే తమ పంటను విక్రయించుకునే వెసులుబాటు కలుగుతుందని వివరించారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య చేసిన ఈ ప్రతిపాదనపై అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్.. సంబంధిత మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. ఈ విషయంపై ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపుతామని హామీ ఇచ్చారు. చేవెళ్ల నియోజకవర్గ రైతాంగ ప్రయోజనాల దృష్ట్యా మార్కెట్ తరలింపు ప్రక్రియ త్వరగా సానుకూల పడుతుందని ఎమ్మెల్యే విశ్వాసం వ్యక్తం చేశారు.



# జంట నగరాల్లో డీజిల్ 'కటకట'!

- బంకుల వద్ద బారులు తీరిన వాహనాలు
- అత్యవసర వాహనాలకూ తప్పని ఎదురుచూపులు
- రాత్రి పది గంటలకే మూతబడుతున్న బంకులు
- ప్రభుత్వ నిర్లక్ష్యంపై వాహనదారుల ఆగ్రహం



**హైదరాబాద్, మార్చి 26 (మనసులో మాట):**

భాగ్యనగరంలో డీజిల్ కొరత తీవ్ర రూపం దాల్చింది. జంట నగరాల్లోని అనేక పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు చుక్క డీజిల్ కోసం గంటల కొద్దీ వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. కమాండ్ కంట్రోల్ సెంటర్ కెమెరాల ద్వారా పరిశీలిస్తే నగరంలోని వాస్తవ పరిస్థితి కళ్లకు కడుతోంది. ఇందిరా పార్క్ పరిసరాల్లోని పెట్రోల్ బంకుల్లో ఒకటి పూర్తిగా మూతపడగా.. మరొక చోట భారీగా రద్దీ పెరిగింది. చివరకు ప్రభుత్వానికి చెందిన హైడ్రా వాహనాలు సైతం డీజిల్ కోసం క్యూలో నిలబడటం కొరత తీవ్రతకు అద్దం పడుతోంది.

తార్నాక ప్రాంతంలో 24 గంటలు అందుబాటులో ఉండాల్సిన బంకులు సైతం రాత్రి 10.30 గంటలకే సేవలు నిలిపివేస్తున్నాయి. ఉస్మానియా యూనివర్సిటీ.. మాణిక్యేశ్వరి నగర్ వంటి ప్రాంతాల్లో స్టాక్ లేదంటూ వాహనాలను వెనక్కి పంపుతున్నారు. నగరమంతా పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొరతను తీర్చాలని డిమాండ్ చేస్తున్నారు.

# డీసీసీబీ బలోపేతమే లక్ష్యం




- లాభాల బాటలో నడిపేందుకు వ్యయ నియంత్రణ
- రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలి
- 98వ మహాజన సభలో కీలక నిర్ణయాలు
- నానో యూరియా నిల్వలు పెంచాలని ఆదేశం
- కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, మార్చి 26 (మనసులో మాట):**

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) అభివృద్ధికి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్.. బ్యాంకు పర్సన్ ఇన్ ఛార్జ్ రాజర్షిషా వెల్లడించారు. గురువారం స్థానిక సినిమా రోడ్డులోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన 98వ మహాజన సభ ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో బ్యాంకు ఆర్థిక స్థితిగతులు.. బడ్జెట్ అంచనాలు.. ఉద్యోగుల వేతన సవరణ ఒప్పందాలపై సుదీర్ఘంగా చర్చించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. బ్యాంకు నిర్వహణలో పారదర్శకత పెంచేందుకు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని అధికారులకు సూచించారు. అనవసర ఖర్చులను తగ్గించి బ్యాంకును లాభాల బాటలో నడిపించేలా దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ప్యాక్స్ పరిధిలో రుణాల రికవరీ వేగవంతం చేయాలని.. అప్పుడే బ్యాంకు ఆర్థికంగా బలపడుతుందని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతులకు పెట్టుబడి సాయం అందించడంలో డీసీసీబీ పాత్ర కీలకమని కొనియాడారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుండాలంటే సహకార సంఘాలు బలోపేతం కావాలని వివరించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా నానో యూరియా నిల్వలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రవి కుమార్.. జీఎం సూర్య ప్రకాష్.. డీఆర్ ఓఎస్డీ సింహాచలం.. పలువురు అధికారులు.. సిబ్బంది పాల్గొన్నారు.

# సీతారామ కల్యాణానికి సర్వం సిద్ధం!

- మహాశక్తి ఆలయంలో వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు
- 25 వేల మందికి అన్నదానం.. ప్రత్యేక ఎల్ ఈ డీ స్క్రీన్లు

**కరీంనగర్, మార్చి 26 (మనసులో మాట):**

తెలుగు రాష్ట్రాల్లో భద్రాచలం తరహాలోనే కరీంనగర్‌లోని శ్రీ మహాశక్తి ఆలయం వేదికగా సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో.. హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్యభారతి స్వామీజీ ఆశీస్సులతో ఈ వేడుకలు జరగనున్నాయి. ఇప్పటికే ఆలయాన్ని పూలతో.. విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా అలంకరించారు.

శ్రీరామ నవమి పర్వదినాన ఉదయం 9 గంటల నుంచి సీతారామచంద్రస్వామి కల్యాణ ఘట్టం ప్రారంభం కానుంది. వేడుకల విశిష్టతను భక్తులకు అర్థమయ్యేలా అర్చకులు వివరిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. గాన సేవలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత భక్తిరసపూర్ణంగా తీర్చిదిద్దనున్నారు. భక్తుల సౌకర్యార్థం విశాలమైన పెళ్లి పందిరి.. చలువ పందిళ్లు.. కూలర్లు.. మంచినీరు.. మజ్జిగ వంటి సదుపాయాలను కల్పించారు. ఒకేసారి సుమారు 25 వేల మంది భక్తులు కల్యాణాన్ని వీక్షించేలా ఎల్ ఈ డీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు.

వేడుకలకు హాజరయ్యే భక్తులందరికీ అన్నప్రసాదం అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సుమారు 25 వేల మందికి సరిపడా భోజనాలు సిద్ధం చేస్తూ.. మూడు రకాల కూరలు.. సాంబార్.. పెరుగు.. స్వీట్లు.. పులిహోర వంటి వంటకాలను వడ్డించనున్నారు. భక్తులు ఇబ్బంది పడకుండా ఐదు స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. మహాశక్తి ఆలయంలో జరిగే సీతారామ కల్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. వేడుకలకు హాజరయ్యే ప్రతి ఒక్కరికీ వేదపండితుల ఆశీర్వచనంతో పాటు తలంబ్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

# గాయపడిన మన్నె క్రిశాంక్‌ను పరామర్శించిన కేటీఆర్!

- ప్రజా పోరాటాల్లో గాయపడ్డ నేతకు ధైర్యం చెప్పిన వర్కింగ్ ప్రెసిడెంట్
- కంటోన్మెంట్ విలీనంపై సంతకాల సేకరణ సక్సెస్ పై అభినందనలు
- మల్లారెడ్డి.. పద్మారావులతో కలిసి పరామర్శ

**హైదరాబాద్, మార్చి 26 (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్.. బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం పరామర్శించారు. ఇటీవల పికెట్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన ధర్నాలో దిష్టిబొమ్మ దహనం చేస్తుండగా జరిగిన ప్రమాదంలో క్రిశాంక్ కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం పికెట్‌లోని తన నివాసంలో చికిత్స పొందుతున్న క్రిశాంక్‌ను కేటీఆర్ కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా క్రిశాంక్ కుటుంబ సభ్యులతో ముచ్చటించిన కేటీఆర్.. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



### కంటోన్మెంట్ విలీనంపై ప్రశంసలు

కంటోన్మెంట్‌ను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలనే డిమాండ్‌తో క్రిశాంక్ చేపట్టిన 'లక్ష సంతకాల సేకరణ' కార్యక్రమం విజయవంతం కావడం పట్ల కేటీఆర్ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజా సమస్యలపై క్రిశాంక్ చూపుతున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. గాయం దృష్ట్యా మరికొద్ది రోజులు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని.. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కేటీఆర్ వెంట మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి.. మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తదితర ముఖ్య నేతలు ఉన్నారు. క్రిశాంక్ నివాసానికి వెళ్లిన నేతలు ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# సకాలంలో పన్నులు చెల్లించండి!

**31లోపు పన్నులు కట్టాలి**

**మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ వెల్లడి**



**కొడంగల్, మార్చి 26 (మనసులో మాట):** కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని గృహ.. వాణిజ్య పన్నులను ఈ నెల 31వ తేదీలోపు తప్పనిసరిగా చెల్లించాలని కమిషనర్ బలరాం నాయక్ ప్రజలకు సూచించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. పన్నుల వసూలుపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వంద శాతం పన్ను వసూళ్లు సాధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. పన్నుల ద్వారా వచ్చే నిధులతోనే పట్టణంలో అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు సకాలంలో పన్నులు కట్టి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. గడువు దాటితే పడే పెనాల్టీల భారం పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. మున్సిపాలిటీ పురోభివృద్ధికి పట్టణ ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని బలరాం నాయక్ విజ్ఞప్తి చేశారు.

# స్విమ్మింగ్ పూల్ వద్ద వ్యాపార అవకాశం!

**కెఫెటీరియా.. స్పోర్ట్స్ స్టాల్స్ ఏర్పాటుకు ఆహ్వానం**

**31వ తేదీ లోపు దరఖాస్తులకు గడువు**

**సంగారెడ్డి, మార్చి 26 (మనసులో మాట):** సంగారెడ్డి జిల్లా యువజన.. క్రీడా కార్యాలయం ఆధ్వర్యంలో రాజీవ్ పార్క్ పక్కన ఉన్న స్విమ్మింగ్ పూల్ వద్ద కెఫెటీరియా.. స్పోర్ట్స్ మెటీరియల్ స్టాల్స్ ఏర్పాటుకు దరఖాస్తులు కోరుతున్నారు. మూడు నెలల కాలపరిమితితో ఈ స్టాల్స్ నిర్వహించుకోవడానికి అనుమతిస్తారు. స్విమ్మింగ్ పూల్ లోని గది అద్దె నెలకు రూ. 25,000 గా నిర్ణయించారు. ఆసక్తి గల వారు ఈ నెల 31వ తేదీలోపు సంగారెడ్డిలోని జిల్లా యువజన.. క్రీడా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఒకరి కంటే ఎక్కువ దరఖాస్తులు వస్తే వేలం పాట ద్వారా స్టాల్స్ కేటాయిస్తారు. ఇతర వివరాల కోసం 7981798957 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చు.

# నేడే 'డయల్ యువర్ డీఎం'!

**ప్రయాణికుల ఫిర్యాదుల పరిష్కారానికి తాండూరు డిపో మేనేజర్ చొరవ**

**ఉదయం 10 నుండి 11 వరకు నేరుగా మాట్లాడే అవకాశం**



**తాండూరు, మార్చి 26 (మనసులో మాట):** తాండూరు డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసం ఈరోజు (శుక్రవారం) 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ సురేష్ కుమార్ తెలిపారు. ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు ప్రయాణికులు తమ ఫిర్యాదులు.. సూచనలను 9959226251 నంబర్‌కు ఫోన్ చేసి నేరుగా తెలియజేయవచ్చని పేర్కొన్నారు. బస్సు సర్వీసులు.. సమయపాలన.. ఇతర ఇబ్బందుల గురించి ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# సదరం శిబిరం.. ఆస్తి పన్ను వసూళ్లపై అదనపు కలెక్టర్ నజర్!

**ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం ఏర్పాట్లపై సమీక్ష**

**జూనియర్ కళాశాలల్లో ఆస్తి పన్ను తనిఖీ**

**బకాయిలు వెంటనే చెల్లించాలని ఆదేశం**

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పర్యటన**



**మహబూబ్ నగర్, మార్చి 26 (మనసులో మాట):**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సదరం శిబిరాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో వికలాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు.. వైద్య పరీక్షల నిర్వహణ తీరును అధికారులతో కలిసి సమీక్షించారు. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పట్టణంలోని చైతన్య జూనియర్ కళాశాల.. జలజం జూనియర్ కళాశాలల్లో ఆస్తి పన్ను వసూళ్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఆయా విద్యాసంస్థలు చెల్లించాల్సిన పన్ను బకాయిల వివరాలను ఆరా తీశారు. పెండింగ్‌లో ఉన్న పన్నులను తక్షణమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ ఆదాయం పెంచేందుకు.. పట్టణ అభివృద్ధి పనుల నిర్వహణకు పన్నుల వసూళ్లు కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు.. సిబ్బంది పాల్గొన్నారు.



KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# మీరు ఈ పొరపాట్లు చేస్తున్నారా..?

## అయితే మీ ఎముకలు బలహీనంగా మారి విరిగిపోతాయి జాగ్రత్త..!



వయస్సు మీద పడే కొద్దీ ఎవరికైనా సరే సహజంగానే ఎముకలు పటుత్వాన్ని కోల్పోయి బలహీనంగా మారుతాయి. శరీరంలో క్యాల్షియం తగ్గడంతోపాటు పలు ఇతర కారణాల వల్ల ఇలా ఎముకలు బలం కోల్పోతాయి. వృద్ధాప్యంలో ఎవరికైనా ఇలాగే జరుగుతుంది. అయితే ప్రస్తుతం చాలా మందికి యుక్త వయస్సులోనే ఎముకలు బలహీనంగా మారి విరిగిపోతున్నాయి. ఎముకలు పటుత్వాన్ని కోల్పోయి పెళుసుగా మారుతున్నాయి. దీంతో శక్తి లేనట్లు ఫీలవుతున్నారు. బలంగా ఉండడం లేదు. చిన్నారుల్లో కూడా ఎదుగుదల సమస్యలు వస్తున్నాయి. అయితే ఇలా యుక్త వయస్సులోనే ఎముకలు బలహీనంగా మారకూడదు. అలా మారుతున్నాయంటే అందుకు చాలా బలమైన కారణాలే ఉంటాయి. ముఖ్యంగా కొందరు పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి వల్లే ఎముకలు అలా బలహీనంగా మారుతుంటాయి. కనుక పొరపాట్లు ఎలా, ఎక్కడ చేస్తున్నారో గమనించాల్సి ఉంటుంది.

**పొగ తాగడం..**

చాలా మంది ప్రస్తుతం యుక్త వయస్సులో ఉన్నవారు సైతం పొగ అధికంగా తాగుతున్నారు. స్మోకింగ్ అనేది యువతలో ఒక ఫ్యాషన్‌గా మారిపోయింది. తమ తోటి స్నేహితులు తాగుతున్నారని తాము కూడా పొగ తాగడం మొదలు పెడుతున్నారు. ఇలా వారు పొగ తాగడం వల్ల శరీరంలో ఫ్రీ ర్యాడికల్స్ అధికంగా ఉత్పత్తి అవుతాయి. ఇవి శరీరానికి అత్యంత హాని చేస్తాయి. క్యాల్షియం నిల్వలను తగ్గిస్తాయి. ఎముకలు బలహీనంగా మారేలా చేస్తాయి. దీంతో ఎముకల సాంద్రత సైతం తగ్గిపోతుంది. చివరకు ఎముకలు బలహీనంగా మారుతాయి. కనుక పొగ తాగడం మానేయాలి. యుక్త వయస్సులోని వారే కాదు, అసలు ఎవరూ కూడా పొగ తాగడం మంచిది కాదు. అది ఎముకలకు తీవ్రమైన హాని కలగజేస్తుంది.

**అధికంగా మద్యం సేవించడం..**

ప్రస్తుతం చాలా మంది కూర్చుని చేసే ఉద్యోగాలనే అధికంగా చేస్తున్నారు. రోజూ గంటల తరబడి కుర్చీల్లో కూర్చునే ఉంటున్నారు. దీని వల్ల శారీరక శ్రమ తగ్గుతోంది. ఫలితంగా ఎముకలు బలహీనంగా మారుతున్నాయి. కనుక ఇలాంటి వారు రోజూ శారీరక శ్రమ లేదా వ్యాయామం చేయాల్సి ఉంటుంది. కనీసం 30 నిమిషాల పాటు అయినా సరే వాకింగ్ చేయాలి. దీని వల్ల ఎముకలు బలహీనంగా మారకుండా ఆరోగ్యంగా ఉంటాయి. దృఢంగా ఉంటారు. ఇక రోజూ విపరీతంగా మద్యం సేవిస్తున్నా కూడా శరీరానికి మంచిది కాదు. ముఖ్యంగా దీని వల్ల ఎముకలపై ప్రభావం పడుతుంది. దీంతో క్యాల్షియం నిల్వలు తగ్గి ఎముకలు బలహీనంగా మరి సులభంగా విరిగిపోయే అవకాశాలు పెరుగుతాయి. అతిగా మద్యం సేవించే చాలా మంది చిన్న యాక్సిడెంట్ తరువాత ఎముకలు విరిగితే హాస్పిటల్‌లో చేరి చికిత్స తీసుకున్నప్పటికీ కొంతకాలానికి ప్రాణాంతకంగా మారి చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. కనుక మద్యం అతిగా సేవించకూడదు.

**ఉప్పు అధికంగా తినడం..**

ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలను చాలా మంది అధికంగా తింటున్నారు. ముఖ్యంగా చిన్నారులు, యువత ఇలాంటి ఆహారాలను అధికంగా తింటున్నారు. కనుక వారిలో ఎముకలు బలహీనంగా మారి సులభంగా విరిగిపోతున్నాయి. కనుక ఎముకలు ఆరోగ్యంగా ఉండాలంటే ఉప్పు తీసుకోవడాన్ని తగ్గించాలి. లేదా పూర్తిగా మానేసి ప్రత్యామ్నాయ ఆహారాలను తీసుకోవాలి. దీని వల్ల ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. అలాగే చాలా మంది ఎముకల బలం కోసం క్యాల్షియం ఉండే ఆహారాలను తరచూ తీసుకుంటారు. కానీ దీంతోపాటు మన ఎముకల ఆరోగ్యానికి విటమిన్లు డి, కె కూడా అవసరమే. కనుక ఈ విటమిన్లు ఉండే ఆహారాలను తీసుకుంటేనే మన ఎముకలకు మేలు జరుగుతుంది. ఎముకలు బలహీనంగా మారకుండా దృఢంగా ఉంటాయి. సులభంగా విరిగిపోకుండా జాగ్రత్త పడవచ్చు. ఇలా ఆయా పొరపాట్లు జరగకుండా చూసుకుంటే ఎముకలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.




# డయాబెటిస్ వారికి ఎంతో మేలు చేసే పండ్లు ఇవే!

ఈ రోజుల్లో చాలా మంది చిన్న వయసులోనే వివిధ ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. వాటిలో డయాబెటిస్ కూడా ఒకటి. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వంటి అంశాలు డయాబెటిస్‌కు కారణమవుతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అయితే, డయాబెటిస్ ఉన్నవారు తరచుగా ఏం తినాలి, ఏవ తినకూడదు అనే దాని గురించి ఆందోళన చెందుతారు. అయితే, డయాబెటిస్ ఉన్న వారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఈ పండ్లు షుగర్ లెవెల్స్‌ను కంట్రోల్ చేస్తాయని చెబుతున్నారు.

**సిట్రస్ పండ్లు:**

నిమ్మకాయలు, నారింజ, చిలగడదుంప వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. సిట్రస్ పండ్లలో అనేక ఇతర పోషకాలు, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. వీటిలో చక్కెర చాలా తక్కువగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. వాటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అందువల్ల, డయాబెటిస్ ఉన్నవారు వాటిని వారి రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు అంటున్నారు.

**రాస్ప్బెర్రీస్:**

రాస్ప్బెర్రీస్‌లో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అవి మన శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లతో కూడా సమృద్ధిగా ఉంటాయి. రాస్ప్బెర్రీస్‌ను ప్రతిరోజూ తినడం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉంటుంది. వాటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఇవి జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తాయని నిపుణులు అంటున్నారు.

**స్ట్రాబెర్రీలు:**

చాలా మంది కొంచెం తీపిగా, కొంచెం పుల్లగా ఉండే స్ట్రాబెర్రీలలో చక్కెర ఎక్కువగా ఉంటుందని అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. 100 గ్రాముల స్ట్రాబెర్రీలలో 7 గ్రాముల చక్కెర మాత్రమే ఉంటుంది. అందువల్ల, మధుమేహ వ్యాధిగ్రస్తులు వాటిని నిస్సందేహంగా తినవచ్చని నిపుణులు అంటున్నారు.

**కివి:**

ఈ పండ్లలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, ఇతర ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని తినడం వల్ల గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఇవి ఎముకల ఆరోగ్యాన్ని కూడా ప్రోత్సహిస్తాయని నిపుణులు అంటున్నారు. 100 గ్రాముల కివి పండులో కేవలం 9 గ్రాముల చక్కెర మాత్రమే ఉంటుంది.

**అవకాడో:**

అవకాడోలో విటమిన్లు C, E, K, B ఉంటాయి. ఈ విటమిన్లు అనేక ఆరోగ్య సమస్యల నుండి రక్షించడంలో సహాయపడతాయి. వీటిని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల బరువు తగ్గవచ్చని నిపుణులు అంటున్నారు. ఇది మీ రక్తంలో చక్కెరను కూడా నియంత్రిస్తుంది. సగం అవకాడోలో 0.66 గ్రాముల చక్కెర మాత్రమే ఉంటుంది. అందువల్ల, మధుమేహ వ్యాధిగ్రస్తులు ప్రతిరోజూ అవకాడో తినాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు.

# మీ చేతి వేళ్ల గోర్లపై ఇలా తెల్లని మచ్చలు ఉన్నాయా..?

## అయితే ఏం జరుగుతుందో తెలుసా..?



మన శరీరంలో ఏవైనా వ్యాధులు వస్తే వెంటనే బయట పడవు. ముందుగా వాటి తాలూకు లక్షణాలు కొన్నింటిని శరీరం బయట పెడుతుంది. ఏ అనారోగ్య సమస్య వచ్చినా సరే ముందుగా మన శరీరం దాని లక్షణాలను మనకు తెలియజేస్తుంది. ఈ క్రమంలో ఆయా లక్షణాలను మనం ముందుగానే గుర్తిస్తే వ్యాధి తీవ్రత పెరగకుండా, ప్రాణాంతకం అవకుండా ముందుగానే చికిత్స తీసుకుని జాగ్రత్తగా ఉండవచ్చు. ఇక మన శరీరంలో పలు రకాల పోషకాల లోపం ఉన్నా కూడా శరీరం లక్షణాలను తెలియజేస్తుంది. కనుక ఏవైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే వ్యాధి నిర్ధారణకు రాకుండా ముందుగా డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని అవసరం అయితే అప్పుడు మందులను వాడాలి. అంతేకానీ సొంతంగా వైద్యం చేసుకోకూడదు. ఇక మన శరీరం తెలియజేసే అనేక లక్షణాల్లో చేతి వేళ్ల గోర్లపై తెల్లని మచ్చలు ఏర్పడడం కూడా ఒకటి. ఈ మచ్చలు ఏర్పడేందుకు పోషకాల లోపంతోపాటు పలు వ్యాధులు ఉండడం కూడా కారణాలు అవుతాయి. కనుక దేని వల్ల ఈ మచ్చలు ఏర్పడ్డాయో తెలుసుకోవడం మంచిది.

**మహిళలకు..**

చాలా మందికి అప్పుడప్పుడు చేతి వేళ్లకు చెందిన గోర్లపై తెల్లని మచ్చలు ఏర్పడుతుంటాయి. కొందిరికి ఇవి మచ్చల్లా ఏర్పడితే కొందరికి తెల్లని గీతల్లా ఏర్పడుతాయి. అయితే ఎలా ఏర్పడినా ఈ మచ్చలు కనిపిస్తే మాత్రం అసలు నిర్లక్ష్యం చేయకూడదు. కొందరికి ఈ తెల్లని మచ్చలు చిన్నగా ఉంటే, కొందరికి వెడల్పుగా ఏర్పడుతాయి. అలాగే కొందరికి తక్కువ సంఖ్యలో తెల్లని మచ్చలు ఏర్పడితే, కొందరికి అధికంగా ఈ మచ్చలు కనిపిస్తాయి. చేతి వేళ్లకు చెందిన గోర్లపై ఇలా తెల్లని మచ్చలు లేదా గీతలు ఏర్పడడాన్ని లుకోనైకియా అంటారు. ఇది వాస్తవానికి అత్యంత సహజసిద్ధమైందిగా చెబుతారు. దీని గురించి అంత కంగారు పడాల్సిన అవసరం లేదని వైద్యులు అంటున్నారు. చేతి వేళ్ల గోర్లపై తెల్లని మచ్చలు ఏర్పడేందుకు అనేక కారణాలు ఉంటాయి. కొందరు నెయిల్ పెయింట్‌లను ఎక్కువగా వాడుతుంటారు. లేదా బ్యూటీ పార్లర్లలో గోర్లకు చికిత్స తీసుకుంటారు. ఇలా మహిళలు అధికంగా చేస్తారు. కనుక వారి గోర్లపై ఇలా తెల్లని మచ్చలు ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వారు పాటించే బ్యూటీ టిప్స్‌లో ఉపయోగించే రసాయనాలు పడకపోతే ఇలా జరుగుతుంది.

**ఇన్‌ఫెక్షన్లు ఉంటే..**


చేతి వేళ్ల గోర్లకు దెబ్బలు తగిలినా, ఫంగస్ ఇన్‌ఫెక్షన్లు ఏర్పడినా అలా గోర్లపై తెల్లని మచ్చలు కనిపిస్తుంటాయి. కనుక మీకు దెబ్బలు తాకినా, గాయాలు అయినా లేదా ఇన్ ఫెక్షన్లు వచ్చినా అందుకు అనుగుణంగా చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో గోర్లపై ఉండే తెల్లని మచ్చలు సైతం వాటంతటవే తొలగిపోతాయి. ఇక కొందరు మహిళలకు నెయిల్ పాలిష్‌లు పడవు. అలాంటి వారికి అలర్జీలు వస్తాయి. కనుక వారి గోర్లపై కూడా అప్పుడప్పుడు ఇలా తెల్లని మచ్చలు ఏర్పడే అవకాశాలు ఉంటాయి. అలాగే గుండె జబ్బులు ఉన్నవారికి, నోటి దుర్వాసన వస్తున్నవారికి, కిడ్నీలు ఫెయిల్ అయిన వారికి, సోరియాసిస్, ఎగ్జిమా, న్యుమోనియా వంటి వ్యాధులు ఉన్నవారికి కూడా చేతి వేళ్ల గోర్లపై తెల్లని మచ్చలు వస్తాయి.

**జింక్ లోపం ఉన్నా..**

కొన్ని సందర్భాల్లో మనం తినే ఆహారం ఫుడ్ పాయిజనింగ్ అవుతుంది. ఆర్సెనిక్ పాయిజనింగ్ గనక జరిగితే అప్పుడు కూడా ఇలాగే గోర్లపై తెల్లని మచ్చలు వస్తాయి. ఇక ఇవన్నీ కారణాలు కాకపోతే కచ్చితంగా జింక్ లోపించిందని అర్థం చేసుకోవాలి. జింక్ మన శరీరానికి కావల్సిన మినరల్స్‌లో ఒకటి. మన శరీరంలో జింక్ లోపం ఉన్నా లేదా జింక్ ను తగినంతగా తీసుకోకపోయినా ఇలా కొందరికి అప్పుడప్పుడు చేతి వేళ్ల గోర్లపై తెల్లని మచ్చలు వస్తుంటాయి. కనుక పైన చెప్పిన వ్యాధులు కారణాలు కాకపోతే అలాంటి వారు కచ్చితంగా జింక్ లోపం ఉందని గ్రహించాలి. వెంటనే జింక్ ఉండే ఆహారాలను తినాలి. జింక్ మనకు ఎక్కువగా చేపలు, రొయ్యలు, మటన్, కోడిగుడ్లు, పాలు, చీజ్, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, అవిసె గింజలు, చియా సీడ్స్, బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా వంటి వాటిలో లభిస్తుంది. కనుక వీటిని తీసుకుంటే జింక్ సరిగ్గా లభిస్తుంది. అప్పుడు గోర్లపై ఉండే తెల్లని మచ్చలు సైతం తొలగిపోతాయి. కనుక ఈ సమస్యకు సరైన కారణం దొరికితే కచ్చితంగా పరిష్కారం లభిస్తుంది.

# ఊపిరితిత్తులను సహజంగా ఇలా క్లీన్ చేసుకోవచ్చు.!

మన శరీరంలో ఊపిరితిత్తులు అనేవి అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటి. ప్రస్తుత జీవనశైలిలో ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే పెరిగిపోతున్న కాలుష్యం, స్మోకింగ్ వంటివి ఊపిరితిత్తులను నాశనం చేస్తున్నాయి. కాబట్టి, ఊపిరితిత్తులను శుభ్రం చేస్తే, వాటి సామర్థ్యం పెరుగుతుంది. ఊపిరితిత్తులను సహజంగా ఎలా క్లీన్ చేసుకోవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం..



**ఊపిరితిత్తులను ఇలా క్లీన్ చేయవచ్చు..**

**తులసి**

తులసి ఊపిరితిత్తులను సహజంగా శుభ్రపరచడంలో సహాయపడుతుంది. తులసిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం కలిగించడానికి సహాయపడతాయి. దీనిని తేనె, అల్లంతో కలిపి క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల దగ్గు, జలుబు వంటి సమస్యలకు కూడా ఉపశమనం లభిస్తుంది.

**అల్లం**

అల్లం కూడా ఊపిరితిత్తులను శుభ్రపరచడంలో సహాయపడుతుంది. ఇందులో యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలున్నాయి. ఇవి శ్వాసనాళాల నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడతాయి. అల్లం.. పొటాషియం, మెగ్నీషియం, బీటా-కెరోటిన్, జింక్ వంటి అనేక విటమిన్లు, ఖనిజాలను కలిగి ఉంటుంది. అల్లంలోని యాంటీఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు శ్వాసకోశంలోని వాపును తగ్గించడంలో సహాయపడతాయి. క్రమం తప్పకుండా అల్లం నీరు తాగడం వల్ల ఊపిరితిత్తులు క్లీన్ అవుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

**పసుపు**

పసుపులో ఉండే కర్కుమిన్ అనే సమ్మేళనం వల్ల ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది మంటను తగ్గించి, శ్లేష్మం తొలగించడంలో సహాయపడుతుంది. పసుపు సహజంగా ఊపిరితిత్తులను శుభ్రపరచడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడుతుంది. ఇది శరీరం నుండి విషపదార్థాలను బయటకు పంపడానికి సహాయపడుతుంది, ఇది ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తుంది. పసుపును మీరు ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మీ ఊపిరితిత్తులు సహజంగా క్లీన్ అవుతాయని నిపుణులు అంటున్నారు.



# ఐపీఎల్ టికెట్ల రగడ

## కేఎస్‌సీఏపై ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు!

### ఉచిత టికెట్లను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారని ఆగ్రహం

### రూ. 5 వేల టికెట్ రూ. 35 వేలకు విక్రయం..

**బెంగళూరు:** కర్ణాటకలో ఐపీఎల్ 2026 టికెట్ల వ్యవహారం పెను వివాదానికి దారితీసింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే కాశప్పనవర్ విజయానంద శివశంకరప్ప కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ)పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాల రాయితీలు.. సౌకర్యాలు పొందుతున్న ఈ సంస్థ ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు. ఎమ్మెల్యేలు.. మంత్రులు.. వారి కుటుంబ సభ్యులకు కేటాయించాల్సిన ఉచిత టికెట్లను ఇవ్వకుండా వాటిని బ్లాక్ మార్కెట్‌లో భారీ ధరలకు విక్రయిస్తున్నారని ఆయన ఆరోపించారు. సాధారణంగా 5,000 రూపాయలు ఉండే టికెట్ ధరను ఏకంగా 35,000 రూపాయలకు పెంచి అమ్ముతున్నారని శివశంకరప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్చి 28న ప్రారంభమయ్యే ఐపీఎల్ మ్యాచ్ నేపథ్యంలో ఈ వివాదం చెలరేగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

#### ఐపీఎల్ 2026 షెడ్యూల్ విశేషాలు


భారత క్రికెట్ నియంత్రణ మండలి ఇప్పటికే ఐపీఎల్ 2026 పూర్తి షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ 19వ సీజన్ మార్చి 28 నుంచి మే 24 వరకు జరగనుంది. ప్రారంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో తలపడనుంది. మొత్తం 70 లీగ్ మ్యాచ్‌లలో మొదటి దశలో 20.. రెండో దశలో 50 మ్యాచ్‌లు నిర్వహిస్తారు. దేశవ్యాప్తంగా హైదరాబాద్.. చెన్నై.. ముంబై.. కోల్‌కతా.. ఢిల్లీ.. అహ్మదాబాద్ వంటి 12 ప్రధాన నగరాలు ఈ మ్యాచులకు ఆతిథ్యం ఇస్తున్నాయి. మధ్యాహ్నం జరిగే మ్యాచులు 3:30 గంటలకు.. సాయంత్రం మ్యాచులు 7:30 గంటలకు ప్రారంభం కానున్నాయి.

#### వేదికల మార్పు.. హోం గ్రౌండ్స్

ఈసారి జట్ల హోం వేదికల విషయంలో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. రాజస్థాన్ రాయల్స్ జట్టు గౌహతిలో తమ హోం మ్యాచ్‌లను ప్రారంభించనుండగా.. పంజాబ్ కింగ్స్ న్యూ చండీగఢ్.. ధర్మశాల వేదికలను ఎంచుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు బెంగళూరుతో పాటు రాయ్‌పూర్ నగరంలోనూ తమ హోం మ్యాచ్‌లను ఆడనుంది. ఏప్రిల్ 4న జరిగే తొలి డబుల్ హెడర్ మ్యాచ్‌లలో ఢిల్లీ క్యాపిటల్స్.. ముంబై ఇండియన్స్ ఢిల్లీలో తలపడగా.. గుజరాత్ టైటాన్స్.. రాజస్థాన్ రాయల్స్ జట్లు అహ్మదాబాద్‌లో ఢీకొనబోతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద టీ20 లీగ్‌గా పేరుగాంచిన ఐపీఎల్ ఈసారి కూడా అభిమానులను ఉర్రూతలూగించేందుకు సిద్ధమైంది.

# ఐపీఎల్ పూర్తి షెడ్యూల్ వచ్చేసింది





| Date | Start | Home | Away | Venue |
|---|---|---|---|---|
| 28-MAR-26 | 7:30 PM | Royal Challengers Bengaluru | Sunrisers Hyderabad | Bengaluru |
| 29-MAR-26 | 7:30 PM | Mumbai Indians | Kolkata Knight Riders | Mumbai |
| 30-MAR-26 | 7:30 PM | Rajasthan Royals | Chennai Super Kings | Guwahati |
| 31-MAR-26 | 7:30 PM | Punjab Kings | Gujarat Titans | New Chandigarh |
| 01-APR-26 | 7:30 PM | Lucknow Super Giants | Delhi Capitals | Lucknow |
| 02-APR-26 | 7:30 PM | Kolkata Knight Riders | Sunrisers Hyderabad | Kolkata |
| 03-APR-26 | 7:30 PM | Chennai Super Kings | Punjab Kings | Chennai |
| 04-APR-26 | 3:30 PM | Delhi Capitals | Mumbai Indians | Delhi |
| 04-APR-26 | 7:30 PM | Gujarat Titans | Rajasthan Royals | Ahmedabad |
| 05-APR-26 | 3:30 PM | Sunrisers Hyderabad | Lucknow Super Giants | Hyderabad |
| 05-APR-26 | 7:30 PM | Royal Challengers Bengaluru | Chennai Super Kings | Bengaluru |
| 06-APR-26 | 7:30 PM | Kolkata Knight Riders | Punjab Kings | Kolkata |
| 07-APR-26 | 7:30 PM | Rajasthan Royals | Mumbai Indians | Guwahati |
| 08-APR-26 | 7:30 PM | Delhi Capitals | Gujarat Titans | Delhi |
| 09-APR-26 | 7:30 PM | Kolkata Knight Riders | Lucknow Super Giants | Kolkata |
| 10-APR-26 | 7:30 PM | Rajasthan Royals | Royal Challengers Bengaluru | Guwahati |
| 11-APR-26 | 3:30 PM | Punjab Kings | Sunrisers Hyderabad | New Chandigarh |
| 11-APR-26 | 7:30 PM | Chennai Super Kings | Delhi Capitals | Chennai |
| 12-APR-26 | 3:30 PM | Lucknow Super Giants | Gujarat Titans | Lucknow |
| 12-APR-26 | 7:30 PM | Mumbai Indians | Royal Challengers Bengaluru | Mumbai |
| 13-APR-26 | 7:30 PM | Sunrisers Hyderabad | Rajasthan Royals | Hyderabad |
| 14-APR-26 | 7:30 PM | Chennai Super Kings | Kolkata Knight Riders | Chennai |
| 15-APR-26 | 7:30 PM | Royal Challengers Bengaluru | Lucknow Super Giants | Bengaluru |
| 16-APR-26 | 7:30 PM | Mumbai Indians | Punjab Kings | Mumbai |
| 17-APR-26 | 7:30 PM | Gujarat Titans | Kolkata Knight Riders | Ahmedabad |
| 18-APR-26 | 3:30 PM | Royal Challengers Bengaluru | Delhi Capitals | Bengaluru |
| 18-APR-26 | 7:30 PM | Sunrisers Hyderabad | Chennai Super Kings | Hyderabad |
| 19-APR-26 | 3:30 PM | Kolkata Knight Riders | Rajasthan Royals | Kolkata |
| 19-APR-26 | 7:30 PM | Punjab Kings | Lucknow Super Giants | New Chandigarh |
| 20-APR-26 | 7:30 PM | Gujarat Titans | Mumbai Indians | Ahmedabad |
| 21-APR-26 | 7:30 PM | Sunrisers Hyderabad | Delhi Capitals | Hyderabad |
| 22-APR-26 | 7:30 PM | Lucknow Super Giants | Rajasthan Royals | Lucknow |
| 23-APR-26 | 7:30 PM | Mumbai Indians | Chennai Super Kings | Mumbai |
| 24-APR-26 | 7:30 PM | Royal Challengers Bengaluru | Gujarat Titans | Bengaluru |
| 25-APR-26 | 3:30 PM | Delhi Capitals | Punjab Kings | Delhi |
| 25-APR-26 | 7:30 PM | Rajasthan Royals | Sunrisers Hyderabad | Jaipur |
| 26-APR-26 | 3:30 PM | Gujarat Titans | Chennai Super Kings | Ahmedabad |
| 26-APR-26 | 7:30 PM | Lucknow Super Giants | Kolkata Knight Riders | Lucknow |
| 27-APR-26 | 7:30 PM | Delhi Capitals | Royal Challengers Bengaluru | Delhi |
| 28-APR-26 | 7:30 PM | Punjab Kings | Rajasthan Royals | New Chandigarh |
| 29-APR-26 | 7:30 PM | Mumbai Indians | Sunrisers Hyderabad | Mumbai |
| 30-APR-26 | 7:30 PM | Gujarat Titans | Royal Challengers Bengaluru | Ahmedabad |
| 01-MAY-26 | 7:30 PM | Rajasthan Royals | Delhi Capitals | Jaipur |
| 02-MAY-26 | 7:30 PM | Chennai Super Kings | Mumbai Indians | Chennai |
| 03-MAY-26 | 3:30 PM | Sunrisers Hyderabad | Kolkata Knight Riders | Hyderabad |
| 03-MAY-26 | 7:30 PM | Gujarat Titans | Punjab Kings | Ahmedabad |
| 04-MAY-26 | 7:30 PM | Mumbai Indians | Lucknow Super Giants | Mumbai |
| 05-MAY-26 | 7:30 PM | Delhi Capitals | Chennai Super Kings | Delhi |
| 06-MAY-26 | 7:30 PM | Sunrisers Hyderabad | Punjab Kings | Hyderabad |
| 07-MAY-26 | 7:30 PM | Lucknow Super Giants | Royal Challengers Bengaluru | Lucknow |
| 08-MAY-26 | 7:30 PM | Delhi Capitals | Kolkata Knight Riders | Delhi |
| 09-MAY-26 | 7:30 PM | Rajasthan Royals | Gujarat Titans | Jaipur |
| 10-MAY-26 | 3:30 PM | Chennai Super Kings | Lucknow Super Giants | Chennai |
| 10-MAY-26 | 7:30 PM | Royal Challengers Bengaluru | Mumbai Indians | Raipur |
| 11-MAY-26 | 7:30 PM | Punjab Kings | Delhi Capitals | Dharamshala |
| 12-MAY-26 | 7:30 PM | Gujarat Titans | Sunrisers Hyderabad | Ahmedabad |
| 13-MAY-26 | 7:30 PM | Royal Challengers Bengaluru | Kolkata Knight Riders | Raipur |
| 14-MAY-26 | 7:30 PM | Punjab Kings | Mumbai Indians | Dharamshala |
| 15-MAY-26 | 7:30 PM | Lucknow Super Giants | Chennai Super Kings | Lucknow |
| 16-MAY-26 | 7:30 PM | Kolkata Knight Riders | Gujarat Titans | Kolkata |
| 17-MAY-26 | 3:30 PM | Punjab Kings | Royal Challengers Bengaluru | Dharamshala |
| 17-MAY-26 | 7:30 PM | Delhi Capitals | Rajasthan Royals | Delhi |
| 18-MAY-26 | 7:30 PM | Chennai Super Kings | Sunrisers Hyderabad | Chennai |
| 19-MAY-26 | 7:30 PM | Rajasthan Royals | Lucknow Super Giants | Jaipur |
| 20-MAY-26 | 7:30 PM | Kolkata Knight Riders | Mumbai Indians | Kolkata |
| 21-MAY-26 | 7:30 PM | Chennai Super Kings | Gujarat Titans | Chennai |
| 22-MAY-26 | 7:30 PM | Sunrisers Hyderabad | Royal Challengers Bengaluru | Hyderabad |
| 23-MAY-26 | 7:30 PM | Lucknow Super Giants | Punjab Kings | Lucknow |
| 24-MAY-26 | 3:30 PM | Mumbai Indians | Rajasthan Royals | Mumbai |
| 24-MAY-26 | 7:30 PM | Kolkata Knight Riders | Delhi Capitals | Kolkata |

- తొలి పోరులో బెంగళూరుతో హైదరాబాద్ ఢీ!
- మార్చి 28 నుంచి మే 24 వరకు లీగ్ మ్యాచ్‌ల హోరు
- 70 మ్యాచ్‌లకు తేదీలు ఖరారు.. ప్లేఆఫ్స్ వేదికలపై సస్పెన్స్
- మే 24న కోల్‌కతా.. ఢిల్లీ మధ్య ఆఖరి లీగ్ ఫైట్

**హైదరాబాద్:** క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్ పూర్తిస్థాయి షెడ్యూల్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) విడుదల చేసింది. తొలుత కేవలం ఇరవై మ్యాచ్‌లకు మాత్రమే తేదీలు.. వేదికలను ప్రకటించిన బోర్డు.. తాజాగా మిగిలిన యాభై మ్యాచ్‌ల వివరాలను కూడా వెల్లడించింది. దీంతో మొత్తం డెబ్భై లీగ్ మ్యాచ్‌ల షెడ్యూల్ ఖరారైంది. అయితే ప్లేఆఫ్స్.. ఫైనల్ మ్యాచ్‌ల వేదికలను మాత్రం బోర్డు ఇంకా ప్రకటించలేదు.

#### తొలి పోరు.. దక్కన్ డెర్బీ

మార్చి 28 నుంచి మే 24 వరకు దేశవ్యాప్తంగా క్రికెట్ ఫీవర్ నడవనుంది. ఈ మెగా టోర్నీలో మొత్తం డెబ్భై లీగ్ మ్యాచ్‌లు జరగనుండగా.. ప్రతి జట్టు సగం మ్యాచ్‌లు సొంత మైదానంలో.. మిగతా సగం ప్రత్యర్థి మైదానంలో ఆడనున్నాయి. వారాంతాలైన శని.. ఆదివారాల్లో అభిమానులను అలరించేందుకు రోజుకు రెండు మ్యాచ్‌లు నిర్వహించేలా మధ్యాహ్నం.. రాత్రి వేళల్లో షెడ్యూల్ రూపొందించారు. బెంగళూరు వేదికగా మార్చి 28న జరిగే తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడనున్నాయి. రెండు జట్లలోనూ విధ్వంసకర ఆటగాళ్లు ఉండటంతో ఆరంభ మ్యాచ్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. హైదరాబాద్ జట్టు గత సీజన్ల అనుభవాలతో.. బౌలింగ్.. బ్యాటింగ్ విభాగాల్లో వ్యూహాత్మకంగా ఎలా బరిలోకి దిగుతుందనేది ఆసక్తికరంగా మారింది.

#### జట్ల ముందున్న సవాళ్లు

లీగ్ దశ ఆఖరి మ్యాచ్ మే 24న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్.. ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగనుంది. ఈసారి వేసవి కాలం దృష్ట్యా ఎండలు తీవ్రంగా ఉండే అవకాశం ఉండటంతో ఆటగాళ్ల ఫిట్‌నెస్ జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషించనుంది. వరుస ప్రయాణాల బడలికను అధిగమిస్తూ.. సొంత మైదానాల్లో దొరికే పిచ్.. వాతావరణ అనుకూలతను ఏ జట్టు మెరుగ్గా సద్వినియోగం చేసుకుంటుందో ఆ జట్టే ప్లేఆఫ్స్‌కు చేరే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. స్పిన్నర్లకు అనుకూలించే పిచ్‌లపై ఆయా జట్ల వ్యూహాలే పాయింట్ల పట్టికను శాసించనున్నాయి.




# కోలుకుంటున్న కమిన్స్!

## సన్‌రైజర్స్ ఫ్యాన్స్‌కు తీపి కబురు

### త్వరలోనే మైదానంలోకి దిగనున్న సన్‌రైజర్స్ కెప్టెన్

**ముంబై:** ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులకు శుభవార్త అందింది. వెన్ను గాయంతో కొంతకాలంగా ఇబ్బంది పడుతున్న జట్టు సారథి పాట్ కమిన్స్ వేగంగా కోలుకుంటున్నారు. మార్చి 25న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన శిక్షణలో ఆయన పాల్గొనడం అభిమానులకు పెద్ద ఊరటనిచ్చింది. తాను వేగంగా కోలుకుంటున్నానని.. టోర్నీ మధ్యలో కచ్చితంగా జట్టులోకి వస్తానని కమిన్స్ ధీమా వ్యక్తం చేశారు. వెన్ను గాయం కారణంగా గత కొంతకాలంగా క్రికెట్‌కు దూరమైన కమిన్స్.. ప్రస్తుతం తేలికపాటి వ్యాయామాలకే పరిమితమయ్యారు. ఫీల్డింగ్.. క్యాచ్‌లు పట్టే డ్రిల్స్‌తో పాటు వార్మప్ ఎక్సర్‌సైజులలో చురుగ్గా పాల్గొన్నారు. తన బౌలింగ్ లయను తిరిగి పొందేందుకు తక్కువ రన్ అప్‌తో కొన్ని బంతులు వేశారు. కమిన్స్ కోలుకుంటున్న తీరు జట్టు యాజమాన్యంలో ఆశలు చిగురింపజేస్తోంది. గత ఏడాది ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టు మ్యాచ్ తర్వాత ఆయన గాయాల కారణంగా వరుసగా మ్యాచ్‌లకు దూరమైన సంగతి తెలిసిందే. ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్‌లకు తాను అందుబాటులో ఉండటం లేదని కమిన్స్ స్పష్టం చేశారు. అయితే టోర్నీ రెండో సగం నాటికి పూర్తి ఫిట్‌నెస్ సాధించి మైదానంలోకి దిగుతానని వెల్లడించారు. అంతా అనుకున్నట్లు జరిగితే కీలకమైన ఫైనల్స్ సమయంలో జట్టును నడిపిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రతి మూడు రోజులకు ఒకసారి బౌలింగ్ చేస్తూ తన శరీరాన్ని మ్యాచ్‌లకు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.



#### సారథిగా ఇషాన్ కిషన్

కమిన్స్ అందుబాటులో లేని సమయంలో సన్‌రైజర్స్ జట్టు పగ్గాలను వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ చేపట్టనున్నారు. తాత్కాలిక కెప్టెన్‌గా కిషన్ బాధ్యతలు తీసుకోవడం జట్టుకు కీలకం కానుంది. ప్రారంభ మ్యాచ్‌లలో జట్టును విజయపథంలో నడిపించే బాధ్యత ఇప్పుడు కిషన్ భుజాలపై పడింది. కమిన్స్ తిరిగి వచ్చే వరకు జట్టు సమతుల్యత దెబ్బతినకుండా చూడటమే కిషన్ ముందున్న ప్రధాన లక్ష్యం.

### భారత్ 'హోం' సీజన్ షెడ్యూల్ ఖరారు

### వెస్టిండీస్.. శ్రీలంక.. జింబాబ్వే.. ఆస్ట్రేలియా జట్లకు ఆతిథ్యం

### 17 నగరాల్లో 22 అంతర్జాతీయ మ్యాచ్‌ల సందడి

# స్వదేశంలో క్రికెట్ పండుగ!

**ఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) 2026-27 సంవత్సరానికి సంబంధించి భారత పురుషుల జట్టు అంతర్జాతీయ హోం సీజన్ షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించింది. ఈ సీజన్‌లో టీమ్ ఇండియా వెస్టిండీస్.. శ్రీలంక.. జింబాబ్వే.. ఆస్ట్రేలియా జట్లకు ఆతిథ్యం ఇవ్వనుంది. మొత్తం 17 నగరాల్లో 22 అంతర్జాతీయ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సుదీర్ఘ సీజన్ సెప్టెంబర్ 27న వెస్టిండీస్ పర్యటనతో అట్టహాసంగా ప్రారంభం కానుంది.

#### వెస్టిండీస్‌తో పోరుతో ఆరంభం

వెస్టిండీస్ జట్టు భారత పర్యటనలో మూడు వన్డేలు.. ఐదు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. తొలి వన్డే సెప్టెంబర్ 27న తిరువనంతపురంలో.. రెండో వన్డే సెప్టెంబర్ 30న గౌహతిలో.. మూడో వన్డే అక్టోబర్ 3న న్యూ చండీగఢ్‌లో జరుగుతాయి. అనంతరం టీ20ల హోరు మొదలవుతుంది. అక్టోబర్ 6న లక్నో.. 9న రాంచీ.. 11న ఇండోర్.. 14న హైదరాబాద్.. 17న బెంగళూరు వేదికలుగా ఈ మ్యాచ్‌లు నిర్వహిస్తారు. కరీబియన్ వీరులతో జరిగే ఈ పోరు అభిమానులకు అసలైన వినోదాన్ని పంచనుంది.

#### శ్రీలంక.. జింబాబ్వే జట్ల రాక


వెస్టిండీస్ సిరీస్ ముగిసిన తర్వాత డిసెంబర్ నెలలో శ్రీలంక జట్టు భారత్‌కు రానుంది. లంకతో మూడు వన్డేలు.. మూడు టీ20ల సిరీస్ ఉంటుంది. డిసెంబర్ 13న ఢిల్లీ.. 16న బెంగళూరు.. 19న అహ్మదాబాద్‌లలో వన్డే మ్యాచ్‌లు జరుగుతాయి. టీ20 మ్యాచ్‌లు డిసెంబర్ 22న రాజ్‌కోట్.. 24న కటక్.. 27న పుణేలో నిర్వహిస్తారు. ఆ తర్వాత 2027 జనవరి ప్రారంభంలో జింబాబ్వే జట్టు మూడు వన్డేల కోసం రానుంది. జనవరి 3న కోల్‌కతా.. 6న హైదరాబాద్.. 9న ముంబై నగరాల్లో ఈ మ్యాచ్‌లు జరుగుతాయి.

#### బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సమరం

ఈ హోం సీజన్‌కు తుది ఘట్టంగా ప్రతిష్ఠాత్మక బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ జరగనుంది. భారత్.. ఆస్ట్రేలియా జట్ల మధ్య ఐదు టెస్టుల ఈ సిరీస్ జనవరి 21న నాగ్‌పూర్‌లో ప్రారంభమవుతుంది. రెండో టెస్ట్ జనవరి 29 నుంచి ఫిబ్రవరి 2 వరకు చెన్నైలో.. మూడో టెస్ట్ ఫిబ్రవరి 11 నుంచి 15 వరకు గౌహతిలో.. నాలుగో టెస్ట్ ఫిబ్రవరి 19 నుంచి 23 వరకు రాంచీలో.. చివరిదైన ఐదో టెస్ట్ ఫిబ్రవరి 27 నుంచి మార్చి 3 వరకు అహ్మదాబాద్ వేదికగా నిర్వహిస్తారు. ప్రపంచ క్రికెట్‌లో అత్యంత ఆసక్తి రేకెత్తించే ఈ టెస్ట్ సిరీస్‌తో భారత హోం సీజన్ ముగుస్తుంది.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# ఉస్తాద్‌లో పవన్ కళ్యాణ్ ఎంట్రీ అదుర్స్

## ప్రేక్షకుల స్పందనపై హరీష్ కామెంట్స్


పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'సినిమాలో పవన్ ఎంట్రీ సీన్‌పై సోషల్ మీడియాలో వచ్చిన ట్రోల్స్‌పై హరీశ్ శంకర్ స్పందించారు. ఆయన జీప్‌లో నుంచి రెండుసార్లు దిగడం ఒకే సీన్‌లో చూపించారని కొందరు విమర్శించారు. దీనిపై హరీశ్ స్పందిస్తూ తనకు రెండు ఎంట్రీలు నచ్చాయని అందుకే పెట్టినట్లు తెలిపారు. కొన్నికొన్ని సన్నివేశాల్లో స్వేచ్ఛ తీసుకుంటా. ఉస్తాద్ భగత్ సింగ్‌లో పవన్ (ఖజీలిజీని ఐజీ÷ూజీని) ఫస్ట్ జీప్‌లో నుంచి దిగుతారు. ఆ సమయంలో ఒక బాడీ పడుతుంటే ఆయన దిగడం చూపించా. ఆ తర్వాత మళ్లీ జీప్ నుంచి జంప్ చేస్తూ కిందకు వస్తారు. ఇదేంటి రెండుసార్లు ఎలా దిగారని కొందరు అన్నారు. అలాంటివి పట్టించుకోను. నాకు రెండు షాట్లూ నచ్చాయి. నేను ఒక షాట్ తీశా. మాస్టర్ ఇంకోటి తీశారు. రెండూ బాగున్నాయి అనిపించింది. నచ్చాయి అంటే లాజిక్‌లను పట్టించుకోను. 'ధురంధర్ 2' కలెక్షన్స్ చూసి నాకు కూడా ఆనందంగానే ఉంది. మీరు గమనిస్తే.. నేను ఉస్తాద్‌లో చూపించిన దేశభక్తిని ఆదిత్యధర్ పూర్తిస్థాయిలో 'ధురంధర్ 2'లో చూపించారు. నా భావాలతో నాకు నచ్చిన సినిమా.. నా చిత్రం కంటే బాగా హిట్ అవుతోంది అన్నప్పుడు ఒకరకమైన ఆనందం ఉంటుంది కదా.. నేను ఇప్పుడు అదే సంతోషంలో ఉన్నాను. మనమందరం సినిమా లవర్స్. ఏ సినిమా విజయం



సాధించినా ఆనందమే. ఇన్నేళ్ల నా కెరీర్‌లో చాలా తక్కువ సినిమాలు చేశాను. నేను తొమ్మిది సినిమాలు చేస్తే.. దాదాపు 10 చిత్రాలు క్యాన్సిల్ చేశా. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. స్క్రిప్ట్ కుదరకపోవడం, హీరో చివరి నిమిషంలో క్యాన్సిల్ చేయడం.. ఇలా ఎన్నో ప్రాజెక్ట్‌లు చేయలేకపోయా. ఎన్టీఆర్‌తో 'ఎంఎల్ఏ' చేద్దాం అనుకున్నా. కానీ, కుదర్లేదు. క్యాన్సిల్ అయిన ప్రాజెక్ట్‌లకు వర్క్ చేసి కూడా పట్టాలెక్కించలేకపోయా. ఇకనుంచి అలా జరగదు. చాలా కథలు రాసుకున్నా. వరుసగా తెరకెక్కిస్తాను.

# వివేక్ అగ్నిహోత్రి కొత్త చిత్రం 'ఆపరేషన్ సిందూర్' ప్రకటన

'ది కాశ్మీర్ ఫైల్స్', 'ది వ్యాక్సిన్ వార్' వంటి వివాదాస్పద చిత్రాలతో సంచలనం సృష్టించిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి తన కొత్త ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. 'ఆపరేషన్ సిందూర్' అనే టైటిల్‌తో ఈ చిత్రం తెరకెక్కనుంది. ఈ చిత్రానికి ప్రముఖ నిర్మాత భూషణ్ కుమార్ (టి-సిరీస్)తో కలిసి అగ్నిహోత్రి పనిచేస్తున్నారు. రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ కేజేఎస్ 'టైనీ' ధిల్లాన్ రచించిన పుస్తకాన్ని ఆధారంగా చేసుకుని సినిమా రూపొందించబడుతోంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత జరిగిన పరిణామాలు, భారత సాయుధ దళాల సమన్వయ చర్యలు ఈ కథలో ప్రధానాంశాలుగా ఉండనున్నాయి. సోషల్ మీడియాలో స్పందించిన వివేక్ అగ్నిహోత్రి, "కేవలం సంచలనం కోసం కాకుండా, నిజాలను స్పష్టంగా చూపించడం మా లక్ష్యం" అని తెలిపారు. ఈ చిత్రాన్ని పల్లవి జోషి, వివేక్ అగ్నిహోత్రి కలిసి 'ఐ యామ్ బుద్ధ' ప్రొడక్షన్స్ బ్యానర్‌పై, టి-సిరీస్‌తో భాగస్వామ్యంగా నిర్మిస్తున్నారు.






# బ్యాండ్ మేళం.. శృతి తప్పిన వినోదం!

'కోర్ట్' చిత్రంతో ఆకట్టుకున్న జంట హర్ష రోషన్, శ్రీదేవి ప్రధాన పాత్రల్లో, ప్రముఖ రచయిత కోన వెంకట్ నిర్మాణంలో వచ్చిన తాజా చిత్రం 'బ్యాండ్ మేళం'. బావ-మరదళ్ల పాత ప్రేమకథా నేపథ్యంతో సాగే ఈ సినిమా వివరాలు మీ కోసం.. గిరి (హర్ష రోషన్) చదువు మధ్యలో మానేసి, సంగీత దర్శకుడు అవ్వాలనే లక్ష్యంతో ఒక బ్యాండ్ బృందాన్ని నడుపుతుంటాడు. గిరి మరదలు రాజీ (శ్రీదేవి) చదువులో టాపర్. చిన్నప్పుడే వీరికి పెళ్లి చేయాలని పెద్దలు నిర్ణయించినా, గిరి లక్ష్యం లేని ప్రవర్తన వల్ల రాజీ అతడిని దూరం పెడుతుంది. ఈ క్రమంలో రాజీ తండ్రి సాయన్న (సాయికుమార్) ఆమెకు మరో పెళ్లి సంబంధం నిశ్చయిస్తాడు. మరి గిరి తన మరదలు మనసు గెలిచి, తన సంగీత కలను ఎలా నెరవేర్చుకున్నాడు అనేదే మిగతా కథ. తెలుగు తెరకు బావ-మరదళ్ల కథలు కొత్తేమీ కాదు. అయితే, అరిగిపోయిన పాత కథనే మళ్ళీ ఎటువంటి కొత్తదనం లేకుండా చూపించడంతో 'బ్యాండ్ మేళం' విఫలమైంది. బలహీనమైన సన్నివేశాలు, ఆసక్తి కలిగించని పాత్రలతో సినిమా ఆద్యంతం బోరింగ్‌గా సాగుతుంది. 'కోర్ట్' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న హర్ష రోషన్, శ్రీదేవిల జంటను ఈ సినిమాలో సరైన రీతిలో వాడుకోవడంలో మేకర్స్ విఫలమయ్యారు. ముఖ్యంగా పాత్రలు మాట్లాడే తెలంగాణ యాస ఎక్కడా సహజంగా అనిపించదు. హర్ష రోషన్ నటన కొన్ని చోట్ల శృతి మించినట్లుగా అనిపిస్తుంది. డైలాగ్ డెలివరీలో సహజత్వం లోపించింది. శ్రీదేవి పాత్ర కూడా అంతగా ఆకట్టుకోదు. విజయ్ బుల్గానిన్ సంగీతం ఆయన మార్కులో లేదు. రచయితగా ఎన్నో హిట్ చిత్రాలకు కథలందించిన కోన వెంకట్, ఇలాంటి నాసిరకం కథను ఎంచుకోవడం ఆశ్చర్యకరం. దర్శకుడు సతీష్ జవ్వాజి ఏ విషయంలోనూ తన ప్రతిభను చాటుకోలేకపోయారు. మొత్తానికి, 'బ్యాండ్ మేళం' కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు నిరాశనే మిగులుస్తుంది.



# విడాకుల వార్తలకు చెక్

## బంధంపై ప్రియాంక చోప్రా క్లారిటీ

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా తన వైవాహిక జీవితంపై వస్తున్న నెగటివ్ ప్రచారానికి గట్టిగా చెక్ పెట్టారు. భర్త నిక్ జోనాస్తో విడిపోతున్నారంటూ వస్తున్న వార్తలను పూర్తిగా ఖండించారు. ఇవన్నీ కల్పిత కథలేనని, దేశం, మతం, వయసు వంటి అంశాలను సాకుగా చూపి కొందరు విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం ఆరు నెలల పరిచయంతోనే పెళ్లి చేసుకున్నప్పటికీ, తమ మధ్య ఉన్న పరస్పర గౌరవం, నిక్ చూపే నిజాయతీ తమ ఎనిమిదేళ్ల ప్రయాణాన్ని ఎంతో మధురంగా మార్చాయని ప్రియాంక తెలిపారు. బయటి వ్యక్తుల అభిప్రాయాలు తమ బంధాన్ని ఎప్పటికీ ప్రభావితం చేయవని స్పష్టం చేశారు. తన కుమార్తె మాల్తీ మేరీ ప్రైవసీ విషయంలో తాను చాలా కఠినంగా ఉంటానని ప్రియాంక వెల్లడించారు. అనుమతి లేకుండా ఫొటోలు తీయడం, సోషల్ మీడియాలో వైరల్ చేయడం తనకు ఇష్టముండదని, బిడ్డ భద్రత కోసం ప్రత్యేక సెక్యూరిటీ ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. 30 ఏళ్ల వయసులో బాలీవుడ్‌లో టాప్ పొజిషన్‌లో ఉండి కూడా, అన్నీ వదిలేసి హాలీవుడ్‌లో సున్నా నుంచి ప్రారంభించడం ఒక పెద్ద సాహసమని ఆమె గుర్తుచేసుకున్నారు. మొదట్లో చిన్న పాత్రలే వచ్చినప్పటికీ, పట్టుదలతో ముందుకు సాగి ఇప్పుడు తనకు నచ్చిన ప్రాజెక్టులను ఎంచుకునే స్థాయికి చేరుకున్నానని ప్రియాంక చోప్రా తెలిపారు.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861